https://teluguislam.net

# హిస్నుల్ ముస్లిం

సంకలనం

**షేఖ్ సయీద్ బిన్ అలీ బిన్ వహాఫ్ అల్ గహ్తానీ**

అనువాదం

**జఫరుల్లాహ్ ఖాన్ నద్వీ**

https://teluguislam.net



# దుఆ సూచిక


| | | | |
|---|---|---|---|
| | ముందు మాట | ... | A-9 |
| | జిక్ర్ (అల్లాహ్ స్మరణ) యొక్క విశిష్ఠత | ... | A-11 |
| 1. | నిద్ర నుండి మేల్కొన్న తర్వాతి దుఆలు | ... | 1 |
| 2. | వస్త్రాలు ధరించునపుడు చేయు దుఆ | ... | 7 |
| 3. | నూతన వస్త్రాలు ధరించునపుడు చేయు దుఆ | ... | 8 |
| 4. | నూతన వస్త్రాలు ధరించేవారి కోసం చేయు దుఆ | ... | 8 |
| 5. | వస్త్రాలు విప్పునపుడు ఏమనాలి? | ... | 9 |
| 6. | మరుగు దొడ్డిలోనికి ప్రవేశించే ముందు పఠించు దుఆ | ... | 9 |
| 7. | మరుగు దొడ్డి నుండి వెలుపలికి వచ్చిన తరువాత పఠించు దుఆ | ... | 10 |
| 8. | వుజూ చేయుటకు ముందు పఠించు దుఆ | ... | 10 |
| 9. | వుజూ పూర్తి చేసిన తరువాత పఠించు దుఆలు | ... | 10 |
| 10. | ఇంటి నుండి బయలుదేరునపుడు పఠించు దుఆ | ... | 11 |
| 11. | ఇంటి లోనికి ప్రవేశించునపుడు పఠించు దుఆ | ... | 12 |
| 12. | మస్జిద్ వైపుకు బయలుదేరునపుడు పఠించు దుఆ | ... | 13 |
| 13. | మస్జిద్ లోనికి ప్రవేశించునపుడు పఠించు దుఆ | ... | 15 |
| 14. | మస్జిద్ నుండి బయటకు పోవునపుడు పఠించు దుఆ | ... | 16 |
| 15. | అదాన్ కు సంబంధించిన దుఆలు | ... | 17 |
| 16. | నమాజు ప్రారంభమున పఠించు దుఆలు | ... | 19 |
| 17. | రుకూలో పఠించు దుఆలు | ... | 27 |

https://teluguislam.net




18. రుకూ నుండి లేచునపుడు పఠించు దుఆలు ... 29
19. సజ్దాలో పఠించు దుఆలు ... 30
20. రెండు సజ్దాల మధ్య జల్సాలో పఠించు దుఆలు ... 33
21. సజ్దాయె తిలావత్ (ఖుర్ఆన్ చదువునపుడు సజ్దా ఆయత్ తర్వాత చేసే సజ్దాలో) దుఆలు ... 34
22. తషహ్హుద్ ... 35
23. తషహ్హుద్ తర్వాత నబీ సల్లల్లాహు అలైహి వసల్లం పై దరూద్ ... 36
24. అంతిమ తషహ్హుద్ తర్వాత మరియు సలామ్‌కు ముందు చదివే దుఆలు ... 38
25. నమాజు ముగించిన తర్వాతి దుఆలు ... 46
26. ఇస్తిఖారహ్ (అల్లాహ్ తరపు నుండి ఉత్తమ నిర్ణయాన్ని ఆశిస్తూ చేసే) నమాజు యొక్క దుఆ ... 53
27. ఉదయం మరియు సాయంకాలాలయందు అల్లాహ్ ధ్యానంలో చదివే దుఆలు ... 56
28. నిద్రకు ఉపక్రమించినపుడు పఠించు దుఆలు ... 74
29. రాత్రి పక్క మరల్చినపుడు పఠించు దుఆ ... 86
30. నిద్రలో అసహనము మరియు భయము వంటిది కలిగినపుడు పఠించు దుఆ ... 86
31. మంచి లేదా చెడు కలలు వచ్చినప్పుడు ఏమి చేయాలి? ... 87
32. ఖునూత్ విత్ర్ దుఆ ... 88
33. విత్ర్ నమాజ్ ముగించిన తర్వాత పఠించు దుఆలు ... 91

https://teluguislam.net



34. దుఃఖము మరియు విచారకర సమయంలో పఠించు దుఆ... 91
35. ఆపద సమయములో పఠించు దుఆ ... 93
36. శత్రువు మరియు అధికారము గల వ్యక్తి
ఎదురైనపుడు పఠించు దుఆ ... 95
37. రాజు యొక్క దౌర్జన్యము వలన భయపడే వ్యక్తి పఠించు దుఆ ... 96
38. శత్రువును శపించుటకు చేయు దుఆ ... 98
39. ప్రజల వలన భయము కలిగినపుడు ఏమి అనాలి?... 99
40. తన విశ్వాస విషయంలో సందేహం కలిగిన వ్యక్తి యొక్క దుఆ ... 99
41. అప్పు తీర్చుట కొరకు దుఆ ... 100
42. నమాజులో మరియు ఖుర్ఆన్ పఠనములో కలతలు
రేకెత్తినపుడు చేయు దుఆ ... 101
43. కఠినతర కార్యము ఎదురైన వ్యక్తి చేయు దుఆ ... 101
44. ఎవరి వలనైనా పాపకార్యము జరిగితే అతను
ఏమనాలి మరియు ఏమి చేయాలి? ... 102
45. షైతాను మరియు అతని దుష్ట ప్రేరేపణలు
దూరం చేయడానికి పఠించు దుఆ ... 102
46. అభీష్టానికి భిన్నంగా ఏదైనా జరిగినప్పుడు లేదా
పనులు తన ఆధీనం తప్పినప్పుడు పఠించు దుఆ ... 103
47. సంతానము కలిగిన వారిని అభినందిచు
విధానము మరియు దాని జవాబు ... 103
48. పిల్లల కొరకు అల్లాహ్ రక్షణ కోరు విధానం ... 104

https://teluguislam.net




49. వ్యాధిగ్రస్తుణ్ణి పరామర్శించునపుడు చేయు దుఆ ... 105
50. వ్యాధిగ్రస్తులను పరామర్శించుటలో గల విశిష్ఠత ... 106
51. జీవితంపై ఆశ వదులుకున్న రోగి చేయు దుఆ ... 106
52. మరణావస్థలో ఉన్న వ్యక్తికి చేయవలసిన సద్బోధ ... 108
53. అపద సంభవించిన వ్యక్తి యొక్క దుఆ ... 108
54. చనిపోయిన వ్యక్తి కళ్ళు మూయునపుడు పఠించు దుఆ ... 109
55. జనాజా నమాజులో మృతుని కొరకు చేయు దుఆలు... 109
56. పిల్లల జనాజా నమాజులో చదివే దుఆ ... 113
57. మృతుని కుటుంబీకులను పరామర్శించునపుడు చేయు దుఆ ... 115
58. శవాన్ని సమాధిలో దించునపుడు పఠించు దుఆ ... 116
59. శవాన్ని పూడ్చిన తర్వాత పఠించు దుఆ ... 116
60. సమాధులను సందర్శించినపుడు పఠించు దుఆ ... 117
61. తూఫాను, పెనుగాలులు వీచునపుడు చేయు దుఆ ... 117
62. మేఘాలు గర్జించునపుడు చేయు దుఆ ... 118
63. వర్షం పడాలని కోరుతూ చేయు దుఆలు ... 119
64. వర్షము కురియునపుడు చేయు దుఆ ... 120
65. వర్షము కురిసిన తర్వాత చేయు దుఆ ... 120
66. ఆకాశం నిర్మలం అయ్యేందుకు చేయు దుఆ ... 120
67. నెలవంకను చూచునపుడు చేయు దుఆ ... 121
68. ఉపవాసి ఇఫ్తార్ చేయునపుడు పఠించు దుఆ ... 122
69. భోజనము చేయుటకు ముందు పఠించు దుఆ ... 122

https://teluguislam.net



70. భోజనము ముగించిన పిదప పఠించు దుఆ ... 123
71. ఆతిథ్యం చేసిన వారికొరకు అతిథి చేయు దుఆ ... 124
72. ఏదైనా పానీయం త్రాగించిన లేదా త్రాగించడానికి సంకల్పించిన వారికొరకు చేయుదుఆ ... 125
73. ఎవరి ఇంటిలోనైనా ఇఫ్తార్ చేసినచో పఠించు దుఆ ... 125
74. భోజనము హాజరుపరచబడినపుడు, ఉపవాసి తన ఉపవాసము భంగపరచకుండా ఉండి చేయు దుఆ ... 126
75. ఎవరైనా తనను తిట్టినపుడు ఉపవాసి ఏమనాలి? ... 126
76. క్రొత్త లేదా అప్పుడే చిగురించిన ఫలాలను చూచినపుడు పఠించు దుఆ ... 126
77. తుమ్మినపుడు చేయు దుఆలు ... 127
78. అవిశ్వాసి తుమ్మినపుడు అల్లాహ్‌ను స్తుతించినచో ఏమని పలకాలి? ... 127
79. పెళ్ళి తర్వాత వరుని కొరకు చేయు దుఆ ... 127
80. పెళ్ళి తర్వాత వరుడు చేయు దుఆ, అలాగే ఎవరైనా జంతువు కొనుగోలు చేసిన తరువాత చేయు దుఆ ... 128
81. భార్యతో సంభోగించడానికి ముందు చేయు దుఆ ... 129
82. కోపం చల్లారడానికి పఠించు దుఆ ... 129
83. ఆపదలో ఉన్న వ్యక్తిని చూచి పఠించు దుఆ ... 130
84. సభలో కూర్చున్నపుడు ఏమి పఠించాలి? ... 130
85. సభ ముగించునపుడు, పాప పరిహారము కొరకు పఠించు దుఆ ... 131

https://teluguislam.net



86. "అల్లాహ్ మిమ్మల్ని క్షమించు గాక" అని అన్నవారి కొరకు దుఆ ... 131
87. మీకు మేలు చేసిన వారి కొరకు చేయు దుఆ ... 131
88. దజ్జాల్ కీడు నుండి అల్లాహ్ రక్షణ పొందుటకు ఏమి చేయాలి? ... 132
89. "నేను నిన్ను అల్లాహ్ (ప్రీతి) కొరకు ప్రేమిస్తున్నాను" అని అన్నవారి కొరకు చేయు దుఆ ... 132
90. ఎవరైనా తమ ధనము, సంపద మీకు ఇవ్వచూపినట్లయితే వారి కొరకు చేయు దుఆ ... 133
91. అప్పు తీర్చు సమయంలో, అప్పు ఇచ్చినవారి కొరకు చేయు దుఆ ... 133
92. షిర్క్ పనికి పాల్పడుతానేమో అనే భయంతో చేయు దుఆ ... 133
93. "అల్లాహ్ మీకు శుభాలు ప్రసాదించు గాక" అని అన్నవారి కొరకు చేయు దుఆ ... 134
94. శకునాలను అసహ్యించుకునే దుఆ ... 134
95. సవారీ లేదా వాహనంపై కూర్చున్నపుడు పఠించు దుఆ ... 135
96. ప్రయాణము మొదలు పెట్టినపుడు చేయు దుఆ ... 136
97. ఏదైనా ఊరు లేదా పట్టణములోకి ప్రవేశించునపుడు చేయు దుఆ ... 138
98. బజారులోకి ప్రవేశించునపుడు చేయు దుఆ ... 139
99. సవారీ లేదా వాహనము పై నుండి పడిపోయినపుడు చేయు దుఆ ... 140
100. స్థానికునికై ప్రయాణికుడు చేయు దుఆ ... 140
101. ప్రయాణికునికై స్థానికుడు చేయు దుఆ ... 140

https://teluguislam.net



102. ప్రయాణంలో "తక్బీర్" మరియు "తస్బీహ్" పఠించడం ... 141
103. సూర్యోదయం వేళైనపుడు ప్రయాణికుడు చేయు దుఆ ... 141
104. మజిలీ చేసినపుడు లేదా మధ్యలో ఆగినపుడు
ప్రయాణికుడు చేయు దుఆ ... 142
105. తిరుగు ప్రయాణంలో చేయు దుఆ ... 143
106. ఏదైనా సంతోషకర వార్త లేదా అయిష్టకరమైన
వార్త అందినపుడు ఏమనాలి? ... 144
107. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం పై దరూద్ పఠించు ఘనత ... 144
108. సలామును వ్యాపింపజేయడం ... 145
109. అవిశ్వాసి చేసిన సలాముకు ఎలా జవాబు పలకాలి? ... 146
110. కోడి కూసినపుడు మరియు గాడిద అరచినపుడు చేయు దుఆలు ... 146
111. రాత్రివేళ కుక్కలు అరచినపుడు చేయు దుఆ ... 147
112. నీవు ఎవరినైనా తిట్టినట్లయితే, అతని కొరకు చేయు దుఆ ... 147
113. ఒక ముస్లిమ్ ఇతర ముస్లిమును ఎలా పొగడాలి? ... 148
114. ఒక ముస్లిమ్ తన పొగడ్త విని ఏమని పలకాలి? ... 148
115. హజ్జ్ లేదా ఉమ్రహ్ చేయు ముహ్రిమ్ తల్బియా ఎలా పలకాలి? ... 148
116. హజరే అస్వద్ వద్ద పలుకు తక్బీర్ ... 149
117. రుక్నే యమానీ మరియు హజరే అస్వద్
మధ్యలో పఠించు దుఆ ... 149
118. సఫా మరియు మర్వహ్ కొండలపై నిలుచుని
చదువు దుఆలు ... 150

https://teluguislam.net



119. అరఫా రోజున (మైదానంలో) చేయు దుఆ ... 151
120. మషఅరే హరాం వద్ద చేయు దుఆ ... 152
121. జమరాత్ వద్ద ప్రతి కంకర రాయి విసురునపుడు పలుకు తక్బీర్ ... 152
122. ఆశ్చర్యము మరియు ఆనందం కలిగినపుడు చేయు దుఆ ... 153
123. సంతోషకరమైన వార్త విన్నపుడు ఏమి చేయాలి? ... 153
124. శరీరంలో బాధ కలిగినపుడు ఏమి అనాలి? ... 153
125. తన దిష్టి తగులుతుందని భయపడే వ్యక్తి చేయు దుఆ ... 154
126. భయాందోళనలు కలుగునపుడు ఏమనాలి? ... 154
127. జిబహ్ లేదా ఖుర్బానీ చేయునపుడు ఏమి పఠించాలి? ... 154
128. దుష్ట షైతానుల మాయోపాయాలను తరమడానికి ఏమి పఠించాలి?... 155
129. ఇస్తిగ్ ఫార్ మరియు తౌబా వచనాలు ... 156
130. సుబ్ హానల్లాహ్, అల్హమ్దులిల్లాహ్, లా ఇలాహ ఇల్లల్లాహ్ మరియు అల్లాహు అక్బర్ యొక్క ఘనత... 157
131. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం వారు తస్బీహ్ ఎలా చేసేవారు? ... 161
132. వివిధ రకాల పుణ్యాలు మరియు అతి ముఖ్యమైన ఆచరణలు ... 161

https://teluguislam.net



బిస్మిల్లాహ్ హిర్రహ్ మానిర్రహీమ్.

## ముందు మాట

నిస్సందేహంగా సమస్త స్తోత్రములు అల్లాహ్ కొరకే, మేము ఆయననే స్తుతిస్తున్నాము, ఆయననే సహాయం అర్థిస్తున్నాము. ఆయనను మాత్రమే క్షమాభిక్ష కోరుచున్నాము. మాకు మేము కల్గించుకునే కీడులనుండియూ, మా కర్మల చెడులనుండియూ మేము అల్లాహ్ శరణు కోరుచున్నాము.

అల్లాహ్ సన్మార్గం చూపినవారిని ఎవరూ మార్గభ్రషులను చేయలేరు. ఆయన ఎవరినైతే మార్గభ్రష్టులను చేస్తాడో వారిని ఎవరూ సన్మార్గంపై నడిపింపలేరు. అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేరని సాక్ష్యమిస్తున్నాను, మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క దాసుడు మరియు సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను. అల్లాహ్ ఆయనపై ఆయన కుటుంబీకులపై, ఆయన అనుచరులపై అలాగే ఖయామత్ వరకు ఉత్తమ రీతిలో ఆయనను అనుసరించిన వారందరిపై చాలా చాలా కారుణ్యం, శాంతి కురిపించుగాక!

ఈ చిరు పుస్తకం "అద్దిక్ర్ వద్దుఆ వల్ ఇలాజ్ బిర్రుఖా మినల్ కితాబి వస్సున్నహ్" అను నా పుస్తకం యొక్క సంక్షిప్త రూపము ప్రయాణములో తోడుగా తీసుకు వెళ్ళుటకు వీలుగా ఉంటుంది.

ఇందులో నేను దుఆ యొక్క "మతన్" మట్టుకే ఉంచాలని నిర్ణయించుకున్నాను. అలాగే ఒకటి లేదా రెండు సూచికలు మాత్రమే మూలము నుండి పొందుపరిచాను. ఎవరైనా సహాబీ యొక్క వివరాలు తెలుసుకోగోరిన వారు నా అసలు పుస్తకాన్ని చూడగలరు.

https://teluguislam.net



నేను అల్లాహ్‌తో ఆయన పేర్లు మరియు గుణ విశేషాలతో వేడుకుంటుంన్నాను. ఈ నా కృషిని తన ప్రీతి కొరకు మాత్రమే ప్రత్యేకించు కొనుగాక, దీని ద్వారా నాకు జీవితంలోనూ మరియు మరణించిన తర్వాత కూడా లాభము చేకూర్చుగాక, అలాగే ఈ పుస్తకాన్ని పఠించువారికి, ప్రకాశకులకు, మరియు ప్రచురణలో సహాయ సహకారాలు అందించిన వారందరికీ లాభము చేకూర్చేదిగా చేయుగాక. నిశ్చయంగా అల్లాహ్ తఆలా ఆ అధికారము గలవాడు మరియు కార్యసాధకుడు.

వసల్లల్లాహు వసల్లమ అలా నబియ్యినా ముహమ్మదిన్ వ అలా ఆలిహీ వ అస్‌హాబిహీ వమన్ తబిఅహుమ్ ఇలా యౌమిద్దీన్.

**రచయిత**

సఫర్ 1409 హిజ్రీ

https://teluguislam.net



## అల్లాహ్ నామస్మరణ యొక్క ఘనత

మీరు నన్ను జ్ఞాపకం పెట్టుకోండి. నేను మిమ్మల్ని జ్ఞాపకం పెట్టుకుంటాను. నాకు కృతజ్ఞతలు తెలుపండి. చేసిన మేలును మరవకండి (అల్ బఖర-152)[1].

ఓ విశ్వాసులారా! మీరు అత్యధికంగా అల్లాహ్‌ను స్మరించండి. (అల్ అహ్‌జాబ్-41)[2].

అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించే పురుషుల కొరకు మరియు అత్యధికంగా స్మరించే స్త్రీలకొరకు, అల్లాహ్, క్షమాపణ మరియు గొప్పపుణ్య ఫలితమును సిద్ధంచేసి ఉంచాడు (అల్ అహ్‌జాబ్-35)[3].

లోలోపల వినయంతోనూ, భయపడుతూనూ, బిగ్గరగా కాకుండా, నీ ప్రభువును ఉదయం మరియు సాయంత్రము స్మరించు. ఇంకా నిర్లక్ష్యం చేసేవారిలో నీవుచేరకు. (అల్ ఆరాఫ్-205)[4].

నబీ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇలా తెలిపారు: అల్లాహ్‌ను స్మరించువాడి ఉదాహరణ ఒక సజీవి లాంటిది. స్మరించని వాడి ఉదాహరణ ఒక నిర్జీవి లాంటిది (బుఖారీ)[5].

నబీ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు "నేను మీకు మీ ఆచరణలోకెల్లా ఉత్తమమైన ఆచరణ గురించి చెప్పనా! అది మీ చక్రవర్తి వద్ద అన్నింటికంటే

1. సూరతుల్ బఖర, ఆయత్ :152.
2. సూరతుల్ అహ్ జాబ్, ఆయత్ : 41.
3. సూరతుల్ అహ్ జాబ్, ఆయత్ : 35.
4. సూరతుల్ అలరాఫ్, ఆయత్ : 205.
5. అల్ బుఖారీ అల్ ఫతహ్ 11/208 మరియు ముస్లింలో "అల్లాహ్ ను స్మరించువాడి ఉదాహరణ ఒక సజీవిలాంటిది. స్మరించని వాడి ఉదాహరణ నిర్జీవి లాంటిది" అని ఉంది. 1/539.

https://teluguislam.net



పవిత్రమైనది, అన్నింటికన్నా ఉన్నతమైన స్థాయిని మీకు కలుగజేసేది, మీరు బంగారం మరియు వెండి దానం చేయడం కంటే ఉత్తమమైనది, అలాగే మీరు శత్రువులతో ఎదురై పోరాడుతూ మీరు వారి మెడలను నరికివేయడం మరియు వారు మీ మెడలను నరికివేయడం కంటే శ్రేష్టమైనది!" తప్పకుండా చెప్పండి అని అనుచరులు బదులిచ్చారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికారు: "అది అల్లాహ్ నామస్మరణ" (తిర్మిదీ 3-139, ఇబ్నుమాజ 2-316)[1].

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు : అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు: దాసుడు నా పట్ల ఎలా ఊహించుకుంటాడో నేనూ అతని పట్ల అలాగే ఉంటాను, అతను నన్ను స్మరిస్తే నేను అతనితో ఉంటాను. అతను మనసులో స్మరించినట్లయితే నేనూ నా మనసులో స్మరిస్తాను, అతను నన్ను సమావేశంలో జ్ఞాపకం చేస్తే నేను దానికంటే మంచి సమావేశంలో అతన్ని జ్ఞాపకం చేస్తాను. అతను నా వైపుకు ఒక జానెడు వస్తే నేను అతని వైపుకు ఒక మూరెడు వస్తాను, అతను ఒక మూరెడు నా వైపుకు వస్తే నేను అతని వైపుకు రెండు మూరలు వస్తాను. ఒక వేళ అతను నడిచి నా వైపుకు వస్తే నేను అతని వైపుకు పరుగెత్తుకుంటూ వస్తాను (బుఖారీ, ముస్లిం)[2].

అబ్దుల్లాహ్ బిన్ బుస్ర్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖిస్తున్నారు: ఒక అనుచరుడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్నవించుకున్నాడు. "నా పై ఇస్లాం ఆదేశాలు చాలా ఎక్కువైపోయాయి, మీరు నాకు ఏదైనా ఒక ముఖ్య విషయాన్ని సూచించండి, దాన్ని నేను చాలా శ్రద్ధగా ఆచరిస్తాను" ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు

1. అత్తిర్మిదీ 5/459, ఇబ్నుమాజహ్ 2/1245 చూడుము సహీహ్ ఇబ్ను మాజహ్ 2/316 మరియు సహీహ్ అత్తిర్మిదీ 3/139.

2. బుఖారీ 8/171, ముస్లిం 4/2061 పదాలు బుఖారీవి.

https://teluguislam.net



దానికి ఇలా బదులిచ్చారు: "నీ నాలిక ఎల్లప్పుడూ అల్లాహ్ స్మరణతో తడిగా ఉంచు. (తిర్మిదీ 3-139, ఇబ్నుమాజ 2-317)[1].

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారు: ఏవరైతే ఖుర్ఆన్ నుండి ఒక అక్షరం పారాయణం చేస్తారో అతనికి ఒక పుణ్యం లభిస్తుంది, ఆ పుణ్యం పది పుణ్యాలతో సమానం, నేను "అలిఫ్ లామ్ మీమ్" ఒక అక్షరము అని చెప్పడం లేదు. "అలిఫ్" ఒక అక్షరము "లామ్" ఒక అక్షరము "మీమ్" ఒక అక్షరము (తిర్మిదీ 5-175)[2].

ఉఖ్బా బిన్ ఆమిర్ (రది) ఉల్లేఖన : మేము "సుఫ్ఫహ్" స్థలములో కూర్చుని ఉండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు బయటికి వచ్చారు మరియు ఇలా అడిగారు. బుత్హాన్ లేదా అఖీఖ్ వెళ్ళి, ఎలాంటి పాపమూ మరియు సంబంధాలు త్రెంచుకోకుండా ఉండి అక్కడి నుండి లావైన మోపురాలు గల రెండు ఒంటెలను తీసుకురావడానికి మీలో ఎవరు కోరుకుంటారు? మేమందరము అలా కోరుకుంటాము అని జవాబు పలికాము. ఆయన ఇలా పలికారు మీలో ఎవరైనా మస్జిద్ వెళ్ళి అక్కడ అల్లాహ్ గ్రంథము నుండి రెండు ఆయతులు నేర్చుకొనినచో లేదా చదివినచో అవి అతనికి రెండు ఒంటెలకన్నా ఉత్తమమైనది. మూడు ఆయతులు మూడు ఒంటెలకన్నా ఉత్తమమైనది. మరియు నాలుగు ఆయతులు నాలుగు ఒంటెలకన్నా ఉత్తమమైనది. అలాగే ఎన్ని ఆయతులు చదివితే అన్ని ఒంటెలకన్నా ఉత్తమమైనది[3].

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచించారు : ఏ వ్యక్తి

1. అత్తిర్మిదీ 5/458, ఇబ్నుమాజహ్ 2/1246, చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/139 మరియు సహీహ్ ఇబ్నుమాజహ్ 2/317.

2. అత్తిర్మిదీ 5/175, చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/9, మరియు సహీహ్ అల్ జామిఅ అస్సఘీర్ 5/340.

3. ముస్లిం 1/553.

https://teluguislam.net



అయినా అల్లాహ్‌ను స్మరించనటువంటి సభలో కూర్చుంటే ఆ సభ అల్లాహ్ తరపున నష్టాన్ని పొందుటకు కారణమవుతుంది. మరియు ఏ వ్యక్తి అయినా అల్లాహ్ ను స్మరించనటువంటి స్థలములో పడుకుంటాడో ఆ స్థలము అతనికి అల్లాహ్ తరపున నష్టాన్ని పొందుటకు కారణమవుతుంది[1].

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచించారు: ఏదైనా ఒక సమూహం ఒక సభలో కూర్చొని అక్కడ అల్లాహ్‌ను జ్ఞాపకం చేయనిచో మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై "దరూద్ దుఆ" చదవనిచో, ఆ సభ వారికి నష్టాన్ని కలిగించడానికి కారణమవుతుంది. ఆయన (అల్లాహ్) తలిస్తే వారిని శిక్షించనూ వచ్చు లేదా క్షమించనూ వచ్చు (తిర్మిదీ 3-140)[2].

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచించారు: ఏ జాతి అయినా అల్లాహ్ ను స్మరించని సభ నుండి లేచినచో దుర్వాసన వెదజల్లే గాడిద శవం లాంటి దుర్వాసనతో లేస్తారు. మరియు అది వారి కొరకు పశ్చాత్తాపం చెందుటకు కారణమవుతుంది[3].

1. అబూదావూద్ 4/264, మరియు ఇతరులు చూడుము సహీహ్ అల్ జామిఅ 5/342.
2. అత్తిర్మిదీ చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/140.
3. అబూదావూద్ 4/264, అహ్మద్ 2/389 మరియు సహీహ్ అల్ జామిఅ 5/176 చూడుము.

https://teluguislam.net



## 1. నిద్ర నుండి మేల్కొన్న తర్వాతి దుఆలు

١ – «الْحَمْدُ للهِ الَّذِي أَحْيَانَا بَعْدَ مَا أَمَاتَنَا وَإِلَيْهِ النُّشُورُ»

**1. "అల్‌హమ్దు లిల్లాహిల్లదీ అహ్యానా బఅదమా అమాతనా వఇలైహిన్ నుషూర్"**[1]

చనిపోయిన తర్వాత మమ్మల్ని తరిగి బ్రతికించిన అల్లాహ్‌కే సమస్త స్తోత్రములు, మరియు ఆయన వైపునకే మనమంతా మరలిపోవలసి ఉన్నది. (బుఖారీ, ముస్లిం)

2. ప్రవక్త ముహమ్మద్ (స) బోధించారు: రాత్రి పూట మెలకువ వచ్చిన వారు:

٢ – «لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ، وَهُوَ عَلى كُلِّ شَيْءٍ قَدِيرٌ. سُبْحَانَ اللهِ، وَالْحَمْدُ للهِ، وَلَا إِلَهَ إِلَّا اللهُ، وَاللهُ أَكْبَرُ، وَلَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ العَلِيِّ العَظِيمِ، رَبِّ اغْفِرْ لِي».

**లా ఇలాహా ఇల్లల్లాహు వహ్దహు లా షరీక లహు, లహుల్ ముల్కు వలహుల్ హమ్దు, వహువ అలాకుల్లి షైఇన్ ఖదీర్. సుబ్‌హానల్లాహి, వల్ హమ్దు లిల్లాహి, వలా ఇలాహ ఇల్ల ల్లాహు వఅల్లాహు అక్బర్, వలా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లా హిల్ అలియ్యిల్ అదీమ్ రబ్బిగ్ ఫిర్లీ.**[2]

---

1. అల్ బుఖారీ అల్ ఫతహ్ 11/113 మరియు ముస్లిం 4/2083.

2. ఎవరికైనా రాత్రి మెలుకువ వచ్చినప్పుడు ఇలా పలికితే అతను క్షమించబడుతాడు.-

https://teluguislam.net



అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములు ఎవ్వరూ లేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వస్తోత్రములు ఆయనకే చెల్లును. ఆయనే అన్నింటిపై అధికారం కలవాడు. అల్లాహ్ పరిశుద్ధుడు సమస్త స్తోత్రములు అల్లాహ్ కొరకే. మరియు అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడు లేడు. అల్లాహ్ మహోన్నతుడు, మహాశక్తిశాలి అయిన అల్లాహ్ ప్రసాదించినది తప్ప ఎలాంటి శక్తి కాని, అధికారము కానీ మాకు లేదు. (బుఖారీ, ఇబ్నుమాజ 2-335).

٣- «الْحَمْدُ للهِ الَّذِي عَافَانِي فِي جَسَدِي، وَرَدَّ عَلَيَّ رُوحِي، وَأَذِنَ لِي بِذِكْرِهِ».

**3. అల్ హమ్దు లిల్లాహిల్లదీ ఆఫానీ ఫీజసదీ వ రద్ద అలైయ్య రూహీ వ అదిన లీ బిదిక్రిహి"**[1]

నాకు ఆరోగ్యాన్ని ప్రసాదించి, నా ఆత్మను నా వైపు తిరిగి పంపించి, ఆయనను స్మరించేందుకు అనుమతినిచ్చిన ఆ అల్లాహ్ కే సమస్త స్తోత్రములు. (తిర్మిదీ 2-144).

٤- ﴿إِنَّ فِي خَلْقِ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ وَٱخْتِلَٰفِ ٱلَّيْلِ وَٱلنَّهَارِ لَءَايَٰتٍ لِّأُو۟لِى ٱلْأَلْبَٰبِ ○ ٱلَّذِينَ يَذْكُرُونَ

-ఒకవేళ అతడు (వేడుకుంటే) దుఆ చేస్తే ఆమోదించబడును అతడికి (జవాబివ్వబడును). ఒకవేళ అతడు లేచి వదూ చేసి సలాహ్ నమాజు చేసినట్లయితే అతని నమాజు అంగీకరించబడును. అల్ బుఖారీ అల్ ఫతహ్ 3/39 వగైరా మరియు పదాలు ఇబ్నుమాజహ్ వి చూడండి సహీహ్ ఇబ్నుమజహ్ 2/335.

1. అత్తిర్మిదీ 5/473 మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/144.

https://teluguislam.net



ٱللَّهَ قِيَٰمًا وَقُعُودًا وَعَلَىٰ جُنُوبِهِمْ وَيَتَفَكَّرُونَ فِي خَلْقِ
ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ رَبَّنَا مَا خَلَقْتَ هَٰذَا بَٰطِلًا سُبْحَٰنَكَ
فَقِنَا عَذَابَ ٱلنَّارِ ○ رَبَّنَآ إِنَّكَ مَن تُدْخِلِ ٱلنَّارَ فَقَدْ
أَخْزَيْتَهُۥ وَمَا لِلظَّٰلِمِينَ مِنْ أَنصَارٍ ○ رَّبَّنَآ إِنَّنَا سَمِعْنَا
مُنَادِيًا يُنَادِي لِلْإِيمَٰنِ أَنْ ءَامِنُوا۟ بِرَبِّكُمْ فَـَٔامَنَّا ۚ رَبَّنَا
فَٱغْفِرْ لَنَا ذُنُوبَنَا وَكَفِّرْ عَنَّا سَيِّـَٔاتِنَا وَتَوَفَّنَا مَعَ
ٱلْأَبْرَارِ ○ رَبَّنَا وَءَاتِنَا مَا وَعَدتَّنَا عَلَىٰ رُسُلِكَ وَلَا تُخْزِنَا
يَوْمَ ٱلْقِيَٰمَةِ ۗ إِنَّكَ لَا تُخْلِفُ ٱلْمِيعَادَ ○ فَٱسْتَجَابَ لَهُمْ
رَبُّهُمْ أَنِّي لَآ أُضِيعُ عَمَلَ عَٰمِلٍ مِّنكُم مِّن ذَكَرٍ أَوْ أُنثَىٰ ۖ
بَعْضُكُم مِّنۢ بَعْضٍ ۖ فَٱلَّذِينَ هَٰجَرُوا۟ وَأُخْرِجُوا۟ مِن دِيَٰرِهِمْ
وَأُوذُوا۟ فِي سَبِيلِي وَقَٰتَلُوا۟ وَقُتِلُوا۟ لَأُكَفِّرَنَّ عَنْهُمْ
سَيِّـَٔاتِهِمْ وَلَأُدْخِلَنَّهُمْ جَنَّٰتٍ تَجْرِي مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ
ثَوَابًا مِّنْ عِندِ ٱللَّهِ ۗ وَٱللَّهُ عِندَهُۥ حُسْنُ ٱلثَّوَابِ ○ لَا
يَغُرَّنَّكَ تَقَلُّبُ ٱلَّذِينَ كَفَرُوا۟ فِي ٱلْبِلَٰدِ ○ مَتَٰعٌ قَلِيلٌ ثُمَّ
مَأْوَىٰهُمْ جَهَنَّمُ ۚ وَبِئْسَ ٱلْمِهَادُ ○ لَٰكِنِ ٱلَّذِينَ ٱتَّقَوْا۟ رَبَّهُمْ

https://teluguislam.net



لَهُمْ جَنَّٰتٌ تَجْرِى مِن تَحْتِهَا ٱلْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَا نُزُلًا
مِّنْ عِندِ ٱللَّهِ ۗ وَمَا عِندَ ٱللَّهِ خَيْرٌ لِّلْأَبْرَارِ ○ وَإِنَّ مِنْ أَهْلِ
ٱلْكِتَٰبِ لَمَن يُؤْمِنُ بِٱللَّهِ وَمَآ أُنزِلَ إِلَيْكُمْ وَمَآ أُنزِلَ
إِلَيْهِمْ خَٰشِعِينَ لِلَّهِ لَا يَشْتَرُونَ بِـَٔايَٰتِ ٱللَّهِ ثَمَنًا
قَلِيلًا ۚ أُو۟لَٰٓئِكَ لَهُمْ أَجْرُهُمْ عِندَ رَبِّهِمْ ۗ إِنَّ ٱللَّهَ
سَرِيعُ ٱلْحِسَابِ ○ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱصْبِرُوا۟
وَصَابِرُوا۟ وَرَابِطُوا۟ وَٱتَّقُوا۟ ٱللَّهَ لَعَلَّكُمْ تُفْلِحُونَ ۞

**4.** ఇన్న ఫీ ఖల్ఖిస్ సమావాతి వల్ అర్‌ది వఖ్ తిలాఫిల్ లైలి వన్నహారి లఆయాతిల్ లిఊలిల్ అల్బాబ్. అల్లదీన యద్కురూ నల్లాహ ఖియామన్‌వ ఖువూదన్ వ అలాజునూబిహిం వయతఫక్కరూన ఫీ ఖల్ఖిస్ సమావాతి వల్ అర్జి. రబ్బనా మా ఖలఖ్త హాదా బాతిలన్ సుబ్హానక ఫఖినా అదాబన్నార్. రబ్బనా ఇన్నక మన్ తుద్ఖిలిన్నార ఫఖద్ అఖ్‌జైతహు వమా లిద్దాలిమీన మిన్ అన్సార్ రబ్బనా ఇన్ననా సమీనా మనాది యయ్యునాది లల్‌ఈమాని అన్ ఆమినూ బిరబ్బికుమ్ ఫఆమన్నా రబ్బనా ఫగ్ ఫిర్‌లనా దునూబనా వకఫ్ఫిర్ అన్నా సయ్యిఆతినా వతవఫ్ఫనా మఅల్ అబ్‌రార్. రబ్బనా వ ఆతినా మా సమిత్‌నా మునాది యయ్యునాదీ లిల్‌ఈమాని అన్ ఆమినూ బిరబ్బికుమ్ ఫఆమన్నా, రబ్బనా ఫగ్ ఫిర్‌లనా దునూబనా వకఫ్ఫిర్ అన్నా సయ్యిఆతినా వతవఫ్ఫనా మఅల్ అబ్‌రార్. రబ్బనా వ ఆతినా

https://teluguislam.net



**మా వఅత్తనా అలా రుసులిక వలా తుఖ్జినా యౌమల్ ఖియామతి ఇన్నక లా తుఖ్లిఫుల్ మీఆద్. ఫస్తజాబ లహుమ్ రబ్బుహుమ్ ఇన్నీ లా ఉదీఉ అమల ఆమిలిన్ మిన్కుమ్ మిన్ దకరిన్ అవ్ ఉన్సా బఅదుకుమ్ మిమ్ బఅదిన్ ఫల్లదీన హాజరూ వ ఉఖ్రిజూ మిన్దియారిహిమ్ వ ఊదూ ఫీ సబీలీ వ ఖాతలూ వ ఖుతిలూ ల ఉకఫ్ఫిరన్న అన్హుమ్ సయ్యిఆతిహిమ్ వల ఉద్ఖిలన్నహుమ్ జన్నాతిన్ తజ్రీ మిన్ తహతిహల్ అన్హారు సవాబన్ మిన్ ఇన్దిల్లాహి వల్లాహు ఇన్దహూ హుస్నుస్సవాబ్. లా యగుర్రన్నక తఖల్లుబుల్లదీన కఫరూ ఫిల్ బిలాద్. మతాఉన్ ఖలీలున్ సుమ్మ మత్వాహుమ్ జహన్నము వబిఁసల్ మిహాద్. లాకినిల్లదీనత్తఖవ్ రబ్బహుమ్ లహుమ్ జన్నాతున్ తజ్రీ మిన్ తహతిహల్ అన్హారు ఖాలిదీన ఫీహా, నుదులన్ మిన్ ఇన్దిల్లాహి వమా ఇన్దల్లాహు ఖయ్రున్ లిల్అబ్రార్. వఇన్న మిన్ అహ్లిల్ కితాబి లమన్ యుఁమిను బిల్లాహి వమా ఉన్జిల ఇలయ్కుమ్ వమా ఉన్జిల ఇలయ్హిమ్ ఖాషిఈన లిల్లాహి లా యష్తరూన బిఆయాతిల్లాహి సమనన్ ఖలీలన్ ఉలాఇక లహుమ్ అజ్రుహుమ్ ఇన్ద రబ్బిహిమ్ ఇన్నల్లాహ సరీఉల్ హిసాబ్. యా అయ్యుహల్లదీన ఆమనుస్బిరూ వసాబిరూ వరాబితూ వత్తఖుల్లాహ లఅల్లకుమ్ తుఫ్లిహూన్.**[1]

నిశ్చయంగా భూమీ ఆకాశాల సృష్టిలో రేయింబవళ్ళు ఒక దాని తరువాత ఒకటి రావడంలో, నిలుచున్నా, కూర్చున్నా, పరుండినా అన్ని వేళలా అల్లాహ్‌ను స్మరించే వారునూ, భూమీ ఆకాశాల నిర్మాణం గురించి చింతన చేసేవారునూ, అయిన వివేక వంతులకు ఎన్నో సూచనలు ఉన్నాయి. (వారు అప్రయత్నంగా ఇలా అంటారు) ఓ మా ప్రభూ! ఇదంతా నీవు

1. సూరహ్ ఆలి ఇమ్రాన్, ఆయత్ లు, 190 నుండి 200ల వరకు, అల్ బుఖారీ అల్ ఫతహ్ 8/237 మరియు ముస్లిం 1/530.

https://teluguislam.net



వ్యర్థంగా, లక్ష్యరహితంగా సృషించలేదు. నీవు పరిశుద్ధుడువు కాబట్టి నిష్ఫల కార్యాలు చెయ్యవు. కనుక ఓ మా ప్రభూ! మమ్మల్ని నరక బాధ నుండి కాపాడు. నీవు ఏవడినైతే నరకంలో పడవేస్తావో వాణ్ణి వాస్తవానికి అధోగతికీ, అవమానానికీ గురి చేసినట్లే. ఇక ఇటువంటి దుర్మార్గులకు సహాయం చేసే వాడెవ్వడూ ఉండడు. ఓ మా ప్రభూ! మేము విశ్వాసం వైపునకు పిలిచేవాని పిలుపును విన్నాము. మీ ప్రభువును విశ్వసించండి అని అతను అనేవాడు. మేము అతని సందేశాన్ని స్వీకరించాము. కనుక మా స్వామీ! మేము చేసిన తప్పులను మన్నించు. మాలో ఉన్న చెడులను దూరం చెయ్యి. సజ్జనులతో పాటు మా జీవితానికి ముగింపు ప్రసాదించు. ఓ మా ప్రభూ! నీవు నీ ప్రవక్తల ద్వారా చేసినటువంటి బాసలను మా విషయంలో నెరవేర్చు. ప్రళయం నాడు మమ్మల్ని పరాభవానికి గురి చెయ్యకు. నిస్సందేహంగా నీవు నీ వాగ్దానాలకు భిన్నంగా వ్యవహరించవు. సమాధానంగా వారి ప్రభువు ఇలా అన్నాడు : " మీ లోని ఎవరి శ్రమను నేను వృధాగా పోనివ్వను పురుషుడైనా స్త్రీ అయినా మీరంతా ఒకే రాశికి చెందిన వారు. కనుక నా కొరకు తమ దేశాన్ని విడిచిపెట్టినవారు నా మార్గంలో తమ గృహాల నుండి గెంటివేయబడిన వారు, హింసించబడినవారు, నా కొరకు పోరాడి చంపబడిన వారు – అటువంటి వారి తప్పులన్నింటినీ నేను క్షమిస్తాను. క్రింద సెలయేళ్ళు ప్రవహించే ఉద్యానవనాలలోకి వారిని ప్రవేశింపజేస్తాను". ఇది అల్లాహ్ వద్ద వారికి లభించే ప్రతిఫలం – ఉత్తమమైన ప్రతిఫలం అల్లాహ్ వద్దనే ఉంది. ప్రవక్తా! ప్రపంచ దేశాలలో ఉన్నటువంటి అవిశ్వాసులు దర్జాగా తిరుగాడటం నిన్ను మోసంలో పడవేయరాదు. అది కేవలం కొన్ని రోజుల జీవితపు కొద్దిపాటి సుఖం మాత్రమే. తరువాత వారంతా నరకానికి పోతారు. అది అధ్వాన్నమైన నివాస స్థలం. దీనికి భిన్నంగా తమ ప్రభువుకు

https://teluguislam.net



భయపడుతూ జీవితం గడిపేవారి కొరకు, క్రింద కాలువలు ప్రవహించే తోటలు ఉన్నాయి. ఆ తోటలలో వారు కలకాలం ఉంటారు. ఇది అల్లాహ్ తరఫు నుండి వారికి లభించే ఆతిథ్యం. అల్లాహ్ వద్ద ఉన్నదే సజ్జనుల కొరకు అన్నింటికంటే శ్రేష్ఠమైనది. గ్రంథ ప్రజలలో కూడా కొందరు అల్లాహ్‌ను విశ్వసిస్తారు. నీ వైపునకు పంపబడిన ఈ గ్రంథాన్ని విశ్వసిస్తారు. స్వయంగా వారి వైపునకు ఇది వరకు పంపబడిన గ్రంథాన్ని కూడా విశ్వసిస్తారు. అల్లాహ్ సమక్షంలో వినమ్రులౌతారు. అల్లాహ్ ఆయతులను. స్వల్పమైన మూల్యానికి అమ్మరు. వారి ప్రతిఫలం వారి ప్రభువు వద్ద ఉంది. అల్లాహ్ లెక్క తీసుకోవటంలో ఆలస్యం చేయడు. విశ్వాసులారా! సహనంతో వ్యవహరించండి. అసత్యవాదుల ముందు పరాక్రమం చూపండి. సత్య సేవ కొరకు సిద్ధంగా ఉండండి. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. తద్వారా మీరు సాఫల్యం పొందే అవకాశం ఉంది. (అల్ ఇమ్రాన్ 190-200)

## 2. వస్త్రాలు ధరించునపుడు చేయు దుఆ

٥- «الْحَمْدُ للهِ الَّذِي كَسَانِي هَذَا (الثَّوبَ) وَرَزَقَنِيهِ مِنْ غَيْرِ حَوْلٍ مِنِّي وَلَا قُوَّةٍ . . .».

**5. అల్ హమ్దు లిల్లాహిల్లదీ కసానీ హాద(స్సౌబ) వరదఖనీహి మిన్ గైరి హౌలిన్ మిన్నీ వలా ఖువ్వతిన్.**[1]

నాకు ఈ వస్త్రములు ధరింపజేసిన మరియు నా శక్తి సామర్థ్యాల ప్రమేయం లేకుండా నాకు వాటిని ప్రసాదించిన ఆ అల్లాహ్ కే సమస్త స్తోత్రములు. (తిర్మిజి, ఇబ్నుమాజ, ఇర్వాఉల్ గలీల్ 7-47)

1. దీనిని అహ్లుస్సునన్ ఉల్లేఖించారు. అన్నిసాఈ తప్ప చూడుము ఇర్వా ఉల్‌గలీల్ 4/47.

https://teluguislam.net



## 3. నూతన వస్త్రాలు ధరించునపుడు చేయు దుఆ

٦- «اللَّهُمَّ لَكَ الْحَمْدُ أَنْتَ كَسَوْتَنِيهِ، أَسْأَلُكَ مِنْ خَيْرِهِ وَخَيْرِ مَا صُنِعَ لَهُ، وَأَعُوذُ بِكَ مِنْ شَرِّهِ وَشَرِّ مَا صُنِعَ لَهُ».

**6. అల్లాహుమ్మ లకల్ హమ్దు అన్త కసౌతనీహి అస్ అలుక మిన్ ఖైరిహీ వ ఖైర మా సునిఅ లహూ, వ అవూదు బిక మిన్ షర్రిహీ వ షర్రిం మా సునిఅ లహ్.**[1]

ఓ అల్లాహ్! సమస్త స్తోత్రములు నీకే చెందును. నీవే నాకు వాటిని తొడిగించావు, దీని వల్ల మేలును మరియు ఏమేలు కొరకైతే ఇవి తయారు చేయబడ్డాయో ఆ మేలును ప్రసాదించమని నిన్ను వేడుకుంటున్నాను. అలాగే దీని కీడు నుండి మరియు ఏ కీడు కొరకైతే ఇవి తయారు చేయబడ్డాయో వాటి కీడు నుండి నీ శరణు వేడుకుంటున్నాను (అబూదావూద్, తిర్మిదీ).

## 4. నూతన వస్త్రాలు ధరించేవారి కోసం చేయు దుఆ

٧- «تُبْلِي وَيُخْلِفُ اللهُ تَعَالَى».

**7. తుబ్లీ వయఖ్లిఫుల్లాహు తఆలా.**[2]

నీవు దానిని (ధరించి) పాతవిగా చేయుదువు గాక మరియు అల్లాహ్ దానిని (ఇంకొక దానితో) మార్చివేయు గాక. (అబూ దావూద్ 4-41).

1. అబుదావూద్, అత్తిర్మిదీ, అల్‌బగవీ మరియు అల్‌బానియొక్క సంక్షిప్త షమాఇల్ అత్తిర్మిదీ పుట 47 చూడుము.

2. 4/41 అబుదావూద్ ఉల్లేఖించారు, మరియు చూడుము సహీ అబుదావూద్ 2/760.

https://teluguislam.net



٨- «الْبَسْ جَدِيدًا، وَعِشْ حَمِيدًا، وَمُتْ شَهِيدًا».

**8. ఇల్‌బిస్ జదీదన్ వ ఇష్ హమీదన్ వ ముత్ షహీదన్**[1]

కొత్తవి ధరించు. ప్రశంసార్హమైన జీవితం గడుపు మరియు షహీద్ గా మరణించు (ఇబ్నుమాజ 2-275).

## 5. వస్త్రాలు విప్పునపుడు ఏమనాలి?

జిన్ను యొక్క కళ్ళు మరియు ఆదము సంతానము యొక్క మర్మాంగాల మధ్య అడ్డు కొరకు ఇలా అనాలి.

٩- «بِسْمِ اللهِ».

**9. "బిస్మిల్లాహ్"** [2]

అల్లాహ్ పేరుతో (తిర్మిదీ 2-505).

## 6. మరుగు దొడ్డిలోనికి ప్రవేశించే ముందు పఠించు దుఆ

١٠- «[بِسْمِ اللهِ] اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْخُبُثِ وَالْخَبَائِثِ».

**10. బిస్మిల్లాహి అల్లాహుమ్మ ఇన్నీ అవూదుబిక మినల్ ఖుబుసి వల్ ఖబాయిస్.**[3]

---

1. ఇబ్నుమాజహ్ 2/1178 మరియు అల్ బగవీ 12/41, చూడుము సహీ ఇబ్నుమాజహ్ 2/275.
2. అత్తిర్మిదీ 2/505 వగైరా మరియు అల్ ఇర్వా సంఖ్య 50, మరియు చూడుము సహీహ్ అల్ జామిఅ 3/230.
3. 1/45 దీనిని బుఖారీ ఉల్లేఖించారు. మరియు ముస్లిం 1/283 ఆరంభములో అదనంగా "బిస్మిల్లాహ్" సఈద్ బిన్ మన్సూర్ వివరణ లోనిది. చూడుము ఫత్హుల్ బారీ 1/244.

https://teluguislam.net


"అల్లాహ్ పేరుతో" ఓ అల్లాహ్ నేను అపరిశుభ్రమైన స్త్రీ పురుష జిన్నాతుల నుండి నీ శరణు కోరుచున్నాను. (బుఖారీ, ముస్లిం).

## 7. మరుగు దొడ్డి నుండి వెలుపలికి వచ్చిన తరువాత పఠించు దుఆ

11. "గుఫ్రానక"[1] ١١ – «غُفْرَانَكَ».

ఓ అల్లాహ్! నన్ను క్షమించు (తిర్మిదీ, అబూ దావూద్).

## 8. వుజూ చేయుటకు ముందు పఠించు దుఆ

12. "బిస్మిల్లాహి" [2] ١٢ – «بِسْمِ اللهِ».

అల్లాహ్ పేరుతో (ఇబ్నుమాజ, అబూ దావూద్).

## 9. వుజూ పూర్తి చేసిన తరువాత పఠించు దుఆలు

١٣ – «أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ ...».

**13. అష్ హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ లా షరీక లహూ వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహూ.**[3]

అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడని ఆయన ఒక్కడేనని ఆయనకు సాటి ఎవరూ లేరని మరియు ప్రవక్త ముహమ్మద్ (స) అల్లాహ్ దాసుడు మరియు సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను (ముస్లిం).

---

1. దీనిని అహ్లుస్సునన్ ఉల్లేఖించారు అన్నిసాఈ తప్ప, "ఆమాల్ అల్‌యౌమి వల్లైలహ్"లో దీనిని ఉల్లేఖించారు చూడండి జాదుల్ మఆద్ వివరణ 2/386.
2. అబుదావూద్, ఇబ్నుమాజాహ్, అహ్మద్ మరియు చూడుము ఇర్వాఉల్ గలీల్ 1/122.
3. ముస్లిం 1/209.

https://teluguislam.net



١٤- «اللَّهُمَّ اجْعَلْنِي مِنَ التَّوَّابِينَ وَاجْعَلْنِي مِنَ الْمُتَطَهِّرِينَ».

**14. అల్లాహుమ్మజ్ అల్నీ మనత్తవ్వాబీన వజ్అల్నీ మినల్ ముత తహ్హిరీన్.**[1]

ఓ అల్లాహ్! నన్ను పశ్చాత్తాప పడేవారిలోను, పరిశుభ్రత పాటించే వారిలోనూ చేర్చు (తిర్మిదీ 1-18).

١٥- «سُبْحَانَكَ اللَّهُمَّ وَبِحَمْدِكَ، أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا أَنْتَ، أَسْتَغْفِرُكَ وَأَتُوبُ إِلَيْكَ».

**15. సుబ్హానకల్లాహుమ్మ వ బిహమ్దిక అష్హదు అన్ లా ఇలాహ ఇల్లాఅన్త, అస్తగ్ ఫిరుక వఅతూబు ఇలైక.**[2]

ఓ అల్లాహ్! నీవు పవిత్రుడవు మరియు సకల స్తోత్రాలు నీ కొరకే. నీవు తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవరూ లేరు అని సాక్ష్యమిస్తున్నాను. పశ్చాత్తాప పడి నీతో క్షమాపణ కోరుతున్నాను మరియు నీ వైపునకే మరలుచున్నాను. (ఇర్వావుల్ గలీల్ 1-135).

## 10. ఇంటి నుండి బయలుదేరునపుడు పఠించు దుఆ

١٦- [١]«بِسْمِ اللهِ، تَوَكَّلْتُ عَلَى اللهِ، وَلَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ».

**16. బిస్మిల్లాహి తవక్కల్తు అలల్లాహి, లా హౌలా వలా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్.**[3]

1. అత్తిర్మిదీ 1/78 మరియు సహీహ్ అత్తిర్మిదీ 1/18 చూడుము.
2. అన్నిసాఈ "ఆమాల్ అల్యౌమి వల్లైలహ్"లో పుట 173 మరియు చూడుము ఇర్వాఉల్గలీల్ 1/135, 3/94.
3. అబుదావూద్ 4/325, అత్తిర్మిదీ 5/490 మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/151.

https://teluguislam.net



అల్లాహ్ పేరుతో (బయలు దేరుచున్నాను) నేను అల్లాహ్ నే నమ్ముకున్నాను, నష్టం చేకూర్చే శక్తి, ప్రయోజనం చేకూర్చే సామర్థ్యం అల్లాహ్ కు తప్ప మరెవ్వరికి లేదు. (తిర్మిదీ 3-151).

١٧- «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ أَنْ أَضِلَّ، أَوْ أُضَلَّ، أَوْ أَزِلَّ، أَوْ أُزَلَّ، أَوْ أَظْلِمَ، أَوْ أُظْلَمَ، أَوْ أَجْهَلَ، أَوْ يُجْهَلَ عَلَيَّ».

**17. అల్లాహుమ్మ ఇన్నీ అవూదు బిక అన్ అదిల్ల, అవ్ ఉదల్ల, అవ్ అజిల్ల, అవ్ ఉజల్ల, అవ్ అద్లిమ అవ్ ఉద్లమ, అవ్ అజహాల అవ్ యుజ్హాల అలయ్య.**[1]

ఓ అల్లాహ్! నేను మార్గభ్రష్టుడిని కాకుండా నన్నెవరూ మార్గభ్రష్టుణ్ణి గావించకుండా, నేను సత్యమార్గము నుండి జారిపోకుండా, ఇతరులు నన్ను జార్చకుండా, నాపై ఇంకెవరూ దౌర్జన్యం చేయకుండా, నేను మూర్ఖంగా ప్రవర్తించకుండా నాపట్ల ఇతరులెవ్వరూ మూర్ఖంగా ప్రవర్తించకుండా, నేను నీ శరణు కోరుచున్నాను (తిర్మిదీ 3-152, ఇబ్నుమజా 2-336).

## 11. ఇంటి లోనికి ప్రవేశించునపుడు పఠించు దుఆ

١٨- «بِسْمِ اللهِ وَلَجْنَا، وَبِسْمِ اللهِ خَرَجْنَا، وَعَلَى اللهِ رَبِّنَا تَوَكَّلْنَا، ثُمَّ لِيُسَلِّمْ عَلَى أَهْلِهِ».

**18. బిస్మిల్లాహి, వలజ్నా వ బిస్మిల్లాహి ఖరజ్నా, వ అలల్లాహి రబ్బినా**

1. అహ్లుస్సునన్, చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/152 మరియు సహీహ్ ఇబ్ను మాజాహ్ 2/336.

https://teluguislam.net



**తవక్కల్నా.**[1]

అల్లాహ్ పేరుతో ప్రవేశించాము, అల్లాహ్ పేరుతోనే బయటకు వెళ్ళాము, మరియు మా ప్రభువునే నమ్ముకున్నాము. (అబూ దావూద్). ఆ పిదప ఇంటి వారిపై సలాం పంపాలి.

## 12. మస్జిద్ వైపుకు బయలుదేరునపుడు పఠించు దుఆ

١٩- «اللَّهُمَّ اجْعَلْ فِي قَلْبِي نُورًا، وَفِي لِسَانِي نُورًا، وَفِي سَمْعِي نُورًا، وَفِي بَصَرِي نُورًا، وَمِنْ فَوْقِي نُورًا، وَمِنْ تَحْتِي نُورًا، وَعَنْ يَمِينِي نُورًا، وَعَنْ شِمَالِي نُورًا، وَمِنْ أَمَامِي نُورًا، وَمِنْ خَلْفِي نُورًا، وَاجْعَلْ فِي نَفْسِي نُورًا، وَأَعْظِمْ لِي نُورًا، وَعَظِّمْ لِي نُورًا، وَاجْعَلْ لِي نُورًا، وَاجْعَلْنِي نُورًا، اللَّهُمَّ أَعْطِنِي نُورًا، وَاجْعَلْ فِي عَصَبِي نُورًا، وَفِي لَحْمِي نُورًا، وَفِي دَمِي نُورًا، وَفِي شَعْرِي نُورًا، وَفِي بَشَرِي نُورًا» [«اللَّهُمَّ اجْعَلْ لِي نُورًا فِي قَبْرِي.. وَنُورًا فِي عِظَامِي»] [«وَزِدْنِي

1. దీనిని అబుదావూద్ ఉల్లేఖించారు 4/325 తుహ్ఫతుల్ అఖ్యార్ పుట 28లో, అల్లామా ఇబ్నుబాజ్ హసన్ పరంపరతో మరియు సహీహ్ లో (ఒకవేళ మనిషి తన ఇంట్లో ప్రవేశించునప్పుడు, మరియు అతను భోజనం చేస్తున్నప్పుడు అల్లాహ్ ను స్మరించినట్లయితే, సైతాను తన అనుచరులతో మీ కొరకు రాత్రి గడపటానికి చోటులేదు మరియు రాత్రి భోజనమూ లేదు అని అంటాడు) ముస్లిం సంఖ్య 2018.

https://teluguislam.net



نُورًا، وَزِدْنِي نُورًا، وَزِدْنِي نُورًا»] [«وَهَبْ لِي نُورًا عَلَى نُورٍ»].

**19.** అల్లహుమ్మజ్అల్ ఫీ ఖల్బీ నూరన్, వ ఫీ లీసానీ నూరన్, వ ఫీ సమ్ఈ నూరన్, వ ఫీ బసరీ నూరన్, వ మిన్ ఫౌఖీ నూరన్, వ మిన్ తహ్తీ నూరన్, వ అన్ యమీనీ నూరన్, వ అన్ షిమాలీ నూరన్, వమిన్ అమామీ నూరన్, వమిన్ ఖల్ఫీ నూరన్, వజ్అల్ ఫీ నఫ్సీ నూరన్, వ అఅదిములీ నూరన్, వ అద్దిము లీ నూరన్, వజ్అల్ లీ నూరన్, వజ్అల్నీ నూరన్, అల్లాహుమ్మ ఆతినీ నూరన్, వజఅల్ ఫీ అసబీ నూరన్, వ ఫీ లహ్మ్ మీ నూరన్, వఫీ దమీ నూరన్, వ ఫీ షఅరీ నూరన్, వ ఫీ బషరీ నూరన్.[1] (అల్లాహుమ్మ అజ్అల్ లీ నూరన్ ఫీ ఖబ్రీ ... వ నూరన్ ఫీ ఇదామీ)[2] (వ జిద్ నీ నూరన్, వ జిద్ నీ నూరన్, వ జిద్ నీ నూరన్)[3] (వహబ్ లీ నూరన్ ఆలా నూరిన్).[4]

ఓ అల్లాహ్! నా హృదయంలో వెలుగును నింపు, నా నాలుకలోనూ, నా చెవులలోనూ, నా కళ్ళలోనూ వెలుగును నింపుము. నా పైనుండీ, క్రింది నుండీ, ముందు నుండీ, వెనుక నుండీ నాకు కాంతిని ప్రసాదించు. ఓ

1. చూడుము : ఈ పదాలన్ని అల్ బుఖారీలో 11/116 సంఖ్య 6316, మరియు ముస్లిం 1/526, 529, 530 మరియు సంఖ్య 763.
2. అత్తిర్మిదీ 3419 సంఖ్య, 5/483.
3. అల్ అదబ్ అల్ ముఫ్రద్ లో అల్ బుఖారీ సంఖ్య 695 పుట 285లో దీనిని ఉల్లేఖించారు, మరియు దీని సనదులు సహీహుల్ అదబ్ అల్ ముఫ్రద్ సంఖ్య 536 సత్యమైనవేనని అల్బానీ అన్నారు.
4. దీనిని ఇబ్ను హజర్ ఫత్హుల్ బారీలో ప్రస్తావించారు మరియు ఇబ్ను ఆసిం కితాబుద్దుఆలో పేర్కొన్నారని తెలిపారు. చూడుము అల్ ఫతహ్ 11/118, మరియు వివిధ ఉల్లేఖనాల నుండి 25 విషయాలు సమకూర్చబడినవని తెలియజేశారు.

https://teluguislam.net



అల్లాహ్! నాలో వెలుగును నింపుము. నాకు చాలా వెలుగును ప్రసాదించు, నాకు చాలా అధికంగా వెలుగును ప్రసాదించు. నా కొరకు వెలుగును ప్రసాదించు, నన్ను కూడా వెలుగును చేయి. ఓ అల్లాహ్ నాకు వెలుగును ప్రసాదించు. నా నరాలలో వెలుగును నింపుము, నా మాంసములో వెలుగును నింపుము, నా రక్తములో వెలుగును నింపుము, నా వెంట్రుకలలో వెలుగును నింపుము, నా చర్మములోనూ వెలుగును నింపుము. (ఓ అల్లాహ్ నా ఖబ్ర్‌లో వెలుగును నింపుము, నా ఎముకలలోనూ వెలుగును నింపుము.) (నాకు వెలుగును హెచ్చింపుము, నాకు వెలుగును హెచ్చింపుము, నాకు వెలుగును హెచ్చింపుము.) (నాకు వెలుగుపై వెలుగును ప్రసాదించుము.) (బుఖారీ, ముస్లిం).

## 13. మస్జిద్ లోనికి ప్రవేశించునపుడు పఠించు దుఆ

٢٠- «أَعُوذُ بِاللهِ الْعَظِيمِ، وَبِوَجْهِهِ الْكَرِيمِ، وَسُلْطَانِهِ الْقَدِيمِ، مِنَ الشَّيْطَانِ الرَّجِيمِ». [بِسْمِ اللهِ، وَالصَّلاَةُ] [وَالسَّلاَمُ عَلى رَسُولِ اللهِ] «اللَّهُمَّ افْتَحْ لِي أَبْوابَ رَحْمَتِكَ».

**20. అఊదు బిల్లాహిల్ అదీమ్ వ బివజ్హి హిల్ కరీమ్. వ సుల్తానిహిల్ ఖదీమ్, మినష్ షైతా నిర్రజీమ్.[1] 'బిస్మిల్లాహి వస్సలాతు[2] వస్సలాము అలా రసూలిల్లాహి,[3] అల్లాహుమ్మఫ్ తహ్లీ అబ్‌వాబ రహ్మతిక్.[4]**

1. అబుదావూద్ మరియు చూడుము సహీహ్ అల్ జామిఅ్ సంఖ్య 4591.
2. ఇబ్ను సిన్ని సంఖ్య 88లో ఉల్లేఖించారు మరియు అల్బానీ హసన్ అని ఋజువు చేశారు.
3. అబుదావూద్ 1/126 మరియు చూడుము సహీహ్ అల్ జామిఅ 1/528.

https://teluguislam.net



శపించబడిన షైతాన్ బారి నుండి సర్వోత్తముడైన, కారుణ్యంతో నిండిన ముఖము గల, సర్వశక్తిశాలి అయిన అల్లాహ్ శరణు వేడుచున్నాను. అల్లాహ్ పేరుతో ప్రవేశిస్తున్నాను. అల్లాహ్ సందేశహరునిపై శాంతి మరియు శుభాలు కురియుగాక, ఓ అల్లాహ్ నా కొరకు నీ కరుణా కటాక్షాల ద్వారములు తెరియుము. (అబూ దావూద్, సహీహ్ కలిముత్ తయ్యిబ్ – అల్‌బానీ).

హజ్రత్ ఫాతిమా ఉల్లేఖన ప్రకారం: **"అల్లాహుమ్మగ్ ఫిర్లీ జునూబీ వఫ్తహ్లీ అబ్‌వాబ రహ్మతిక్"** లాంటి పదాలు కూడా చదివేవారు (ముస్లిం, ఇబ్నుమాజ 1-128-129).

## 14. మస్జిద్ నుండి బయటకు పోవునపుడు పఠించు దుఆ

٢١- «بِسْمِ اللهِ وَالصَّلاَةُ وَالسَّلاَمُ عَلى رَسُولِ اللهِ، اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ مِنْ فَضْلِكَ، اللَّهُمَّ اعْصِمْنِي مِنَ الشَّيْطَانِ الرَّجِيمِ».

**21. బిస్మిల్లాహి వస్సలాతు వస్సలాము అలా రసూలిల్లాహి, అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుక మిన్ ఫజ్‌లిక, అల్లాహుమ్మ ఆసిమ్నీ మినష్షైతానిర్రజీమ్.**[5]

అల్లాహ్ పేరుతో బయటకు వెళ్ళుచున్నాను. అల్లాహ్ సందేశహరునిపై

4. ముస్లిం 1/494. మరియు సునన్ ఇబ్ను మాజాహ్‌లో ఫాతిమా రదియల్లాహు అన్హా హదీథ్ నుండి అల్లాహుమ్మగ్ఫిర్ లీ జునూబీ వఫ్తహ్ లీ అబ్వాబ రహ్మతిక అల్బానీ సహీహ్ అని ఋజువు పరిచారు, సాక్ష్యం కొరకు సహీహ్ ఇబ్నుమాజాహ్ 1/128-129ని చూడండి.
5. పైన ఇవ్వబడిన సంఖ్య (20) ని చూడుము, ఇంకా అధికంగా (అల్లాహుమ్మ అసిమ్‌ని మినష్షైతానిర్రజీం) ఇబ్నుమాజహ్. సహీహ్ ఇబ్నుమాజహ్ 1/129.

https://teluguislam.net



శాంతి మరియు శుభాలు కురియుగాక, ఓ అల్లాహ్ నేను నీ అనుగ్రహాన్ని కోరుచున్నాను. ఓ అల్లాహ్! శపించబడిన షైతాన్ బారినుండి నన్ను రక్షించు (ఇబ్ను మాజ 1-129).

## 15. అదాన్ కు సంబంధించిన దుఆలు

**22. అజాన్ విన్నప్పుడు ముఅజ్జిన్ పలుకులనే మీరు కూడా పలుకవలెను. "హయ్య అలస్సలాహ్ - హయ్య అలల్ ఫలాహ్" అనునప్పుడు "లాహౌల వలాఖువ్వత ఇల్లా బిల్లాహ్" అని బదులివ్వాలి. (బుఖారీ, ముస్లిం).**[1]

అజాన్ విని ఈ క్రింది దుఆను పఠించాలి.

٢٣- يقول : «وَأَنَا أَشْهَدُ أَنْ لَا إِلٰـه إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ، رَضِيتُ بِاللهِ رَبًّا، وَبِمُحَمَّدٍ رَسُولًا، وَبِالإِسْلَامِ دِينًا» يَقُولُ ذَلِكَ عَقِبَ تَشَهُّدِ الْمُؤَذِّنِ.

**23. వఅనా అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు, వహ్దహు లా షరీక లహూ, వ అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు, రదీతు బిల్లాహి రబ్బన్ వబి ముహమ్మదిన్ రసూలన్ వ బిల్ ఇస్లామి దీనా.**[2,3]

అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడని, ఆయన ఒక్కడేనని

1. అల్ బుఖారీ 1/152 మరియు ముస్లిం 1/288.
2. ముస్లిం 1/290.
3. ఇబ్ను ఖుజైమహ్ 1/220.

https://teluguislam.net



ఆయనకు సాటి ఎవరూ లేరని మరియు ప్రవక్త ముహమ్మద్ (స) అల్లాహ్ దాసుడు మరియు సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను, అల్లాహ్ యే నా ప్రభువుగా, ముహమ్మద్ (స) అల్లాహ్ సందేశహరునిగా, ఇస్లాం నా ధర్మముగా ఇష్టపడ్డాను. (ముస్లిం).

తరువాత దరూద్ చదవాలి (ముస్లిం).

٢٤- يُصَلِّي عَلَى النَّبِيِّ ﷺ بَعْدَ فَرَاغِهِ مِنْ إِجَابَةِ الْمُؤَذِّنِ.

**24. అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్, వఅలాఅలి ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ, వఅలా ఆలి ఇబ్రాహీమ, ఇన్నక హమీదుమ్ మజీద్, అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్, వ అలా ఆలి ముహమ్మదిన్, కమా బారక్త అలా ఇబ్రాహీమ, వ అలా ఆలి ఇబ్రాహీమ, ఇన్నక హమీదుమ్ మజీద్.**[1]

ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు ముహమ్మద్ కుటుంబీకులపై శాంతిని కురిపించు ఎలాగైతే నీవు ఇబ్రాహీము మరియు ఇబ్రాహీము కుటుంబీకులపై శాంతిని కురిపించావో, నిస్సందేహంగా నీవే సకల స్తోత్రాలకు అర్హుడవు, గొప్ప ఘనత గలవాడవు. ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు ముహమ్మద్ కుటుంబీకులపై శుభాలు కురిపించు. ఎలాగైతే నీవు ఇబ్రాహీము మరియు ఇబ్రాహీము కుటుంబీకులపై శుభాలు కురిపించావో, నిస్సందేహంగా నీవే సకల స్తోత్రాలకు అర్హుడవు, గొప్ప ఘనత గలవాడవు. (బుఖారీ).

٢٥- يَقُولُ: «اللَّهُمَّ رَبَّ هَٰذِهِ الدَّعْوَةِ التَّامَّةِ، وَالصَّلَاةِ الْقَائِمَةِ، آتِ مُحَمَّدًا الْوَسِيلَةَ وَالْفَضِيلَةَ،

1. ముస్లిం 1/288.

https://teluguislam.net



وَابْعَثْهُ مَقَامًا مَحْمُودًا الَّذِي وَعَدْتَهُ، [إِنَّكَ لاَ تُخْلِفُ المِيعَادَ]».

**25. అల్లాహుమ్మ రబ్బ హాదిహిద్ దావతిత్ తామ్మతి వస్సలాతిల్ ఖాఇమతి ఆతి ముహమ్మదనిల్ వసీలత వల్ ఫదీలత వబ్అస్‌హు మఖామమ్ మహ్మూదన్ నిల్లదీ వ అత్తహు, (ఇన్నక లా తుఖ్లిఫుల్ మీఆద్).[1]**

ఈ సంపూర్ణ పిలుపునకు మరియు స్థాపించబడు నమాజునకు ప్రభువైన ఓ అల్లాహ్! ముహమ్మద్ గారికి వసీలా మరియు 'ఫజీలా' అనుగ్రహాన్ని మరియు ఆయనకు వాగ్దానము చేసిన ఔనత్యము గల ముకామే మహ్మూద్ ప్రసాదించుము (నిస్సందేహంగా నీవు నీ వాగ్దానాలకు భిన్నంగా వ్యవహరించవు) (బుఖారీ, బైహఖి 1-410)

**26. అజాన్ మరియు ఇఖామత్‌కు మధ్యలో తన కొరకు అల్లాహ్‌ను ప్రార్థించాలి. ఈ సమయంలో చేసిన ప్రార్థన స్వీకరించబడును (తిర్మిదీ, అబూదావూద్, అహ్మద్).[2]**

## 16. నమాజు ప్రారంభమున పఠించు దుఆలు

అల్లాహు అక్బర్ చెప్పి ఈ క్రింది దుఆలు చదవాలి.

٢٧- «اللَّهُمَّ بَاعِدْ بَيْنِي وَبَيْنَ خَطَايَايَ كَمَا بَاعَدْتَ بَيْنَ الْمَشْرِقِ وَالْمَغْرِبِ، اللَّهُمَّ نَقِّنِي مِنْ

1. అల్ బుఖారీ 1/15 మరియు బ్రాకెట్‌లో ఉన్నది అల్ బైహఖి 1/410, మరియు దాని పరంపర హసన్ అని అల్లామ అబ్దుల్ అజీజ్ బిన్ బాజ్ తుహ్ఫాతుల్ అఖ్యార్ అను గ్రంథం పుట 38 లో అన్నారు.

2. అత్తిర్మిదీ, అబుదావూద్, అహ్మద్ మరియు చూడుము ఇర్వాఉల్ గలీల్ 1/262.

https://teluguislam.net



خَطَايَايَ، كَمَا يُنَقَّى الثَّوْبُ الأَبْيَضُ مِنَ الدَّنَسِ، اللَّهُمَّ اغْسِلْنِي مِنْ خَطَايَايَ بِالثَّلْجِ وَالْمَاءِ وَالْبَرَدِ».

**27. అల్లాహుమ్మ బాఇద్ బైనీ వ బైన ఖతాయాయ కమా బాఅత్త బైనల్ మష్రిఖి వల్ మగ్రిబి, అల్లహుమ్మ నఖ్ఖినీ మిన్ ఖతాయాయ కమా యునఖ్ఖస్ సౌబుల్ అబ్'యదు మినద్దనసి, అల్లాహుమ్మగ్ సిల్నీ మిన్ ఖతాయాయ బిస్సల్‌జి వల్ మాఇ వల్ బరది. (బుఖారీ, ముస్లిం)**[1]

ఓ అల్లాహ్! నాకూ, నా పాపములకు మధ్య, నీవు తూర్పు పడమరల మధ్య ఉంచినంత దూరాన్ని ఉంచుము, ఓ అల్లాహ్! నన్ను మురికి నుండి తెల్లని వస్త్రం శుభ్రము చేయబడునట్లుగా నా పాపముల నుండి నన్ను శుభ్రపరచుము. పాపములనుండి నన్ను మంచుతోనూ, నీటితోనూ, మరియు వడగండ్లతోనూ కడిగివేయుము (బుఖారీ, ముస్లిం).

٢٨- «سُبْحَانَكَ اللَّهُمَّ وَبِحَمْدِكَ، وَتَبَارَكَ اسْمُكَ، وَتَعَالَى جَدُّكَ، وَلاَ إِلَهَ غَيْرُكَ».

**28. సుబ్ హానకల్లాహుమ్మ వ బిహమ్దిక వ తబారకస్ముక వ తఆలా జద్దుక వలా ఇలాహ గైరుక.**[2]

ఓ అల్లాహ్! నీవు పరిశుద్ధుడవు. స్తోత్రములు కూడా నీకే చెల్లును నీ పేరు ఎంతో శుభప్రదమయినది. నీ గొప్పతనము ఎంతో ఉన్నతమయినది నీవు తప్ప మరే ఆరాధ్యుడూ లేడు. (తిర్మిదీ 1-77, ఇబ్ను మాజ 1-135).

1. అల్ బుఖారీ 1/181 మరియు ముస్లిం 1/419.
2. అస్హాబుస్సునన్ నలుగురూ ఉల్లేఖించారు మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 1/77 మరియు సహీహ్ ఇబ్నుమాజాహ్ 1/135.

https://teluguislam.net



٢٩- «وَجَّهْتُ وَجْهِيَ لِلَّذِي فَطَرَ السَّمٰوَاتِ وَالأَرْضَ حَنِيفًا وَمَا أَنَا مِنَ الْمُشْرِكِينَ، إِنَّ صَلاَتِي، وَنُسُكِي، ومَحْيَايَ، وَمَمَاتِي لله رَبِّ الْعَالَمِينَ، لا شَرِيكَ لَهُ وَبذلِكَ أُمِرْتُ وَأَنَا مِنَ الْمُسْلِمِينَ. اللَّهُمَّ أَنْتَ الْمَلِكُ لَا إِلَهَ إِلَّا أَنْتَ، أَنْتَ رَبِّي وَأَنَا عَبْدُكَ، ظَلَمْتُ نَفْسِي وَاعْتَرَفْتُ بِذَنْبِي، فَاغْفِرْ لِي ذُنُوبِي جَمِيعًا إِنَّه لَا يَغْفِرُ الذُّنُوبَ إِلَّا أَنْتَ، وَاهْدِنِي لأَحْسَنِ الأَخْلاَقِ لَا يَهْدِي لأَحْسَنِهَا إِلَّا أَنْتَ، وَاصْرِفْ عَنِّي سَيِّئَهَا لَا يَصْرِفُ عَنِّي سَيِّئَهَا إِلَّا أَنْتَ، لَبَّيْكَ وَسَعْدَيْكَ، وَالْخَيْرُ كُلُّهُ بِيَدَيْكَ، وَالشَّرُّ لَيْسَ إِلَيْكَ، أَنَا بِكَ وَإِلَيْكَ، تبَارَكْتَ وَتَعَالَيْتَ، أَسْتَغْفِرُكَ وَأَتُوبُ إِلَيْكَ».

**29.** వజ్జహ్తు వజ్‌హియ లిల్లదీ ఫతరస్ సమావాతి వల్ అర్‌ద హనీఫవ్ వమా అన మినల్ ముష్రికీన్ ఇన్న సలాతీ వనుసుకీ వమహ్యాయ వ మమాతీ లిల్లాహి రబ్బిల్ ఆలమీన్, లా షరీక లహు వబిదాలిక ఉమిర్తు వ అనా మినల్ ముస్లిమీన్ అల్లాహుమ్మ

https://teluguislam.net



**అన్తల్ మలికు లా ఇలాహ ఇల్లా అన్త. అన్త రబ్బీ వ అన అబ్దుక, జలమ్తు నఫ్సీ వఅతరఫ్తు బిదన్బీ, ఫగ్ఫిర్‌లీ, దునూబీ జమీఅన్ ఇన్నహూ లా యగ్ఫిరుద్ దునూబ ఇల్లా అన్త, వహ్దినీ లి అహ్సనిల్ అఖ్లాఖి, లా యహ్దీ లి అహ్సనిహా ఇల్లా అన్త, వస్‌రిఫ్ అన్నీ సయ్యిఅహా, లా యస్‌రిఫు అన్నీ సయ్యిఅహా ఇల్లా అన్త, లబ్బైక వసఅదైక, వల్ ఖైరు కుల్లుహు బియదైక, వష్ షర్రు లైస ఇలైక, అనా బిక వ ఇలైక తబారక్త వతఆలైత అస్తగ్ ఫిరుక వఅతూబు ఇలైక.**[1]

నేను ఏకాగ్రతతో నా ముఖాన్ని భూమ్యాకాశాలను సృష్టించిన శక్తి వైపునకు త్రిప్పుకున్నాను. నేను “షిర్క్”కు ఒడిగట్టే వారిలోని వాణ్ణి ఎంత మాత్రం కాను. నా నమాజ్, నా ఖుర్బానీ, నా జీవనం, నా మరణము అన్నియూ సకలలోకాల ప్రభువైన అల్లాహ్ కొరకే. ఆయనకు ఏ భాగస్వామీ లేడు. ఈ ఆజ్ఞయే నాకు ఇవ్వబడింది. అందరి కంటే ముందు విధేయతలతో తల వంచేవాణ్ణి నేనే. ఓ అల్లాహ్! నీవే చక్రవర్తివి. నీవు తప్ప మరెవడూ నిజమైన ఆరాధ్యుడు లేడు, నీవే నా ప్రభువు, నేను నీ దాసుడిని. నాపై నేనే దౌర్జన్యం చేసుకున్నాను, నా పాపాలను ఒప్పుకుంటున్నాను. కనుక నా పాపాలన్నింటినీ క్షమించు, నీవు తప్ప పాపాలను క్షమించేవాడు ఎవడూ లేడు. మరియు నన్ను అత్యుత్తమ గుణాలవైపు మార్గదర్శకము గావించు. నీవు తప్ప సద్గుణాల వైపు మార్గదర్శకము గావించేవారు ఎవరూ లేరు. నాలో నుండి దుర్గుణాలను దురం చేయి. నీవు తప్ప నా నుండి దుర్గుణాలను ఎవరూ దూరం చేయలేరు. నేను నీ ముందు హాజరై ఉన్నాను, నేను నీ ముందు హాజరై ఉన్నాను. మేళ్లన్నీ నీ చేతిలోనే ఉన్నాయి, చెడు నీకు వర్తించదు. నేను నీ వాడను. నీ వైపే ఉన్నాను. నీవు శుభాలు కలవాడివి

1. దీనిని ముస్లిం ఉల్లేఖించారు 1/534.

https://teluguislam.net



మహోన్నతుడవు, నేను నీ క్షమాపణ కోరుకుంటున్నాను. పశ్చాత్తాపముతో నీ వైపే మరలుతున్నాను (ముస్లిం).

٣٠- «اللَّهُمَّ رَبَّ جِبْرَائِيلَ، وَمِيكَائِيلَ، وَإِسْرَافِيلَ فَاطِرَ السموَاتِ وَالأَرْضِ، عَالِمَ الْغَيْبِ وَالشَّهَادَةِ، أَنْتَ تَحْكُمُ بَيْنَ عِبَادِكَ فِيمَا كَانُوا فِيهِ يَخْتَلِفُونَ. اهْدِنِي لِمَا اخْتُلِفَ فِيهِ مِنَ الْحَقِّ بِإِذْنِكَ إِنَّكَ تَهْدِي مَنْ تَشَاءُ إِلَى صِرَاطٍ مُسْتَقِيمٍ».

**30. అల్లాహుమ్మ రబ్బ జిబ్‌రీల, వ మీకాయీల, వ ఇస్‌రాఫీల ఫాతిరస్ సమావాతి వల్ అర్ది. ఆలిమల్ గైబి వష్ షహాదతి, అన్త తహ్కుము బైన ఇబాదిక, ఫీమా కానూ ఫీహి యఖ్‌తలిఫూన్. ఇహ్దినీ లిమఖ్ తులిఫ ఫీహి మినల్ హఖ్ఖి బిఇద్నిక ఇన్నక తహ్దీ మన్ తషావు ఇలా సిరాతిమ్ ముస్తఖీమ్.**[1]

ఓ అల్లాహ్! జిబ్రయీల్, మీకాయీల్, ఇస్రాఫీలుల ప్రభువువి నీవే! ఓ భూమ్యాకాశాల సృష్టికర్తా! గోచర అగోచరాల జ్ఞానీ! నీ దాసులు విభేదించుకుంటున్న విషయాలలో తీర్పునిచ్చే వాడివి నీవే. విభేదము ఏర్పడిన విషయాలలో నీ అనుజ్ఞతో నాకు సత్యము వైపునకు మార్గదర్శకము గావించు. నిశ్చయంగా నీవు కోరిన వారికి రుజు మార్గదర్శకము గావిస్తావు. (ముస్లిం).

1. దీనిని ముస్లిం ఉల్లేఖించారు 1/534.

https://teluguislam.net



٣١- «اللهُ أَكْبَرُ كَبِيرًا، اللهُ أَكْبَرُ كَبِيرًا، اللهُ أَكْبَرُ كَبِيرًا، وَالْحَمْدُ للهِ كَثِيرًا، وَالْحَمْدُ للهِ كَثِيرًا، وَالْحَمْدُ للهِ كَثِيرًا، وَسُبْحَانَ اللهِ بُكْرَةً وَأَصِيلاً» ثَلَاثًا «أَعُوذُ باللهِ مِنَ الشَّيْطَانِ: مِنْ نَفْخِهِ، وَنَفْثِهِ، وَهَمْزِهِ».

**31. అల్లాహు అక్బర్ కబీరా, అల్లాహు అక్బర్ కబీరా, అల్లాహు అక్బర్ కబీరా, వల్‌హమ్దు లిల్లాహి కసీరా, వల్‌హమ్దు లిల్లాహి కసీరా, వల్‌హమ్దు లిల్లాహి కసీరా, వ సుబ్ హానల్లాహి బుక్‌రతవ్ వఅసీలా.** (మూడు సార్లు) **"అఊదు బిల్లాహి మినష్ షైతానిర్రజీమ్ మిన్ నఫ్ఖిహీ వనఫసిహీ వహమ్‌దిహీ"**[1] చదవాలి.

అల్లాహ్ అందరికంటే గొప్పవాడు చాలా గొప్పవాడు, అల్లాహ్ అందరికంటే గొప్పవాడు చాలా గొప్పవాడు, అల్లాహ్ అందరికంటే గొప్పవాడు చాలా గొప్పవాడు, సకల స్తోత్రాలు, అత్యధిక స్తోత్రాలు అల్లాహ్ కొరకే, సకల స్తోత్రాలు, అత్యధిక స్తోత్రాలు అల్లాహ్ కొరకే, సకల స్తోత్రాలు, అత్యధిక స్తోత్రాలు అల్లాహ్ కొరకే. నేను ఉదయం, సాయంత్రం ఆయన పరిశుద్ధతను కొనియాడుచున్నాను. ఓ అల్లాహ్! నేను శాపగ్రస్తుడైన సైతాను బారి నుండి నీ శరణు వేడుచున్నాను, వాడు ఊదినప్పుడు, వాని ఉమ్మి నుండి, వాని చెడు ప్రేరేపణల నుండి కూడా నీ శరణు వేడుకుంటున్నాను (అబూ దావూద్ 1-203, ఇబ్నుమాజ 1-265, అహ్మద్ 4-85).

1. దీనిని అబుదావూద్ ఉల్లేఖించారు 1/203 మరియు ఇబ్ను మాజాహ్ 1/265, అహ్మద్ 4/85, మరియు అలాగే ఇబ్ను ఉమర్ రదియల్లాహు అన్హుమా నుండి ముస్లిం ఉల్లేఖించారు మరియు ఈ సంఘటన 1/420 లో కలదు.

https://teluguislam.net



*అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజియల్లాహు అన్ హుమా) ఉల్లేఖించారు: ఒక రోజు మేము ప్రవక్త ముహమ్మద్ (స) గారితో నమాజు చేస్తుండగా ఒక మనిషి "అల్లాహు అక్బర్ కబీరా, వల్ హమ్దులిల్లాహి కసీరా, వ సుబ్హానల్లాహి బుక్రతవ్ వ అసీలా" అని పలికాడు. ఫలానా పదాలు పలికినవారు ఎవరని ప్రవక్త (స) ప్రశ్నించారు ? అక్కడున్న వారిలో "నేనే" అని ఒకరు బదులిచ్చారు. దానికి ప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు : ఆ పదాల కొరకై ఆకాశ తలుపులు తెరువబడటం నాకు ఆశ్చర్యం కలగజేసింది. (ముస్లిం)*

*(32) ప్రవక్త (స) రాత్రి తహజ్జుద్ నమాజుకై మేలుకున్నప్పుడు ఈ వచనాలు పఠించేవారు.*

٣٢- «اللَّهُمَّ لَكَ الْحَمْدُ أَنْتَ نُورُ السمواتِ
1 وَالأَرْضِ وَمَنْ فِيهِنَّ، وَلَكَ الْحَمْدُ أَنْتَ قَيِّمُ
2 السمواتِ وَالأَرْضِ وَمَنْ فِيهِنَّ، [وَلَكَ الْحَمْدُ
أَنْتَ رَبُّ السَّمٰواتِ وَالأَرْضِ وَمَنْ فِيهِنَّ] [وَلَكَ
3 الْحَمْدُ لَكَ مُلْكُ السَّمٰواتِ وَالأَرْضِ وَمَنْ فِيهِنَّ]
4 [وَلَكَ الْحَمْدُ أَنْتَ مَلِكُ السمواتِ وَالأَرْضِ]
5 [وَلَكَ الْحَمْدُ] [أَنْتَ الْحَقُّ، وَوَعْدُكَ الْحَقُّ،
وَقَوْلُكَ الْحَقُّ، وَلِقَاؤُكَ الْحَقُّ، وَالْجَنَّةُ حَقٌّ،
6 والنَّارُ حَقٌّ، وَالنَّبِيُّونَ حَقٌّ، وَمُحَمَّدٌ ﷺ حَقٌّ،
وَالسَّاعَةُ حَقٌّ] [اللَّهُمَّ لَكَ أَسْلَمْتُ، وَعَلَيْكَ
تَوَكَّلْتُ، وَبِكَ آمَنْتُ، وَإِلَيْكَ أَنَبْتُ، وَبِكَ

https://teluguislam.net



خَاصَمْتُ، وَإِلَيْكَ حَاكَمْتُ، فَاغْفِرْ لِي مَا قَدَّمْتُ، وَمَا أَخَّرْتُ، وَمَا أَسْرَرْتُ، وَمَا أَعْلَنْتُ] [أَنْتَ الْمُقَدِّمُ، وَأَنْتَ الْمُؤَخِّرُ لاَ إِلَهَ إِلَّا أَنْتَ] [أَنْتَ إِلَهِي لاَ إِلَهَ إِلَّا أَنْتَ]».

**32. అల్లాహుమ్మ లకల్ హమ్దు[1] అన్త నూరుస్ సమావాతి వల్ అర్ది వమన్ ఫీహిన్న, వ లకల్ హమ్దు అన్త ఖయ్యిముస్ సమావాతి వల్ అర్ది వ మన్ ఫీహిన్న, (వలకల్ హమ్దు అన్త రబ్బుస్ సమావాతి వల్ అర్ది వ మన్ ఫీహిన్న) వ లకల్ హమ్దు లక ముల్కుస్సమావాతి వల్ అర్ది వమన్ ఫీ హిన్న వ లకల్ హమ్దు అన్త మలికుస్సమావాతి వల్ అర్ది (వ లకల్ హమ్దు) అన్తల్ హఖ్ఖు, వవఅదుకల్ హఖ్ఖు, వ ఖౌలుకల్ హఖ్ఖు, వ లిఖావుకల్ హఖ్ఖు, వల్ జన్నతుల్ హఖ్ఖున్, వన్నారు హఖ్ఖున్, వన్ నబియ్యూన హఖ్ఖున్, వ ముహమ్మదున్ సల్లల్లాహు అలైహి వసల్లం హఖ్ఖున్, వస్సాఅతు హఖ్ఖున్ (అల్లాహుమ్మ లక అస్లమ్తు, వ అలైక తవక్కల్తు, వ బిక ఆమన్తు, వ ఇలైక అనబ్తు వ బిక ఖాసమ్తు, వ ఇలైక హాకమ్తు, ఫగ్ ఫిర్లీ మా ఖద్దమ్తు, వమా అఖ్ఖర్తు, వమా అస్‌రర్తు, వమా ఆలన్తు) (అన్తల్ ముఖద్దిము వ అన్తల్ ముఅఖ్ఖిరు లా ఇలాహ ఇల్లా అన్త) (అన్త ఇలాహీ లా ఇలాహ ఇల్లా అన్త).[2]**

ఓ అల్లాహ్! స్తోత్రములన్నీ నీకే చెందును. భూమ్యాకాశాల మరియు వాటిలో ఉన్న వాటన్నింటికీ వెలుగువు నీవే, సకల స్తోత్రములు నీకే,

1. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం రాత్రివేళ తహజ్జుద్ కొరకు లేచినప్పుడు ఇలా పలికేవారు.
2. అల్ బుఖారీ అల్ ఫతహ్ 3/3 మరియు 11/116, 13/371, 423, 465 మరియు ఇలాగే సంక్షిప్తంగా ముస్లిం లో 1/532.

https://teluguislam.net



భూమ్యాకాశాలను మరియు వాటిలో ఉన్న సమస్తాన్నీ స్థిరంగా ఉంచినవాడివి నీవే, నీకే సకల స్తోత్రాలు! భూమ్యాకాశాలు మరియు వీటిలో ఉన్న సమస్తానికీ ప్రభువువి నీవే. నీ కోసమే సకల స్తోత్రాలు, భూమ్యాకాశాలు మరియు వాటిలో ఉన్న వాటన్నింటికి రాజ్యాధికారము నీదే. నీ కోసమే సకల స్తోత్రాలు. భూమ్యాకాశాలు మరియు వాటిలో ఉన్న వాటన్నింటికి చక్రవర్తివి నీవే. నీ కోసమే సకల స్తోత్రాలు, నీవే సత్యము, నీ వాగ్దానమే సత్యము, నీ మాటయే సత్యము, నిన్ను కలవడం సత్యము, స్వర్గము సత్యము, నరకము సత్యము, ప్రవక్తలు సత్యము, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యము మరియు ప్రళయ ఘడియ సత్యము. ఓ అల్లాహ్! నేను నీకే విధేయుడనై ఉన్నాను, నేను నీ పైననే నమ్మకముంచుతున్నాను, నిన్నే విశ్వసిస్తున్నాను, నీ వైపే మరలాను, మరియు నీ సహాయంతోనే (శత్రువుతో) పోరాడాను, తీర్పుకై నీ వైపుకే మరలాను. కనుక నేను ముందు, వెనుకాలలోనూ, రహస్యంగానూ, బహిరంగంగానూ చేసిన పాపాలను క్షమించు. నీవే ముందుంచు వాడవు, నీవే వెనుక నుంచువాడవు, నీవు తప్ప వేరే ఆరాధ్యుడు లేడు. నీవే నా ఆరాధ్యుడివి, నీవు తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు (ఫత్‌హుల్ బారి 11-464, 13-116, ఈ పదాలు బుఖారి లోని రెండు చోట్ల నుండి కూర్చబడ్డాయి)

## 17. రుకూలో పఠించు దుఆలు

٣٣- «سُبْحَانَ رَبِّيَ الْعَظِيمِ» ثَلَاثَ مَرَّاتٍ.

**33. సుబ్‌హాన రబ్బియల్ అదీమ్**[1] (మూడుసార్లు చదవాలి).

సర్వోత్తముడైన నా ప్రభువు పరిశుద్ధుడు.

1. దీనిని అహ్లుస్సునన్ ఉల్లేఖించారు, మరియు అహ్మద్. చూడుము సహీహ్ అత్తిర్మిదీ 1/83.

https://teluguislam.net



٣٤- «سُبْحَانَكَ اللَّهُمَّ رَبَّنَا وَبِحَمْدِكَ اللَّهُمَّ اغْفِرْ لِي».

**34. సుబ్హానకల్లాహుమ్మ రబ్బనా వబిహమ్దిక అల్లాహుమ్మగ్ ఫిర్లీ**[1]

ఓ అల్లాహ్ నీవు పరిశుద్ధుడవు ఓ మా ప్రభువా! నిన్ను స్తుతిస్తున్నాము ఓ అల్లాహ్! నన్ను క్షమించు (బుఖారీ, ముస్లిం).

٣٥- «سُبُّوحٌ، قُدُّوسٌ، رَبُّ الْمَلاَئِكَةِ وَالرُّوحِ».

**35. సుబ్బూహున్ ఖుద్దూసున్ రబ్బుల్ మలాయికతి వర్రూహ్.**[2]

(అల్లాహ్) పరిశుద్ధుడు, పవిత్రుడు, దైవదూతల మరియు జిబ్రయీలుల ప్రభువు (ముస్లిం).

٣٦- «اللَّهُمَّ لَكَ رَكَعْتُ، وَبِكَ آمَنْتُ، وَلَكَ أَسْلَمْتُ خَشَعَ لَكَ سَمْعِي، وَبَصَرِي، وَمُخِّي، وَعَظْمِي، وَعَصَبِي، [وَمَا اسْتَقَلَّتْ بِهِ قَدَمِي]».

**36. అల్లాహుమ్మ లక రకఅతు, వబిక ఆమన్తు, వ లక అస్లమ్తు, ఖషఅ లక సమ్ఈ, వ బసరీ, వ ముఖ్ఖీ, వ అద్మీ, వ అసబీ, వ మస్తఖల్ల బిహీ ఖదమీ.**[3]

ఓ అల్లాహ్ నేను నీ కోసమే రుకూ చేసాను, నిన్నే విశ్వసిస్తున్నాను, నీ విధేయతనే పాటిస్తున్నాను, నా చెవులు నా కళ్ళు, నా మెదడు, నా ఎముకలు, నా శరీరములోని ప్రతి భాగము వేటినైతే నా కాళ్ళు మోస్తూ

1. అల్ బుఖారీ 1/99 మరియు ముస్లిం 1/350.
2. ముసిం 1/353 మరియు అబుదావూద్ 1/230.
3. ముస్లిం 1/534 ఇబ్నుమాజాహ్ తప్ప నలుగురు, మరియు బ్రాకెట్లలో ఉన్నది ఇబ్ను ఖుజైమహ్ సంఖ్య 607, మరియు ఇబ్నుహిబ్బాన్ సంఖ్య 1901.

https://teluguislam.net



ఉన్నాయో అవన్నీ నీ భీతితోనే నిండి ఉన్నాయి.

٣٧- «سُبْحَانَ ذِي الْجَبَرُوتِ، وَالْمَلَكُوتِ، وَالْكِبْرِيَاءِ، وَالْعَظَمَةِ».

**37. సుబ్హాన దిల్ జబరూతి వల్ మలకూతి, వల్ కిబ్రియాయి, వల్ అద్మతి.[1]**

సర్వశక్తి సంపన్నుడు, సార్వభౌముడు, గొప్పదనము మరియు ఘనత గల వాడైన అల్లాహ్ పరిశుద్ధుడు (అబూదావూద్, నసాయి, అహ్మద్).

## 18. రుకూ నుండి లేచునపుడు పఠించు దుఆలు

٣٨- «سَمِعَ اللهُ لِمَنْ حَمِدَهُ».

**38. సమి అల్లాహు లిమన్ హమిదహ్.[2]**

స్తుతించే వాని స్తోత్రాన్ని అల్లాహ్ విన్నాడు (బుఖారీ).

٣٩- «رَبَّنَا وَلَكَ الْحَمْدُ، حَمْدًا كَثِيرًا طَيِّبًا مُبَارَكًا فِيهِ».

**39. రబ్బనా వ లకల్ హమ్ద్ హమ్దన్, కసీరన్, తయ్యిబన్, ముబారకన్, ఫీహ్.[3]**

ఓ నా ప్రభూ! నీ కోసమే ఎనలేని స్తోత్రాలు, పవిత్రమైనవి, శుభాలు కలిగి ఉన్న వీనూ. (బుఖారీ).

٤٠- «مِلْءَ السَّمٰوَاتِ وَمِلْءَ الأَرْضِ وَمَا

1. అబుదావూద్ 1/230, అన్నిసాఈ, అహ్మద్ మరియు దీని పరంపర హసన్.
2. అల్ బుఖారీ అల్ ఫతహ్ 2/282.
3. అల్ బుఖారీ అల్ ఫతహ్ 2/284.

https://teluguislam.net



بَيْنَهُمَا، وَمِلْءَ مَا شِئْتَ مِنْ شَيْءٍ بَعْدُ. أَهْلَ الثَّنَاءِ وَالْمَجْدِ، أَحَقُّ مَا قَالَ الْعَبْدُ، وَكُلُّنَا لَكَ عَبْدٌ. اللَّهُمَّ لَا مَانِعَ لِمَا أَعْطَيْتَ، وَلَا مُعْطِيَ لِمَا مَنَعْتَ، وَلَا يَنْفَعُ ذَا الْجَدِّ مِنْكَ الْجَدُّ».

**40. మిల్ అస్ సమావాతి వ మిల్ అల్ అర్‌ది, వమాబైనహుమా వ మిల్అ మా షిఅత మిన్ షైఇన్ బాదు. అహ్లస్ సనాయి వల్ మజ్ది అహఖ్ఖు మా ఖాలల్ అబ్‌దు వ కుల్లునా లక అబ్దున్. అల్లాహుమ్మ లా మానిఅ లిమా ఆతైత వలా మూతియ లిమా మనఅత వలా యన్ ఫవు దల్ జద్ది మిన్కల్ జద్దు.**[1]

ఆకాశాల నిండుగా, భూమి నిండుగా, మరియు వాటి మధ్య ఉన్న వాటి నిండుగా, ఆ తర్వాత నీవు తలచిన వాటన్నింటి నిండుగా (స్తోత్రములన్నీ నీ కొరకే). సమస్త పొగడ్తలు మరియు ఘనత గలవాడవు. దాసుడు సెలవిచ్చిన మాట అత్యంత సత్యమైనది. మేమంతా నీకు దాస్యం చేయువారము. ఓ అల్లాహ్ నీవు ఇవ్వదలిస్తే అడ్డగించే వాడెవ్వడూ లేడు, నీవు ఇవ్వదలచకపోతే దాన్ని ప్రసాదించేవాడెవ్వడూ లేడు. ఏ గొప్పవాని గొప్పతనం నీ వద్ద చెల్లదు. అతనికి అది ఎలాంటి లాభాన్నీ చేకూర్చదు. (ముస్లిం).

## 19. సజ్దాలో పఠించు దుఆలు

٤١ – «سُبْحَانَ رَبِّيَ الْأَعْلَى» ثَلَاثَ مَرَّاتٍ.

1. ముస్లిం 1/346.

https://teluguislam.net



**41. సుబ్‌హాన రబ్బియల్ ఆలా.**[1] (మూడుసార్లు చదవాలి).

సర్వోన్నతుడైన నా ప్రభువు పరిశుద్ధుడు (అబూదావూద్)

٤٢- «سُبْحَانَكَ اللَّهُمَّ رَبَّنَا وَبِحَمْدِكَ اللَّهُمَّ اغْفِرْلِي».

**42. సుబ్‌హానకల్లాహుమ్మ రబ్బనా వబిహమ్దిక అల్లాహుమ్మగ్‌ఫిర్లీ.**[2]

ఓ అల్లాహ్ నీవు పరిశుద్ధుడవు. ఓ మా ప్రభువా! నేను నిన్ను స్తుతిస్తున్నాను. (కనుక) ఓ అల్లాహ్ నన్ను క్షమించు (బుఖారీ, ముస్లిం).

٤٣- «سُبُّوحٌ، قُدُّوسٌ، رَبُّ الْمَلَائِكَةِ وَالرُّوحِ».

**43. సుబ్బూహున్ ఖుద్దూసున్ రబ్బుల్ మలాయికతి వర్రూహ్.**[3]

(అల్లాహ్) పరిశుద్ధుడు, పవిత్రుడు, దైవదూతల మరియు జిబ్రయీలుల ప్రభువు. (ముస్లిం).

٤٤- «اللَّهُمَّ لَكَ سَجَدْتُ وَبِكَ آمَنْتُ، وَلَكَ أَسْلَمْتُ، سَجَدَ وَجْهِيَ لِلَّذِي خَلَقَهُ، وَصَوَّرَهُ، وَشَقَّ سَمْعَهُ وَبَصَرَهُ، تَبَارَكَ اللهُ أَحْسَنُ الْخَالِقِينَ».

**44. అల్లాహుమ్మ లక సజత్తు, వబిక ఆమన్తు, వలక అస్‌లమ్తు, సజద వజ్‌హియ లిల్లజీ ఖలఖహు వ సవ్వరహు వషఖ్ఖ సమ్‌అహు వ బసరహు, తబారకల్లాహు అహ్సనుల్ ఖాలిఖీన.**[4]

1. అహ్లుస్సునన్ ఉల్లేఖించారు, మరియు అహ్మద్ చూడుము సహీహ్ అత్తిర్మిదీ 1/83.
2. అల్ బుఖారీ, ముస్లిం మరియు దీని వివరణ పుట 34లో వచ్చినది.
3. ముస్లిం 1/533 మరియు దీని వివరణ పుట 35లో వచ్చినది.
4. ముస్లిం 1/534 మరియు ఇతరులు.

https://teluguislam.net



ఓ అల్లాహ్! నీ కోసమే నేను సజ్దా చేసాను. నిన్నే విశ్వసించాను. నీ విధేయతనే పాటించాను. నన్ను సృష్టించి నా ముఖాన్ని అందంగా తీర్చిదిద్ది, వినే మరియు చూసే అవయవాలను వెలికి తీసినవాని కొరకై నా ముఖము సజ్దా చేసినది. అత్యోత్తమ సృష్టికర్త అయిన అల్లాహ్ ఎనలేని శుభాలు కలవాడు. (ముస్లిం).

٤٥- «سُبْحَانَ ذِي الْجَبَرُوتِ، وَالْمَلَكُوتِ، وَالْكِبْرِيَاءِ، وَالْعَظَمَةِ».

**45. సుబ్‌హాన దిల్ జబరూతి వల్ మలకూతి, వల్ కిబ్‌రియాయి, వల్ అద్‌మతి.**[1]

సర్వశక్తి సంపన్నుడు, సార్వభౌముడు, గొప్పదనము, మరియు ఘనత గలవాడైన అల్లాహ్ పరిశుద్ధుడు (అబూదావూద్, నిసాయి, అహ్మద్).

٤٦- «اللَّهُمَّ اغْفِرْ لِي ذَنْبِي كُلَّهُ، دِقَّهُ وجِلَّهُ، وَأَوَّلَهُ وَآخِرَهُ وَعَلاَنِيَتَهُ وَسِرَّهُ».

**46. అల్లాహుమ్మగ్ ఫిర్లీ దన్బీ, కుల్లహూ, దిఖ్ఖహూ వజిల్లహూ, వ అవ్వలహూ వ ఆఖిరహూ వ అలానియతహూ వ సిర్రహూ.**[2]

ఓ అల్లాహ్! నా పాపాలన్నింటినీ క్షమించుము, చిన్నవి, పెద్దవి, ముందు చేసినవి, తర్వాత చేసినవి, ఇతరుల ఎదుట చేసినవి మరియు గుప్తంగా చేసినవి (అన్నింటిని క్షమించుము.) (ముస్లిం).

1. అబూదావూద్ 1/230, అహ్మద్, అన్నిసాఈ మరియు సహీహ్ అబుదావూద్ 1/166 లో అల్బానీ దీనిని సహీహ్ అన్నారు.
2. ముస్లిం 1/350.

https://teluguislam.net



٤٧- «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِرِضَاكَ مِنْ سَخَطِكَ، وَبِمُعَافَاتِكَ مِنْ عُقُوبَتِكَ، وَأَعُوذُ بِكَ مِنْكَ، لاَ أُحْصِي ثَنَاءً عَلَيْكَ أَنْتَ كَمَا أَثْنَيْتَ عَلى نَفْسِكَ».

**47. అల్లాహుమ్మ ఇన్నీ అఊదు బిరిదాక మిన్ సఖతిక, వ బిముఆఫాతిక మిన్ ఉఖూబతిక, వ అఊదుబిక మిన్‌క లా ఉహ్సీ సనాఅన్ అలైక అన్త కమా అస్‌నైత అలా నఫ్సిక.**[1]

ఓ అల్లాహ్! నీ అప్రసన్నత బారి నుండి నీ ప్రసన్నత యొక్క శరణు కోరుచున్నాను, నీ శిక్ష బారి నుండి నీ క్షమాపణ యొక్క శరణు కోరుచున్నాను, నీ (ఆగ్రహం) నుండి నీ శరణే కోరుచున్నాను. నిన్ను నీవు పొగిడిన రీతిలో నేను నిన్ను పూర్తిగా పొగడలేను. నీవు అలాగే ఉన్నావు ఎలాగైతే నిన్ను నీవు పొగిడినావో. (ముస్లిం, అల్‌జామి: 1280)

## 20. రెండు సజ్దాల మధ్య జల్సాలో పఠించు దుఆలు

٤٨- «رَبِّ اغْفِرْ لِي رَبِّ اغْفِرْ لِي».

**48. రబ్బిగ్‌ఫిర్లీ, రబ్బిగ్‌ఫిర్లీ.**[2]

ఓ నా ప్రభూ! నన్ను క్షమించు, ఓ నా ప్రభూ! నన్ను క్షమించు. (ఇబ్నుమాజ 1-148).

٤٩- «اللَّهُمَّ اغْفِرْ لِي، وَارْحَمْنِي، وَاهْدِنِي، وَاجْبُرْنِي، وَعَافِنِي، وَارْزُقْنِي، وَارْفَعْنِي».

1. ముస్లిం 1/352.
2. అబుదావూద్ 1/231 మరియు చూడుము సహీహ్ ఇబ్ను మాజహ్ 1/148.

https://teluguislam.net



**49. "అల్లాహుమ్మగ్ ఫిర్‌లీ, వర్ హమ్నీ, వహ్ దినీ, వజ్ బుర్నీ, వ ఆఫినీ, వర్ జుఖ్నీ, వర్ ఫఅనీ".**[1]

ఓ అల్లాహ్! నన్ను క్షమించు, కరుణించు, నాకు సన్మార్గం వైపు మార్గదర్శకం చేయు, నా నష్టాన్ని పూడ్చు, నాకు ఆరోగ్యాన్ని ప్రసాదించు, మంచి ఉపాధి మరియు ఉన్నత స్థానాన్ని ప్రసాదించు. (తిర్మిదీ 1-90, ఇబ్నుమాజ 1-148).

## 21. సజ్దాయె తిలావత్ (ఖుర్ఆన్ చదువునపుడు సజ్దా ఆయత్ తర్వాత చేసే సజ్దాలో) దుఆలు

٥٠- «سَجَدَ وَجْهِيَ لِلَّذِي خَلَقَهُ، وَشَقَّ سَمْعَهُ وَبَصَرَهُ بِحَوْلِهِ وَقُوَّتِهِ، ﴿فَتَبَارَكَ ٱللَّهُ أَحْسَنُ ٱلْخَٰلِقِينَ﴾».

**50. సజద వజ్హియ లిల్లదీ, ఖలఖహూ, వ షఖ్ఖ సమ్అహూ వ బసరహూ, బి హౌలిహీ వ ఖువ్వతిహీ, ఫతబారకల్లాహు అహ్సనుల్ ఖాలిఖీన్.**[2]

వినే మరియు చూసే అవయవాలను వెలికి తీసిన వాని కొరకై నా ముఖము సజ్దా చేసినది. అత్యోత్తమ సృష్టికర్త అయిన అల్లాహ్ ఎనలేని శుభాలు కలవాడు. (తిర్మిదీ, హాకిమ్).

٥١- «اللَّهُمَّ اكْتُبْ لِي بِهَا عِنْدَكَ أَجْرًا، وَضَعْ

1. అస్హాబుస్సునన్ ఉల్లేఖించారు అన్నిసాఈ తప్ప మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 1/90 మరియు సహీహ్ ఇబ్నుమాజహ్ 1/148.

2. అత్తిర్మిదీ 2/474 మరియు అహ్మద్ 6/30, హాకిం, దీనిని సహీహ్ అన్నారు మరియు జహబీ కూడ ఏకీభవించారు. 1/220 మరియు "ఫతబారకల్లాహు ....." పదాలు హాకిం లోనివి. సూరతుల్ మూమినూన్ ఆయత్ సంఖ్య 14.

https://teluguislam.net



عَنِّي بِهَا وِزْرًا، وَاجْعَلْهَا لِي عِنْدَكَ ذُخْرًا، وَتَقَبَّلْهَا مِنِّي كَمَا تَقَبَّلْتَهَا مِنْ عَبْدِكَ دَاوُدَ».

**51. అల్లాహుమ్మక్ తుబ్లీ బిహా ఇన్దక అజ్‌రన్, వదఅ అన్నీ బిహా విజ్‌రన్, వజ్‌అల్‌హా లీ ఇన్దక దుఖ్రన్, వతఖబ్బల్హా మిన్నీ కమా తఖబ్బల్‌తహా మిన్ అబ్దిక దావూద్.**[1]

ఓ అల్లాహ్! ఈ సజ్దాకు బదులుగా నీ వద్ద నాకు ప్రతిఫలాన్ని వ్రాసిపెట్టు, దీని ద్వారా నా పాపముల భారాన్ని తొలగించు, దాన్ని నా కొరకు పుణ్యాల రాశిగా చేయుము. మరియు నీ దాసుడైన దావూద్ (అలైహిస్సలామ్) వద్ద నుండి స్వీకరించినట్లు నా నుండి కూడా అలాగే స్వీకరించు (తిర్మిదీ, హాకిమ్).

## 22. తషహ్హుద్

٥٢- «التَّحِيَّاتُ لِلهِ، والصَّلَوَاتُ، وَالطَّيِّبَاتُ، السَّلاَمُ عَلَيْكَ أَيُّهَا النَّبِيُّ وَرَحْمَةُ اللهِ وَبَرَكَاتُهُ، السَّلاَمُ عَلَيْنَا وَعَلى عِبَادِ اللهِ الصَّالِحِينَ. أَشْهَدُ أَنْ لاَ إِلَهَ إِلاَّ اللهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ».

**52. అత్తహియాతు లిల్లాహి వస్సల వాతు వత్తయ్యి బాతు అస్సలాము అలైక అయ్యుహన్ నబియ్యు వ రహ్మతుల్లాహి వ బరకాతుహు అస్సలాము అలైనా వఅలా ఇబాదిల్లాహిస్ సాలిహీన అష్హదు అన్**

1. అత్తిర్మిదీ 2/473, హాకిం సహీహ్ అన్నారు. మరియు దీనిని అజ్జహబీ సహీహ్ అన్నారు. దీనితో ఏకీభవించారు 1/219.

https://teluguislam.net



**లా ఇలాహ ఇల్లల్లాహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు.**[1]

సకల శరీర సంబంధమైన, ధన సంబంధమైన మరియు నోటి సంబంధమైన ఆరాధనలు అల్లాహ్‌కు మాత్రమే. ఓ ప్రవక్తా! అల్లాహ్ యొక్క శాంతి, కారుణ్యాలు మరియు శుభాలు నీపై కురియుగాక! అలాగే మా పైనా మరియు సద్వర్తనులైన అల్లాహ్ దాసుల పైనా కురియుగాక. అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడని నేను సాక్ష్యమిస్తున్నాను ముహమ్మద్ (స) అల్లాహ్ దాసుడు మరియు సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను (బుఖారీ, ముస్లిం).

## 23. తషహ్హుద్ తర్వాత నబీ సల్లల్లాహు అలైహి వసల్లం పై దరూద్

٥٣- «اللَّهُمَّ صَلِّ عَلى مُحَمَّدٍ وَعَلى آلِ مُحَمَّدٍ، كَمَا صَلَّيْتَ عَلى إِبْرَاهِيمَ وَعَلى آلِ إِبْرَاهِيمَ، إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ، اللَّهُمَّ بَارِكْ عَلى مُحَمَّدٍ وَعَلى آلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلى إِبْرَاهِيمَ وَعَلى آلِ إِبْرَاهِيمَ، إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ».

**53. అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్, వ అలా ఆలి ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ, వఅలా ఆలి ఇబ్రాహీమ, ఇన్నక హమీదుమ్ మజీద్, అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్, వ అలా ఆలి ముహమ్మదిన్, కమా బారక్త అలా**

1. అల్ బుఖారీ అల్ ఫతహ్ 2/311 మరియు ముస్లిం 1/301.

https://teluguislam.net



**ఇబ్రాహీమ, వ అలా ఆలి ఇబ్రాహీమ, ఇన్నక హమీదుమ్ మజీద్.**[1]

ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు ముహమ్మద్ కుటుంబీకులపై శాంతిని కురిపించు ఎలాగైతే నీవు ఇబ్రాహీము మరియు ఇబ్రాహీము కుటుంబీకులపై శాంతిని కురిపించావో, నిస్సందేహంగా నీవే సకల స్తోత్రాలకు అర్హుడవు, గొప్ప ఘనత గలవాడవు. ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు ముహమ్మద్ కుటుంబీకులపై శుభాలు కురిపించు. ఎలాగైతే నీవు ఇబ్రాహీము మరియు ఇబ్రాహీము కుటుంబీకులపై శుభాలు కురిపించావో, నిస్సందేహంగా నీవే సకల స్తోత్రాలకు అర్హుడవు, గొప్ప ఘనత గలవాడవు. (బుఖారి).

٥٤ – «اللَّهُمَّ صَلِّ عَلى مُحَمَّدٍ وَعَلى أَزْوَاجِهِ وَذُرِّيَّتِهِ، كَمَا صَلَّيْتَ عَلى آلِ إِبْرَاهِيمَ، وَبَارِكْ عَلى مُحَمَّدٍ وَعَلى أَزْوَاجِهِ وَذُرِّيَّتِهِ، كَمَا بَارَكْتَ عَلى آلِ إِبْرَاهِيمَ، إِنَّكَ حَمِيدٌ مَجِيدٌ».

**54. అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్, వ అలా అజ్వాజిహీ వ దుర్రియ్యాతిహీ కమా సల్లైత అలాఆలి ఇబ్రాహీమ వ బారిక్ అలా ముహమ్మదిన్, వ అలా అజ్వాజిహీ వ దుర్రియ్యాతిహీ, కమా బారక్త అలా ఆలి ఇబ్రాహీమ, ఇన్నక హమీదుమ్ మజీద్.**[2]

ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ వారిపై వారి భార్యలపై మరియు ఆయన సంతానంపై శాంతిని కురిపించు. ఎలాగైతే నీవు ఇబ్రాహీము

1. అల్ బుఖారీ అల్ ఫతహ్ 6/408.
2. అల్ బుఖారీ అల్ ఫతహ్ 6/407 మరియు ముస్లిం 1/306, పదాలు ముస్లింవి.

https://teluguislam.net



కుటుంబీకులపై శాంతిని కురిపించావో, అలాగే నీవు ముహమ్మద్ వారిపై, వారి భార్యలపై మరియు ఆయన సంతానముపై శుభాలు కురిపించు ఎలాగైతే నీవు ఇబ్రాహీము కుటుంబీకులపై శుభాలు కురిపించావో, నిస్సందేహంగా నీవే సకల స్తోత్రాలకు అర్హుడవు, గొప్ప ఘనత గలవాడవు. (బుఖారీ, ముస్లిం).

## 24. అంతిమ తషహ్హుద్ తర్వాత మరియు సలామ్‌కు ముందు చదివే దుఆలు

٥٥- «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ عَذَابِ الْقَبْرِ، وَمِنْ عَذَابِ جَهَنَّمَ، وَمِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَاتِ، وَمِنْ شَرِّ فِتْنَةِ الْمَسِيحِ الدَّجَّالِ».

**55. అల్లాహుమ్మ ఇన్నీ అఊదుబిక మిన్ అదాబిల్ ఖబ్రి, వ మిన్ అదాబి జహన్నమ వ మిన్ ఫిత్నతిల్ మహ్యా వల్ మమాతి, వ మిన్ షర్రి ఫిత్నతిల్ మసీహిద్ దజ్జాల్.**[1]

ఓ అల్లాహ్! నేను సమాధి శిక్ష నుండి, నరకయాతన నుండి, జీవన్మరణాల పరీక్షల నుండి మరియు మసీహిద్దజ్జాల్ పరీక్ష యొక్క కీడు నుండీ నీ శరణు కోరుతున్నాను (బుఖారీ).

٥٦- «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ عَذَابِ الْقَبْرِ، وَأَعُوذُ بِكَ مِنْ فِتْنَةِ الْمَسِيحِ الدَّجَّالِ، وَأَعُوذُ بِكَ مِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَاتِ. اَللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ

1. అల్ బుఖారీ 2/102 మరియు ముస్లిం 1/412, పదాలు ముస్లింవి.

https://teluguislam.net



الْمَأْثَمِ وَالْمَغْرَمِ».

**56. అల్లాహుమ్మ ఇన్నీ అవూదుబిక మిన్ అదాబిల్ ఖబ్రి, వ అఊదుబిక మిన్ ఫిత్‌నతిల్ మసీహిద్ దజ్జాలి, వ అఊదుబిక మిన్ ఫిత్‌నతిల్ మహ్యా వల్ మమాతి, అల్లాహుమ్మ ఇన్నీ అఊదుబిక మినల్ మఅసమి వల్ మగ్‌రమ్.**[1]

ఓ అల్లాహ్! నేను సమాధి శిక్ష నుండి నీ శరణు కోరుతున్నాను మరియు మసీహిద్దజ్జాల్ ఉపద్రవము నుండి నీ శరణు కోరుతున్నాను, మరియు జీవన మరణాల పరీక్ష నుండి నీ శరణు కోరుతున్నాను, ఓ అల్లాహ్! నేను పాపాలు మరియు అప్పుల బారి నుండి నీ శరణు కోరుతున్నాను (బుఖారీ, ముస్లిం).

٥٧ – «اللَّهُمَّ إِنِّي ظَلَمْتُ نَفْسِي ظُلْمًا كَثِيرًا، وَلاَ يَغْفِرُ الذُّنُوبَ إِلاَّ أَنْتَ، فَاغْفِرْ لِي مَغْفِرَةً مِنَ عِنْدِكَ، وَارْحَمْنِي إِنَّكَ أَنْتَ الْغَفُورُ الرَّحِيمُ».

**57. అల్లాహుమ్మ ఇన్నీ దలమ్తు నఫ్సీ దుల్మన్ కసీరన్ వలా యగ్ఫిరుద్ దునూబ ఇల్లా అన్త ఫగ్ఫిర్‌లీ మగ్ఫిరతన్ మిన్ ఇన్‌దిక వర్‌హమ్నీ ఇన్నక అన్తల్ గఫూరుర్ రహీమ్.**[2]

ఓ అల్లాహ్! చాలా ఎక్కువగా నా ఆత్మకు నేనే విపరీతంగా అన్యాయము చేసుకున్నాను, నీవు తప్ప నా పాపములను క్షమించువాడెవ్వడూ లేడు కనుక నీ ప్రత్యేక క్షమాగుణంతో నన్ను క్షమించు మరియు నన్ను కరుణించు.

1. అల్ బుఖారీ 1/202 మరియు ముస్లిం 1/412.
2. అల్ బుఖారీ 8/168 మరియు ముస్లిం 4/2078.

https://teluguislam.net



నిశ్చయంగా నీవు అమితంగా క్షమించేవాడవు. (ముస్లిం).

٥٨- «اللَّهُمَّ اغْفِرْ لِي مَا قَدَّمْتُ، وَمَا أَخَّرْتُ، وَمَا أَسْرَرْتُ، وَمَا أَعْلَنْتُ،وَمَا أَسْرَفْتُ، وَمَا أَنْتَ أَعْلَمُ بِهِ مِنِّي. أَنْتَ الْمُقَدِّمُ، وَأَنْتَ الْمُؤَخِّرُ لاَ إِلَـهَ إِلَّا أَنْتَ».

**58. అల్లాహుమ్మగ్ ఫిర్లీ మా ఖద్దమ్తు వమా అఖ్ఖర్తు, వమా అస్‌రర్తు వమా ఆలన్తు, వమా అస్‌రఫ్తు, వమా అన్త ఆలము బిహీ మిన్నీ. అన్తల్ ముఖద్దిము వఅన్తల్ ముఅఖ్ఖిరు, లా ఇలాహ ఇల్లా అన్త.**[1]

ఓ అల్లాహ్! నేను ముందు చేసినవి, తర్వాత చేసినవి, గుప్తంగా చేసినవి, ఇతరుల ఎదుట చేసినవి మరియు మితిమీరి ప్రవర్తించిన పాపాలన్నింటినీ క్షమించుము. నేను చేసిన పాపాలన్నీ నీకు తెలుసు (వాటన్నింటిని క్షమించుము). ముందుకు తీసుకువెళ్ళే వాడవు నీవే, వెనక నుంచువాడవు నీవే. నీవు తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు (ముస్లిం).

٥٩- «اللَّهُمَّ أَعِنِّي عَلى ذِكْرِكَ، وَشُكْرِكَ، وَحُسْنِ عِبَادَتِكَ».

**59. అల్లాహుమ్మ ఆఇన్నీ అలా దిక్‌రిక, వషుక్‌రిక, వ హుస్ని ఇబాదతిక్.**[2]

1. ముస్లిం 1/534.
2. అబుదావూద్ 2/86, అన్నిసాఈ 3/53 మరియు దీనిని అల్బానీ సహీహ్ అబుదావూద్‌లో సహీహ్ అన్నారు 1/284.

https://teluguislam.net



ఓ అల్లాహ్! నిన్ను స్మరిస్తూ ఉండటానికి నీకు కృతజ్ఞుడనై ఉండటానికి, ఉత్తమమైన రీతిలో నీ ఆరాధన చేయటానికి నాకు సహాయాన్ని అందించు (అబూ దావూద్).

٦٠- «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْبُخْلِ، وَأَعُوذُ بِكَ مِنَ الْجُبْنِ، وَأَعُوذُ بِكَ مِنْ أَنْ أُرَدَّ إِلى أَرْذَلِ الْعُمْرِ، وَأَعُوذُ بِكَ مِنْ فِتْنَةِ الدُّنْيَا وَعَذَابِ الْقَبْرِ».

**60. అల్లాహుమ్మ ఇన్నీ అఊదుబిక మినల్ బుఖ్లి, వ అఊదుబిక మినల్ జుబ్ని, వ అఊదుబిక మిన్ అన్ అరద్ద ఇలా అర్‌దలిల్ ఉమురి, వ అఊదుబిక మిన్ ఫిత్‌నతిద్ దున్‌యా వ అఊదుబిక మిన్ అదాబిల్ ఖబ్‌ర్.**[1]

ఓ అల్లాహ్! పిసినారితనం నుండి నీ శరణు కోరుతున్నాను. పిరికితనం నుండి నీ శరణు కోరుతున్నాను. ఛీత్కారానికి గురయ్యే వృద్ధాప్యం నుండి నీ శరణు కోరుతున్నాను. ప్రాపంచిక మరియు ఖబ్‌ర్‌లోని పరీక్షల నుండి నీ శరణు కోరుతున్నాను. (బుఖారీ).

٦١-«اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْجَنَّةَ وَأَعُوذُ بِكَ مِنَ النَّارِ».

**61. అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుక జన్నత, వ అఊదుబిక మినన్నార్.**[2]

ఓ అల్లాహ్! నిన్ను స్వర్గాన్ని అడుగుచున్నాను మరియు నరకాగ్ని నుండి నీ శరణు వేడుచున్నాను. (ఇబ్ను మాజ 2-328).

1. అల్ బుఖారీ ఫతహ్ 6/35 సంఖ్య 2822 మరియు సంఖ్య 6390.
2. అబుదావూద్, ఇబ్ను మాజాహ్ మరియు చూడుము సహీహ్ ఇబ్ను మాజాహ్ 2/328.

https://teluguislam.net



٦٢- «اللَّهُمَّ بِعِلْمِكَ الْغَيْبَ وَقُدْرَتِكَ عَلى الْخَلْقِ أَحْيِـنِي مَا عَلِمْتَ الْحَيَاةَ خَيْرًا لِي، وَتَوَفَّنِي إِذَا عَلِمْتَ الْوَفَاةَ خَيْرًا لِي، اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ خَشْيَتَكَ فِي الْغَيْبِ وَالشَّهَادَةِ، وَأَسْأَلُكَ كَلِمَةَ الْحَقِّ فِي الرِّضَا وَالْغَضَبِ، وَأَسْأَلُكَ الْقَصْدَ فِي الْغِنَى وَالْفَقْرِ، وَأَسْأَلُكَ نَعِيمًا لاَ يَنْفَدُ، وَأَسْأَلُكَ قُرَّةَ عَيْنٍ لاَ تَنْقَطِعُ، وَأَسْأَلُكَ الرِّضَا بَعْدَ الْقَضَاءِ، وَأَسْأَلُكَ بَرْدَ الْعَيْشِ بَعْدَ الْمَوْتِ، وَأَسْأَلُكَ لَذَّةَ النَّظَرِ إِلى وَجْهِكَ وَالشَّوْقَ إِلى لِقَائِكَ، فِي غَيْرِ ضَرَّاءَ مُضِرَّةٍ وَلاَ فِتْنَةٍ مُضِلَّةٍ، اللَّهُمَّ زَيِّنَّا بِزِينَةِ الإِيمَانِ وَاجْعَلْنَا هُدَاةً مُهْتَدِينَ».

**62.** అల్లాహుమ్మ బిఇల్మికల్ గైబ వ ఖుద్‌రతిక అలల్ ఖల్‌ఖి, అహ్యినీ మా అలిమ్తల్ హయాత ఖైరన్ లీ వతవఫ్ఫనీ ఇదా అలిమ్తల్ వఫాత ఖైరన్ లీ, అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుక ఖష్‌యతక ఫిల్ గైబి వ్షహాదతి వ అస్‌అలుక కలిమతల్ హఖ్ఖి ఫిర్రిదా వల్ గజబి, వఅస్ అలుకల్ ఖస్ద ఫిల్ గినా వల్ ఫఖ్‌రి, వఅస్ అలుక నయీమన్ లా యన్‌ఫదు, వ అస్‌అలుక ఖుర్రత ఐనిన్ లా తన్‌ఖతిఉ, వ అస్‌అలుక ఖుర్రత ఐనిన్ లా తన్‌ఖతిఉ, వ అస్‌అలుకర్ రిదా బఅదల్ ఖదాఇ,

https://teluguislam.net



**వఅస్అలుక ఖర్‌దల్ ఐషి బాదల్‌మౌతి, వ అస్అలుక లద్దతన్ నద్రి ఇలా వజ్‌హిక, వ ష్షౌఖ ఇలా లిఖాయిక ఫీ గైరి దర్రాఅ ముజ్రతిన్ వలా ఫిత్నతిన్ ముదిల్లహ్, అల్లాహుమ్మ జైయ్ యన్నా బిజీనతిల్ ఈమాని వజ్ అల్నా హుదాతమ్ ముహ్తదీన.**[1]

ఓ అల్లాహ్! నీ అగోచర జ్ఞానము మరియు సృష్టిపై నీకు ఉన్న అధికారము ద్వారా నిన్ను వేడుచున్నాను. నేను జీవించి ఉండటం ఎప్పటి వరకైతే నా కొరకు మేలు అని నీవు భావిస్తావో, అప్పటివరకు నన్ను సజీవంగా ఉంచు. మరణం ఎప్పుడైతే నా కొరకు మేలు అని భావిస్తావో అప్పుడు నాకు మరణాన్ని ఇవ్వు. గోప్యంగానూ, బహిరంగంగానూ అన్ని వేళల్లో నీ యొక్క భీతి నాలో ఉండాలని నిన్ను వేడుచున్నాను. ప్రసన్నతలోనూ, కోపంలోనూ సత్యవచనమునే పలకాలని నిన్ను వేడుచున్నాను. ఐశ్వర్యవంతునిగా ఉన్నప్పుడు మరియు పేదరికంలోనూ నేను మధ్యస్థంగా మెలగాలని నిన్ను వేడుచున్నాను. ఎన్నటికీ అంతం కాని అనుగ్రహాలు నిన్ను వేడుచున్నాను. ఎన్నటికీ అంతం కాని కంటి చలువను నిన్ను వేడుచున్నాను. నీ నిర్ణయాల పట్ల నేను సంతృప్తిగా ఉండాలని నిన్ను వేడుచున్నాను. మృత్యువు తరువాతి జీవితపు చల్లదనాన్ని నిన్ను వేడుచున్నాను. నీ ముఖాన్ని చూడటంలో కలిగే మాధుర్యాన్ని వేడుచున్నాను. ఎలాంటి కష్టము కానీ, హాని కానీ లేని, మరియు పెడత్రోవ పట్టించే పరీక్ష లేనటువంటి, నిన్ను కలుసుకోవాలనే తపన గురించి వేడుచున్నాను. ఓ అల్లాహ్! విశ్వాసపు అలంకరణతో మమ్మల్ని అలంకరించు. రుజుమార్గముపై ఉండి ఇతరులకు రుజుమార్గము వైపు మార్గదర్శకము చేయువారిగా మమ్మల్ని చేయుము. (నసాయీ, అహ్మద్).

1. అన్నిసాఈ 3/54, 55 మరియు అహ్మద్ 4/364, సహీహ్ అన్నిసాఈ 1/281 లో అల్బానీ దీనిని సహీహ్ అన్నారు.

https://teluguislam.net



٦٣- «اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ يَا أَللهُ بِأَنَّكَ الْوَاحِدُ الأَحَدُ الصَّمَدُ الَّذِي لَمْ يَلِدْ وَلَمْ يُولَدْ وَلَمْ يَكُنْ لَهُ كُفُواً أَحَدٌ، أَنْ تَغْفِرَ لِي ذُنُوبِي إِنَّكَ أَنْتَ الْغَفُورُ الرَّحِيمُ».

**63. అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక యాఅల్లాహు బిఅన్నకల్ వాహిదుల్ అహదున్ సమదుల్లదీ లమ్ యలిద్ వలమ్ యూలద్ వలమ్ య కుల్లహు కుఫ్వన్ అహదున్ అన్తగ్ఫిరలీ, దునూబీ ఇన్నక అన్తల్ గఫూరుర్ రహీమ్.**[1]

ఓ అల్లాహ్! నిన్ను వేడుచున్నాను ఓ అల్లాహ్! ఏలయనగా, నీవు ఒకే ఒక్కడివి, నిరపేక్షాపరుడివి. నీకు ఏ సంతానము లేదు. నీవు ఎవరికీ సంతానము కావు. నీకు సరిసమానులు ఎవ్వరూ లేరు. అందుకని నా పాపములను క్షమించమని వేడుకుంటున్నాను. నిశ్చయంగా నీవు అమితంగా క్షమించేవాడవు, అమితంగా కరుణించేవాడవు (నిసాయి, అల్బాని (రహ్మ) గారి నమాజు పుస్తకం 204).

٦٤- «[١٠]اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ بِأَنَّ لَكَ الْحَمْدَ لَا إِلَـهَ إِلَّا أَنْتَ وَحْدَكَ لَا شَرِيكَ لَكَ، الْمَنَّانُ، يَابَدِيعَ السَّمٰوَاتِ وَالأَرْضِ يَا ذَا الْجَلَالِ وَالإِكْرَامِ، يَاحَيُّ يَاقَيُّومُ، إِنِّي أَسْأَلُكَ الْجَنَّةَ

1. ఇవే పదాలతో అన్నిసాఈ ఉల్లేఖించారు 3/52, అహ్మద్ 4/338 మరియు అన్నిసాఈ 1/280 లో అల్బానీ సహీహ్ అన్నారు.

https://teluguislam.net



وَأَعُوذُ بِكَ مِنَ النَّارِ».

**64. అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక బిఅన్న లకల్ హమ్ద లా ఇలాహ ఇల్లా అన్త వహ్దక లా షరీకలక్ అల్ మన్నాన్, యా బదీఅస్సమావాతి వల్ అర్ది, యా దల్ జలాలి వల్ ఇక్రామి యా హయ్యు యా ఖయ్యూము ఇన్నీ అస్ అలుకల్ జన్నత వ అఊదుబిక మినన్ నార్.**[1]

ఓ అల్లాహ్! నిన్నే వేడుచున్నాను. ఏలయనగా సమస్త స్తోత్రములు నీ కొరకే. నీవే అత్యంత ఉదారుడవు. భూమ్యాకాశాలను ఎలాంటి నమూనా లేకుండా సృష్టించినవాడా! ఓ గౌరవోన్నత్యాల అధిపతీ! సజీవుడవూ అనంతుడవైన ఓ అల్లాహ్! నాకు స్వర్గాన్ని ప్రసాదించమని నిన్ను వేడుకుంటున్నాను మరియు నరకాగ్ని నుండి నీ శరణు వేడుచున్నాను. (నిసాయి, అహ్మద్).

٦٥ – «اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ بِأَنِّي أَشْهَدُ أَنَّكَ أَنْتَ اللهُ لَا إِلَـهَ إِلَّا أَنْتَ الأَحَدُ الصَّمَدُ الَّذِي لَمْ يَلِدْ وَلَمْ يُولَدْ وَلَمْ يَكُنْ لَهُ كُفُواً أَحَدٌ».

**65. అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక బిఅన్నీ అష్హదు అన్నక అన్తల్లాహు లా ఇలాహ ఇల్లా అన్తల్ అహదుస్ సమదుల్లదీ లమయలిద్ వలమ్యూలద్ వలమ్ యకుల్లహూ కుఫువన్ అహద్.**[2]

ఓ అల్లాహ్! నేను నిన్నే వేడుకుంటున్నాను. నీవే అల్లాహ్వు. నీవు తప్ప

1. దీనిని అహ్లుస్సునన్ ఉల్లేఖించారు మరియు చూడుము సహీహ్ ఇబ్ను మాజాహ్ 2/329.

2. అబూదావూద్ 2/62, అత్తిర్మిదీ 5/515, ఇబ్ను మాజాహ్ 2/1367, అహ్మద్ 5/360 మరియు సహీహ్ ఇబ్ను మాజాహ్ 2/329, సహీహ్ అత్తిర్మిదీ 3/163 చూడుము.

https://teluguislam.net



నిజమైన ఆరాధ్యులు ఎవరూ లేరని, నీవు ఒక్కడివేనని, నిరుపేక్షాపరుడవని, నీకు సంతానము ఎవరూ లేరని, నీవు కూడా ఎవరికీ సంతానము కావని, నీకు సరి సమానులు ఎవరూ లేరని నేను సాక్ష్యమిస్తున్నాను.

## 25. నమాజు ముగించిన తర్వాతి దుఆలు

٦٦- «أَسْتَغْفِرُ اللهَ (ثَلاَثاً)

**66. అస్తగ్ ఫిరుల్లాహ్** (ఓ అల్లాహ్ నన్ను క్షమించు) (మూడు సార్లు పఠించవలెను.)

اللَّهُمَّ أَنْتَ السَّلاَمُ، وَمِنْكَ السَّلاَمُ، تَبَارَكْتَ يَا ذَا الْجَلاَلِ وَالإِكْرَامِ».

**అల్లాహుమ్మ అన్తస్ సలాము వ మిన్కస్సలాము తబారక్త యా దల్ జలాలి వల్ ఇక్రామి.**[1]

ఓ అల్లాహ్! నీవు శాంతి ప్రదాతవు, నీ వద్ద నుండే శాంతి ప్రాప్తిస్తుంది. ఓ వైభవోపేత, గౌరవోన్నతుడా! సకల శుభాలు కలవాడవు నీవే (ముస్లిం).

٦٧- «لاَ إِلَـهَ إِلاَّ اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ، اللَّهُمَّ لاَ مَانِعَ لِمَا أَعْطَيْتَ، وَلاَ مُعْطِيَ لِمَا مَنَعْتَ، وَلاَ يَنْفَعُ ذَا الْجَدِّ مِنْكَ الْجَدُّ».

**67. లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ, లాషరీకలహూ, లహుల్**

1. ముస్లిం 1/414.

https://teluguislam.net



**ముల్కు వలహుల్ హమ్‌దు, వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్ అల్లాహుమ్మ లా మానిఅ లిమా ఆతైత, వలా మూతియ లిమా మనఅత వలా యన్‌ఫవు దల్ జద్ది మిన్కల్ జద్దు.**[1]

అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములు ఎవ్వరూ లేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వస్తోత్రములు ఆయనకే చెల్లును ఆయనే అన్నింటిపై అధికారం కలవాడు, ఓ అల్లాహ్! నీవు ఎవరికైనా ప్రసాదిస్తే దానిని నివారించేవారు ఎవరూ లేరు, నీవు ఎవరికైనా ఇవ్వకుంటే వారికి ప్రసాదించే వారు ఎవరూ లేరు, ఏ గొప్పవాని గొప్పతనం నీ వద్ద చెల్లదు. అతనికి అది ఎలాంటి లాభాన్నీ చేకూర్చదు. (బుఖారీ, ముస్లిం).

٦٨– «لَا إِلَٰـهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلى كُلِّ شَيْءٍ قَدِيرٌ، لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ، لَا إِلَٰـهَ إِلَّا اللهُ، وَلَا نَعْبُدُ إِلَّا إِيَّاهُ، لَهُ النِّعْمَةُ وَلَهُ الْفَضْلُ وَلَهُ الثَّنَاءُ الْحَسَنُ، لَا إِلَٰـهَ إِلَّا اللهُ مُخْلِصِينَ لَهُ الدِّينَ وَلَوْ كَرِهَ الْكَافِرُونَ».

**68. లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లాషరీకలహూ లహుల్ ముల్కు వలహుల్ హమ్దు, వ హువ అలా కుల్లి షైఇన్ ఖదీర్, లా హౌలా వలా ఖువ్వత ఇల్లా బిల్లాహి, లా ఇలాహ ఇల్లల్లాహు, వలా నఅబుదు ఇల్లా ఇయ్యాహు లహున్ నిఅమతు వలహుల్ ఫద్‌లు వలహుస్**

1. అల్ బుఖారీ 1/255 మరియు ముస్లిం 1/414.

https://teluguislam.net



**సనావుల్ హసన్, లా ఇలాహ ఇల్లల్లాహు ముఖ్లిసీన లహుద్దీన వలవ్ కరిహల్ కాఫిరూన్.**[1]

అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములు ఎవ్వరూ లేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వ స్తోత్రములు ఆయనకే చెల్లును. ఆయనే అన్నింటిపై అధికారం కలవాడు. అల్లాహ్ ప్రసాదించిన శక్తి సామర్థ్యాలు తప్ప మరేది లేదు. ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడు. ఆయన్ని తప్ప మరెవరినీ ఆరాధించము. అనుగ్రహాలు ఆయనవే. కృపావరములు ఆయనవే. మంచి పొగడ్తలు ఆయనకే సొంతం. ఆయన తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు. చిత్తశుద్ధితో మా ఆరాధనలను ఆయనకే అంకితం చేస్తాము. తిరస్కారులకు అది ఎంతగా సహించరానిదైనా సరే (ముస్లిం).

٦٩- «سُبْحَانَ اللهِ، وَالْحَمْدُ للهِ، وَاللهُ أَكْبَرُ (ثَلاثًا وَثَلاثِينَ)

**69. సుబ్ హానల్లాహ్ (33 సార్లు), అల్ హమ్ దులిల్లాహ్ (33 సార్లు), అల్లాహు అక్బర్ (33 సార్లు) చదవాలి.**

لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لاَ شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ، وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ».

**లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీకలహూ, లహుల్ ముల్కు వలహుల్ హమ్దు, వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్**[2] (దీన్ని ఒక సారి చదవాలి) (ముస్లిం).

1. ముస్లిం 1/415.
2. ముస్లిం 1/418 మరియు దీనిలో :ఎవరైతే ప్రతి నమాజు తర్వాత ఇలా అంటారో అతని తప్పులు సముద్రపు నురుగు అంత ఉన్నా క్షమించబడును.

https://teluguislam.net



(అల్లాహ్ పరిశుద్ధుడు సకల స్తోత్రాలు అల్లాహ్‌కే చెందును. అల్లాహ్ గొప్పవాడు). అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములు ఎవ్వరూ లేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వస్తోత్రములు ఆయనకే చెల్లును, ఆయనే అన్నింటిపై అధికారం కలవాడు.

٧٠- بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ ﴿قُلْ هُوَ ٱللَّهُ أَحَدٌ ○ ٱللَّهُ ٱلصَّمَدُ ○ لَمْ يَلِدْ وَلَمْ يُولَدْ ○ وَلَمْ يَكُن لَّهُۥ كُفُوًا أَحَدٌۢ﴾

బిస్మిల్లాహ్ హిర్రహ్ మానిర్రహీమ్

**70. 1, ఖుల్‌హువల్లాహు అహద్ 2, అల్లాహుస్ సమద్ 3, లమ్ యలిద్ వలమ్ యూలద్4, వలమ్ యకుల్లహు కుఫువన్ అహ్‌ద్.**

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ ﴿قُلْ أَعُوذُ بِرَبِّ ٱلْفَلَقِ ○ مِن شَرِّ مَا خَلَقَ ○ وَمِن شَرِّ غَاسِقٍ إِذَا وَقَبَ ○ وَمِن شَرِّ ٱلنَّفَّٰثَٰتِ فِى ٱلْعُقَدِ ○ وَمِن شَرِّ حَاسِدٍ إِذَا حَسَدَ﴾

బిస్మిల్లాహ్ హిర్రహ్ మానిర్రహీమ్

**ఖుల్ అఊదు బిరబ్బిల్ ఫలఖ్ 1, మిన్ షర్రి మా ఖలఖ్ 2, వ మిన్ షర్రి గాసిఖిన్ ఇదా వఖబ్ వ మిన్ షర్రిన్ నప్ఫాసాతి ఫిల్ ఉఖద్ 4, వ మిన్ షర్రి హాసిదిన్ ఇదా హసద్ 5,.**

https://teluguislam.net



بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ ﴿قُلْ أَعُوذُ بِرَبِّ ٱلنَّاسِ ○ مَلِكِ ٱلنَّاسِ ○ إِلَٰهِ ٱلنَّاسِ ○ مِن شَرِّ ٱلْوَسْوَاسِ ٱلْخَنَّاسِ ○ ٱلَّذِى يُوَسْوِسُ فِى صُدُورِ ٱلنَّاسِ ○ مِنَ ٱلْجِنَّةِ وَٱلنَّاسِ ○﴾ بَعْدَ كُلِّ صَلَاةٍ.

**బిస్మిల్లాహ్ హిర్రహ్ మానిర్రహీమ్**

**ఖుల్ అఊదు బిరబ్బిన్నాస్ 1, మలికిన్నాస్ 2, ఇలాహిన్నాస్ 3, మిన్ షర్రిల్ వస్‌వాసిల్ ఖన్నాస్ 4, అల్లదీ యువస్ విసు ఫీ సుదూ రిన్నాస్ 5, మినల్ జిన్నతి వన్నాస్.**[1]

(ప్రతి నమాజు తరువాత ఒకసారి, ఫజర్ మరియు మగ్‌రిబ్ నమాజు తరువాత మూడు సార్లు చదవాలి.)

**71. ఆయతల్ కుర్సీ**

ప్రతి నమాజు తరువాత చదవాలి

٧١- ﴿ٱللَّهُ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ٱلْحَىُّ ٱلْقَيُّومُ ۚ لَا تَأْخُذُهُۥ سِنَةٌ وَلَا نَوْمٌ ۚ لَّهُۥ مَا فِى ٱلسَّمَٰوَٰتِ وَمَا فِى ٱلْأَرْضِ ۗ مَن ذَا ٱلَّذِى يَشْفَعُ عِندَهُۥٓ إِلَّا بِإِذْنِهِۦ ۚ يَعْلَمُ مَا بَيْنَ أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ ۖ وَلَا يُحِيطُونَ بِشَىْءٍ مِّنْ عِلْمِهِۦٓ إِلَّا بِمَا شَآءَ ۚ وَسِعَ

1. అబూదావూద్ 2/86, అన్నిసాఈ 3/68 మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 2/8. మరియు మూడు సూరాలు. వాటిని అల్ ముఅవ్విజాత్ అంటారు. చూడుము ఫత్హుల్ బారి 9/62.

https://teluguislam.net



كُرْسِيُّهُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ وَلَا يَـُٔودُهُۥ حِفْظُهُمَا وَهُوَ ٱلْعَلِىُّ ٱلْعَظِيمُ ﴿﴾ عَقِبَ كُلِّ صَلَاةٍ.

**71. అల్లాహు లా ఇలాహ ఇల్లా హువల్ హయ్యుల్‌ఖయ్యూమ్, లా తఅఖుదుహూ సినతువ్ వల్ నౌముల్ లహు మా ఫిస్సమావాతి వమా ఫిల్ అర్ది, మన్ దల్లదీ యష్ఫఉ ఇందహు ఇల్లా బి ఇద్నిహీ యఅలము మా బైన అయ్‌దీహిం వమా ఖల్ఫహుం వలా యుహీతూన బిషైయిమ్ మిన్ ఇల్మిహి ఇల్లా బిమా షాఅ వసిఅ కుర్సియ్యు హుస్సమా వాతి వల్ అర్‌ద, వలా యువూదుహు హిఫ్‌దుహుమా వహువల్ అలియ్యుల్ అదీమ్.**[1]

అల్లాహ్ – ఆయన తప్ప ఆరాధ్య దైవం ఎవ్వడూ లేడు. సకల చరాచర సృష్టికి మూలాధారం అయిన ఆయన సజీవుడు, నిత్యుడు, అనంతుడు. ఆయన నిదురపోడు, ఆయనకు కునుకూ రాదు. ఆయన సమ్ముఖంలో ఆయన అనుజ్ఞ లేకుండా సిఫారసు చెయ్యగల వాడెవ్వడు ? ప్రజల ముందు ఉన్న దానినీ ఆయన ఎరుగును. వారికి గుప్తంగా ఉన్నదీ ఆయనకు తెలుసు. ఆయన స్వయంగా తెలియజెయ్యాలని అభిలాషిస్తే తప్ప ఆయనకున్న జ్ఞాన విశేషాలలోని ఏ విషయమూ వారి గ్రహణ పరిధిలోకి రాదు. ఆయన రాజ్యాధికారం ఆయనకు ఎంత మాత్రం అలసట కలిగించదు. ఆయన మాత్రమే సర్వాధికుడు, సర్వోత్తముడూను. (సహీహ్ అల్ జామి 5-339) (అల్ బఖర:255)

1. ఎవరైతే ప్రతి నమాజు తర్వాత పఠిస్తారో అతడిని చావుతప్ప మరేదీ స్వర్గంలోకి ప్రవేశించటం నుండి ఆపలేదు, అన్నిసాఈ. సంఖ్య 100 "ఆమాల్ అల్‌యౌమి వల్లైలహ్"లో ఇబ్ను సిన్న సంఖ్య 121 మరియు సహీహ్ అల్ జామిఅ 5/339లో. అల్‌బానీ సహీహ్ అన్నారు. మరియు సిల్సిలతిల్ అహాదీథ్ అస్సహీహ 2/697 సంఖ్య 972, మరియు సూరతుల్ బఖరలోని ఆయత్ సంఖ్య 255.

https://teluguislam.net



٧٢- «لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ يُحْيِي وَيُمِيتُ، وَهُوَ عَلى كُلِّ شَيْءٍ قَدِيرٌ» عَشْرَ مَرَّاتٍ بَعْدَ صلاة المَغْرِبِ وَالصُّبْحِ.

**72. లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహూ లా షరీకలహూ లహుల్ ముల్కు వలహుల్ హమ్దు యుహ్యీ వయుమీతు, వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్.** (ఈ దుఆ పది సార్లు ఫజర్ నమాజు మగ్రిబ్ నమాజు తరువాత చదవాలి).[1]

అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములు ఎవ్వరూ లేరు. రాజ్యాధికారము ఆయనదే, బ్రతికించేవాడు, చంపేవాడు ఆయనే. ఆయనే అన్నింటిపై అధికారం కలవాడు (తిర్మిదీ 5-515, అహ్మద్ 4-237).

٧٣- «اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ عِلْمًا نَافِعًا، ورِزْقًا طَيِّبًا، وَعَمَلاً مُتَقَبَّلاً» بَعْدَ السَّلاَمِ مِنْ صَلاَةِ الْفَجْرِ.

**73. అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుక ఇల్మన్ నాఫిఅన్ వ రిజ్ఖన్ తయ్యిబన్, వ అమలన్ ముతఖబ్బిలన్.** (ఫజర్ నమాజు తరువాత చదవాలి).[2]

1. అత్తిర్మిదీ ఉల్లేఖించారు 5/515, అహ్మద్ 4/227 మరియు దీని వివరణ జాద్ అల్ మఆద్‌లో 1/300 చూడుము.

2. ఇబ్నుమాజాహ్ ఇతరులు మరియు చూడుము సహీహ్ ఇబ్ను మాజాహ్ 1/152, మజ్మఅజ్జవాఇద్ 10/111 మరియు దుఆ సంఖ్య 95.

https://teluguislam.net



ఓ అల్లాహ్! ప్రయోజనకరమైన జ్ఞానాన్ని, పరిశుద్ధమైన ఆహారాన్ని ఆమోదయోగ్యమైన ఆచరణను ప్రసాదించవమని నిన్ను వేడుకుంటున్నాను. (ఇబ్ను మాజ 1-152).

## 26. ఇస్తెఖారహ్ (అల్లాహ్ తరపు నుండి ఉత్తమ నిర్ణయాన్ని ఆశిస్తూ చేసే) నమాజు యొక్క దుఆ

**74. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారు మాకు ఖుర్ఆన్ యొక్క సూరాను ఎలాగైతే నేర్పేవారో అలాగే అన్ని పనుల కొరకు "ఇస్తిఖారహ్" దుఆను నేర్పేవారు. ఇలా చెప్పేవారు: ఏదైనా పని చేయాలని తలచినప్పుడు ఫర్జ్ నమాజు కాకుండా రెండు రకాతులు నమాజు ఆచరించి ఆ తర్వాత ఇలా పఠించండి.**

٧٤- قَالَ جَابِرُ بْنُ عَبْدِاللهِ رَضِيَ اللهُ عَنْهُمَا : كَانَ رَسُولُ اللهِ ﷺ يُعَلِّمُنَا الاسْتِخَارَةَ فِي الأُمُورِ كُلِّهَا كَمَا يُعَلِّمُنَا السُّورَةَ مِنَ الْقُرْآنِ، يَقُولُ: «إِذَا هَمَّ أَحَدُكُمْ بِالأَمْرِ فَلْيَرْكَعْ رَكْعَتَيْنِ مِنْ غَيْرِ الفَرِيضَةِ ثُمَّ لْيَقُلْ: اللَّهُمَّ إِنِّي أَسْتَخِيرُكَ بِعِلْمِكَ، وَأَسْتَقْدِرُكَ بِقُدْرَتِكَ، وَأَسْأَلُكَ مِنْ فَضْلِكَ الْعَظِيمِ، فَإِنَّكَ تَقْدِرُ وَلاَ أَقْدِرُ، وَتَعْلَمُ وَلاَ أَعْلَمُ، وَأَنْتَ عَلاَّمُ الْغُيُوبِ، اللَّهُمَّ إِنْ كُنْتَ تَعْلَمُ أَنَّ هَذَا الأَمْرَ -

https://teluguislam.net



وَيُسَمِّي حَاجَتَهُ ـ خَيْرٌ لِي فِي دِينِي وَمَعَاشِي وَعَاقِبَةِ أَمْرِي ـ أَوْ قَالَ: عَاجِلِهِ وَآجِلِهِ ـ فَاقْدُرْهُ لِي وَيَسِّرْهُ لِي ثُمَّ بَارِكْ لِي فِيهِ، وَإِنْ كُنْتَ تَعْلَمُ أَنَّ هَذَا الأَمْرَ شَرٌّ لِي فِي دِينِي وَمَعَاشِي وَعَاقِبَةِ أَمْرِي ـ أَوْ قَالَ: عَاجِلِهِ وَآجِلِهِ ـ فَاصْرِفْهُ عَنِّي وَاصْرِفْنِي عَنْهُ وَاقْدُرْ لِيَ الْخَيْرَ حَيْثُ كَانَ ثُمَّ أَرْضِنِي بِهِ».

وَمَا نَدِمَ مَنِ اسْتَخَارَ الْخَالِقَ، وَشَاوَرَ الْمَخْلُوقِينَ الْمُؤْمِنِينَ، وَتَثَبَّتَ فِي أَمْرِهِ، فَقَدْ قَالَ سُبْحَانَهُ: ﴿وَشَاوِرْهُمْ فِي الْأَمْرِ فَإِذَا عَزَمْتَ فَتَوَكَّلْ عَلَى اللَّهِ﴾.

**అల్లాహుమ్మ ఇన్నీ అస్‌తఖీరుక బి ఇల్మిక, వ అస్‌తఖ్ దిరుక బి ఖుద్‌రతిక, వ అస్‌అలుక మిన్ ఫద్ లికల్ అదీం, ఫఇన్నక తఖ్దిరు వలా అఖ్దిరు వ తఅలము వలా అఅలము, వఅన్త అల్లాముల్ గుయూబ్, అల్లాహుమ్మ ఇన్ కున్త తఅలము అన్న హాదల్ అమ్ర.** *(తమ అవసరాన్ని గురించి విన్నవించు కోవాలి)* **ఖైరున్ లీ ఫీ దీనీ వ మఆషీ వ ఆఖిబతి అమ్‌రీ - ఫఖ్దుర్హు లీ వ యస్సిర్హు లీ సుమ్మ బారిక్లీ ఫీహి వఇన్‌కున్త తఅలము అన్న హాదల్ అమ్ర షర్రున్ లీ ఫీ దీనీ వ మఆషీ వ ఆఖిబతి అమ్రీ ఫస్ రిఫ్‌హు అన్నీ వస్‌రిఫ్‌నీ అన్‌హు వఖ్దుర్ లియల్ ఖైర హైసు కాన సుమ్మర్దినీ బిహి.**[1]

1. అల్ బుఖారీ 7/162.

https://teluguislam.net



ఓ అల్లాహ్! నేను నీ జ్ఞానం ద్వారా నీ నుండి మేలును కోరుతున్నాను. నీకు గల శక్తి ద్వారా నా కొరకు శక్తిని కోరుచున్నాను, మరియు నీ నుండి గొప్ప అనుగ్రహాన్ని వేడుచున్నాను. నిశ్చయంగా నీకే శక్తి ఉంది. నాకు ఎలాంటి శక్తి లేదు. నీకు అంతా తెలుసు నాకు ఏమి తెలియదు. అగోచర జ్ఞానం కలవాడవు నీవే. ఓ అల్లాహ్! ఈ పని (దేన్ని గురించి ఇస్తేఖారా చేస్తున్నారో దానిని ప్రస్తావించాలి) ధార్మిక పరంగానూ, ప్రాపంచికంగానూ మరియు పరిణామమురిత్యా (త్వరలో గానీ, ఆలస్యంగా గానీ) నా కొరకు మేలు కలిగించేదైతే, నా అదృష్టంలో ఉంచుము, దానిని సాధించడానికి సులభతరం చేయుము ఆ తర్వాత నా కొరకు శుభప్రదమైనదిగా చేయుము. అలాగే ఒకవేళ ఈ పని ధర్మిక పరంగానూ, ప్రాపంచిక పరంగానూ మరియు పరణామము రిత్యా (త్వరలో గానీ, ఆలస్యంగా గానీ) నా కొరకు కీడు కలిగించేదైతే దానిని నా నుండి దూరం చేయుము మరియు నన్ను దాని నుండి దురం చేయుము. నా కొరకు మేలు ఎచటనున్నా దానిని నాకు ప్రసాదించు ఆ పిదప దానితో నన్ను సంతృప్తి పడేలా చేయుము. (బుఖారీ).

**ఎవరైతే తమ ప్రభువు నుంచి శుభాలను కోరుకుంటూ విశ్వాసులైన ముస్లిములను కూడా సంప్రతించి తన పని గురించి పూర్తి విచారణ జరిపి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాడో అతను ఎన్నడూ వ్యాకులతకు లోనుకాడు ఎందుకంటే అల్లాహ్ ఇలా ప్రకటించాడు. " ఓ ప్రవక్తా! వారితో కూడ (సంప్రతించి మరీ) చేయండి, అయితే ఒక నిర్ణయాన్ని తీసుకొని దాన్ని అమలు పరచడానికి సంకల్పించి నప్పుడు అల్లాహ్‌పై భారం వెయ్యండి". (అల్ ఇమ్రాన్ 159)**

1. సూరహ్ అల్ ఇమ్రాన్, ఆయత్ 159.

https://teluguislam.net



## 27. ఉదయం మరియు సాయంకాలాలయందు అల్లాహ్ ధ్యానంలో చదివే దుఆలు

الْحَمْدُ للهِ وَحْدَهُ، وَالصَّلَاةُ وَالسَّلَامُ عَلَى مَنْ لَا نَبِيَّ بَعْدَهُ.

**అల్‌హమ్‌దులిల్లాహ్ వహ్‌దహు, వస్సలాతు వస్సలాము అలా మన్ లా నబియ్య బఅ్‌దహ్.**[1]

٧٥- أَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطَانِ الرَّجِيمِ ﴿ٱللَّهُ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ٱلْحَىُّ ٱلْقَيُّومُ ۚ لَا تَأْخُذُهُۥ سِنَةٌ وَلَا نَوْمٌ ۚ لَّهُۥ مَا فِى ٱلسَّمَٰوَٰتِ وَمَا فِى ٱلْأَرْضِ ۗ مَن ذَا ٱلَّذِى يَشْفَعُ عِندَهُۥٓ إِلَّا بِإِذْنِهِۦ ۚ يَعْلَمُ مَا بَيْنَ أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ ۖ وَلَا يُحِيطُونَ بِشَىْءٍ مِّنْ عِلْمِهِۦٓ إِلَّا بِمَا شَآءَ ۚ وَسِعَ كُرْسِيُّهُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ ۖ وَلَا يَـُٔودُهُۥ حِفْظُهُمَا ۚ وَهُوَ ٱلْعَلِىُّ ٱلْعَظِيمُ﴾.

1. అనస్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు ఎవరైతే ఫజర్ నమాజు తరువాత నుండి సూర్యుడు ఉదయించే వరకు అల్లాహ్ స్మరణలో ఉంటారో వారితో పాటు కూర్చుండటం నాకు ఇస్మాయీల్ అలైహిస్సలాం సంతానం నుండి నలుగురు బానిసలను విముక్తి గావించిన దానికంటే కూడా ప్రియమైనది. మరియు ఎవరైతే అసర్ నమాజు తరువాత నుండి సూర్యుడు అస్తమించే వరకు అల్లాహ్ స్మరణలో ఉంటారో వారితో పాటు కూర్చుండటం నాకు ఇస్మాయీల్ అలైహిస్సలాం సంతానం నుండి నలుగురు బానిసలను విముక్తి గావించిన దానికంటే కూడా ప్రియమైనది. అబూదావూద్ సంఖ్య 3667 మరియు సహీహ్ అబుదావూద్ 2/698 అల్బానీ దీనిని హసన్ అన్నారు.

https://teluguislam.net



**75. ఆయతల్ కుర్సీ – అఊదుబిల్లాహి మినష్షైతానిర్రజీమ్**

**అల్లాహు లా ఇలాహ ఇల్లా హువల్ హయ్యుల్‌ఖయ్యూమ్, లా తఅఖుదుహూ సినతువ్ వల్ నౌముల్ లహు మా ఫిస్సమావాతి వమా ఫిల్ అర్ది, మన్ దల్లదీ యష్ఫఉ ఇందహు ఇల్లా బి ఇద్నిహీ యఅలము మా బైన అయ్‌దీహిం వమా ఖల్ఫహుం వలా యుహీతూన బిషైఇమ్ మిన్ ఇల్మిహి ఇల్లా బిమా షాఅ వసిఅ కుర్సియ్యు హుస్సమా వాతి వల్ అర్ద, వలా యువూదుహు హిఫ్‌దుహుమా వహువల్ అలియ్యుల్ అదీమ్.**[1]

అల్లాహ్ – ఆయన తప్ప ఆరాధ్య దైవం ఎవ్వడూ లేడు. సకల చరాచర సృష్టికి మూలాధారం అయిన ఆయన సజీవుడు, నిత్యుడు, అనంతుడు. ఆయన నిదురపోడు, ఆయనకు కునుకూ రాదు. ఆయన సమ్ముఖంలో ఆయన అనుజ్ఞ లేకుండా సిఫారసు చెయ్యగల వాడెవ్వడు ? ప్రజల ముందు ఉన్న దానినీ ఆయన ఎరుగును. వారికి గుప్తంగా ఉన్నదీ ఆయనకు తెలుసు. ఆయన స్వయంగా తెలియజెయ్యాలని అభిలాషిస్తే తప్ప ఆయనకున్న జ్ఞాన విశేషాలలోని ఏ విషయమూ వారి గ్రహణ పరిధిలోకి రాదు. ఆయన రాజ్యాధికారం ఆయనకు ఎంత మాత్రం అలసట కలిగించదు. ఆయన మాత్రమే సర్వాధికుడు, సర్వోత్తముడూను. (సహీహ్ అల్ జామి 5-339) (అల్ బఖర:255)

٧٦- بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ ۞ قُلْ هُوَ

1. సూరతుల్ బఖర, ఆయత్ 255 ఎవరైతే తెల్లవారుతుండగా (ప్రొద్దున) దీనిని చదువుతారో సాయంత్రం (రాత్రి)వరకు జిన్నాతుల బారి నుండి రక్షణలో ఉంటాడు, మరియు ఎవరైతే సాయంత్రం (రాత్రి) దీనిని చదువుతారో తెల్లవారే (ప్రొద్దటి) వరకు వారి (జిన్నుల) నుండి రక్షణలో ఉంటాడు. దీనిని హాకిం ఉల్లేఖించారు 1/562, సహీహ్ తర్గీబ్ వ త్తర్హీబ్ 1/273 లో సహీహ్ అన్నారు, .... అన్నిసాఈ మరియు తబ్రానీ, తబ్రానీ పరంపరలు (ఇస్నాద్) బాగున్నాయి అన్నారు.

https://teluguislam.net



ٱللَّهُ أَحَدٌ ۝ ٱللَّهُ ٱلصَّمَدُ ۝ لَمْ يَلِدْ وَلَمْ يُولَدْ ۝ وَلَمْ يَكُن لَّهُۥ كُفُوًا أَحَدٌۢ﴾

బిస్మిల్లాహ్ హిర్రహ్మా మానిర్రహీమ్

**70. 1, ఖుల్‌హువల్లాహు అహద్ 2, అల్లాహుస్ సమద్ 3, లమ్ యలిద్ వలమ్ యూలద్4, వలమ్ యకుల్లహు కుఫువన్ అహ్ద్.**

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ ﴿قُلْ أَعُوذُ بِرَبِّ ٱلْفَلَقِ ۝ مِن شَرِّ مَا خَلَقَ ۝ وَمِن شَرِّ غَاسِقٍ إِذَا وَقَبَ ۝ وَمِن شَرِّ ٱلنَّفَّٰثَٰتِ فِى ٱلْعُقَدِ ۝ وَمِن شَرِّ حَاسِدٍ إِذَا حَسَدَ﴾

బిస్మిల్లాహ్ హిర్రహ్మా మానిర్రహీమ్

**ఖుల్ అఊదు బిరబ్బిల్ ఫలఖ్ 1, మిన్ షర్రి మా ఖలఖ్ 2, వ మిన్ షర్రి గాసిఖిన్ ఇదా వఖబ్ వ మిన్ షర్రిన్ నఫ్ఫాసాతి ఫిల్ ఉఖద్ 4, వ మిన్ షర్రి హాసిదిన్ ఇదా హసద్ 5,.**

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ ﴿قُلْ أَعُوذُ بِرَبِّ ٱلنَّاسِ ۝ مَلِكِ ٱلنَّاسِ ۝ إِلَٰهِ ٱلنَّاسِ ۝ مِن شَرِّ ٱلْوَسْوَاسِ ٱلْخَنَّاسِ ۝ ٱلَّذِى يُوَسْوِسُ فِى صُدُورِ ٱلنَّاسِ ۝ مِنَ ٱلْجِنَّةِ وَٱلنَّاسِ ۝﴾

https://teluguislam.net



**బిస్మిల్లాహ్ హిర్రహ్ మానిర్రహీమ్**

**ఖుల్ అఊదు బిరబ్బిన్నాస్ 1, మలికిన్నాస్ 2, ఇలాహిన్నాస్ 3, మిన్ షర్రిల్ వస్‌వాసిల్ ఖన్నాస్ 4, అల్లదీ యువస్ విసు ఫీ సుదూ రిన్నాస్ 5, మినల్ జిన్నతి వన్నాస్.[1]**

٧٧- «أَصْبَحْنَا وَأَصْبَحَ الْمُلْكُ لِلهِ وَالْحَمْدُ لِلهِ، لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ، رَبِّ أَسْأَلُكَ خَيْرَ مَا فِي هَذَا الْيَوْمِ وَخَيْرَ مَا بَعْدَهُ، وَأَعُوذُ بِكَ مِنْ شَرِّ مَا فِي هَذَا الْيَوْمِ وَشَرِّ مَا بَعْدَهُ، رَبِّ أَعُوذُ بِكَ مِنَ الْكَسَلِ، وَسُوءِ الْكِبَرِ، رَبِّ أَعُوذُ بِكَ مِنْ عَذَابٍ فِي النَّارِ وَعَذَابٍ فِي الْقَبْرِ».

**77. అస్బహ్ నా వ అస్బహల్ ముల్కు లిల్లాహి[2] వల్ హమ్దు లిల్లాహి లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహూ లా షరీకలహూ, లహుల్ ముల్కు వలహుల్ హమ్దు, వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్, రబ్బి అస్ అలుక ఖైర మా ఫీ హాదల్ యౌమ వఖైర మా బాదహూ,[3] వ అఊదు**

1. ఎవరైతే తెల్లవారుతుండగా (ప్రొద్దున) మరియు సాయంత్రం (రాత్రి) దీనిని చదువుతారో అతడికిది ప్రతి (దాని) విషయం నుండి రక్షణ అవుతుంది దీనిని అబుదావూద్ ఉల్లేఖించారు 4/322, తిర్మిదీ 5/567 మరియు చూడుము సహీహ్ తిర్మిదీ 3/182.

2. మరియు సాయంత్రం (రాత్రి) అయినపుడు అనాలి "అమ్‌సైనా వ అమ్‌సల్ ముల్కు".

https://teluguislam.net



**బిక మిన్ షర్రి మా ఫీ హాదల్ యౌమ వ షర్ర మా బాదహో, రబ్బి అఊదుబిక మినల్ కసలి వ సూయిల్ కిబరి రబ్బి అఊదుబిక మిన్ అదాబిన్ ఫిన్నారి, వ అదాబిన్ ఫిల్ ఖబ్ర్.**[4]

*సాయంకాలము ఈ దుఆ చదివేటప్పుడు "అస్బహ్ నా అస్‌బహల్ ముల్కు" అను చోట "అమ్సైనా వ అమ్సల్ ముల్కు" అని పలుకవలెను.*

మేము మరియు సమస్త లోకాలు అల్లాహ్ కొరకు ఉదయం గావించాము. అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములెవ్వరూ లేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వస్తోత్రములు ఆయనకే చెల్లును. ఆయనే అన్నింటిపై అధికారం కలవాడు. ఓ నా ప్రభూ! ఈ రోజులోనూ మరియు ఈ రోజు తర్వాత ఉన్న మేలును నీతో వేడుచున్నాను. అలాగే ఈ రోజులోనూ మరియు ఈ రోజు తర్వాత ఉన్న చెడు నుండి నీ శరణు కోరుచున్నాను. ఓ నా ప్రభూ! సోమరితనం నుండి మరియు వృధాప్యపు చెడు నుండి నీ శరణు కోరుచున్నాను. ఇంకా నరకాగ్ని నుండి, సమాధి శిక్షనుండి నిన్నే శరణు కోరుచున్నాను (ముస్లిం).

٧٨- «اللَّهُمَّ بِكَ أَصْبَحْنَا ، وَبِكَ أَمْسَيْنَا ، وَبِكَ نَحْيَا ، وَبِكَ نَمُوتُ وَإِلَيْكَ النُّشُورُ».

**78. అల్లాహుమ్మ బిక అస్‌బహ్నా, వ బిక అమ్‌సైనా,[5] వ బిక నహ్యా**

3. మరియు సాయంత్రం (రాత్రి) అయినప్పుడు అనాలి "రబ్బి అస్‌అలుక ఖైర మాఫీ హాదిహిల్ లైలత, వఖైర మా బఅ్‌దహా, వ అఊదుబిక మిన్ షర్రి మాఫీ హాదిహిల్ లైలత వ షర్రి మా బఅ్‌దహా".

4. ముస్లిం 4/2088.

5. మరియు సాయంత్రం (రాత్రి) అయినప్పుడు అనాలి "అల్లాహుమ్మ బిక అమ్‌సైనా వబిక అస్‌బహ్‌నా వ బిక నహ్యా వబిక నమూతు వఇలైకల్ మసీర్".

https://teluguislam.net



**వబిక నమూతు, వ ఇలైకన్ నుషూర్.**[1]

ఓ అల్లాహ్! మేము నీ వలననే ఉదయం గావించాము, నీ వలననే సాయంత్రం గావించాము, నీవే మమ్మల్ని జీవింపజేస్తున్నావు, నీవే మరణాన్ని ప్రసాదిస్తావు మరియు నీ వైపునకే మేము లేపబడతాము (తిర్మిదీ 3-142).

٧٩- «اللَّهُمَّ أَنْتَ رَبِّي لَا إِلَهَ إِلَّا أَنْتَ، خَلَقْتَنِي وَأَنَا عَبْدُكَ، وَأَنَا عَلَى عَهْدِكَ وَوَعْدِكَ مَا اسْتَطَعْتُ، أَعُوذُ بِكَ مِنْ شَرِّ مَا صَنَعْتُ، أَبُوءُ لَكَ بِنِعْمَتِكَ عَلَيَّ، وَأَبُوءُ بِذَنْبِي فَاغْفِرْ لِي فَإِنَّهُ لَا يَغْفِرُ الذُّنُوبَ إِلَّا أَنْتَ».

**79. అల్లాహుమ్మ అన్త రబ్బీ లా ఇలాహ ఇల్లా అన్త ఖలఖ్ తనీ వ అనా అబ్దుక వ అనా అలా అహ్దిక వ వాదిక మస్ తతాతు, అఊదుబిక మిన్ షర్రి మా సనఅతు, అబూఉ**[2] **లక బినీమతిక అలైయ్య, వ అబూఉ బిదన్బీ, ఫగ్ ఫిర్ లీ ఫ ఇన్నహు లా యగ్ ఫిరుద్ దునూబ ఇల్లా అన్త.**[3]

ఓ అల్లాహ్ నీవే నా ప్రభువి. నీవు తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ

1. తిర్మిదీ 5/466 మరియు సహీహ్ తిర్మిదీ 3/142.
2. ఒప్పుకుంటున్నాను.
3. ఎవరైతే దీనిని ప్రొద్దుగూకుతుండగా పూర్తి నమ్మకంతో పఠిస్తాడో, ఒకవేళ అదేరాత్రి మరణించినట్లయితే అతను స్వర్గంలో ప్రవేశిస్తాడు, మరియు అదేవిధంగా ప్రొద్దున కూడా (ఎవరైతే దీనిని ప్రొద్దున పూర్తి నమ్మకంతో పఠిస్తాడో, ఒకవేళ అదేరోజు మరణించినట్లయితే అతను స్వర్గంలో ప్రవేశిస్తాడు). దీనిని బుఖారీ ఉల్లేఖించారు 7/150.

https://teluguislam.net



లేడు. నీవే నన్ను పుట్టించావు. నేను నీ దాసుడును. నేను నీకు చేసిన వాగ్దానానికి, నీతో చేసుకున్న ఒప్పందమునకు, శాయశక్తులా కట్టుబడి ఉన్నాను. నేను చేసిన కర్మల కీడునుండి నీ శరణు కోరుతున్నాను. నాపై ఉన్న నీ అనుగ్రహాలను ఒప్పుకుంటున్నాను, నేను చేసిన పాపములను ఒప్పుకుంటున్నాను, కనుక నన్ను క్షమించు. ఎందుకనగా నీవు తప్ప పాపములను క్షమించేవాడెవడూ లేడు (బుఖారీ).

٨٠- «اللَّهُمَّ إِنِّي أَصْبَحْتُ أُشْهِدُكَ وَأُشْهِدُ حَمَلَةَ عَرْشِكَ، وَمَلَائِكَتَكَ وَجَمِيعَ خَلْقِكَ، أَنَّكَ أَنْتَ اللهُ لَا إِلَـهَ إِلَّا أَنْتَ وَحْدَكَ لَا شَرِيكَ لَكَ، وَأَنَّ مُحَمَّدًا عَبْدُكَ وَرَسُولُكَ» (أَرْبَعَ مَرَّاتٍ).

**80. అల్లాహుమ్మ ఇన్నీ అస్‌బహ్‌తు,[1] ఉష్‌హిదుక వ ఉష్‌హిదు హమలత అర్షిక, వ మలాఇకతిక వజమీఅ ఖల్‌ఖిక, అన్నక అన్తల్లాహు లా ఇలాహ ఇల్లా అన్త, వహ్‌దక లాషరీక లక, వఅన్న ముహమ్మదన్ అబ్దుక వరసూలుక.** (4 సార్లు చదవాలి).[2]

ఓ అల్లాహ్! నిన్ను సాక్షిగా చేస్తూ ఉదయం గావించాను. అలాగే నీ అర్ష్

1. మరియు రాత్రి “అల్లాహుమ్మ ఇన్నీ ఇమ్‌సైతు” చదవాలి.

2. మరియు ఎవరైతే దీనిని ప్రొద్దునైనా సరే అలాగే రాత్రయినా సరే నాలుగు సార్లు పఠిస్తాడో అతడిని అల్లాహ్ నరకాగ్ని నుండి విముక్తినిస్తాడు. దీనిని అబుదావూద్ 4/317, బుఖారీ అదబ్ అల్ ముఫ్రిద్ 1201లో, అన్నిసాఈ “ఆమాల్ అల్‌యౌమి వల్లైలహ్”లో 9లో, ఇబ్నుసిన్ని సంఖ్య 70 ఉల్లేఖించారు మరియు గౌరవనీయ షేఖ్ ఇబ్నుబాజ్ తుహ్ఫతుల్ అఖ్యార్ పుట 23లో అన్నిసాఈ మరియు అబూదావూద్ పరంపరలు హసన్ అన్నారు.

https://teluguislam.net



ను మోస్తున్న వారిని, నీ మలాయికలను మరియు నీ సమస్త సృష్టిని సాక్షులుగా చేస్తూ! నిశ్చయంగా నీవే అల్లాహ్ వు నీవు తప్ప ఆరాధనకు అర్హుడు లేడని, నీవు ఒక్కడివేననీ నీకు సాటి ఎవరు లేరని మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ దాసుడు మరియు సందేశహరుడు అని సాక్ష్యమిస్తున్నాను (అబూదావూద్, అదబుల్ ముఫ్రద్).

٨١- «اللَّهُمَّ مَا أَصْبَحَ بِي مِنْ نِعْمَةٍ أَوْ بِأَحَدٍ مِنْ خَلْقِكَ فَمِنْكَ وَحْدَكَ لاَ شَرِيكَ لَكَ، فَلَكَ الْحَمْدُ وَلَكَ الشُّكْرُ».

*81. ఎవరైతే ఉదయాన ఈ దుఆ చదువుతారో వారు ఆ రోజంతా అల్లాహ్‌కు కృతజ్ఞత చెల్లించినట్లు లెక్క. ఎవరైతే సాయంత్రం ఈ దుఆ చదువుతారో వారు ఆ రాత్రంతా అల్లాహ్‌కు కృతజ్ఞత చెల్లించినట్లు లెక్క.*

**అల్లాహుమ్మ మా అస్‌బహ బీ[1] మిన్ నీమతిన్, అవ్ బి అహ్‌దిన్ మిన్ ఖలఖిక, ఫ మిన్క వహ్దక లా షరీక లక, ఫలకల్ హమ్దు వలకష్ షుక్రు.[2]** *(రాత్రి వేళ మా అస్‌బహ కు బదులుగా మాఅమ్సా అని చెప్పాలి.)* ఓ అల్లాహ్! నా పైనా లేక సృష్టిలోని మరెవరి పైననూ ఉదయించిన వరాలన్ని నీవు అనుగ్రహించినవే. నీవు ఒక్కడివి నీకు సాటి ఎవ్వరూ

1. రాత్రి అనాలి "అల్లాహుమ్మ మా అమ్‌సాబీ".

2. ఎవరైతే దీనిని ప్రొద్దున పఠిస్తారో అతడు ఆ రోజు కృతజ్ఞతలు తెలుపుకున్నట్లు, మరియు ఎవరైతే దీనిని రాత్రి పఠిస్తారో అతడు ఆ రాత్రి కృతజ్ఞతలు తెలుపుకున్నట్లు. దీనిని అబుదావూద్ ఉల్లేఖించారు 4/318, అన్నిసాఈ "ఆమాల్ అల్‌యౌమి వల్లైలహ్" 7లో, ఇబ్నుసిన్ని సంఖ్య 41, ఇబ్నుహిబ్బాన్ (మవారిద్) సంఖ్య 2361 మరియు ఇబ్నుబాజ్ తుహ్ఫతుల్ అఖ్‌యార్ పుట 24లో దీనిని పరంపరను హసన్ అన్నారు.

https://teluguislam.net



లేరు. స్తుతి స్తోత్రములు కృతజ్ఞతలు అన్నీ నీ కొరకే (అబూ దావూద్).

٨٢- «اللَّهُمَّ عَافِنِي فِي بَدَنِي، اللَّهُمَّ عَافِنِي فِي سَمْعِي، اللَّهُمَّ عَافِنِي فِي بَصَرِي، لَا إِلَـهَ إِلَّا أَنْتَ. اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الكُفْرِ، وَالْفَقْرِ، وَأَعُوذُ بِكَ مِنْ عَذَابِ الْقَبْرِ، لَا إِلَـهَ إِلَّا أَنْتَ» (ثَلَاثَ مَرَّاتٍ)

**82. అల్లాహుమ్మ ఆఫినీ ఫీ బదనీ, అల్లాహుమ్మ ఆఫినీ ఫీ సమ్'యీ, అల్లాహుమ్మ ఆఫీనీ ఫీ బసరీ, లా ఇలాహ ఇల్లా అన్త. అల్లాహుమ్మ ఇన్నీ అఊదుబిక మినల్ కుఫ్రి, వల్ ఫఖ్రి, వఅఊదు బిక మిన్ అదాబిల్ ఖబ్రి, లా ఇలాహ ఇల్లా అన్త.**[1]

ఓ అల్లాహ్! నా శరీరానికి స్వస్థతను ప్రసాదించు. ఓ అల్లాహ్! నా చెవులకు స్వస్థతను ప్రసాదించు. ఓ అల్లాహ్! నా కళ్ళకు స్వస్థతను ప్రసాదించు. నీవు తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు, ఓ అల్లాహ్ తిరస్కారం (కుఫ్ర్) నుండి, బీదరికం నుండి, నీ శరణు కోరుచున్నాను, మరియు సమాధి శిక్ష నుండి నీ శరణు కోరుచున్నాను. నీవు తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు (అబూ దావూద్, అహ్మద్, నసాయి).

٨٣- ﴿حَسْبِيَ ٱللَّهُ لَآ إِلَٰهَ إِلَّا هُوَ عَلَيْهِ تَوَكَّلْتُ وَهُوَ رَبُّ ٱلْعَرْشِ ٱلْعَظِيمِ﴾ (سَبْعَ مَرَّاتٍ).

1. అబుదావూద్ 4324, అహ్మద్ 542, అన్నిసాఈ "ఆమాల్ అల్'యౌమి వల్లైలహ్" 22లో, ఇబ్నుసిన్ని సంఖ్య 69లో, బుఖారీ అదబ్ అల్ ముఫ్రద్‌లో మరియు అల్లామా ఇబ్నుబాజ్ తుహ్ఫతుల్ అఖ్'యార్ పుట 26లో దీనిని పరంపరను హసన్ అన్నారు.

https://teluguislam.net



**83. హస్బియల్లాహు లా ఇలాహ ఇల్లా హువ అలైహి తవక్కల్తు వహువ రబ్బుల్ అర్షిల్ అదీమ్.**[1] *(ఉదయం 7 సార్లు, సాయంత్రం 7 సార్లు చదవాలి).*

నాకు అల్లాహ్‌యే చాలు. ఆయన తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు. నేను ఆయనపైనే నమ్మకముంచాను. మహోన్నతమైన అర్ష్ యొక్క ప్రభువు (అబూ దావూద్).

٨٤- «اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْعَفْوَ والْعَافِيَةَ فِي الدُّنْيَا وَالآخِرَةِ، اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ الْعَفْوَ وَالْعَافِيَةَ فِي دِينِي وَدُنْيَايَ وَأَهْلِي، وَمَالِي، اللَّهُمَّ اسْتُرْ عَوْرَاتِي، وَآمِنْ رَوْعَاتِي، اللَّهُمَّ احْفَظْنِي مِنْ بَيْنَ يَدَيَّ، وَمِنْ خَلْفِي، وَعَنْ يَمِينِي، وَعَنْ شِمَالِي، وَمِنْ فَوْقِي، وَأَعُوذُ بِعَظَمَتِكَ أَنْ أُغْتَالَ مِنْ تَحْتِي».

**84. అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకల్ అఫ్వ వల్ ఆఫియత ఫిద్దున్యా వల్ ఆఖిరహ్. అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుకల్ అఫ్వ వల్ ఆఫియత ఫీ దీనీ, వదున్యాయ వఅహ్లీ, వమాలీ. అల్లాహుమ్మస్తుర్ ఔరాతీ, వ ఆమిన్ రౌఆతీ. అల్లాహుమ్మహ్ఫద్నీ మిమ్ బైని యదయ్య, వ**

1. ఎవరైతే దీనిని ప్రొద్దున మరియు సాయంత్రం 7 సార్లు పఠిస్తారో, అతడి ప్రాపంచిక మరియు పరలోక కార్యాలన్నింటికి అల్లాహ్ సరిపోతాడు దీనిని ఇబ్నుసిన్నీ సంఖ్య 71తో ఉల్లేఖించారు, అబుదావూద్ 4/321 మరియు షుఐబ్, అబ్దుల్ ఖాదర్ అర్నావూత్ దీని పరంపరలు సహీహ్ అన్నారు. చూడుము జాద్ అల్ మఆద్ 2/376.

https://teluguislam.net



**మిన్ ఖల్ఫీ, వ అన్ యమీనీ, వ అన్ షమాలీ, వ మిన్ ఫౌఖీ, వ అఊదు బి అద్మతిక అన్ ఉగ్తాల మిన్ తహ్తీ.**[1]

ఓ అల్లాహ్! నిశ్చయంగా ఇహపరాలలో స్వస్థత మరియు నీ క్షమాపణను కోరుతున్నాను. ఓ అల్లాహ్! నేను స్వస్థత మరియు నీ క్షమాపణ కోరుతున్నాను, నా ధర్మంలోనూ, ప్రాపంచిక విషయాలలోనూ, నా ఆలుబిడ్డలలోనూ మరియు నా సంపాదనలోనూ నీ క్షమాపణను కోరుతున్నాను. ఓ అల్లాహ్! నా గోప్య విషయాలను రహస్యంగానే ఉంచు. నా అలజడిని ప్రశాంత పరచు. ఓ అల్లాహ్! నా ముందు వెనకాలనుండి, నా కుడి ఎడమల నుండి, నా పైనుండి నన్ను కాపాడు. క్రింది నుండి హఠాత్తుగా వచ్చే వినాశనం నుండి నీ మహోన్నత శరణు వేడుకుంటున్నాను (అబూదావూద్, ఇబ్నుమాజ 2-332).

٨٥- «اللَّهُمَّ عَالِمَ الْغَيْبِ وَالشَّهَادَةِ فَاطِرَ السَّمٰوَاتِ وَالأَرْضِ، رَبَّ كُلِّ شَيْءٍ وَمَلِيكَهُ، أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا أَنْتَ، أَعُوذُ بِكَ مِنْ شَرِّ نَفْسِي، وَمِنْ شَرِّ الشَّيْطَانِ وَشِرْكِهِ، وَأَنْ أَقْتَرِفَ عَلَى نَفْسِي سُوءًا، أَوْ أَجُرَّهُ إِلَى مُسْلِمٍ».

**85. అల్లాహుమ్మ ఆలిమల్ గైబి వష్షహాదతి ఫాతిరస్ సమావాతి, వల్ అర్ది రబ్బ కుల్లి షైఇన్ వ మలీకహు, అష్హదు అల్లా ఇలాహ ఇల్లా అన్త, అఊదు బిక మిన్ షర్రి నఫ్సీ వ మిన్ షర్ రిష్ షైతాని వషిర్కిహి, వ అన్ అఖ్తరిఫ అలానఫ్సీ సూఅన్ అవ్ అజుర్రహు**

1. అబుదావూద్, ఇబ్నుమాజాహ్ మరియు సహీహ్ ఇబ్నుమాజాహ్ 2/332 చూడుము.

https://teluguislam.net



**ఇలా ముస్లిమీన్.**[1]

ఓ అల్లాహ్! గోచర అగోచరాల జ్ఞానీ! భూమ్యాకాశాల సృష్టికర్తా! సర్వానికి ప్రభువూ మరియు యజమానీ! నీవు తప్ప నిజమైన ఆరాధనకు అర్హుడు ఎవడూ లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. నాలోని కీడు నుండి, షైతాన్ కీడు నుండి, వాడి షిర్క్ (భాగస్వామ్యం) నుండి, నీ శరణు వేడుకుంటున్నాను. ఇంకా నాకు నేనై కల్పించుకొనే కీడునుండి, లేక ఇతర ముస్లిములకు నా ద్వారా సంక్రమించే కీడు నుండి నేను నీ శరణు కోరుచున్నాను. (అబూదావూద్, తిర్మిదీ 3-142).

٨٦- «بِسْمِ اللهِ الَّذِي لَا يَضُرُّ مَعَ اسْمِهِ شَيْءٌ فِي الْأَرْضِ وَلَا فِي السَّمَاءِ وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ»

(ثَلَاثَ مَرَّاتٍ)

**86. బిస్మిల్లాహిల్లదీ లా యదుర్రు మఇస్మిహీ షైఉన్ ఫిల్ అర్ది వలా ఫిస్సమాయి వహువస్ సమీఉల్ అలీమ్.**[2] (మూడు సార్లు చదవాలి).

భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ ఎవరి పేరు వింటే నష్టాన్ని కలిగించవో ఆ అల్లాహ్ నామముతో ప్రారంభిస్తున్నాను. ఆయనే సర్వం వినేవాడు అన్నీ తెలిసినవాడును. (అబూదావూద్, తిర్మిదీ, ఇబ్నుమాజ 2-332).

1. అత్తిర్మిదీ, అబుదావూద్. మరియు చూడుము : సహీహ్ అత్తిర్మిదీ 3/142

2. ఎవరైతే దీని ప్రొద్దున మూడుసార్లు మరియు రాత్రి మూడుసార్లు చదువుతారో అతడికి ఏదీ నష్టం కలిగించదు. దీనిని అబుదావూద్ ఉల్లేఖించారు 4/323, అత్తిర్మిదీ 5/465, ఇబ్నుమాజాహ్ మరియు అహ్మద్. చూడుము : సహీహ్ ఇబ్ను మాజాహ్ 2/332 మరియు అల్లామా ఇబ్నుబాజ్ తుహ్ఫతుల్ అఖ్యార్ పుట 39లో దీని పరంపరను హసన్ అన్నారు.

https://teluguislam.net



٨٧- «رَضِيتُ بِاللهِ رَبًّا، وَبِالإِسْلاَمِ دِينًا، وَبِمُحَمَّدٍ ﷺ نَبِيًّا» (ثَلاَثَ مَرَّاتٍ)

**87. రదీతు బిల్లాహి రబ్బన్, వ బిల్ ఇస్లామి దీనవ్ వబిముహమ్మదిన్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) నబియ్యన్**[1] (మూడు సార్లు చదవాలి).

నేను అల్లాహ్‌ను నా ప్రభువుగా, ఇస్లాంను నా ధర్మంగా, మరియు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నా ప్రవక్తగా మనస్ఫూర్తిగా అంగీకరిస్తున్నాను. (తిర్మిదీ 3-141).

٨٨- «يَاحَيُّ يَاقَيُّومُ بِرَحْمَتِكَ أَسْتَغِيثُ، أَصْلِحْ لِي شَأْنِي كُلَّهُ، وَلاَتَكِلْنِي إِلَى نَفْسِي طَرْفَةَ عَيْنٍ».

**88. యా హయ్యు ఖయ్యూము బి రహ్మతిక అస్తగీసు, అస్‌లిహ్‌లీ షాని కుల్లహు, వలా తకిల్‌నీ ఇలా నఫ్సీ తర్‌ఫత అయ్‌నిన్.**[2]

ఓ సజీవుడా ఓ నిత్యుడా! నేను నీ కారుణ్యం ఆధారంగా వేడుకుంటున్నాను, నా సమస్త ఆచరణలను సరిదిద్దు. కంటి రెప్పపాటు సమయం కోసమైనా నన్ను నా (కోరికల) కొరకు వదిలివేయకు. (హాకిమ్, తర్గీబ్ వత్తర్హీబ్ 1-273).

1. ఎవరైతే దీని ప్రొద్దున మూడుసార్లు మరియు రాత్రి మూడుసార్లు చదువుతారో ఖియామత్ రోజు అతడిని సంతోషపరచడం అల్లాహ్ పై కలదు. అహ్మద్ 4/337, అన్నిసాఈ "ఆమాల్ అల్‌యౌమి వల్లైలహ్" 4లో, ఇబ్నుసిన్ని సంఖ్య 68, అబుదావూద్ 4/318, అత్తిర్మిదీ 5/465 మరియు ఇబ్నుబాజ్ తుహ్ఫతుల్ అఖ్యార్ పుట 39లో దీనిని హసన్ అన్నారు.

2. అల్ హాకిం దీనిని సహీహ్ అని అన్నారు. అజ్‌జహబీ ఏకీభవించారు 1/545, మరియు చూడుము సహీహ్ అత్తర్గీబ్, వత్తర్హీబ్ 1/273.

https://teluguislam.net



٨٩- «أَصْبَحْنَا وَأَصْبَحَ الْمُلْكُ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ، اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ خَيْرَ هَذَا الْيَوْمِ: فَتْحَهُ، وَنَصْرَهُ وَنُورَهُ، وَبَرَكَتَهُ، وَهُدَاهُ، وَأَعُوذُ بِكَ مِنْ شَرِّ مَا فِيهِ وَشَرِّ مَا بَعْدَهُ».

**89. అస్‌బహ్నా వ అస్బహల్ ముల్కు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్,[1] అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుక ఖైర హాదల్‌యౌమి,[2] ఫత్ హహు, వ నసరహు, వ నూరహు, వ బరకాతహు, వహుదహు వఅఊదు బిక మిన్ షర్రి మా ఫీహి వ షర్రి మా బాదహ్.[3]**

*(రాత్రి ఇదే దుఆ చదవండి, కాని ముందు వాక్యము "అమ్‌సైనా వ అమ్‌సల్" అని మార్చి చదవాలి)*

మేము మరియు సమస్త లోకాలు, సకలలోకాల ప్రభువైన అల్లాహ్ కొరకు ఉదయం గావించాము. ఓ అల్లాహ్ నేను ఈ దినంలో ఉన్న మేలును, జయాన్ని, సహాయాన్ని, వెలుగును, శుభాలను, సత్యమార్గము ప్రసాదించమని వేడుకుంటున్నాను. మరియు దీనిలో ఉన్న కీడునుండి, దీని తర్వాత వచ్చే కీడు నుండి నీ శరణే కోరుచున్నాను. (అబూదావూద్, జాదుల్ మఆద్ 2-373).

1. రాత్రి అనాలి : "అమ్‌సైనా వ అమ్‌సల్ ముల్‌కులిల్లాహి రబ్బిల్ ఆలమీన్".

2. రాత్రి అనాలి : "అల్లాహుమ్మ ఇన్నీ అస్‌అలుక ఖైర హాదిహిల్ లైలత ఫత్‌హహా వ నస్‌రహా వ నూరహా వ బరకతహా వ హుదాహా వ అఊదుబిక మిన్ షర్రి మా ఫీహా వ షర్రి మా బఅ్‌దహా".

3. అబుదావూద్ 4/322 మరియు 2/373 జాద్ అల్ మఆద్ శోధనలో షుఐబ్, అబ్దుల్ ఖాదర్ అర్నావూద్ దీని పరంపరలు హసన్ అన్నారు.

https://teluguislam.net



٩٠- «أَصْبَحْنَا عَلَى فِطْرَةِ الإِسْلاَمِ وَعَلَى كَلِمَةِ الإِخْلاَصِ، وَعَلَى دِينِ نَبِيِّنَا مُحَمَّدٍ ﷺ، وَعَلَى مِلَّةِ أَبِينَا إِبْرَاهِيمَ، حَنِيفًا مُسْلِمًا وَمَا كَانَ مِنَ الْمُشْرِكِينَ».

**90. అస్‌బహ్నా అలా ఫిత్‌రతిల్ ఇస్లామి[1] వఅలా కలిమతిల్ ఇఖ్‌లాసి వ అలా దీని నబియ్యినా ముహమ్మదిన్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వఅలా మిల్లతి అబీనా ఇబ్రాహీమ హనీఫమ్ ముస్లిమన్ వ మాకాన మినల్ ముష్రికీన్.[2]**

మేము ప్రకృతికి అనుగుణమైన ఇస్లాంపై, ఇఖ్లాస్ (చిత్తశుద్ధి) వచనము పై, మా ప్రవక్తయగు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మముపై, ఏకాగ్ర చిత్తుడూ, విధేయుడూ అయిన, మా తండ్రి ఇబ్‌రాహీము మిల్లత్ పై ఉదయం గావించాము. మరియు ఆయన (ఇబ్‌రాహీము) ముష్రికులలోని వాడు కాడు. (సహీహ్ అల్‌జామీ, 4-209).

٩١- «سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ» (مِائَةَ مَرَّةٍ).

**91. సుబ్ హానల్లాహి వ బిహమ్దిహీ[3]** (ముస్లిం). (వంద సార్లు చదవాలి). అల్లాహ్ పరిశుద్ధుడు, లోపాలన్నింటికి అతీతుడు, మరియు సమస్త స్తోత్రములు ఆయన కొరకే.

---

1. రాత్రి అనాలి : "అమ్సైనా అలా ఫిత్‌రతిల్ ఇస్లాం".

2. అహ్మద్ 3/406, 407, ఇబ్నుసిన్నీ "ఆమాల్ అల్‌యౌమి వల్లైలహ్" సంఖ్య 34లో మరియు చూడుము : సహీహ్ అల్ జామిఅ జామి. 4/209.

3. ఎవరైతే దీనిని ప్రొద్దున మరియు రాత్రి వంద సార్లు అంటారో ఖయామత్ రోజున వారికంటే ఉత్తమ ఆచరణను ఎవరూ తీసుకురాలేరు కాని ఎవరైతే ఈయన అన్నట్లుగా అన్న వారు లేదా ఈయనకంటే అధికంగా అన్నావారు తప్ప ముస్లిం 4/2071.

https://teluguislam.net



*92.* ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రకటించారు: ఎవరైతే ఉదయాన ఈ క్రింది దుఆ చదువుతారో వారికి ప్రవక్త ఇస్మాయీల్ (అలైహిస్ సలామ్) సంతానం నుండి ఒక బానిసను విడుదల చేసినంత పుణ్యం లభిస్తుంది, అతని పది పాపాలు క్షమించబడుతాయి, అతనికి స్వర్గంలో పది స్థానాలు పెంచబడుతాయి. ఇంకా అతను సాయంత్రం వరకు షైతాను నుండి భద్రంగా ఉంటాడు, మరియు సాయంత్రం చదివినట్లయితే ఉదయం వరకు ఇదే ఘనత లభించును.

٩٢- «لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ، وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ» (عَشْرَ مَرَّاتٍ) أَوْ (مَرَّةً وَاحِدَةً عِنْدَ الْكَسَلِ).

**"లా ఇలాహ ఇల్లల్లాహు వహ్'దహూ, లా షరీక లహూ, లహుల్ ముల్కు వలహుల్ హమ్దు, వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్".** (పది సార్లు చదవాలి).[1] (ఆలసత్వం పారద్రోలడానికి ఒక్కసారి చదవాలి).[2]

అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములు ఎవ్వరూ లేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వ స్తోత్రములు ఆయనకే చెల్లును, ఆయనకే అన్నింటిపై అధికారం కలవాడు. (ఇబ్ను మాజ 2-331).

---

1. అన్నిసాఈ "ఆమాల్ అల్‌యౌమి వల్లైలహ్"లో సంఖ్య 24లో మరియు చూడుము: సహీహ్ అత్తర్గీబ్, వత్తర్హీబ్ 1/272, ఇబ్నుబాజ్ యొక్క తుహ్ఫతుల్ అఖ్యార్ పుట 44 మరియు దీని ప్రాముఖ్యత కొరకు పుట 146, హదీథ్ సంఖ్య 255.

2. అబుదావూద్ 4/319, ఇబ్నుమాజాహ్, అహ్మద్ 4/60, మరియు చూడుము సహీహ్ అత్తర్గీబ్, వత్తర్హీబ్ 1/270, సహీహ్ అబుదావూద్ 3/957, సహీహ్ ఇబ్ను మాజాహ్ 2/331 మరియు జాద్ అల్ మఆద్ 2/377.

https://teluguislam.net



٩٣- «لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ ، وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ» (مِائَةَ مَرَّةٍ إِذَا أَصْبَحَ).

**93. లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహూ, లా షరీక లహూ, లహుల్ ముల్కు వలహుల్ హమ్దు, వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్.** (వంద సార్లు చదవాలి).[1]

అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములు ఎవ్వరూ లేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వ స్తోత్రములు ఆయనకే చెల్లును, ఆయనకే అన్నింటిపై అధికారం కలవాడు. (బుఖారీ, ముస్లిం).

٩٤- «سُبْحَانَ اللهِ وَبِحَمْدِهِ : عَدَدَ خَلْقِهِ، وَرِضَا نَفْسِهِ، وَزِنَةَ عَرْشِهِ وَمِدَادَ كَلِمَاتِهِ» .(ثَلَاثَ مَرَّاتٍ إِذَا أَصْبَحَ).

**94. సుబ్హానల్లాహి వ బిహమ్దిహీ, అదద ఖల్ఖిహీ, వరిదా నఫ్సిహీ, వజినత అర్షిహీ, వ మిదాద కలిమాతిహ్.** (మూడుసార్లు చదవాలి).[2]

1. ఎవరైతే దీనిని రోజు వందసార్లు పఠిస్తారో అతడు పదిమంది బానిసలను విముక్తి చేసినట్లు అతడికి వ్రాయబడతాయి వంద పుణ్యాలు లభిస్తాయి. అతని వంద తప్పులు తుడిచి వేయబడతాయి. అతడికి అది ఆరోజంతా ప్రొద్దుగూకే వరకు షైతాను బారినుండి రక్షణవుతుంది. మరియు అతడు ఖయామత్ రోజున తీసుకుని వచ్చే ఈ ఆచరణ కంటే శ్రేష్ఠమైనది మరెవ్వరూ తీసుకుని రాలేరు కాని దీనికంటే ఎక్కువ ఆచరించిన వారుతప్ప. అల్‌బుఖారీ 4/95 మరియు ముస్లిం 4/2071.

2. ముస్లిం 4/2090.

https://teluguislam.net



అల్లాహ్ పరిశుద్ధుడు, లోపాలన్నింటికి అతీతుడు, మరియు సమస్త స్తోత్రములు ఆయన కొరకే. తన సృష్టితాల సంఖ్యతో సమానంగా, తన ప్రీతికి సమానంగా, తన అర్ష్ బరువుకు సమానంగా మరియు తన వచనాల సంఖ్యకు సమానంగా. (ముస్లిం).

٩٥- «اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ عِلْمًا نَافِعًا، وَرِزْقًا طَيِّبًا، وَعَمَلاً مُتَقَبَّلاً» (إِذَا أَصْبَحَ).

**95 అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుక ఇల్మన్ నాఫిఅన్ వ రిజ్ఖన్ తయ్యిబన్ వ అమలన్ ముతఖబ్బలా.**(ఉదయం పూట)[1]

ఓ అల్లాహ్! లాభం చేకూర్చే జ్ఞానాన్నీ, పరిశుద్ధమైన ఉపాధినీ మరియు (నీచే ) ఆమోదించబడే కర్మలను నేను నీతో వేడుచున్నాను.

٩٦- «أَسْتَغْفِرُ اللهَ وَأَتُوبُ إِلَيْهِ» (مِائَةَ مَرَّةٍ فِي الْيَوْمِ).

**96. అస్తగ్ఫిరుల్లాహ వ అతుబు ఇలైహి** (వంద సార్లు చదవాలి).[2]

నేను అల్లాహ్ మన్నింపును కోరుతున్నాను, మరియు పశ్చాత్తాపంతో ఆయన వైపునకే మరలుచున్నాను

٩٧- «أَعُوذُ بِكَلِمَاتِ اللهِ التَّامَّاتِ مِنْ شَرِّ مَا خَلَقَ» (ثَلَاثَ مَرَّاتٍ إِذَا أَمْسَى).

**97. అఊదు బి కలిమాతి ల్లాహిత్ తామ్మాతి మిన్ షర్రి మా ఖలఖ్.**

1. దీనిని ఇబ్నుసిన్నీ "ఆమాల్ అల్‌యౌమి వల్లైలహ్" సంఖ్య 54, ఇబ్నుమాజాహ్ సంఖ్య 925లో ఉల్లేఖించారు. మరియు దీని పరంపరలు, అబ్దుల్ ఖాదర్, షుఐబ్ అల్ అర్నావూత్ జాద్ అల్ మఆద్ శోధన 2/375లో హసన్ అన్నారు మరియు పుట 51, దుఆ 73లో వచ్చినది.

2. అల్ బుఖారీ అల్ ఫతహ్ 11/101 మరియు ముస్లిం 4/2075.

https://teluguislam.net



(మూడు సార్లు.) [1]

సృష్టించబడిన సమస్త చెడుల నుండి నేను అల్లాహ్ సంపూర్ణ వచనాల ద్వారా శరణు కోరుచున్నాను. (తిర్మిదీ 3-187, ముస్లిం).

٩٨- "اللَّهُمَّ صَلِّ وَسَلِّمْ عَلَى نَبِيِّنَا مُحَمَّدٍ" (عشر مرّاتٍ).

**98. అల్లాహుమ్మ సల్లి వ సల్లమ్ అలా నబియ్యనా ముహమ్మదిన్.** (పది సార్లు చదవాలి).[2]

ఓ అల్లాహ్! మా ప్రవక్త ముహమ్మద్ పై శాంతి మరియు శుభాలు కురిపించు.

## 28. నిద్రకు ఉపక్రమించినపుడు పఠించు దుఆలు

99. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఖుబైబ్ (రది) ఉల్లేఖనం: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) నాకు చదువుమని ఆదేశించారు: ఓ ప్రవక్తా! ఏమి చదవాలి ? అని నేను ప్రశ్నించాను దానికి బదులుగా ఆయన "ఖుల్ హువల్లాహు అహద్" మరియు "ముఅవ్విదతైన్" (ఖుల్ అఊదు బిరబ్బిల్ ఫలఖ్ మరియు ఖుల్ అఊదు బిరబ్బిన్నాస్) మూడు సార్లు

1. ఎవరైతే దీనిని రాత్రి అవుతుండగా ముడుసార్లు పఠిస్తారో అతనికి ఆ రాత్రి ఎలాంటి హాని కలుగదు. దీనిని అహ్మద్ ఉల్లేఖించారు 2/290, అన్నిసాఈ "ఆమాల్ అల్‌యౌమి వల్లైలహ్"లో సంఖ్య 590 ఇబ్నుసిన్నీ సంఖ్య 68 మరియు చూడుము : సహీహ్ అత్తిర్మిదీ 3/187, సహీహ్ ఇబ్ను మాజహ్ 2/266 మరియు తుహ్ఫాతుల్ అఖ్యార్ పుట 45.

2. (ఎవరైతే నాపై ప్రొద్దున పదిసార్లు మరియు సాయంత్రం పదిసార్లు దరూద్ పంపుతారో నేను ప్రళయం రోజున అతనికి సిఫారసు చేస్తాను) దీనిని అత్తబ్రానీ రెండు పరంపరలతో ఉల్లేఖించారు అందులో ఒకటి జయ్యిద్, చూడుము : మజ్మఅ అజ్జవాఇద్ 10/120 మరియు సహీహ్ అత్తర్గీబ్, 1/273.

https://teluguislam.net



ఉదయం సాయంత్రం చదవండి ఇది అన్ని విషయాల కంటే మేలైనవని బోధించారు. (అబూదావూద్, తిర్మిదీ 3-182).

*ప్రతి రాత్రి ప్రవక్త ముహమ్మద్ (స) తన పడకపై కూర్చోని "ఖుల్ హువల్లాహు అహద్" మరియు "ముఅవ్విదతైన్" చదివి, రెండు అరచేతులు కలిపి, దానిలో ఊదేవారు. తరువాత ఆ చేతులతో శరీర భాగాలు అందినంత వరకు రుద్దేవారు. తల, ముఖము, శరీరము ముందు భాగము నుండి ప్రారంభించేవారు. ఈ విధంగా మూడు సార్లు చేసేవారు. (బుఖారీ, ముస్లిం).*

٩٩- "يَجْمَعُ كَفَّيْهِ ثُمَّ يَنْفُثُ فِيهِمَا فَيقْرَأُ فِيهِمَا : بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ ﴿قُلْ هُوَ ٱللَّهُ أَحَدٌ ○ ٱللَّهُ ٱلصَّمَدُ ○ لَمْ يَلِدْ وَلَمْ يُولَدْ ○ وَلَمْ يَكُن لَّهُۥ كُفُوًا أَحَدٌۢ﴾

**బిస్మిల్లాహ్ హిర్రహ్ మానిర్రహీమ్. 1, ఖుల్‌హువల్లాహు అహద్ 2, అల్లాహుస్ సమద్ 3, లమ్ యలిద్ వలమ్ యూలద్4, వలమ్ యకుల్లహు కుఫువన్ అహ్‌ద్.**

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ ﴿قُلْ أَعُوذُ بِرَبِّ ٱلْفَلَقِ ○ مِن شَرِّ مَا خَلَقَ ○ وَمِن شَرِّ غَاسِقٍ إِذَا وَقَبَ ○ وَمِن شَرِّ ٱلنَّفَّٰثَٰتِ فِى ٱلْعُقَدِ ○ وَمِن شَرِّ حَاسِدٍ إِذَا حَسَدَ﴾

**బిస్మిల్లాహ్ హిర్రహ్ మానిర్రహీమ్. ఖుల్ అఊదు బిరబ్బిల్ ఫలఖ్ 1,**

https://teluguislam.net



**మిన్ షర్రి మా ఖలఖ్ 2, వ మిన్ షర్రి గాసిఖిన్ ఇదా వఖబ్ వ మిన్ షర్రిన్ నఫ్ఫాసాతి ఫిల్ ఉఖద్ 4, వ మిన్ షర్రి హాసిదిన్ ఇదా హసద్ 5,.**

بِسْمِ ٱللَّهِ ٱلرَّحْمَٰنِ ٱلرَّحِيمِ ﴿قُلْ أَعُوذُ بِرَبِّ ٱلنَّاسِ ○ مَلِكِ ٱلنَّاسِ ○ إِلَٰهِ ٱلنَّاسِ ○ مِن شَرِّ ٱلْوَسْوَاسِ ٱلْخَنَّاسِ ○ ٱلَّذِى يُوَسْوِسُ فِى صُدُورِ ٱلنَّاسِ ○ مِنَ ٱلْجِنَّةِ وَٱلنَّاسِ﴾ ثُمَّ يَمْسَحُ بِهِمَا مَا اسْتَطَاعَ مِنْ جَسَدِهِ يَبْدَأُ بِهِمَا عَلَى رَأْسِهِ وَوَجْهِهِ وَمَا أَقْبَلَ مِنْ جَسَدِهِ" (يَفْعَلُ ذَلِكَ ثَلاثَ مَرَّاتٍ).

**బిస్మిల్లాహ్ హిర్రహ్ మానిర్రహీమ్. ఖుల్ అఊదు బిరబ్బిన్నాస్ 1, మలికిన్నాస్ 2, ఇలాహిన్నాస్ 3, మిన్ షర్రిల్ వస్‌వాసిల్ ఖన్నాస్ 4, అల్లదీ యువస్ విసు ఫీ సుదూ రిన్నాస్ 5, మినల్ జిన్నతి వన్నాస్.**[1]

١٠٠- ﴿ٱللَّهُ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ٱلْحَىُّ ٱلْقَيُّومُ ۚ لَا تَأْخُذُهُۥ سِنَةٌ وَلَا نَوْمٌ ۚ لَّهُۥ مَا فِى ٱلسَّمَٰوَٰتِ وَمَا فِى ٱلْأَرْضِ ۗ مَن ذَا ٱلَّذِى يَشْفَعُ عِندَهُۥٓ إِلَّا بِإِذْنِهِۦ ۚ يَعْلَمُ مَا بَيْنَ أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ ۖ وَلَا يُحِيطُونَ بِشَىْءٍ مِّنْ عِلْمِهِۦٓ إِلَّا بِمَا شَآءَ ۚ وَسِعَ

1. అల్ బుఖారీ అల్ ఫతహ్ 9/62.

https://teluguislam.net



كُرْسِيُّهُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ وَلَا يَـُٔودُهُۥ حِفْظُهُمَا وَهُوَ ٱلْعَلِيُّ ٱلْعَظِيمُ ﴿٢٥٥﴾.

100. నీవు నిద్ర పోయే ముందు "ఆయతల్ కుర్సీ" చదివినట్లయితే ఉదయం వరకు నీ కోసం అల్లాహ్ ఒక సంరక్షకుడిని నియమిస్తాడు. తద్వారా షైతాను నీ దరిదాపులకు కూడా రాలేడు. (బుఖారీ).

**బిస్మిల్లాహ్ హిర్రహ్ మానిర్రహీమ్. అల్లాహు లా ఇలాహ ఇల్లా హువల్ హయ్యుల్ఖయ్యూమ్, లా తఅఖుదుహూ సినతువ్ వల్ నౌముల్ లహూ మా ఫిస్సమావాతి వమా ఫిల్ అర్ధి, మన్ దల్లదీ యష్ఫఉ ఇందహు ఇల్లా బి ఇద్నిహీ యఅలము మా బైన అయ్‌దీహిం వమా ఖల్ఫహుం వలా యుహీతూన బిషైయిమ్ మిన్ ఇల్మిహి ఇల్లా బిమా షాఅ వసిఅ కుర్సియ్యు హుస్సమా వాతి వల్ అర్‌ది, వలా యువూదుహు హిఫ్‌దుహుమా వహువల్ అలియ్యుల్ అదీమ్.**[1]

అల్లాహ్ – ఆయన తప్ప ఆరాధ్య దైవం ఎవ్వడూ లేడు. సకల చరాచర సృష్టికి మూలాధారం అయిన ఆయన సజీవుడు, నిత్యుడు, అనంతుడు. ఆయన నిదురపోడు, ఆయనకు కునుకూ రాదు. ఆయన సమ్ముఖంలో ఆయన అనుజ్ఞ లేకుండా సిఫారసు చెయ్యగల వాడెవ్వడు ? ప్రజల ముందు ఉన్న దానినీ ఆయన ఎరుగును. వారికి గుప్తంగా ఉన్నదీ ఆయనకు తెలుసు. ఆయన స్వయంగా తెలియజెయ్యాలని అభిలాషిస్తే తప్ప ఆయనకున్న జ్ఞాన విశేషాలలోని ఏ విషయమూ వారి గ్రహణ పరిధిలోకి

1. సూరతుల్ బఖర, ఆయత్ : 255, ఎవరైతే తన పడకపై చేరినప్పుడు దీనిని పఠిస్తారో అతనికి అల్లాహ్ తరపునుండి ఒక రక్షకుడు వస్తాడు మరియు అతని వద్దకు తెల్లవారే వరకు షైతాను రాజాలడు అల్ బుఖారీ అల్ ఫతహ్ 4/487.

https://teluguislam.net



రాదు. ఆయన రాజ్యాధికారం ఆయనకు ఎంత మాత్రం అలసట కలిగించదు. ఆయన మాత్రమే సర్వాధికుడు, సర్వోత్తముడూను. (సహీహ్ అల్ జామి 5-339) (అల్ బఖర:255)

١٠١- ﴿ءَامَنَ ٱلرَّسُولُ بِمَآ أُنزِلَ إِلَيْهِ مِن رَّبِّهِۦ وَٱلْمُؤْمِنُونَ ۚ كُلٌّ ءَامَنَ بِٱللَّهِ وَمَلَٰٓئِكَتِهِۦ وَكُتُبِهِۦ وَرُسُلِهِۦ لَا نُفَرِّقُ بَيْنَ أَحَدٍ مِّن رُّسُلِهِۦ ۚ وَقَالُوا۟ سَمِعْنَا وَأَطَعْنَا ۖ غُفْرَانَكَ رَبَّنَا وَإِلَيْكَ ٱلْمَصِيرُ ۝ لَا يُكَلِّفُ ٱللَّهُ نَفْسًا إِلَّا وُسْعَهَا ۚ لَهَا مَا كَسَبَتْ وَعَلَيْهَا مَا ٱكْتَسَبَتْ ۗ رَبَّنَا لَا تُؤَاخِذْنَآ إِن نَّسِينَآ أَوْ أَخْطَأْنَا ۚ رَبَّنَا وَلَا تَحْمِلْ عَلَيْنَآ إِصْرًا كَمَا حَمَلْتَهُۥ عَلَى ٱلَّذِينَ مِن قَبْلِنَا ۚ رَبَّنَا وَلَا تُحَمِّلْنَا مَا لَا طَاقَةَ لَنَا بِهِۦ ۖ وَٱعْفُ عَنَّا وَٱغْفِرْ لَنَا وَٱرْحَمْنَآ ۚ أَنتَ مَوْلَىٰنَا فَٱنصُرْنَا عَلَى ٱلْقَوْمِ ٱلْكَٰفِرِينَ﴾.

**101.** ఆమనర్ రసూలు బిమా ఉన్‌జిల ఇలైహి మిన్ రబ్బిహీ వల్ మూమినూన్, కుల్లున్ ఆమన బిల్లాహి, వ మలాయికతిహీ, వకుతుబిహీ, వరసులిహీ, లా నుఫర్రిఖు బైన అహదిమ్ మిర్రసులిహీ, వఖాలూ సమీనా వ అతానా, గుఫ్‌రానక రబ్బనా, వ ఇలైకల్ మసీర్. లా యుకల్లి ఫుల్లాహు, నఫ్సన్ ఇల్లా ఉస్‌అహా లహా మా కసబత్, వ అలైహా మక్తసబత్. రబ్బనా లా తుఆఖిద్‌నా, ఇన్నసీనా అవ్ అఖ్‌తానా రబ్బనా వలా తహ్మిల్ అలైనా ఇస్‌రన్ కమా హమల్తహూ అలల్లదీన,

https://teluguislam.net



**మిన్ ఖబ్లినా. రబ్బనా వలా తుహమ్మిల్‌నా మాలా తాఖతలనా బిహి, వ అఫు అన్నా, వగ్ఫిర్‌లనా, వర్‌హమ్నా, అన్త మౌలానా, ఫన్‌సుర్నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్.**

తన ప్రభువు నుండి తనపై అవతరించిన దాన్ని ప్రవక్త విశ్వసించాడు. ఈ ప్రవక్తను విశ్వసించేవారు కూడా దానిని హృదయ పూర్వకంగా విశ్వసించారు. వారంతా అల్లాహ్‌నూ, ఆయన దూతలనూ, ఆయన గ్రంధాలనూ, ఆయన ప్రవక్తలనూ విశ్వసించారు. వారు ఇలా అన్నారు: "మేము అల్లాహ్ పంపిన ప్రవక్తలలోని ఏ ఒక్కరినీ బేధభావంతో చూడము. మేము ఆదేశం విన్నాము, శిరసావహించాము. ప్రభూ! క్షమా భిక్ష పెట్టు అని మేము అర్థిస్తున్నాము చివరకు మేమంతా నీ ధ్యాసకే మరలి వస్తాము". – ఏ ప్రాణిపైనా అల్లాహ్ దాని శక్తికి మించిన బరువును మోపడు. తాను సంపాదించిన పుణ్యానికి తానే సత్ఫలితాన్నీ, తాను కూడబెట్టిన పాపానికి తానే దుష్ఫలితాన్ని ప్రతి వ్యక్తీ అనుభవిస్తాడు. – (విశ్వసించిన ప్రజలారా! మీరు ఈ విధంగా ప్రార్థిస్తూ ఉండండి) "మా ప్రభూ! పొరపాటు వల్ల జరిగే మా తప్పులను పట్టబోకు. ప్రభూ! మాకు పూర్వం వారిపై మోపిన భారాన్ని మాపై మోపకు. ప్రభూ! ఏ బరువును మోసే శక్తి మాలో లేదో, దానిని మాపై పెట్టకు. మమల్మి మన్నించు. మమ్మల్ని క్షమించు. మమ్మల్ని కరుణించు. నీవు మాకు రక్షకుడవు. అవిశ్వాసులకు వ్యతిరేకంగా మాకు సహాయపడు (అల్ బఖర 285-286).

*102. మీలో నుండి ఎవరైనా తన పడక నుండి లేచిన తరువాత తిరిగి దానిపై చేరుకున్నప్పుడు తమ దుప్పటి చివరి భాగాన్ని పట్టి మూడుసార్లు దులపవలెను. ఎందుకంటే అతని తరువాత ఆ పడకపై ఏదైనా పురుగు*

1. ఎవరైతే రాత్రి ఈ రెండింటిని పఠిస్తారో ఇవి అతని రక్షణకు చాలును, అల్ బుఖారీ అల్ ఫతహ్ 9/94, ముస్లిం 1/554, సూరతుల్ బఖర నుండి రెండు ఆయతులు, 285-286.

https://teluguislam.net



చేరిందేమో అతనికి తెలియదు. మేను వాల్చిన తరువాత ఇలా చదవాలి:

١٠٢- «بِاسْمِكَ رَبِّي وَضَعْتُ جَنْبِي، وَبِكَ أَرْفَعُهُ، فَإِنْ أَمْسَكْتَ نَفْسِي فَارْحَمْهَا، وَإِنْ أَرْسَلْتَهَا فَاحْفَظْهَا، بِمَا تَحْفَظُ بِهِ عِبَادَكَ الصَّالِحِينَ».

**బిస్మిక[1] రబ్బీ, వదఅతు జంబీ వ బిక అర్ఫఉహూ ఫఇన్ అమ్సక్త నఫ్సీ ఫర్ హమ్హా వ ఇన్ అర్సల్తహా ఫహ్ఫద్హా బిమా తహ్ఫదు బిహీ ఇబాదకస్ సాలిహీన్.[2]**

నా ప్రభూ! నీ పేరునే తలచుకుంటు నా శరీరాన్ని వాల్చాను, నీ పేరుతోనే దాన్ని లేపుతాను, ఒకవేళ నీవు నా ప్రాణాన్ని ఆపుకుంటే దానిని నీవు కరుణించు, ఒకవేళ దానిని పంపించినట్లయితే దానిని కాపాడు, ఎలాగైతే నీవు నీ పుణ్య పురుషులను రక్షిస్తావో (బుఖారీ ముస్లిం).

١٠٣- «اللَّهُمَّ إِنَّكَ خَلَقْتَ نَفْسِي وَأَنْتَ تَوَفَّاهَا، لَكَ مَمَاتُهَا وَمَحْيَاهَا، إِنْ أَحْيَيْتَهَا فَاحْفَظْهَا، وَإِنْ أَمَتَّهَا فَاغْفِرْ لَهَا. اللَّهُمَّ إِنِّي

1. (మీలో ఎవరైనా తన పడకనుండి లేచిపోయి మళ్ళీ తిరిగి తన పడకకు వచ్చినప్పుడు బిస్మిల్లాహ్ పలుకుతూ తన దుప్పటి తో మూడుసార్లు పడకని దులపవలెను, తన తర్వాత దానిపై పడకపై ఏమి వచ్చినదో అతనికి తెలియదు. అలాగే పడకపై పరుండినప్పుడు పఠించాలి....) అల్ హదీథ్.

2. అల్ బుఖారీ 1/126 ముస్లిం 4/2084.

https://teluguislam.net



أَسْأَلُكَ الْعَافِيَةَ».

**103. అల్లాహుమ్మ ఇన్నక ఖలఖ్త నఫ్సీ వ అన్త తవఫ్ఫాహా లక మమాతుహా వ మహ్యాహా, ఇన్ అహ్ యయ్తహా ఫహ్ ఫద్హా, వ ఇన్ అమత్తహా ఫగ్ఫిర్ లహా, అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుకల్ ఆఫియహ్.**[1]

ఓ అల్లాహ్! నిస్సందేహంగా నీవే నన్ను సృష్టించావు మరియు నీవే నా ప్రాణాన్ని తీసుకుంటావు. నీ కోసమే నా చావు, బ్రతుకులు. దానిని నీవు బ్రతికిస్తే దానిని రక్షించు, ఒకవేళ దాన్ని చంపితే దానికి క్షమాభిక్ష పెట్టు, ఓ అల్లాహ్! నేను స్వస్థత కోసం నిన్ను అర్థిస్తున్నాను. (ముస్లిం, అహ్మద్).

١٠٤ - «اللَّهُمَّ قِنِي عَذَابَكَ يَوْمَ تَبْعَثُ عِبَادَكَ».

**104. అల్లాహుమ్మ ఖినీ**[2] **అదాబక యౌమ తబ్అసు ఇబాదక.**[3]

ఓ అల్లాహ్! నన్ను ప్రళయం రోజున నీ శిక్ష నుండి కాపాడు (అబూదావూద్, తిర్మిదీ 3-143).

١٠٥ - «بِاسْمِكَ اللَّهُمَّ أَمُوتُ وأَحْيَا».

**105. బిస్మికల్లాహుమ్మ అమూతు వ అహ్యా.**[4]

ఓ అల్లాహ్! నేను నీ పేరున మరణిస్తున్నాను, నీ పేరుతోనే బ్రతుకుతున్నాను (బుఖారీ, ముస్లిం).

---

1. దీనిని ముస్లిం ఉల్లేఖించారు 4/2083 మరియు అహ్మద్ 2/79 ఉల్లేఖించారు.
2. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం పడుకునేటప్పుడు కుడిచేయి చెంప క్రిందపెట్టి పడుకునేవారు మరియు ఆతర్వాత ఇలా అనెడివారు......) అల్ హదీథ్.
3. అబుదావూద్ 4/311 మరియు చూడుము సహీద్ అత్తిర్మిదీ 3/143.
4. అల్ బుఖారీ అల్ ఫతహ్ 11/113 మరియు ముస్లిం 4/2083

https://teluguislam.net



**106. సేవకుని కంటే ఉత్తమమైన ఒక ఉపాయాన్ని నేను మీ ఇద్దరికి (అలీ, ఫాతిమా (రజియల్లాహు అన్హుమా)) చెప్పనా? మీరు నిద్రపోయే ముందు 33 సార్లు సుబ్హానల్లాహ్, 33 సార్లు అల్ హమ్దు లిల్లాహ్, 34 సార్లు అల్లాహు అక్బర్ అని స్మరించండి, అది మీకు ఒక బానిస కంటే మేలైనది.[1] (బుఖారీ, ముస్లిం).**

١٠٧- «اللَّهُمَّ رَبَّ السَّمٰوَاتِ السَّبْعِ وَرَبَّ الأَرْضِ وَرَبَّ الْعَرْشِ الْعَظِيمِ، رَبَّنَا وَرَبَّ كُلِّ شَيْءٍ، فَالِقَ الْحَبِّ وَالنَّوَى، وَمُنْزِلَ التَّوْرَاةِ وَالإِنْجِيلِ، وَالْفُرْقَانِ، أَعُوذُ بِكَ مِنْ شَرِّ كُلِّ شَيْءٍ أَنْتَ آخِذٌ بِنَاصِيَتِهِ. اللَّهُمَّ أَنْتَ الأَوَّلُ فَلَيْسَ قَبْلَكَ شَيْءٌ، وَأَنْتَ الآخِرُ فَلَيْسَ بَعْدَكَ شَيْءٌ، وَأَنْتَ الظَّاهِرُ فَلَيْسَ فَوْقَكَ شَيْءٌ، وَأَنْتَ الْبَاطِنُ فَلَيْسَ دُونَكَ شَيْءٌ، اقْضِ عَنَّا الدَّيْنَ وَأَغْنِنَا مِنَ الْفَقْرِ».

**107. అల్లాహుమ్మ రబ్బస్ సమావాతి సబ్ఇ, వ రబ్బల్ అర్ది, వ రబ్బల్ అర్షిల్ అదీమ్, రబ్బనా వరబ్బ కుల్లి షైఇన్, ఫాలిఖల్ హాబ్బి వన్నవా, వ మున్జిలత్ తౌరాతి వల్ఇన్జీలి, వల్ ఫుర్ఖాన్. అఊదుబిక**

1. తన పడకపైకి పోయినప్పుడు ఎవరైతే ఇలా అంటారో అతనికది సేవకునికంటే మేలైనది. అల్ బుఖారీ అల్ ఫతహ్ 7/71 మరియు ముస్లిం 4/2091.

https://teluguislam.net



**మిన్ షర్రి కుల్లి షైఇన్ అన్త ఆఖిదు బినాసియతిహ్, అల్లాహుమ్మ అన్తల్ అవ్వలు ఫలైస ఖబ్లక షైఉన్, వ అన్తల్ ఆఖిరు ఫలైస బాదక షైవున్, వ అన్తద్ దాహిరు ఫలైస ఫౌఖక షైఉన్, వఅన్తల్ బాతిను ఫలైస దూనక షైఉన్, ఇఖ్ది అన్నద్ దైన వ అగ్నినా మినల్ ఫఖ్ర్.**[1]

సప్తాకాశాలకూ, మహోన్నత పీఠానికి ప్రభూ! మాకూ మరియు సమస్తానికీ ప్రభూవైన ఓ అల్లాహ్! విత్తనాన్నీ, టెంకనూ చీల్చేవాడా, తౌరాతు, ఇంజీలు మరియు ఫుర్ఖాను గ్రంథాలను అవతరింపజేసినవాడా! నీ ఆధీనంలో ఉన్న ప్రతిదాని కీడు నుండి నేను నీ శరణు కోరుచున్నాను. ఓ అల్లాహ్! నీవే మొదటి వాడవు, నీ కంటే ముందు ఏదీ లేదు. నీవే కపటివాడవు. నీ తర్వాత ఏమి లేదు. నీవే ఆధిక్యత కలవాడవు. నీపై ఎవరి ఆధిక్యతా లేదు. నీవే అదృష్య దైవానివి, నీ కన్నా అదృష్యంగా ఉన్నది ఏదీ లేదు, మా అప్పును తీర్చుము. మాకు బీదరికాన్నుండి విముక్తిని ప్రసాదించుము.

١٠٨- «الْحَمْدُ للهِ الَّذِي أَطْعَمَنَا وَسَقَانَا، وَكَفَانَا، وَآوَانَا، فَكَمْ مِمَّنْ لَا كَافِيَ لَهُ وَلَا مُؤْوِيَ».

**108. అల్ హమ్దు లిల్లాహిల్లదీ అత్అమనా వ సఖానా వ కఫానా, వ ఆవానా ఫ కమ్ మిమ్మన్ లా కాఫియ లహు వలా ముఅవియ.**[2]

సమస్త స్తోత్రములు అల్లాహ్‌కే చెందును. ఆయనే మాకు తినిపించాడు, త్రాపాడు సరిపడినంతగా అనుగ్రహించాడు, వసతి కల్పించాడు. సరిపడినన్ని వస్తువులు లేనివారు, వసతి లేనివారు ఎంతమంది లేరని (ముస్లిం).

1. ముస్లిం 4/2084.
2. ముస్లిం 4/2085.

https://teluguislam.net



١٠٩- «اللَّهُمَّ عَالِمَ الْغَيْبِ وَالشَّهَادَةِ فَاطِرَ السَّمٰوَاتِ وَالأَرْضِ، رَبَّ كُلِّ شَيْءٍ وَمَلِيكَهُ، أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا أَنْتَ، أَعُوذُ بِكَ مِنْ شَرِّ نَفْسِي، وَمِنْ شَرِّ الشَّيْطَانِ وَشِرْكِهِ، وَأَنْ أَقْتَرِفَ عَلَى نَفْسِي سُوءًا، أَوْ أَجُرَّهُ إِلَىٰ مُسْلِمٍ»

**109. అల్లాహుమ్మ ఆలిమల్ గైబి వష్షహాదతి ఫాతిరస్సమావాతి, వల్ అర్ది రబ్బ కుల్లి షైఇన్ వ మలీకహు, అష్హదు అల్లా ఇలాహ ఇల్లా అన్త, అఊదుబిక మిన్ షర్రి నఫ్సీ వ మిన్ షర్రిష్ షైతాని వషిర్కిహి, వ అన్ అఖ్తరిఫ అలా నఫ్సీ సూఅన్ అవ్ అజుర్రహూ ఇలా ముస్లిం.**[1]

ఓ అల్లాహ్! గోచర అగోచరాల జ్ఞానీ! భూమ్యాకాశాల సృష్టికర్తా! సర్వానికీ ప్రభువా, యజమానీ! నీవు తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. నా ఆంతర్యంలోని కీడునుండి షైతాన్ కీడు నుండి, వాడి షిర్క్ నుండి నీ శరణు కోరుచున్నాను. ఇంకా నాకు నేనై కల్పించుకునే కీడు నుండి, లేక ఇతర ముస్లిములకు నా ద్వారా సంక్రమించే కీడు నుండి నేను నీ శరణు కోరుచున్నాను. (అబూదావూద్, తిర్మీదీ 3-142).

**110. ప్రవక్త ముహమ్మద్ (సల్లస) "అలిఫ్ లామ్ మీమ్ తన్జీలున్ సజ్దా" మరియు "తబారకల్లదీ బియదిహిల్ ముల్కు" చదివే వరకు నిద్ర పోయేవారు కారు.**[2] **(నసాయి, సహీహుల్ జామి 4-255).**

1. అబుదావూద్ 4/317 మరియు చూడుము సహీహ్ అతిర్మిదీ 3/142.

2. అత్తిర్మిదీ, అన్నిసాఈ మరియు చూడుము సహీహ్ అల్ జామిఅ 4/255.

https://teluguislam.net



**111.** నిద్రపోవటానికి పడకకు చేరినప్పుడు నమాజుకై వుజూ చేసినట్లు వుజూ చేసి తిరిగి పడుకుని ఇలా చదవాలి.

١١١- «اللَّهُمَّ أَسْلَمْتُ نَفْسِي إِلَيْكَ، وَفَوَّضْتُ أَمْرِي إِلَيْكَ، وَوَجَّهْتُ وَجْهِي إِلَيْكَ، وَأَلْجَأْتُ ظَهْرِي إِلَيْكَ، رَغْبَةً وَرَهْبَةً إِلَيْكَ، لَا مَلْجَأَ وَلَا مَنْجَا مِنْكَ إِلَّا إِلَيْكَ، آمَنْتُ بِكِتَابِكَ الَّذِي أَنْزَلْتَ وَبِنَبِيِّكَ الَّذِي أَرْسَلْتَ».

**"అల్లాహుమ్మ[1] అస్లమ్తు నఫ్సీ ఇలైక, వఫవ్వద్'తు అమ్రీ ఇలైక, వ వజ్జహ్'తు వ జ్'హీ ఇలైక, వ అల్'జఅ్'తు దహ్'రీ ఇలైక, రగ్బతన్ వ రహ్బతన్ ఇలైక, లా మల్జఅ వలా మన్జఅ మిన్క ఇల్లా ఇలైక, ఆమను బికితాబికల్లదీ అన్జల్'త వ బినబియ్యికల్లదీ అర్సల్త".[2]**

ఓ అల్లాహ్! నా ఆత్మను నీ ఆధీనం చేసాను, నా వ్యవహారాలన్నీ నీకు అప్పగించాను. నా ముఖాన్ని నీ వైపుకు మరల్చాను, నా వీపును నీ వైపుకు వంచాను, (ఇవన్నీ నేను) భయభక్తులతో, శ్రద్ధాసక్తులతో చేసాను. నీ పట్టు నుండి తప్పించుకోలేను. నీవు తప్ప నాకు రక్షకుడు లేడు. నీవు అవతరింప జేసిన గ్రంథాన్నీ మరియు నీవు పంపిన ప్రవక్తనూ

1. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్నారు "నీవు నీ పడకపైకి పోయేటప్పుడు సలాహ్ (నమాజు) కొరకు చేసేలా వుదూచేయి పిదప కుడి ప్రక్కపై పడుకో ఆపిదప ఈ దుఆ పఠించు ఒకవేళ నీవు చనిపోతే, ఫిత్రా (సహజసిద్ధ విధేయత, ఇస్లాం) పై చనిపోతావు"

2. అల్ బుఖారీ అల్ ఫతహ్ 11/113 మరియు ముస్లిం 4/2081.

https://teluguislam.net



విశ్వసించాను. (ఈ దుఆ చదివి నిద్ర పోయిన తరువాత చనిపోతే ప్రకృతి ధర్మానికి అనుగుణంగా మరణం జరిగినట్లు) (బుఖారీ, ముస్లిం).

## 29. రాత్రి పక్క మరల్చినపుడు పఠించు దుఆ

**112. హజ్రత్ ఆయిషా (రది) ప్రకటించారు: ప్రవక్త ముహమ్మద్ (స) రాత్రివేళ ప్రక్కపై తిరిగినట్లయితే ఈ పదాలను చదివే వారు.**

١١٢- «لَا إِلَـهَ إِلَّا اللهُ الْوَاحِدُ الْقَهَّارُ، ربُّ السَّمٰوَاتِ وَالأَرْضِ وَمَا بَيْنَهُمَا الْعَزِيزُ الْغَفَّارُ».

**లా ఇలాహ ఇల్లాల్లాహు వాహిదుల్ ఖహ్హార్, రబ్బుస్ సమావాతి వల్ అర్ది వమా బైనహుమల్ అజీజుల్ గఫ్ఫార్.**[1]

అల్లాహ్ తప్ప ఆరాధనలకు అర్హులు ఎవరూ లేరు, ఒకే ఒక్కడు, (సర్వ సృష్టిరాశులన్నింటినీ) అధిగమించియున్నాడు. భూమ్యాకాశాల వాటి మధ్య నున్న సర్వానికి ప్రభువు, వాటిపై సంపూర్ణ అధికారం కలవాడు క్షమించువాడు ఆయనే. (హాకిమ్, అల్ జామి 4-213).

## 30. నిద్రలో అసహనము మరియు భయము వంటిది కలిగినపుడు పఠించు దుఆ

١١٣- «أَعُوذُ بِكَلِمَاتِ اللهِ التَّامَّاتِ مِنْ غَضَبِهِ وَعِقَابِهِ، وَشَرِّ عِبَادِهِ، وَمِنْ هَمَزَاتِ الشَّيَاطِينِ وَأَنْ

1. రాత్రి ప్రక్కమార్చినప్పుడు అనాలి. దీనిని అల్‌హాకిం ఉల్లేఖించారు మరియు సహీహ్ అని తెలిపారు, అజ్‌జహబీ ఏకీభవించారు 1/540, అన్నిసాఈ "ఆమాల్ అల్‌యౌమి వల్లైలహ్"లో మరియు ఇబ్నుసిన్ని. చూడుము సహీహ్ అల్ జామిఅ 4/213.

https://teluguislam.net



يَحْضُرُونِ».

**113. అఊదు బికలిమాతిల్లాహిత్ తామ్మతి మిన్ గదబిహీ, వ ఇఖాబిహీ, వ షర్రి ఇబాదిహీ, వ మిన్ హమజాతిష్ షయాతీని వ అన్ యహ్దురూన్.**[1]

అల్లాహ్ ఆగ్రహం, ఆయన శిక్ష నుండి, ఆయన దాసుల వల్ల కలిగే కీడు నుండి, షైతాను రేపే దుష్ట ప్రేరేపణల నుండి ఇంకా అవి నా దగ్గరకు రావడం నుండి నేను అల్లాహ్ యొక్క పూర్తి వచనాల ద్వారా శరణు కోరుచున్నాను. (అబూదావూద్, తిర్మిదీ 3-177).

## 31. మంచి లేదా చెడు కలలు వచ్చినప్పుడు ఏమి చేయాలి?

***మంచి కలలు అల్లాహ్ తరుపు నుండి, చెడు కలలు షైతాను తరుపు నుండి వస్తాయి, మంచి కల గనప్పుడు దాని గురించి ఆప్త మిత్రునితో తప్ప మరెవరితోనూ చర్చించకూడదు. (బుఖారీ, ముస్లిం).***

(114) 1. ఎడమ వైపు మూడుసార్లు ఉమ్మాలి (ముస్లిం).[2]

2. షైతాను మరియు చెడు కల కీడు నుండి మూడు సార్లు అల్లాహ్ శరణు కోరాలి (ముస్లిం).[3]

3. ఎవరికీ దాని గురించి చెప్పకూడదు (ముస్లిం).[4]

4. ఉన్న స్థితి నుండి మారి మరో వైపునకు పడుకోవాలి.[5]

1. అబుదావూద్ 4/12 మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/171.
2. ముస్లిం 4/1772.
3. ముస్లిం 4/1772, 1/773.
4. ముస్లిం 4/1772.
5. ముస్లిం 4/1773.

https://teluguislam.net



(115) 5. రెండు రకాతులు నమాజు చేసుకుంటే మంచిది (ముస్లిం).[1]

## 32. ఖునూత్ విత్ర్ దుఆ

١١٦- «اللَّهُمَّ اهْدِنِي فِيمَنْ هَدَيْتَ، وَعَافِنِي فِيمَنْ عَافَيْتَ، وَتَوَلَّنِي فِيمَنْ تَوَلَّيْتَ، وَبَارِكْ لِي فِيمَا أَعْطَيْتَ، وَقِنِي شَرَّ مَا قَضَيْتَ، فَإِنَّكَ تَقْضِي وَلاَ يُقْضَى عَلَيْكَ، إِنَّهُ لَا يَذِلُّ مَنْ وَالَيْتَ، [وَلاَ يَعِزُّ مَنْ عَادَيْتَ]، تَبَارَكْتَ رَبَّنَا وَتَعَالَيْتَ».

**116. అల్లాహుమ్మహ్ దినీ ఫీమన్ హదైత, వ ఆఫినీ ఫీమన్ ఆఫైత, వత వల్లనీ ఫీమన్ తవల్లైత, వ బారిక్ లీ ఫీమ ఆతైత, వఖినీ షర్ర మా ఖదైత, ఫ ఇన్నక తఖ్‌దీ వలా యుఖ్‌దా అలైక, ఇన్నహూ లా యదిల్లు మన్ వాలైత, వలా య ఇజ్జు మన్ ఆదైత, తబారక్‌త రబ్బనా వ తఆలైత్.**[2]

ఓ అల్లాహ్! ఎవరికైతే నీవు సన్మార్గం చూపినావో, వారిలా నాకూ సన్మార్గం చూపు, ఎవరికైతే నీవు ఆరోగ్యాన్ని ప్రసాదించావో, వారిలా నాకూ ఆరోగ్యాన్ని ప్రసాదించు, ఎవరికైతే నీవు సంరక్షకునిగా ఉన్నావో వారితో పాటు నాకూ సంరక్షకునిగా ఉండు. నీవు నాకు ప్రసాదించిన దానిలో

---

1. ముస్లిం 4/1773.

2. దీనిని నలుగురు తప్ప మిగతా అస్ హాబ్ అస్సునన్ ఉల్లేఖించారు మరియు అహ్మద్, అద్దార్మీ, అల్ హాకిం, అల్ బైహఖీ, బ్రాకెట్లో ఉన్నవి బైహఖివి మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 1/144, సహీహ్ ఇబ్ను మాజహ్ 1/194 మరియు అల్బానీ యొక్క ఇర్వాఉల్ గలీల్ 2/172.

https://teluguislam.net



నాకు శుభాన్ని కలుగజేయు. నీవు తీసుకున్న నిర్ణయాల కీడు నుండి నన్ను కాపాడు. ఎందుకంటే నిర్ణయించేవాడివి నీవే, నీకు వ్యతిరేకంగా ఎవరూ నిర్ణయం తీసుకోజాలరు. నీవు ఎవరిని మిత్రునిగా చేసుకుంటావో, వారు అవమానించబడరు, నీవు ఎవరితోనైతే శత్రుత్వం వహిస్తావో వారు ఎంతమాత్రం గౌరవనీయుడు కాలేడు. నీవు శుభ ప్రదమైనవాడవు సర్వోన్నతుడవు సర్వశుభాలు నీకే చెందును. (ఇబ్ను ఖుజైమ, నసాయీ, తిర్మిదీ).

١١٧- «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِرِضَاكَ مِنْ سَخَطِكَ، وَبِمُعَافَاتِكَ مِنْ عُقُوبَتِكَ، وَأَعُوذُ بِكَ مِنْكَ، لاَ أُحْصِي ثَنَاءً عَلَيْكَ، أَنْتَ كَمَا أَثْنَيْتَ عَلَى نَفْسِكَ».

**117. అల్లాహుమ్మ ఇన్నీ అఊదుబిరిదాక మిన్, సఖతిక వబి ముఆఫతిక మిన్ ఉఖూబతిక వ అఊదుబిక మిన్క, లా ఉహ్సీ సనా అన్ అలైక అన్తకమా అస్నైత అలా నఫ్సిక.**[1]

ఓ అల్లాహ్! నీ అప్రసన్నతకు బదులు నీ ప్రసన్నత శరణు కోరుతున్నాను, నీ శిక్ష నుండి నీ క్షమాపణ శరణు కోరుతున్నాను, నీ (ఆగ్రహం) నుండి నీ శరణే కోరుకుంటున్నాను, నిన్ను నీవు పొగిడిన రీతిలో నేను నిన్ను పూర్తిగా పొగడలేను. నీవు అలాగే ఉన్నావు ఎలాగైతే నిన్ను నీవు పొగిడినావో. (తిర్మిదీ 3-180, ఇబ్ను మాజ 1-194).

١١٨- «اللَّهُمَّ إِيَّاكَ نَعْبُدُ، وَلَكَ نُصَلِّي

1. దీనిని అస్ హాబ్ అస్సనన్ నలుగురు ఉల్లేఖించారు మరియు అహ్మద్. చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/180 మరియు చూడుము సహీహ్ ఇబ్నుమాజహ్ 1/194, అల్ ఇర్వాఉఅ 2/175.

https://teluguislam.net



وَنَسْجُدُ، وَإِلَيْكَ نَسْعَى وَنَحْفِدُ، نَرْجُو رَحْمَتَكَ، وَنَخْشَى عَذَابَكَ، إِنَّ عَذَابَكَ بِالْكَافِرِينَ مُلْحِقٌ. اللَّهُمَّ إِنَّا نَسْتَعِينُكَ، وَنَسْتَغْفِرُكَ، وَنُثْنِي عَلَيْكَ الْخَيْرَ، وَلَا نَكْفُرُكَ، وَنُؤْمِنُ بِكَ، وَنَخْضَعُ لَكَ، وَنَخْلَعُ مَنْ يَكْفُرُكَ).

**118. అల్లాహుమ్మ ఇయ్యాక నాబుదు వ లక నుసల్లి, వ నస్‌జుదు వ ఇలైక నస్ ఆ, వ నహ్ఫిదు, నర్‌జూ రహ్మతక, వ నఖ్షా అదాబక, ఇన్న అదాబక బిల్ కాఫిరీన ముల్ హఖ్. – అల్లాహుమ్మ ఇన్నా నస్తయీనుక, వ నస్తగ్ ఫిరుక, వ నుస్నీ అలైకల్ ఖైర వలా నక్ఫురుక వ నూమిను బిక నఖ్‌దఉ లక, వ నఖ్‌లవు మయ్ యక్‌ఫురుక.**[1]

ఓ అల్లాహ్! నిన్నే ఆరాధిస్తున్నాము, నీ ప్రసన్నత కొరకే నమాజు, సజ్దా చేస్తున్నాము. నీ (కరుణ) వైపునకే ప్రయత్నిస్తున్నాము మరియు త్వరపడుతున్నాము, నీ కారుణ్యాన్నే ఆశిస్తున్నాము, నీ శిక్షకు భయ పడుతున్నాము. నిస్సందేహంగా నీ శిక్షకు అర్హులు తిరస్కారులే. ఓ అల్లాహ్! మేము సహాయానికై నిన్నే అర్థిస్తున్నాము, మన్నింపునకై నిన్నే వేడుకుంటున్నాము. ఉత్తమమైన రీతిలో నిన్నే కీర్తిసున్నాము, నీ పట్ల కృతఘ్నుత చూపము. మేము నిన్నే విశ్వసిస్తున్నాము. నీ సమక్షంలో మా

1. దీనిని సునన్ అల్ కుబ్రా 2/211లో బైహఖీ ఉల్లేఖించారు మరియు దీని పరంపరలను సహీహ్ అన్నారు. షేఖ్ అల్బానీ ఇర్వాఉల్ గలీల్ 2/170లో ఈ పరంపరలు సహీహ్ అన్నారు. మరియు ఉమర్ చెప్పినట్లు రుజువు పర్చబడింది. (దైవ ప్రవక్త (స) చెప్పినట్లు కాదు)

https://teluguislam.net



ఆశక్తతను వ్యక్త పరుస్తున్నాను. నిన్ను తిరస్కరించే వారితో మాకు ఎలాంటి సంబంధము లేదు. (సునన్ కుబ్రా, బైహఖీ, ఇర్వావుల్ గలీల్ 2:170). ((ఈ పదాలు ఉమర్ (రజి) ఉల్లేఖనం ప్రకారం, హదీసు గ్రంథాలలో ప్రవక్త (స) ద్వారా ఉల్లేఖించినట్లు లేదు.))

## 33. విత్ర్ నమాజ్ ముగించిన తర్వాత పఠించు దుఆలు

వితర్ నమాజు ముగించిన పిదప

١١٩- «سُبْحَانَ الْمَلِكِ الْقُدُّوسِ» ثَلاَثَ مَرَّاتٍ وَالثَّالِثَةُ يَجْهَرُ بِهَا وَيَمُدُّ بِهَا صَوْتَهُ يَقُولُ: «رَبِّ الْمَلاَئِكَةِ وَالرُّوحِ».

**119. సుబ్హానల్ మలికిల్ ఖుద్దూస్ (రబ్బిల్ మలాయికతి వర్రూహ్)**[1] *అని మూడు సార్లు పలికేవారు, మూడవసారి బిగ్గరగా పలికేవారు*

పరిశుద్ధుడు ఎంతో పవిత్ర సార్వభౌముడు. (మలాయికలు మరియు జిబ్రయీలు యొక్క ప్రభువు) (నసాయి, దారుల్ ఖుత్నీ, జాదుల్ మఆద్).

## 34. దుఃఖము మరియు విచారకర సమయంలో పఠించు దుఆ

١٢٠- «اللَّهُمَّ إِنِّي عَبْدُكَ، ابْنُ عَبْدِكَ، ابْنُ أَمَتِكَ، نَاصِيَتِي بِيَدِكَ، مَاضٍ فِيَّ حُكْمُكَ، عَدْلٌ فِيَّ قَضَاؤُكَ، أَسْأَلُكَ بِكُلِّ اسْمٍ هُوَ لَكَ، سَمَّيْتَ بِهِ

1. దీనిని అన్నిసాఈ ఉల్లేఖించారు 3/244, అద్దార్ ఖుత్నీ మరియు ఇతరులు, బ్రాకెట్ మధ్య ఉన్నవి దార్ ఖుత్నీవి 2/31, దీని పరంపరలు సహీహ్, షుఐబ్ అల్ అర్నావూత్ మరియు అబ్దుల్ ఖాదర్ అల్ అర్నావూత్ శోధనతో జాద్ అల్ మఆద్ 1/337 చూడుము.

https://teluguislam.net



نَفْسَكَ، أَوْ أَنْزَلْتَهُ فِي كِتَابِكَ، أَوْ عَلَّمْتَهُ أَحَدًا مِنْ خَلْقِكَ، أَوِ اسْتَأْثَرْتَ بِهِ فِي عِلْمِ الْغَيْبِ عِنْدَكَ، أَنْ تَجْعَلَ الْقُرْآنَ رَبِيعَ قَلْبِي، وَنُورَ صَدْرِي، وَجَلاَءَ حُزْنِي، وَذَهَابَ هَمِّي».

**120. అల్లాహుమ్మ ఇన్నీ అబ్దుక, ఇబ్ను అబ్దిక, ఇబ్ను అమతిక, నాసియతీ బియదిక, మాదిన్ ఫియ్య హుక్ముక, అద్లున్ ఫియ్య ఖదాఉక, అస్అలుక బికుల్లిస్మిన్, హువలక సమ్మైత బిహీ నఫ్సక, అవ్ అన్‌జల్తహూ ఫీ కితాబిక అవ్ అల్లమ్‌తహూ అహదన్ మిన్ ఖల్ఖిక అవ్ ఇస్తా'సర్‌త బిహీ ఫీ ఇల్మిల్ గైబి ఇన్దక, అన్ తజ్‌అలల్ ఖుర్‌ఆన రబీఅ ఖల్బీ, వ నూర సద్రీ, వ జలాఅ హుజ్నీ, వదహాబ హమ్మీ.**[1]

ఓ అల్లాహ్! నిశ్చయంగా నేను నీ దాసుడిని, నీ దాసుడి కుమారుడిని, నీ దాసురాలి పుత్రుడను, నా నొసలు, ముంగురులు నీ చేతిలో ఉన్నాయి. నీ ఆజ్ఞ నాలో కొనసాగుతున్నది నా కొరకై నీ తీర్పు న్యాయసమ్మతమైనది. నీ నామములన్నింటితో, వేటినైతే నీవు నీ కొరకుపెట్టుకున్నావో, లేదా నీ గ్రంథంలో అవతరింపజేసావో, లేదా నీ సృష్టిలో ఎవరికైనా తెలిపావో, లేదా నీ అగోచర జ్ఞానంలోనే ఉంచాలని నిశ్చయంచుకున్నావో, ఆ నామములన్నింటితో నిన్ను అడుగుచున్నాను - ఖుర్‌ఆన్ ను నా మనసుకు వసంతముగా, హృదయానికి కాంతిగా, నా మనోవేదనను దూరం చేసే దానిగా, నా దుఃఖాన్ని దూరం చేసేదిగా చేయమని వేడుచున్నాను.

1. అహ్మద్ 1/391 మరియు అల్బానీ సహీహ్ అన్నారు.

https://teluguislam.net



١٢١- «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْهَمِّ وَالْحَزَنِ، وَالْعَجْزِ وَالْكَسَلِ، وَالْبُخْلِ وَالْجُبْنِ، وَضَلَعِ الدَّيْنِ وَغَلَبَةِ الرِّجَالِ».

**121. అల్లాహుమ్మ ఇన్నీ అఊదుబిక మినల్ హమ్మి వల్ హుజ్ని, వల్ ఇజ్జి, వల్ కసలి, వల్ బుఖ్లి వల్ జుబ్ని వదలఇద్ దైని, వ గలబతిర్ రిజాల్.**[1]

ఓ అల్లాహ్! నేను ఆందోళన మరియు దుఃఖాల నుండీ, దీనత్వం మరియు సోమరితనము నుండీ, పిసినారితనము మరియు పిరికితనము నుండీ, అప్పుల భారం నుండీ మరియు నాపై ప్రజలు పెత్తనం చలాయించటం నుండి, నీ శరణు కోరుచున్నాను (బుఖారీ).

## 35. ఆపద సమయములో పఠించు దుఆ

١٢٢- «لَا إِلَهَ إِلَّا اللهُ الْعَظِيمُ الْحَلِيمُ، لَا إِلَهَ إِلَّا اللهُ رَبُّ الْعَرْشِ الْعَظِيمُ، لَا إِلَهَ إِلَّا اللهُ رَبُّ السَّمَوَاتِ وَرَبُّ الأَرْضِ وَرَبُّ الْعَرْشِ الْكَرِيمُ».

**122. లా ఇలాహ ఇల్లల్లాహుల్ అదీముల్ హలీమ్, లా ఇలాహ ఇల్లల్లాహు రబ్బుల్ అర్షిల్ అదీమ్, లా ఇలాహ ఇల్లల్లాహు రబ్బుస్ సమావాతి వరబ్బుల్ అర్ది వ రబ్బుల్ అర్షిల్ కరీమ్.**[2]

1. అల్ బుఖారీ 7/158 రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దుఆ యొక్క పఠన అధికంగా చేసేవారు. అల్ ఫతహ్ సహీహ్ అల్ బుఖారీ 11/173.
2. అల్ బుఖారీ 7/154 మరియు ముస్లిం 4/2092.

https://teluguislam.net



అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవడూ లేడు, ఆయన మహోన్నతుడు, అత్యంత మృదుత్వం కలవాడు, అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవడూ లేడు, మహోన్నమైన పీఠానికి అధిపతి, అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవడు లేడు, భూమ్యాకాశాల ప్రభువు, ఘనమైన పీఠానికీ ప్రభువు. (బుఖారీ, ముస్లిం).

١٢٣- «اللَّهُمَّ رَحْمَتَكَ أَرْجُو فَلاَ تَكِلْنِي إِلَىٰ نَفْسِي طَرْفَةَ عَيْنٍ، وَأَصْلِحْ لِي شَأْنِي كُلَّهُ، لَا إِلَـهَ إِلَّا أَنْتَ».

**123. అల్లాహుమ్మ రహ్మతక అర్జూ ఫలా తకిల్నీ ఇలా నఫ్సీ తర్ఫత ఐనిన్ వ అస్లిహ్‌లీ షఅనీ కుల్లహూ, లా ఇలాహ ఇల్లా అన్త.**[1]

ఓ అల్లాహ్! నేను నీ కారుణ్యముపైనే ఆశ పెట్టుకున్నాను, కనుక నన్ను క్షణకాలం కోసమైన నా మనోవాంఛలకు అప్పగించవద్దు. నాకై నా కార్యాలన్నీ చక్కదిద్దు నీవు తప్ప ఆరాధనకు అర్హుడు ఎవడూ లేడు. (అబూదావూద్, అహ్మద్).

١٢٤- «لَا إِلَـهَ إِلَّا أَنْتَ سُبْحَانَكَ إِنِّي كُنْتُ مِنَ الظَّالِمِينَ».

**124. లా ఇలాహ ఇల్లా అన్త సుబ్‌హానక ఇన్నీ కున్తు మినద్ దాలిమీన్.**[2]

నీవు తప్ప ఆరాధనకు అర్హుడు ఎవడూ లేడు, నీవు పరిశుద్ధుడవు, నిశ్చయముగా నేనే దుర్మార్గుడిని. (తిర్మిదీ, హాకిమ్).

1. అబుదావూద్ 4/324, అహ్మద్ 5/42 మరియు సహీహ్ అబుదావూద్ 3/959లో అల్బానీ దీనిని హసన్ అన్నారు.

2. అత్తిర్మిదీ 5/529, అల్ హాకిం. మరియు అల్ హాకిం దీనిని సహీహ్ అన్నారు, అజ్‌జహబీ ఏకీభవించారు 1/505 మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/168.

https://teluguislam.net



١٢٥ – «اللهُ اللهُ رَبِّي لَا أُشْرِكُ بِهِ شَيْئًا».

**125. అల్లాహు అల్లాహు రబ్బీ లా ఉష్రికు బిహీ షైఆ.**[1]

అల్లాహ్! అల్లాహ్‌యే నా ప్రభువు, దేనినైనా నేను ఆయనకు సాటి కల్పించను. (ఇబ్నుమాజ, 2-335).

## 36. శత్రువు మరియు అధికారము గల వ్యక్తి ఎదురైనపుడు పఠించు దుఆ

١٢٦ – «اللَّهُمَّ إِنَّا نَجْعَلُكَ فِي نُحُورِهِمْ وَنَعُوذُ بِكَ مِنْ شُرُورِهِمْ».

**126. అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నహూరిహిం, వనఊదుబిక మిన్ షురూరిహిం.**[2]

ఓ అల్లాహ్! మేము నిన్నే వారికి ఎదురుగా నిలబెడుతున్నాము మరియు వారి ఆకృత్యాల నుండీ నీ శరణే వేడుకుంటున్నాము. (అబూదావూద్, హాకిమ్).

١٢٧ – «اللَّهُمَّ أَنْتَ عَضُدِي، وَأَنْتَ نَصِيرِي، بِكَ أَحُولُ، وَبِكَ أَصُولُ، وَبِكَ أُقَاتِلُ».

**127. అల్లాహుమ్మ అన్త అదుదీ వ అన్త నసీరీ, బిక అజూలు వ బిక**

1. దీనిని అబుదావూద్ ఉల్లేఖించారు 2/87 మరియు చూడుము సహీహ్ ఇబ్ను మాజహ్ 2/335.

2. అబుదావూద్ 2/89 దీనిని అల్ హాకిం సహీహ్ అన్నారు మరియు అజ్జహబీ ఏకీభవించారు చూపారు 2/142.

https://teluguislam.net



**అనూలు, వబిక ఉఖాతిల్.**[1]

ఓ అల్లాహ్! నీవే నా బాహు బలానివి, నీవే నా సహాయకుడివి, నీ సహాయంతోనే నేను తిరుగుతున్నాను నడుస్తున్నాను, నీ వలననే నేను పోరాడుతున్నాను. (తిర్మిదీ 3-183).

١٢٨ - «حَسْبُنَا اللهُ وَنِعْمَ الْوَكِيلُ».

**128. హస్బునల్లాహు వ నీమల్ వకీల్.**[2]

మాకు అల్లాహ్‌యే చాలు, ఆయనే ఉత్తమ కార్యసాధకుడు (బుఖారి).

## 37. రాజు యొక్క దౌర్జన్యము వలన భయపడే వ్యక్తి పఠించు దుఆ

١٢٩ - «اللَّهُمَّ رَبَّ السَّمٰوَاتِ السَّبْعِ ، وَرَبَّ الْعَرْشِ الْعَظِيمِ ، كُنْ لِي جَارًا مِنْ فُلَانِ ابْنِ فُلَانٍ، وَأَحْزَابِهِ مِنْ خَلَائِقِكَ؛ أَنْ يَفْرُطَ عَلَيَّ أَحَدٌ مِنْهُمْ أَوْ يَطْغَى، عَزَّ جَارُكَ، وَجَلَّ ثَنَاؤُكَ، وَلَا إِلَـهَ إِلَّا أَنْتَ».

**129. అల్లాహుమ్మ రబ్బస్సమావాతిస్ సబ్ఇ, వ రబ్బుల్ అర్షిల్ అదీమ్ కున్ లీ జారన్ మిన్ ఫులానిబ్‌ని ఫులానిన్, వ అహ్‌జాబిహీ మిన్ ఖలాఇఖిక అన్ యఫ్‌రుత అలయ్య అహదుమ్ మిన్‌హుమ్ అవ్ యత్‌గా, అజ్జ జారుక, వజల్ల సనాఉక, వలా ఇలాహ ఇల్లా అన్త.**[3]

---

1. అబుదావూద్ 3/42, అత్మిర్మిదీ 5/572 మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/183.
2. అల్ బుఖారీ 5/172.
3. అల్ బుఖారీ అల్ అదబ్ అల్ ముఫ్రద్ లో సంఖ్య 707 మరియు సహీహ్ అల్-

https://teluguislam.net



ఓ అల్లాహ్! సప్తాకాశాల ప్రభువా మహోన్నత పీఠానికి ప్రభువా! ఫలానా వాని కొడుకు ఫలానా నుండి నాకు రక్షకునిగా ఉండు, నీ సృష్టితాలలోని అతని అనుచరులు లేదా వారిలోని ఏ ఒక్కరూ నా పై దౌర్జన్యం చేయడం నుండీ లేదా తల బిరుసుగా వ్యవహరించటం నుండి నాకు రక్షకునిగా ఉండు, నీ రక్షణ బహు దృఢమైనది, నీ స్తోత్రం ఘనమైనది మరియు నీవు తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేరు.

١٣٠- «اللهُ أَكْبَرُ، اللهُ أَعَزُّ مِنْ خَلْقِهِ جَمِيعًا، اللهُ أَعَزُّ مِمَّا أَخَافُ وَأَحْذَرُ، أَعُوذُ بِاللهِ الَّذِي لَا إِلَـهَ إِلَّا هُوَ، الْمُمْسِكِ السَّمٰوَاتِ السَّبْعِ أَنْ يَقَعْنَ عَلَى الأَرْضِ إِلَّا بِإِذْنِهِ، مِنْ شَرِّ عَبْدِكَ فُلَانٍ، وَجُنُودِهِ وَأَتْبَاعِهِ وَأَشْيَاعِهِ، مِنَ الْجِنِّ وَالإِنْسِ، اللَّهُمَّ كُنْ لِي جَارًا مِنْ شَرِّهِمْ، جَلَّ ثَنَاؤُكَ وَعَزَّ جَارُكَ، وَتَبَارَكَ اسْمُكَ، وَلَا إِلَـهَ غَيْرُكَ» (ثَلَاثَ مَرَّاتٍ).

**130. అల్లాహు అక్బర్, అల్లాహు అఅజ్జు మిన్ ఖల్ఖిహి జమీఅన్, అల్లాహు అఅజ్జు మిమ్మా అఖాఫు వ అహ్దరు, అఊదుబిల్లాహిల్లదీ లా ఇలాహ ఇల్లా హువ, అల్ ముమ్సికి అస్సమావాతి స్సబ్ఇ అన్ యఖఅన అలల్ అర్ది ఇల్లా బిఇద్నిహీ, మిన్ షర్రి అబ్దిక ఫులానిన్ వజునూదిహీ, వ అత్బాఇహి, మినల్ జిన్ని వల్ ఇన్సి, అల్లాహుమ్మ**

–అదబ్ అల్ ముఫ్రద్ లో సంఖ్య 545 అల్బానీ దీనిని సహీహ్ అన్నారు.

https://teluguislam.net



**కున్ లి జారన్ మిన్ షర్రిహిమ్, జల్ల సనాఉక వఅజ్జ జారుక, వతబారకస్ముక, వలా ఇలాహ గైరుక్.** (మూడు సార్లు చదవాలి)[1]

అల్లాహ్ అందరికన్నా గొప్పవాడు, అల్లాహ్ తన సృష్టితాలన్నింటిపై ఆధిక్యత గలవాడు, నేను వేటివలననైతే భయపడుచున్నానో మరియు వేటివలననైతే నాకు అపాయమున్నదో వాటిన్నింటిపై అల్లాహ్ ఆధిక్యత గలవాడు. అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవడూ లేడు, నేను ఆయన శరణుయే కోరుచున్నాను. ఆయనే సప్తాకాశాలను భూమిపై పడకుండా ఆపి ఉంచినవాడు, ఆయన అనుజ్ఞ లేనిదే అలా జరగదు. నీ ఫలానా దాసుని కీడునుండీ, వాని అనుచరుల కీడునుండీ, జిన్నులలో మరియు మానవులలో ఉన్న వాని సహాయకుల కీడు నుండీ నీ శరణు కోరుచున్నాను. ఓ అల్లాహ్! నీవు వారి కీడునుండి నాకు రక్షకునిగా ఉండుము. నీ స్తోత్రం ఘనమైనది, నీ రక్షణ బహు దృఢమైనది, నీ నామము శుభాలు గలది, నీవు తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేరు.

## 38. శత్రువును శపించుటకు చేయు దుఆ

١٣١- «اللَّهُمَّ مُنْزِلَ الْكِتَابِ، سَرِيعَ الْحِسَابِ، اهْزِمِ الأَحْزَابَ، اللَّهُمَّ اهْزِمْهُمْ وَزَلْزِلْهُمْ».

**131. అల్లాహుమ్మ మున్జిలల్ కితాబి, సరీఅల్ హిసాబి, అహ్జిమిల్ అహ్జాబ, అల్లాహుమ్మ అహ్జిమ్హుమ్ వ జల్ జిల్హుమ్.**[2]

ఓ అల్లాహ్! గ్రంథం అవతరింపజేసినవాడా! అతి తొందరగా లెక్క తీసుకొనువాడా! శత్రు వర్గాలను నాశనం చేయువాడా! ఓ అల్లాహ్! వారిని

1. అల్ బుఖారీ అదబ్ అల్ ముఫ్రద్ లో సంఖ్య 708 మరియు సహీహ్ అల్ అదబ్ అల్ ముఫ్రద్ లో సంఖ్య 546 అల్బానీ దీనిని సహీహ్ అన్నారు.

2. ముస్లిం 3/1362.

https://teluguislam.net



ఓటమిపాలు చేయుము మరియు వారిని నాశనం చేయుము.

## 39. ప్రజల వలన భయము కలిగినపుడు ఏమి అనాలి?

١٣٢–«اللَّهُمَّ اكْفِنِيهِمْ بِمَا شِئْتَ».

**132. అల్లాహుమ్మక్ ఫినీహిమ్ బిమా షిఅత్.**[1]

ఓ అల్లాహ్! నీవు కోరుకున్నట్లుగా వారికంటే నా కొరకు చాలినంత అయిపో.

## 40. తన విశ్వాస విషయంలో సందేహం కలిగిన వ్యక్తి యొక్క దుఆ

(133) 1. అల్లాహ్ శరణు కోరాలి. (బుఖారీ, ముస్లిం)[2]

2. ఏ విషయంలోనైతే అనుమానం ఉన్నదో దాని గురించి మరింత ఆలోచించడం మానుకోవాలి. (బుఖారీ, ముస్లిం).[3]

(134) 3. "ఆమన్తు బిల్లాహి వరుసులిహీ" (అల్లాహ్ మరియు ప్రవక్తలను విశ్వసిస్తున్నాను) అని పలకాలి. (ముస్లిం).[4]

١٣٥– يَقْرَأُ قَوْلَهُ تَعَالَى: ﴿هُوَ ٱلْأَوَّلُ وَٱلْآخِرُ وَٱلظَّـٰهِرُ وَٱلْبَاطِنُ ۖ وَهُوَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ﴾.

**135. హువల్ అవ్వలు వల్ ఆఖిరు, వద్దాహిరు, వల్ బాతిను, వహువ బికుల్లి షైఇన్ అలీమ్.**[5]

1. ముస్లిం 4/2300.
2. అల్ బుఖారీ అల్ ఫతహ్ 6/336 మరియు ముస్లిం 1/120.
3. అల్ బుఖారీ అల్ ఫతహ్ 6/336 మరియు ముస్లిం 1/120.
4. ముస్లిం 1/119 – 1/120.
5. సూరహ్ అల్ హదీద్, ఆయత్ : 3. అబుదావూద్ 4/329 మరియు సహీహ్ అబూదావూద్ లోని సంఖ్య 3/962లో దీనిని అల్బానీ హసన్ అన్నారు.

https://teluguislam.net



ఆయనే ఆరంభమూ, ఆయనే అంతమూ, ఆయనే బాహ్యమూ, ఆయనే గూఢమూ. ఆయనకు ప్రతి వస్తువు గురించి తెలుసు. (అబూదావూద్).

## 41. అప్పు తీర్చుట కొరకు దుఆ

١٣٦- «اللَّهُمَّ اكْفِنِي بِحَلاَلِكَ عَنْ حَرَامِكَ وَأَغْنِنِي بِفَضْلِكَ عَمَّنْ سِوَاكَ».

**136. అల్లాహుమ్మక్ ఫినీ బిహలాలిక అన్ హరామిక, వ అగ్నినీ బిఫద్లిక అమ్మన్ సివాక్.**[1]

ఓ అల్లాహ్! నీవు హలాల్ (ధర్మసమ్మతం) చేసిన వస్తువుల ద్వారా హరాం చేయబడిన వస్తువులకన్నా నా కొరకు మిన్న అయిపో, నీ కరుణా కటాక్షాల ద్వారా నీవు తప్ప అందరి నుండి నన్ను నిరుపేక్షాపరున్ని చేయుము. (తిర్మిదీ 3-180).

١٣٧- «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْهَمِّ وَالْحَزَنِ، وَالْعَجْزِ وَالْكَسَلِ، وَالْبُخْلِ وَالْجُبْنِ، وَضَلَعِ الدَّيْنِ وَغَلَبَةِ الرِّجَالِ».

**137. అల్లాహుమ్మ ఇన్నీ అఊదుబిక మినల్ హమ్మి వల్ హుజ్ని, వల్ ఇజ్జి, వల్ కసలి వల్ బుఖ్లి వల్ జుబ్ని, వదలఇద్ దైని, వ గలబతిర్ రిజాలి.**[2]

ఓ అల్లాహ్! నేను ఆందోళన మరియు దుఃఖాల నుండీ, దీనత్వం మరియు సోమరితము నుండీ, పిసినారితనము మరియు పిరికితనము నుండీ

1. అత్తిర్మిదీ 5/560 మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/180.
2. అల్ బుఖారీ 7/158 మరియు ఇంతకు ముందు దుఆ సంఖ్య 121లో వచ్చినది.

https://teluguislam.net



అప్పుల భారం నుండీ మరియు నాపై ప్రజలు పెత్తనం చలాయించటం నుండి నీ శరణు కోరుకుంటున్నాను. (బుఖారీ).

## 42. నమాజులో మరియు ఖుర్ఆన్ పఠనములో కలతలు రేకెత్తినపుడు చేయు దుఆ

١٣٨- «أَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطَانِ الرَّجِيمِ وَاتْفُلْ عَلَى يَسَارِكَ (ثَلاثًا)».

138. **'అఊదు బిల్లాహి మినష్ షైతానిర్రజీం'** అని చదివి మూడు సార్లు ఎడమ వైపుకు ఉమ్మి వేయాలి.[1] (ముస్లిం).

## 43. కఠినతర కార్యము ఎదురైన వ్యక్తి చేయు దుఆ

١٣٩- «اللَّهُمَّ لاَ سَهْلَ إِلاَّ مَا جَعَلْتَهُ سَهْلاً، وَأَنْتَ تَجْعَلُ الحَزْنَ إِذَا شِئْتَ سَهْلاً».

**139. అల్లాహుమ్మ లా సహ్ల ఇల్లా మా జఅల్తహు సహ్లన్ వ అన్త తజ్ అలుల్ హజ్న ఇదా షిత సహ్లన్.**[2]

ఓ అల్లాహ్ నీవు సులభము చేస్తే తప్ప ఏ పనీ సులభము కాదు నీవు తలచుకుంటే ప్రతి కఠినమైన దాన్ని సులభము చేయగలవు. (సహీహ్

1. ముస్లిం 4/1729 ఉస్మాన్ బిన్ అబీఅల్ ఆస్ రదియల్లాహు అన్హు హదీథ్ నుండి మరియు అందులో "నేను అలాచేసాను అల్లాహ్ నా నుండి అతడిని (షైతాన్ను) దూరం చేసాడు" అని ఉంది.
2. ఇబ్నుహిబ్బాన్ సహీహ్ సంఖ్య 2427 లో ఉల్లేఖించారు (మవారిద్), ఇబ్నుసిన్నీ సంఖ్య 351, హాఫిజ్ ఈ హదీథ్ సహీ అన్నారు మరియు అజ్కార్ అన్నవవీ శోధన పుట 106లో అబ్దుల్ ఖాదర్ అల్ అర్నావూత్ దీనిని సహీహ్ అన్నారు.

https://teluguislam.net



ఇబ్ను హిబ్బాన్ 427).

## 44. ఎవరి వలనైనా పాపకార్యము జరిగితే అతను ఏమనాలి మరియు ఏమి చేయాలి?

140. ఎవరైతే పాపం చేస్తారో వారు చక్కగా వజూ చేసి రెండు రకాతుల (నఫిల్) నమాజు చదివి అల్లాహ్‌ను క్షమాపణ కోరినట్లయితే ఆయన క్షమిస్తాడు[1] (అబూదావూద్, తిర్మీదీ, అల్‌జామి 5-173).

## 45. షైతాను మరియు అతని దుష్ట ప్రేరేపణలు దూరం చేయడానికి పఠించు దుఆ

141. షైతాను నుండి అల్లాహ్‌ను శరణు కోరుకోవాలి.[2] (అబూదావూద్, 1/206 తిర్మిజి 1/77 మరియు సూరతుల్ మూమినూన్ 98-99 చదవాలి).

142. అజాన్[3] (బుఖారీ, ముస్లిం).

143. ఖురాను పారాయణం, మరియు మస్నూన్ దుఆలు చదవడం.[4]

---

1. అబుదావూద్ 2/86, అత్తిర్మిదీ 2/257 మరియు సహీహ్ అబిదావూద్ 1/283 అల్బానీ దీనిని సహీహ్ అన్నారు.

2. అబుదావూద్ 1/206, అత్తిర్మిదీ, చూడుము సహీహ్ అత్తిర్మిదీ 1/77 మరియు సూరహ్ అల్ ముఉమినూన్ ఆయత్ 98-99.

3. ముస్లిం 1/291 మరియు అల్ బుఖారీ 1/151.

4. ((మీ ఇళ్ళను స్మశాన వాటికలుగా చేయకండి సూరహ్ అల్ బఖర పఠించే ఇంటినుండి షైతాను పారిపోతాడు)) ముస్లిం ఉల్లేఖించారు 1/539 మరియు షైతాన్ను పారద్రోలే ప్రొద్దటి మరియు సాయంత్రపు అజ్కార్, నిద్రపోయేటప్పటి మరియు నిద్రనుండిమేల్కొనునప్పటి అజ్కార్, ఇంట్లో ప్రవేశించునప్పటి మరియు బయటకు వెళ్ళేటప్పటి అజ్కార్, మస్జిద్‌లో ప్రవేశించునప్పటి మరియు బయటకు వచ్చేటప్పటి అజ్కార్ మరియు ఇలాగే ధార్మికపరమైన అజ్కార్, అలాగే నిద్రకుపక్రమించేటప్పుడు–

https://teluguislam.net



## 46. అభీష్టానికి భిన్నంగా ఏదైనా జరిగినప్పుడు లేదాపనులు తన ఆధీనం తప్పినప్పుడు పఠించు దుఆ

١٤٤- «قَدَرُ اللهِ وَمَا شَاءَ فَعَلَ».

**144. ఖద్దరల్లాహు వమా షాఅ ఫఅల.[1]**

అల్లాహ్ అదృష్టంలో వ్రాసిపెట్టాడు మరియు తాను తలచుకున్నదే చేసాడు. (ముస్లిం).

## 47. సంతానము కలిగిన వారిని అభినందిచు విధానము మరియు దాని జవాబు

١٤٥- (بَارَكَ اللهُ لَكَ فِي الْمَوْهُوبِ لَكَ، وَشَكَرْتَ الْوَاهِبَ، وَبَلَغَ أَشُدَّهُ، وَرُزِقْتَ بِرَّهُ).

**145. బారకల్లాహు లక ఫిల్ మౌహూబి లక, వ షకర్త అల్వాహిబ,**

---

–ఆయతుల్ కుర్సీ మరియు సూరతుల్ బఖర చివరి రెండు ఆయతులు పఠించడం మరియు ఎవరైతే "లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హమ్దు వహువ అలాకుల్లి షైఇన్ ఖదీర్" వందసార్లు పఠిస్తారో అతనికి ఆరోజంతా దినమంతా షైతాను నుండి అది రక్షణంగా ఉంటుంది మరియు అలాగే అజాన్ వలన షైతాన్ పారిపోతాడు.

1. ((బలహీనమైన విశ్వాసం గలవానికంటే, ధృడమైన విశ్వాసం గలవాడు ఉత్తముడు అల్లాహ్ కు ప్రీతిపాత్రుడు, మరియు వారిరువురిలోనూ మంచిగలదు, నీకు లాభాన్నిచ్చే దానికొరకు తాపత్రయపడు, మరియు అల్లాహ్ సహాయం వేడుకో, నీకేదైనా కష్టం కలిగితే నిరాశ నిస్పృహచెందకు, "ఒకవేళ" నేను ఇలాచేసి ఉంటే, "ఒకవేళ" నేను అలాచేసి ఉంటే అని అనకు, కాని "ఖద్దరల్లాహు వమాషాఅ ఫఅల్" అని "ఒకవేళ" అనేది షైతాను పనులకు దారితెరుస్తుంది)) ముస్లిం, 4/2052.

https://teluguislam.net



**వ బలగ అషుద్దహు, వరుజిక్త బిర్రహూ.**[1]

"అల్లాహ్ ఈ పిల్లవానిలో నీ కోసం శుభాలు ప్రసాదించు గాక, నీకు ప్రసాదించిన వానికి నీవు కృతజ్ఞతలు చెల్లిస్తూ ఉందువు గాక, ఈ పిల్లవాడు యౌవన దశకు చేరుకొనుగాక, అతని సద్వర్తన వలన నీకు లాభం చేకూరు గాక." అందుకు బదులుగా, ఎవరి కొరకైతే ఈ దుఆ చేయబడినదో వారు ఇలా పలకాలి.

وَيَرُدُّ عَلَيْهِ الْمُهَنَّأُ فَيَقُولُ: (بَارَكَ اللهُ لَكَ وَبَارَكَ عَلَيْكَ، وَجَزَاكَ اللهُ خَيْرًا، وَرَزَقَكَ اللهُ مِثْلَهُ، وَأَجْزَلَ ثَوَابَكَ).

**బారకల్లాహు లక వ బారక అలైక, వజజాకల్లాహు ఖైరన్, వరజకకల్లాహు మిస్‌లహు వ అజ్‌జల సవాబక.**[2]

"అల్లాహ్ నీకు శుభాలను ప్రసాదించుగాక, నీపై శుభాలను వర్షింపజేయుగాక, నీకు ఉత్తమ ప్రతిఫలాన్ని ఇవ్వుగాక, నీకు ఇలాంటి శిశువునే ప్రసాదించుగాక, మరియు నీ పుణ్యాన్ని హెచ్చించుగాక."

## 48. పిల్లల కొరకు అల్లాహ్ రక్షణ కోరు విధానం

1. అల్ హసన్ అల్ బస్రీ వాక్కులనుండి ప్రస్తావించబడింది: చూడుము ఇబ్నుల్ ఖయ్యిమ్ యొక్క తుహ్ఫతుల్ మౌలూద్ పుట 20 మరియు ఆయన అల్ అస్బత్‌లో ఇబ్నుల్ ముంజిర్ తో బలపరిచాడు.

2. దీనిని అన్నవవీ అల్ అజ్కార్ పుట 349లో ప్రస్తావించారు మరియు చూడుము: సహీహ్ అల్ అజ్కార్ అన్నవవీ యొక్క సలీం అల్ హిలాలీ 2/713 నుండి మరియు పూర్తి వివరణ కొరకు లేఖకుని పుస్తకము జిక్ర్ వ దుఆ వ అల్ ఇలాజ్ బిర్రుఖా 1/416లో ఉన్నది.

https://teluguislam.net



146. హ॥జత్ అబ్దుల్లాహ్ ఇబ్నుఅబ్బాస్ (రజి) ఇలా తెలిపారు: ముహమ్మద్ (స) హ॥జత్ హసన్, హుసైన్ (రజి) కు ఈ క్రింది పదాలతో శరణు కోరేవారు:

١٤٦- كَانَ رَسُولُ الله ﷺ يُعَوِّذُ الْحَسَنَ وَالْحُسَيْنَ رضي الله عنهما «أُعِيذُكُمَا بِكَلِمَاتِ اللهِ التَّامَّةِ مِنْ كُلِّ شَيْطَانٍ وَهَامَّةٍ، وَمِنْ كُلِّ عَيْنٍ لَامَّةٍ».

**ఉఈదుకుమా బికలిమా తిల్లాహిత్ తామ్మతి, మిన్ కుల్లి షైతానిన్ వ హామ్మతిన్, వ మిన్ కుల్లి ఐనిన్ లామ్మహ్.**[1]

ప్రతి షైతాను నుంచి, ప్రతి విషపూరిత జంతువు నుండి, ప్రతి దిష్టి నుంచి, అల్లాహ్‌కు చెందిన సమస్త సంపూర్ణ పదాల ద్వారా మీ ఇద్దరికీ శరణు కోరుచున్నాను (బుఖారి).

## 49. వ్యాధిగ్రస్తుణ్ణి పరామర్శించునపుడు చేయు దుఆ

١٤٧- «لَا بَأْسَ طَهُورٌ إِنْ شَاءَ اللهُ».

**147. "లా బఅస తహూరున్ ఇన్షా అల్లాహ్".**[2]

ఏమీ ఫరవాలేదు, అల్లాహ్ తలిస్తే నీకు తప్పక నయమౌతుంది. (బుఖారి).

١٤٨- «أَسْأَلُ اللهَ الْعَظِيمَ رَبَّ الْعَرْشِ الْعَظِيمِ أَنْ يَشْفِيَكَ»

1. అల్ బుఖారీ 4/119 ఇబ్నుఅబ్బాస్ రదియల్లాహు అన్హుమా హదీథ్ నుండి.
2. అల్ బుఖారీ అల్ ఫతహ్ తో 10/118.

https://teluguislam.net



**148. అస్ అలుల్లాహల్ అదీమ రబ్బల్ అర్షిల్ అదీమి అయ్ యష్ ఫియక్.**[1]

నీకు స్వస్థత చేకూర్చుమని మహోన్నత పీఠానికి అధిపతి, సర్వోన్నతుడైన అల్లాహ్‌ను నేను అర్థిస్తున్నాను. (అబూదావూద్, తిర్మిదీ 2-210).

## 50. వ్యాధిగ్రస్తులను పరామర్శించుటలో గల విశిష్టత

149. హజ్రత్ అలీ బిన్ అబీతాలిబ్ (రజి) ఇలా సెలవిచ్చారు: ఎవరైతే తన ముస్లిం సోదరుడైన రోగిని పరామర్శించడానికి వెళ్లుతారో అతను కూర్చునే వరదాకా స్వర్గవనాల పళ్ళు, ఫలాల మధ్య నడుస్తూ ఉంటాడు. అతను కూర్చున్నంతసేపు అల్లాహ్ కారుణ్యం అతన్ని కమ్ముకుంటుంది. ఉదయం వేళ పరామర్శకు వెళ్ళినట్లయితే సాయంత్రం వరకు డెబ్భైవేల దైవదూతలు అతనికోసం దుఆ చేస్తూ ఉంటారు. అలాగే సాయంత్రం వేళయితే ఉదయం వరకు డెబ్భైవేల దైవదూతలు అతనికోసం దుఆ చేస్తూ ఉంటారు. ఇలా ప్రవక్త ముహమ్మద్ (స) చెప్తుండగా నేను విన్నాను.[2] (ఇబ్ను మాజ 1-244, తిర్మిదీ 1-286, అహ్మద్).

## 51. జీవితంపై ఆశ వదులుకున్న రోగి చేయు దుఆ

١٥٠- «اللَّهُمَّ اغْفِرْ لِي وَارْحَمْنِي وَأَلْحِقْنِي بِالرَّفِيقِ الأَعْلَى».

1. ఏ ముస్లిం వ్యక్తి ఐనా, ఇంకా మరణం ఆసన్నం కాని వ్యాధి గ్రస్తుని పరామర్శించునపుడు ఏడుసార్లు ఈ దుఆ చదివితే అతనికి స్వస్థత లభిస్తుంది. తిర్మిదీ, అబూదావూద్, మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 2/210 మరియు సహీహ్ అల్ జామిఅ 5/180.

2. అత్తిర్మిదీ ఉల్లేఖించారు, ఇబ్నుమాజహ్, అహ్మద్ మరియు చూడుము సహీహ్ ఇబ్ను మాజహ్ 1/244, సహీహ్ అత్తిర్మిదీ 1/286 మరియు అలాగే అహ్మద్ షాకిర్ దీనిని సహీహ్ అన్నారు.

https://teluguislam.net



**150. అల్లాహుమ్మగ్ ఫిర్లీ, వర్హమ్నీ, వల్ హిఖ్నీ, బిర్రఫీఖిల్ ఆలా.[1]**

ఓ అల్లాహ్ నన్ను క్షమించు, నన్ను కరుణించు, నన్ను పరమోన్నతుడైన మిత్రుని (అల్లాహ్) వద్దకు చేర్చు (బుఖారి ముస్లిం).

151. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి మరణ సమయం ఆసన్నమైనప్పుడు, తన చేతులను నీళ్ళలో ముంచి ముఖమును తుడుచుకుంటూ

١٥١– لَا إِلَـهَ إِلَّا اللهُ إِنَّ لِلْمَوْتِ سَكَرَاتٍ .

**లా ఇలాహ ఇల్లల్లాహు ఇన్న లిల్ మౌతి లసకరాత్.[2]**

"అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవడూ లేడు. నిశ్చయంగా మరణ యాతన చాలా కఠినమైనది" అని అన్నారు. (బుఖారీ).

١٥٢– «لَا إِلَـهَ إِلَّا اللهُ وَاللهُ أَكْبَرُ، لَا إِلَـهَ إِلَّا اللهُ وَحْدَهُ، لَا إِلَـهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَا إِلَـهَ إِلَّا اللهُ لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ، لَا إِلَـهَ إِلَّا اللهُ وَلَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ».

**152. లా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్, లా ఇలాహ ఇల్లలల్లాహు వహ్దహూ, లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ లా షరీకలహూ, లా ఇలాహ ఇల్లల్లాహు లహుల్ ముల్కు వలహుల్ హమ్దు, లా ఇలాహ ఇల్లల్లాహు వలా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్.[3]**

1. అల్ బుఖారీ 7/10 మరియు ముస్లిం 4/1893.
2. అల్ బుఖారీ అల్ ఫతహ్ 8/144 మరియు హదీథ్‌లో అస్సివాక్ ఉన్నది.
3. అత్తిర్మిదీ ఉల్లేఖించారు, ఇబ్నుమాజహ్ మరియు దీనిని అల్బానీ సహీహ్ అన్నారు, చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/152 మరియు సహీహ్ ఇబ్నుమాజహ్ 2/317.

https://teluguislam.net



అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేరు. అల్లాహ్ గొప్పవాడు అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేడు ఆయన ఒక్కడే, అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేడు ఆయన ఒక్కడే, ఆయనకు సరి సమానులెవ్వరూ లేరు. అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవడూ లేడు రాజ్యాధికారము ఆయనదే. సర్వస్తోత్రములు ఆయనకే చెల్లును, అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేడు. శక్తిశాలి అయిన అల్లాహ్ ప్రసాదించినది తప్ప ఎలాంటి శక్తి కాని, అధికారము కానీ మాకు లేదు. (ఇబ్నుమాజ 2-317, తిర్మిదీ 3-152).

## 52. మరణావస్థలో ఉన్న వ్యక్తికి చేయవలసిన సద్బోధ

153. ఎవరయితే ఆఖరి సమయములో لَا إِلَـهَ إِلَّا اللهُ **"లా ఇలాహ ఇల్లల్లాహ్"** (అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవడూ లేడు) అని పలుకునో అతను స్వర్గానికి ప్రవేశిస్తాడు.[1] (అల్‌జామి 5-342).

## 53. ఆపద సంభవించిన వ్యక్తి యొక్క దుఆ

١٥٤ - «إِنَّا للهِ وَإِنَّا إِلَيْهِ رَاجِعُونَ، اللَّهُمَّ أْجُرْنِي فِي مُصِيبَتِي وَأَخْلِفْ لِي خَيْرًا مِنْهَا».

**154. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్, అల్లాహుమ్మ అజుర్‌నీ ఫీ ముసీబతీ, వఖ్‌లిఫ్ లీ ఖైరమ్ మిన్‌హా.**[2]

నిశ్చయముగా మేము అల్లాహ్‌కు చెందినవారము, నిశ్చయంగా మేము అల్లాహ్ వద్దకే మరలి పోవలసి ఉన్నది, ఓ అల్లాహ్ నాకు ఈ కష్టకాలంలో

1. అబుదావూద్ 3/190 మరియు చూడుము సహీహ్ అల్ జామిఅ 5/432.
2. ముస్లిం 2/632.

https://teluguislam.net



ప్రతి ఫలాన్ని ప్రసాదించు, నాకు దానికి (నష్టానికి) బదులుగా దానికంటే మేలైనదాన్ని ప్రసాదించు. (ముస్లిం).

## 54. చనిపోయిన వ్యక్తి కళ్ళు మూయునపుడు పఠించు దుఆ

«اللَّهُمَّ اغْفِرْ لِفُلاَنٍ (بِاسْمِهِ) وَارْفَعْ دَرَجَتَهُ فِي الْمَهْدِيِّينَ، وَاخْلُفْهُ فِي عَقِبِهِ فِي الْغَابِرِينَ، وَاغْفِرْ لَنَا وَلَهُ يَارَبَّ الْعَالَمِينَ، وَافْسَحْ لَهُ فِي قَبْرِهِ وَنَوِّرْ لَهُ فِيهِ».

**155. అల్లాహుమ్మగ్ ఫిర్ లిఫులానిన్ (మరణించిన వారి పేరు చెప్పి) వర్ఫఅ్ దరజతహూ ఫిల్ మహ్దియ్యీన వఖ్లుఫ్ ఫీ అఖిబిహీ ఫిల్ గాబిరీన వగ్ఫిర్లనా వలహూ యా రబ్బల్ ఆలమీన, వఫ్సహ్ లహూ ఫీ ఖబ్రిహీ, వ నవ్విర్ లహూ ఫీహి.**[1]

ఓ అల్లాహ్! (అని మరణించిన వారి పేరు చెప్పి) ఫలాన వ్యక్తిని క్షమించు, మోక్ష మార్గంలో అతని స్థానాన్ని సన్మార్గం పొందిన వారిలో ఉన్నతం చేయుము. ఆయన తరువాత ఉండిపోయే వారిలో వారిసుడిని తయారు చేయుము. అతనిపై ఆధారపడిన వారికి నీవే సంరక్షకుడివి, ఓ సకల లోకాలకు ప్రభువా! మమ్మల్నీ అతన్నీ క్షమించు, అతని కొరకై అతని సమాధిని విశాలవంతంగా, ప్రకాశవంతంగా చేయుము. (ముస్లిం).

## 55. జనాజా నమాజులో మృతుని కొరకు చేయు దుఆలు

١٥٦- «اللَّهُمَّ اغْفِرْ لَهُ وَارْحَمْهُ، وَعَافِهِ،

1. ముస్లిం 2/663.

https://teluguislam.net



وَاعْفُ عَنْهُ، وَأَكْرِمْ نُزُلَهُ، وَوَسِّعْ مُدْخَلَهُ، وَاغْسِلْهُ بِالْمَاءِ وَالثَّلْجِ وَالْبَرَدِ، وَنَقِّهِ مِنَ الْخَطَايَا كَمَا نَقَّيْتَ الثَّوْبَ الأَبْيَضَ مِنَ الدَّنَسِ، وَأَبْدِلْهُ دَارًا خَيْرًا مِنْ دَارِهِ، وَأَهْلاً خَيْرًا مِنْ أَهْلِهِ، وَزَوْجًا خَيْرًا مِنْ زَوْجِهِ، وَأَدْخِلْهُ الْجَنَّةَ، وَأَعِذْهُ مِنْ عَذَابِ الْقَبْرِ [وَعَذَابِ النَّارِ]».

**156. అల్లాహుమ్మగ్ ఫిర్‌లహూ వర్ హమ్‌హూ, వ ఆఫీహీ, వ అపు అన్‌హు, వ అక్‌రిమ్ నుజులహూ వ వస్సీ ముద్‌ఖలహూ వగ్‌సిల్‌హు బిల్ మాఇ వస్సల్జి వల్ బరది, వనక్ఖీహీ మినల్ ఖతాయా కమా నఖ్ ఖైతస్ సౌబుల్ అబ్యద మినద్ దనసి, వ అబ్దిల్‌హు దారన్ ఖైరన్ మిన్ దారిహి, వ అహ్‌లన్ ఖైరన్ మిన్ అహ్‌లిహి, వ జౌజన్ ఖైరన్ మిన్ జౌజిహీ, వ అద్‌ఖిల్ హుల్ జన్నత, వ అఇద్ హు మిన్ అదాబిల్ ఖబ్రి. (వ అదాబిన్నార్).**[1]

ఓ అల్లాహ్! అతన్ని క్షమించు, అతనిని కరుణించు, అతనికి సుఖాన్ని ప్రసాదించు, అతన్ని మన్నించు, అతన్ని అతిథిగా ఆదరించు, అతడు చేరుకునే స్థలాన్ని వెడల్పు చేయి, నీటితోని, మంచుతోను, మరియు వడగళ్ళతోనూ అతని పాపములను కడిగివేయి, మురికి లేని తెల్లని వస్త్రం నుండి మురికిని శుభ్రం చేసినట్లుగా అతని పాపములను కడిగివేయుము. అతని ఇంటికి బదులుగా మరింత మంచి ఇల్లు, ఈ కుటుంబం కంటే మంచి కుటుంబము, అతని జీవిత భాగస్వామి కంటే మంచి జీవిత

1. ముస్లిం 2/663.

https://teluguislam.net



భాగస్వామిని అతనికి ప్రసాదించు. అతనికి స్వర్గంలో ప్రవేశం కల్పించు, సమాధి శిక్ష నుండి (నరకశిక్ష నుండి) కాపాడు. (ముస్లిం).

١٥٧- «اللَّهُمَّ اغْفِرْ لِحَيِّنَا، وَمَيِّتِنَا، وَشَاهِدِنَا، وَغَائِبِنَا، وَصَغِيرِنَا وَكَبِيرِنَا، وَذَكَرِنَا وَأُنْثَانَا. اللَّهُمَّ مَنْ أَحْيَيْتَهُ مِنَّا فَأَحْيِهِ عَلَى الإِسْلاَمِ، وَمَنْ تَوَفَّيْتَهُ مِنَّا فَتَوَفَّهُ عَلَى الإِيمَانِ، اللَّهُمَّ لاَ تَحْرِمْنَا أَجْرَهُ وَلاَ تُضِلَّنَا بَعْدَهُ».

**157. అల్లాహుమ్మగ్ ఫిర్‌లి హయ్యినా, వ మయ్యితినా, వ షాహిదినా, వ గాయిబినా, వ సగీరినా, వ కబీరినా, వ దకరినా, వ ఉన్సానా. అల్లాహుమ్మ మన్ అహ్ యైతహూ మిన్నా ఫఅహ్యిహీ అలల్ ఇస్లామి, వమన్ తవఫ్ఫైతహూ మిన్నా ఫతవప్ఫహూ అలల్ ఈమాని, అల్లాహుమ్మ లా తహ్‌రిమ్నా అజ్‌రహూ వలా తుదిల్లనా బఅదహ్.**[1]

ఓ అల్లాహ్! మాలో బ్రతికున్న వారిని, మరణించిన వారిని, ఇక్కడున్న వారిని, లేని వారిని, చిన్నవారిని, పెద్దవారిని, మా పురుషులను మా స్త్రీలను మన్నింపుము. ఓ అల్లాహ్! మాలో ఎవరినయితే సజీవంగా ఉంచినావో వారిని నీ ఇస్లాంపై సజీవంగా ఉంచు. మాలో ఎవరికయితే మరణాన్ని ప్రసాదిస్తావో వారికి ఈమాన్ పై మరణాన్ని ప్రసాదించు. ఓ అల్లాహ్! మమ్మల్ని అతని ప్రతిఫలం నుండి దూరం చేయకు, అతని తరువాత మమ్మల్ని మార్గభ్రష్టుల్ని చేయకు. (ఇబ్నుమాజ 1-251, అహ్మద్).

1. అబుదావూద్ సంఖ్య 3201, అత్తిర్మిదీ సంఖ్య 1024, అన్నిసాఈ సంఖ్య 1985, ఇబ్నుమాజహ్ 1/480 అహ్మద్ 2/368 మరియు చూడుము సహీహ్ ఇబ్నుమాజహ్ 1/251.

https://teluguislam.net



١٥٨- «اللَّهُمَّ إِنَّ فُلاَنَ بْنَ فُلاَنٍ فِي ذِمَّتِكَ، وَحَبْلِ جِوَارِكَ، فَقِهِ مِنْ فِتْنَةِ الْقَبْرِ وَعَذَابِ النَّارِ، وَأَنْتَ أَهْلُ الْوَفَاءِ وَالْحَقِّ. فَاغْفِرْ لَهُ وَارْحَمْهُ إِنَّكَ أَنْتَ الْغَفُورُ الرَّحِيمُ».

**158. అల్లాహుమ్మ ఇన్న ఫులాన్ ఇబ్ను ఫులానిన్ ఫీ దిమ్మతిక, వహబ్లి జవారిక, ఫ ఖిహి మిన్ ఫిత్నతిల్ ఖబ్రి, వ అదాబిన్నారి, వ అన్త అహ్లుల్ వఫాయి వల్ హఖ్ఖి. ఫగ్ఫిర్ లహూ వర్హమ్‌హు ఇన్నక అన్తల్ గఫూరుర్ రహీమ్.**[1]

ఓ అల్లాహ్! నిశ్చయంగా ఫలానా వారి కుమారుడు నీ ఆధ్వర్యంలో , నీ రక్షణలో ఉన్నాడు అతనికి గోరిలో పరీక్ష నుండీ, నరక శిక్షల నుండీ కాపాడు. నీవు వాగ్దానాన్ని పూర్తి చేసేవాడివి, సత్యం కలవాడివి నీవే. అతన్ని క్షమించు, అతనిపై జాలి చూపించు, నీవు ఎక్కువగా క్షమించే వాడివి, అపారంగా కరుణించే వాడివి (ఇబ్నుమాజ 1-251).

١٥٩- «اللَّهُمَّ عَبْدُكَ وَابْنُ أَمَتِكَ احْتَاجَ إِلَى رَحْمَتِكَ، وَأَنْتَ غَنِيٌّ عَنْ عَذَابِهِ، إِنْ كَانَ مُحْسِنًا فَزِدْ فِي حَسَنَاتِهِ، وَإِنْ كَانَ مُسِيئًا فَتَجَاوَزْ عَنْهُ».

**159. అల్లాహుమ్మ అబ్దుక వబ్ను అమతిక, ఇహ్తాజ ఇలా రహ్మతిక, వ అన్త గనియ్యున్ అన్ అదాబిహీ, ఇన్‌కాన ముహ్సినన్ ఫ జిద్ ఫీ**

1. దీనిని ఇబ్నుమాజహ్ ఉల్లేఖించారు, చూడుము సహీహ్ ఇబ్నుమాజహ్ 1/251 మరియు అబుదావూద్ 3/211 ఉల్లేఖించారు.

https://teluguislam.net



**హసనాతిహీ, వ ఇన్ కాన ముసీఅన్ ఫతజావజ్, అన్హు.**[1]

ఓ అల్లాహ్! నీ దాసుడు, నీ దాసి కుమారుడు, నీ కారుణ్యం అవసరం ఉన్నవాడు. నీవు అతనిని శిక్షించవలసిన అవసరం లేనివాడివి. అతను సజ్జనుడైతే అతని పుణ్యాలలో వృద్ధినొసగు. అతను పాపాత్ముడైతే అతనిని మన్నించు. (హాకిమ్, అల్ జనయిజ్ లిల్ అల్బాని పేజి, 125)

## 56. పిల్లల జనాజా నమాజులో చదివే దుఆ

١٦٠- (اللَّهُمَّ أَعِذْهُ مِنْ عَذَابِ الْقَبْرِ)

**160. అల్లాహుమ్మ అ ఇద్‌హు  మిన్ అదాబిల్ ఖబ్‌ర్.**[2]

"ఓ అల్లాహ్! అతనిని ఖబ్ర్ యొక్క శిక్షల నుండి రక్షించు"

*ఈ దుఆ కూడా పఠించవచ్చును.*

(اللَّهُمَّ اجْعَلْهُ فَرَطًا وَذُخْرًا لِوَالِدَيْهِ، وَشَفِيعًا مُجَابًا. اللَّهُمَّ ثَقِّلْ بِهِ مَوَازِينَهُمَا وَأَعْظِمْ بِهِ أُجُورَهُمَا، وَأَلْحِقْهُ بِصَالِحِ الْمُؤْمِنِينَ، وَاجْعَلْهُ فِي كَفَالَةِ إِبْرَاهِيمَ، وَقِهِ بِرَحْمَتِكَ عَذَابَ الْجَحِيمِ،

1. దీనిని అల్ హాకిం దీనిని సహీహ్ అని అన్నారు అజ్‌జహబీ ఏకీభవించారు. 1/359 మరియు అల్బానీ యొక్క అహ్కాముల్ జనాఇజ్ పుట చూడుము 125.

2. ((సఈద్ బిన్ అల్ ముసయ్యిబ్ ఇలా అన్నారు నేను అబు హురైరాహ్ వెనక ఒక్క తప్పుకూడా చెయ్యని బాలుడి కొరకు జనాజ నమాజు ఆచరించాను అయితే ఆయన ఇలా అంటుండగా విన్నాను...)) అల్ హదీథ్. అల్ ముఅత్త 1/288లో మాలిక్ ఉల్లేఖించారు, ముసన్నిఫ్ 3/217లో ఇబ్ను అబిషైబహ్, అల్ బైహఖి 4/9 మరియు అల్ బగవీ యొక్క షరహ్ అస్సున్న 5/357 శోధనలో షుఐబ్ అల్ అర్నావూత్ దీని పరంపరలు సహీహ్ అన్నారు.

https://teluguislam.net



وَأَبْدِلْهُ دَارًا خَيْرًا مِنْ دَارِهِ، وَأَهْلاً خَيْرًا مِنْ أَهْلِهِ، اللَّهُمَّ اغْفِرْ لأَسْلافِنَا، وَأَفرَاطِنَا، وَمَنْ سَبَقَنَا بِالإِيمَانِ)

**అల్లాహుమ్మజ్ అల్‌హు ఫరతన్, వ దుఖ్రన్ లి వాలిదైహి, వషఫీఅన్ ముజాబన్. అల్లాహుమ్మ సఖ్ఖిల్ బిహి మవాజీనహుమా వ అఅదిమ్ బిహి ఉజూరహుమా, వ అల్ హిఖ్ హు బి సాలిహిల్ మూమినీన, వజ్ అల్‌హు ఫీ కఫాలతి ఇబ్రాహీమ, వ ఖిహి బి రహ్మతిక అదాబల్ జహీమ్. వ అబ్‌దిల్‌హు దారన్ ఖయ్‌రన్ మిన్ దారిహి, వ అహ్‌లన్ ఖయ్‌రన్ మిన్ అహ్‌లిహి, అల్లాహుమ్మగ్ ఫిర్ లి అస్ లాఫినా, వ అఫరాతినా, వ మన్ సబఖనా, బిల్ ఈమాని.**[1]

ఓ అల్లాహ్! అతన్ని ముందుగా వెళ్ళి తమ తల్లిదండ్రుల కొరకు అతిధి ఏర్పాట్లు చేసే వాడిగా, పుణ్యనిధిగా, స్వీకార యోగ్యమైన సిఫారసు చేసేవానిగా చేయుము. ఓ అల్లాహ్! అతని ద్వారా వారి పుణ్యాల తూకాన్ని బరువుగా చేయి, మరియు అతని ద్వారా వారి పుణ్యాలను గొప్పవిగా చేయుము. ఇంకా అతన్ని పుణ్య విశ్వాసులైన వారిలో చేర్చు. అతనిని ఇబ్రాహీము పోషణలో చేర్చుము, నీ కారుణ్యంతో అతనిని నరక శిక్ష నుండి కాపాడు. అతని ఇంటికి బదులు మరింత మంచి ఇంటినీ, అతని కుంటుంబం కంటే మంచి కుటుంబాన్నీ ప్రసాదించు. ఓ అల్లాహ్! మా పూర్వీకులనూ, మా ఆతిత్యం కొరకు ఏర్పాట్లు చేసేవారినీ మరియు మా

1. చూడుము ఇబ్నుఖుదామ యొక్క అల్ ముగ్నీ 3/416 మరియు అల్ అల్లామ అష్షేఖ్ అబ్దుల్ అజీజ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ బాజ్ రహిమహుల్లాహ్ యొక్క అద్దరూస్ అల్ ముహిమ్మలి ఆమ్మతుల్ ఉమ్మహ్ పుట 15.

https://teluguislam.net


కన్నా ముందు విశ్వాస స్థితిలో (మరణించిన) వారినీ క్షమించు.

١٦١ – (اللَّهُمَّ اجْعَلْهُ لَنَا فَرَطًا، وَسَلَفًا، وَأَجْرًا).

**161. అల్లాహుమ్మజ్ అల్‌హు లనా ఫరతన్, వ సలఫన్ వ అజ్‌రన్.**[1]

ఓ అల్లాహ్! అతన్ని ముందుగా వెళ్ళి తమ తల్లిదండ్రుల కొరకు ఏర్పాట్లు చేసేవాడిగా, ముందుండి నడిపేవాడిగా మరియు ప్రతిఫలకారకుడిగా చేయుము (బుఖారీ).

## 57. మృతుని కుటుంబీకులను పరామర్శించునపుడు చేయు దుఆ

١٦٢ – «إِنَّ للهِ مَا أَخَذَ، وَلَهُ مَا أَعْطَى، وَكُلُّ شَيْءٍ عِنْدَهُ بِأَجَلٍ مُسَمًّى ...فَلْتَصْبِرْ وَلْتَحْتَسِبْ».

**162. ఇన్న లిల్లాహి మా అఖద వ లహు మా ఆతా, వ కుల్లు షైయిన్ ఇందహు, బిఅజలిమ్ ముసమ్మన్, ఫల్ తస్బిర్ వల్ తహ్‌తసిబ్.**[2]

దేన్నైతే అల్లాహ్ తీసుకున్నాడో నిశ్చయంగా అది ఆయనదే! మరి ఏదైతే ఆయన ప్రసాదించాడో అదీ ఆయనదే! ప్రతి దాని కొరకు ఆయన ఒక నిర్ణీత గడవు విధించాడు కనుక సహనం వహించండి మరియు పుణ్య ఫలాపేక్ష కలిగి ఉండండి. (బుఖారీ, ముస్లిం).

*మరియు ఇలా చదివితే కూడ మంచిదే.*

---

1. అల్ హసన్ పిల్లలకు ఫాతిహతుల్ కితాబు తో పాటు పఠించేవారు మరియు ఇలా అనెడివారు.....)) అల్ హదీథ్, షరహ్ అస్సున్న 5/357 అల్ బగవీ దీనిని ఉల్లేఖించారు మరియు అబ్దుర్రజ్జాఖ్ సంఖ్య 6588, మరియు అల్ బుఖారీ కితాబుల్ జనాఇజ్, 65లో బాబ్ ఖిరాఅతు ఫాతిహతుల్ కితాబు అలా అల్ జనాజ 2/113.

2. అల్ బుఖారీ 2/80 మరియు ముస్లిం 2/636.

https://teluguislam.net



(أَعْظَمَ اللهُ أَجْرَكَ، وَأَحْسَنَ عَزَاءَكَ وَغَفَرَ لِمَيِّتِكَ)

**అఅదమల్లాహు అజ్‌రక, వ అహ్సన అజాఅక వ గఫర లిమయ్యితిక.**[1]

అల్లాహ్ మీకు గొప్ప ప్రతిఫలాన్ని ఉత్తమ ఓదార్పు ప్రసాదించుగాక, మరణించిన మీ వాడిని క్షమించుగాక. (అజ్కారున్ లిన్నవవీ పేజి 126).

## 58. శవాన్ని సమాధిలో దించునపుడు పఠించు దుఆ

١٦٣ - «بِسْمِ اللهِ وَعَلَى سُنَّةِ رَسُولِ اللهِ».

**163. బిస్మిల్లాహి వ అలా సున్నతి రసూలిల్లాహి.**[2]

అల్లాహ్ పేరుతో ప్రవక్త (స) సున్నతు (సాంప్రదాయం) ప్రకారము (నిన్ను గోరిలో పెడ్తున్నాము). (అబూదావూద్)

## 59. శవాన్ని పూడ్చిన తర్వాత పఠించు దుఆ

١٦٤ - «اللَّهُمَّ اغْفِرْ لَهُ اللَّهُمَّ ثَبِّتْهُ».

**164. అల్లాహుమ్మగ్ ఫిర్ లహు అల్లాహుమ్మ సబ్బిత్‌హు.**[3]

ఓ అల్లాహ్! అతనిని క్షమించు, అతనిని స్థిరపరుచు. (అబుదావూద్ హాకిమ్).

---

1. అన్నవవీ యొక్క అజ్కార్ పుట 126.

2. అబుదావూద్ 3/314 సహీహ్ సనద్ తో మరియు అహ్మద్ "బిస్మిల్లాహి వ అలా మిల్లతి రసూలిల్లాహి" అను పదముతో, ఆయన సనద్ సహీహ్ అన్నారు.

3. అన్నబీ సల్లల్లాహు అలైహి వ సల్లం శవాన్ని పూడ్చి పెట్టిన తరువాత అక్కడే నిలబడి ఇలా అన్నారు ((మీ సోదరుడి కొరకు ఇస్తిగ్ఫార్ చేయండి క్షమాభిక్ష కోరండి మరియు అతనికి ధృడత్వం కొరకు అడగండి: అతనిప్పుడు ప్రశ్నించబడతాడు)). అబుదావూద్ 3/315, అల్ హాకిం దీనిని సహీహ్ అన్నారు. అజ్జహబీ 1/370.

https://teluguislam.net



## 60. సమాధులను సందర్శించినపుడు పఠించు దుఆ

١٦٥ - «السَّلاَمُ عَلَيْكُمْ أَهْلَ الدِّيَارِ، مِنَ الْمُؤْمِنِينَ وَالْمُسْلِمِينَ، وَإِنَّا إِنْ شَاءَ اللهُ بِكُمْ لاَحِقُونَ [وَيَرْحَمُ اللهُ الْمُسْتَقْدِمِينَ مِنَّا وَالْمُسْتَأْخِرِينَ] أَسْأَلُ اللهَ لَنَا وَلَكُمُ الْعَافِيَةَ».

**165. అస్సలాము అలైకుం అహ్లద్ దియారి, మినల్ మూమినీన వల్ ముస్లిమీన వ ఇన్నా ఇన్షా అల్లాహు బికుమ్ లాహిఖూన, (వయర్‌హముల్లాహుల్ ముస్‌తఖ్‌దిమీన మిన్నా వల్ ముస్‌తాఖిరీన) అస్ అలుల్లాహ లనా వ లకుముల్ ఆఫియ.**[1]

ఓ ఈ గృహవాసులైన విశ్వాసులారా! విధేయులారా! ముస్లిములారా! మీపై శాంతి కలుగుగాక, మేము ఇన్షాఅల్లాహ్ మీతో కలుస్తాము. (అల్లాహ్ మాలో నుండి ముందు వెళ్ళే వారిని, తరువాత వెళ్ళే వారిని కరుణించుగాక!) మేము మా కొరకై మీ కొరకై అల్లాహ్‌తో రక్షణ కోరుతున్నాము. (ముస్లిం)

## 61. తూఫాను, పెనుగాలులు వీచునపుడు చేయు దుఆ

١٦٦ - «اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ خَيْرَهَا، وَأَعُوذُ بِكَ مِنْ شَرِّهَا».

---

1. ముస్లిం 2/671, ఇబ్నుమాజహ్ పదాలు 1/494 బురైదహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన మరియు బ్రాకెట్లలో ఏదైతే ఉన్నదో అది ముస్లిం 2/671 ఆయిషా రదియల్లాహు అన్హా నుండి.

https://teluguislam.net



**166. అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుక ఖైరహా, వ అఊదుబిక మిన్ షర్రిహా.**[1]

ఓ అల్లాహ్ నేను దాని మేలును కోరుకుంటున్నాను, దానికీడు నుండి నీ శరణు వేడుకుంటున్నాను. (అబూదావూద్, ఇబ్నుమాజ 2-305).

١٦٧- «اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ خَيْرَهَا، وَخَيْرَ مَا فِيهَا، وَخَيْرَ مَا أُرْسِلَتْ بِهِ وَأَعُوذُ بِكَ مِنْ شَرِّهَا، وَشَرِّ مَا فِيهَا، وشَرِّ مَا أُرْسِلَتْ بِهِ».

**167. అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక ఖైరహా, వ ఖైర మా ఫీహా, వఖైర మా ఉర్సిలత్ బిహి, వ అఊదుబిక మిన్ షర్రిహా. వ షర్రి మా ఫీహా వ షర్రి మా ఉర్సిలత్ బిహీ.**[2]

ఓ అల్లాహ్! నేను దాని మేలును, దానిలో ఉన్న మేలును, దాని ద్వారా పంపబడిన మేలును కోరుకుంటున్నాను. దాని కీడు నుండి, దానిలో ఉన్న కీడు నుండి, దాని ద్వారా పంపబడిన కీడునుండి నీ శరణు కోరుకుంటున్నాను. (ముస్లిం, బుఖారీ).

## 62. మేఘాలు గర్జించునపుడు చేయు దుఆ

١٦٨- (سُبْحَانَ الَّذِي يُسَبِّحُ الرَّعْدُ بِحَمْدِهِ وَالْمَلاَئِكَةُ مِنْ خِيفَتِهِ).

**168. సుబ్హానల్లదీ యుసబ్బిహుర్ రఅదు బిహమ్దిహీ వల్ మలాయి**

1. దీనిని అబుదావూద్ ఉల్లేఖించారు 4/326, ఇబ్ను మాజహ్ 2/1228 మరియు చూడుము సహీహ్ ఇబ్నుమాజహ్ 2/305.

2. ముస్లిం 2/616 మరియు అల్ బుఖారీ 4/76.

https://teluguislam.net



**కతు మిన్ ఖీఫతిహి.**[1]

ఆయన అత్యంత పరిశుద్ధుడు, మేఘాలు సైతం ఆయన్ని స్తుతిస్తున్నాయి, దైవదూతలు కూడా ఆయనను భయపడుతూ స్తుతిస్తున్నారు. (మోత్తా 2-992)

## 63. వర్షం పడాలని కోరుతూ చేయు దుఆలు

١٦٩- «اللَّهُمَّ أَسْقِنَا غَيْثًا مُغِيثًا مَرِيئًا مَرِيعًا، نَافِعًا غَيْرَ ضَارٍّ، عَاجِلاً غَيْرَ آجِلٍ».

**169. అల్లాహుమ్మస్ ఖినా గైసమ్ ముగీసన్ మరీఅన్ మరీఅన్, నాఫిఅన్ గైర దా(రిన్ ఆజిలన్ గైర ఆజిలిన్.**[2]

ఓ అల్లాహ్! మాకు ఆహ్లాదకరమయిన, లాభాన్నిచ్చే, నష్టంలేని, పచ్చని చక్కటి పైర్లను పండించే వర్షాన్ని తొందరగా, ఆలస్యం కాకుండా కురిపించు. (అబూదావూద్).

١٧٠- «اللَّهُمَّ أَغِثْنَا، اللَّهُمَّ أَغِثْنَا، اللَّهُمَّ أَغِثْنَا».

**170. అల్లాహుమ్మ అగిస్నా, అల్లాహుమ్మ అగిస్నా, అల్లాహుమ్మ అగిస్నా.**[3]

ఓ అల్లాహ్ మాకై వర్షాన్ని కురిపించు, ఓ అల్లాహ్ మాకై వర్షాన్ని కురిపించు, ఓ అల్లాహ్ మాకై వర్షాన్ని కురిపించు.(బుఖారీ, ముస్లిం).

---

1. అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ రదియల్లాహు అన్హుమా ఉరుము శబ్దము విన్నప్పుడు మాట్లాడటం మానుకుని ఇలా అనేవారు .....)) అల్ హదీథ్, అల్ ముఅత్తా 2/992 మరియు అల్బానీ గారు సహాబీ యొక్క ఆచరణ తెలిపారు.
2. అబుదావూద్ 1/303 మరియు అల్బానీ సహీహ్ అబుదావూద్ 1/216లో సహీహ్ అన్నారు.
3. అల్ బుఖారీ 1/224 మరియు ముస్లిం 2/613.

https://teluguislam.net



١٧١ – «اللَّهُمَّ اسْقِ عِبَادَكَ، وَبَهَائِمَكَ، وَانْشُرْ رَحْمَتَكَ، وَأَحْيِ بَلَدَكَ الْمَيِّتَ».

**171. అల్లాహుమ్మస్ ఖి ఇబాదక వ బహాయిమక, వన్ షుర్ రహ్మతక వ అహ్యి బలదకల్ మయ్యిత.**[1]

ఓ అల్లాహ్ నీ దాసులకు నీ జంతువులకు నీళ్ళు త్రాపించు, నీ కారుణ్యాన్ని విస్తరింపజేయి, మరణించిన నీ ఊరిని బ్రతికించు. (అబూదావూద్)

## 64. వర్షము కురియునపుడు చేయు దుఆ

١٧٢ – «اللَّهُمَّ صَيِّبًا نَافِعًا».

**172. అల్లాహుమ్మ సయ్యిబన్ నాఫిఅన్.**[2]

ఓ అల్లాహ్! ఈ వర్షాన్ని లాభదాయినిగా చేయి. (బుఖారీ)

## 65. వర్షము కురిసిన తర్వాత చేయు దుఆ

١٧٣ – «مُطِرْنَا بِفَضْلِ اللهِ وَرَحْمَتِهِ».

**173. ముతిర్నా బి ఫద్లిల్లాహి వ రహ్మతిహి.**[3]

అల్లాహ్ అనుగ్రహం, కారుణ్యం వల్ల మాపై వర్షము కురిసింది. (బుఖారీ, ముస్లిం).

## 66. ఆకాశం నిర్మలంగా అయ్యేందుకు చేయు దుఆ

١٧٤ – «اللَّهُمَّ حَوَالَيْنَا وَلاَ عَلَيْنَا. اللَّهُمَّ عَلى

1. అబుదావూద్ 1/305 మరియు అల్బానీ సహీహ్ అబుదావూద్ 1/218 లో హసన్ అన్నారు.

2. అల్ బుఖారీ అల్ ఫతహ్ 2/518.

3. అల్ బుఖారి 1/205 మరియు ముస్లిం 1/83.

https://teluguislam.net



الآكَامِ وَالظِّرَابِ، وَبُطُونِ الأَوْدِيَةِ، وَمَنَابِتِ الشَّجَرِ».

**174. అల్లాహుమ్మ హవాలైనా వలా అలైనా, అల్లాహుమ్మ అలల్ ఆకామి వద్ దిరాబి, వ బుతూనిల్ అవ్‌దియతి, వ మనాబతిష్ షజరి.**[1]

అల్లాహ్! మాపై కాకుండా మా చుట్టు ప్రక్కల వర్షాన్ని కురిపించు. ఓ అల్లాహ్! కొండలు, గుట్టలు, లోయలు మరియు చెట్లు మొలిచే చోట్లలో వర్షాన్ని కురిపించు. (బుఖారీ, ముస్లిం).

## 67. నెలవంకను చూచునపుడు చేయు దుఆ

١٧٥- «اللهُ أَكْبَرُ، اللَّهُمَّ أَهِلَّهُ عَلَيْنَا بِالأَمْنِ وَالإِيمَانِ، وَالسَّلاَمَةِ وَالإِسْلاَمِ، وَالتَّوْفِيقِ لِمَا تُحِبُّ رَبَّنَا وَتَرْضَى، رَبُّنَا وَرَبُّكَ اللهُ».

**175. అల్లాహు అక్బర్ అల్లాహుమ్మ అహిల్లాహూ అలైనా బిల్ అమ్‌ని, వల్ ఈమాని వస్సలామతి, వల్ ఇస్లామి వత్తౌఫీఖి, లిమా తుహిబ్బు రబ్బనా వతర్‌దా రబ్బునా వ రబ్బు కల్లాహు.**[2]

అల్లాహ్ అందరికంటే గొప్పవాడు, ఓ అల్లాహ్! ఈ చంద్రునికి మాపై శాంతి, విశ్వాసము, రక్షణ, ఇస్లాంతో సహా, మరియు నీవు ఇష్టపడే మేలును చేకూర్చు సద్బుద్ధితో సహా ఉదయింపజేయి. (ఓ చంద్రుడా!) మాకు మరియు నీకు అల్లాయే ప్రభువు (దారిమి, తిర్మిదీ 3-157).

1. అల్ బుఖారీ 1/224 మరియు ముస్లిం 2/614.
2. అత్తిర్మిదీ 5/504, అద్దారిమీ 1/336 మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/157.

https://teluguislam.net



## 68. ఉపవాసి ఇఫ్తార్ చేయునపుడు పఠించు దుఆ

١٧٦- «ذَهَبَ الظَّمَأُ وَابْتَلَّتِ الْعُرُوقُ، وَثَبَتَ الأَجْرُ إِنْ شَاءَ اللهُ».

**176. జహబజ్ జమవు వబ్తల్లతిల్ ఉరూఖు, వసబతల్ అజ్రు ఇన్షా అల్లాహు.**[1]

దాహం తీరింది, నరాలు తడిసినవి, అల్లాహ్ చిత్తమైతే ప్రతిఫలం కూడా ఖాయమే. (అబూదావూద్, అల్జామీ 4-209).

١٧٧- «اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ بِرَحْمَتِكَ الَّتِي وَسِعَتْ كُلَّ شَيْءٍ أَنْ تَغْفِرَ لِي».

**177. అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక బిరహ్మతి కల్లతీ వసిఅత్ కుల్ల షైఇన్ అన్ తగ్ఫిరలీ.**[2]

ఓ అల్లాహ్! ప్రతి వస్తువును పర్యవేష్టించి ఉన్న నీ కారుణ్య మాధారంగా నేను నిన్ను వేడుకుంటున్నాను, కనుక నీవు నన్ను క్షమించు (ఇబ్నుమాజ).

## 69. భోజనము చేయుటకు ముందు పఠించు దుఆ

178. మీరు తినడం ప్రారంభించేటప్పుడు بِسْمِ اللهِ "బిస్మిల్లాహి" (అల్లాహ్ పేరుతో) అని చెప్పాలి. ఒకవేళ మరచిపోయి మధ్యలో జ్ఞాపకం వస్తే

1. దీనిని అబుదావూద్ ఉల్లేఖించారు 2/306 మరియు ఇతరులు, చూడుము సహీహ్ అల్ జామిఅ 4/209.

2. దీనిని ఇబ్నుమాజహ్ అబ్దుల్లాహ్ బిన్ అమ్రు రదియల్లాహు అన్హుమా నుండి ఉల్లేఖించారు 1/557, మరియు దీనిని అల్ హాఫిజ్ తఖ్రీజుల్ అజ్కార్ లో హసన్ అన్నారు చూడుము షరహుల్ అజ్కార్ 4/342.

https://teluguislam.net



بِسْمِ اللهِ فِي أَوَّلِهِ وَآخِرِهِ

**"బిస్మిల్లాహి ఫీ అవ్వలిహి వ ఆఖిరిహి"** (అల్లాహ్ పేరుతో (అన్నం తింటున్నాను) దీని ప్రారంభము నుండి ఆఖరు నుండి) అని చెప్పాలి.[1] (అబూదావూద్, తిర్మిదీ 2-167).

*ఎవరికైతే అల్లాహ్ భోజనం తినిపిస్తాడో అతను ఇలా అనాలి.*

١٧٩- اللَّهُمَّ بَارِكْ لَنَا فِيهِ وَأَطْعِمْنَا خَيْرًا مِنْهُ

**179. అల్లాహుమ్మ బారిక్ లనా ఫీహి వ అత్ఇమ్నా ఖైరన్ మిన్హు.**

ఓ అల్లాహ్! మాకు దీనిలో శుభాన్ని ప్రసాదించు, దీనికంటే ఉత్తమమైనది తినిపించుము.

*మరియు అల్లాహ్ ఎవరికైతే త్రాగిపిస్తాడో అతను ఇలా అనాలి.*

اللَّهُمَّ بَارِكْ لَنَا فِيهِ وَزِدْنَا مِنْهُ

**అల్లాహుమ్మ బారిక్ లనా ఫీహి వజిద్నా మిన్హు.**[2]

ఓ అల్లాహ్! మాకు ఇందులో శుభాన్ని ప్రసాదించు మరియు ఇంతకంటే ఎక్కువ ప్రసాదించు.

## 70. భోజనము ముగించిన పిదప పఠించు దుఆ

١٨٠- «الْحَمْدُ للهِ الَّذِي أَطْعَمَنِي هَذَا، وَرَزَقَنِيهِ، مِنْ غَيْرِ حَوْلٍ مِنِّي وَلاَ قُوَّةٍ».

1. దీనిని అబుదావూద్ ఉల్లేఖించారు 3/347, అత్తిర్మిదీ 4/288 మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 2/167.

2. అత్తిర్మిదీ 5/506 మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/158.

https://teluguislam.net



**180. అల్ హమ్ దులిల్లాహిల్లదీ అత్ అమనీ హాదా, వ రజఖనీహి మిన్ గైరి హౌలిన్ మిన్నీ వలా ఖువ్వతిన్.**[1]

సమస్త స్తోత్రములు నన్ను తినిపించిన ఆ అల్లాహ్‌కు చెందును నా ఏ విధమైన కృషి, ఎలాంటి శక్తి లేకుండానే ఆయన నాకు ప్రసాదించాడు. (అబూదావూద్, ఇబ్నుమాజ, తిర్మిదీ 3-159).

١٨١ - «الْحَمْدُ للهِ حَمْدًا كَثِيرًا طَيِّبًا مُبَارَكًا فِيهِ، غَيْرَ [مَكْفِيٍّ وَلاَ] مُوَدَّعٍ، وَلاَ مُسْتَغْنًى عَنْهُ رَبَّنَا».

**181. అల్ హమ్దు లిల్లాహి హమ్దన్ కసీరన్ తయ్యిబన్ ముబారకన్ ఫీహి గైర (మక్ఫియ్యిన్ వలా) మువద్దయిన్ వలాముస్తగ్ నన్ అన్‌హు రబ్బనా.**[2]

ప్రశంసలు పొగడ్తలు అల్లాహ్ కొరకే. అత్యధికంగా ప్రశంసలు! పవిత్రమైన, శుభప్రదమైన ప్రశంసలు, (ఎంతగా నంటే) ఇక చాలును అని అనుకోలేము, (ప్రశంసించటం) వదులుకోలేము మరియు నిరపేక్షావైఖరి ప్రదర్శించలేము ఓ ప్రభూ! (బుఖారీ, తిర్మిదీ).

## 71. ఆతిథ్యం చేసిన వారికొరకు అతిథి చేయు దుఆ

١٨٢ - «اللَّهُمَّ بَارِكْ لَهُمْ فِيمَا رَزَقْتَهُمْ، وَاغْفِرْ لَهُمْ وَارْحَمْهُمْ».

**182. అల్లాహుమ్మ బారిక్ లహుం ఫీమా రజఖ్ తహుం వగ్ఫిర్ లహుం**

1. దీనిని అన్నిసాఈ తప్ప అస్హాబుస్సునన్ వెలికితీసారు మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/159.

2. అల్ బుఖారీ 6214 మరియు అత్తిర్మిదీ 5/507.

https://teluguislam.net



**వర్ హమ్‌హుమ్.**[1]

ఓ అల్లాహ్! నీవు వారికి ఇచ్చిన దానిలో వారి కొరకు మరిన్ని శుభాలు కలుగజేయి. వారిని క్షమించు వారిని కరుణించు. (ముస్లిం).

## 72. ఏదైనా పానీయం త్రాగించిన లేదా త్రాగించడానికి సంకల్పించిన వారికొరకు చేయుదుఆ

١٨٣ - «اللَّهُمَّ أَطْعِمْ مَنْ أَطْعَمَنِي وَاسْقِ مَنْ سَقَانِي».

**183. అల్లాహుమ్మ అత్‌యిమ్ మన్ అత్ అమనీ, వస్ఖి మన్ సఖానీ.**[2]

ఓ అల్లాహ్! నాకు తినిపించిన వారికి నీవు తినిపించు, నాకు త్రాగించిన వారికి నీవు త్రాగించు (ముస్లిం).

## 73. ఎవరి ఇంటిలోనైనా ఇఫ్తార్ చేసినచో పఠించు దుఆ

١٨٤ - «أَفْطَرَ عِنْدَكُمُ الصَّائِمُونَ، وَأَكَلَ طَعَامَكُمُ الأَبْرَارُ، وَصَلَّتْ عَلَيْكُمُ الْمَلاَئِكَةُ».

**184. అఫ్తర ఇన్దకుముస్ సాయిమూన, వ అకల తఆమ కుముల్ అబ్‌రారు, వ సల్లత్ అలైకుముల్ మలాయికతు.**[3]

మీ ఇంట్లో ఉపవాసులు ఎల్లప్పుడు ఉపవాసము విరమణ చేస్తూ ఉండాలి.

1. ముస్లిం 3/1615.

2. ముస్లిం 3/1626.

3. సునన్ అబిదావూద్ 3/367, ఇబ్నుమాజహ్ 1/556, అన్నిసాఈ "ఆమాల్ అల్‌యౌమి వల్లైలహ్"లో సంఖ్య 296-298తో, మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరి వద్దనైనా ఉపావాస విరమణ చేసినప్పుడు ఇలా అనేవారు, మరియు దీనిని అల్బానీ సహీహ్ అబిదావూద్ 2/730 లో సహీహ్ అన్నారు.

https://teluguislam.net



మీ ఇంట్లో పుణ్యాత్ములు ఎల్లప్పుడూ తింటూ ఉండాలి. మీ కొరకై దైవదూతలు సదా ప్రార్థిస్తూ ఉండాలి. (అబూదావూద్).

## 74 భోజనము హాజరుపరచబడినపుడు, ఉపవాసి తన ఉపవాసము భంగపరచకుండా ఉండి చేయు దుఆ

*185. మీరు భోజనానికి పిలువ బడినప్పుడు, ఆ ఆహ్వానాన్ని అంగీకరించండి. ఒకవేళ ఉపవాసం ఉన్నట్లయితే పిలిచిన వారి కొరకు ప్రార్థించండి, ఒకవేళ ఉపవాసి కానట్లయితే భుజించండి.*[1] *(ముస్లిం)*

## 75. ఎవరైనా తనను తిట్టినపుడు ఉపవాసి ఏమనాలి?

١٨٦- «إِنِّي صَائِمٌ، إِنِّي صَائِمٌ».

**186. ఇన్నీ సాఇమ్, ఇన్నీ సాఇమ్.**[2]

నేను ఉపవాసం పాటిస్తున్నాను, నేను ఉపవాసం పాటిస్తున్నాను.

## 76. క్రొత్త లేదా అప్పుడే చిగురించిన ఫలాలను చూచినపుడు పఠించు దుఆ

١٨٧- «اللَّهُمَّ بَارِكْ لَنَا فِي ثَمَرِنَا، وَبَارِكْ لَنَا فِي مَدِينَتِنَا وَبَارِكْ لَنَا فِي صَاعِنَا، وَبَارِكْ لَنَا فِي مُدِّنَا».

**187. అల్లాహుమ్మ బారిక్ లనా ఫీ సమరినా, వ బారిక్ లనా ఫీ మదీనతినా, వ బారిక్ లనా ఫీ సాయినా, వ బారిక్ లనా ఫీ ముద్దినా.**[3]

---

1. ముస్లిం 2/1054.
2. అల్ బుఖారీ అల్ ఫతహ్ 4/103, ముస్లిం 2/806.
3. ముస్లిం 1/1000.

https://teluguislam.net



ఓ అల్లాహ్! మా కొరకు ఫలాల్లో శుభాన్ని కలిగించు, మా పట్టణములో శుభాన్ని కలిగించు, మా కొలమానాల్లో శుభాన్ని కలిగించు, ("సా" మరియు "ముద్దు" ఫలద్రవ పదార్థాలను కొలిచే కొలమానాలు) (ముస్లిం)

## 77. తుమ్మినపుడు చేయు దుఆలు

188. మీలో ఎవరైనా తుమ్మినపుడు ٱلْحَمْدُ لِلَّهِ **"అల్ హమ్దు లిల్లాహ్"** (సమస్త స్తోత్రములు అల్లాహ్‌కే కొరకే) మరియు అది విన్న అతని సోదరుడు లేదా అతని స్నేహితుడు يَرْحَمُكَ ٱللَّهُ **"యర్ హముకల్లాహ్"** (అల్లాహ్ నిన్ను కరుణించుగాక) అని బదులివ్వాలి. మళ్ళీ తుమ్మిన వ్యక్తి ఇలా అనాలి, «يَهْدِيكُمُ ٱللَّهُ وَيُصْلِحُ بَالَكُمْ». **"యహ్ దీకుముల్లహ్ వ యుస్లిహు బాలకుమ్"** అల్లాహ్ మీకు రుజుమార్గాన్ని ప్రసాదించి మీ వ్యవహారాలను చక్కదిద్దుగాక.[1]

## 78. అవిశ్వాసి తుమ్మినపుడు అల్లాహ్‌ను స్తుతించినచో ఏమని పలకాలి?

١٨٩ – «يَهْدِيكُمُ ٱللَّهُ وَيُصْلِحُ بَالَكُمْ».

189. మరి అది విన్నవారు **"యహ్ దీకుముల్లహ్ వ యుస్లిహు బాలకుమ్"** అల్లాహ్ మీకు రుజుమార్గాన్ని ప్రసాదించి మీ వ్యవహారాలను చక్కదిద్దుగాక[2] (బుఖారీ).

## 79. పెళ్ళి తర్వాత వరుని కొరకు చేయు దుఆ

1. అల్ బుఖారీ 7/125.

2. అత్తిర్మిదీ 5/82, అహ్మద్ 4/400 మరియు అబుదావూద్ 4/308, చూడుము : సహీహ్ అత్తిర్మిదీ 2/354.

https://teluguislam.net



١٩٠- «بَارَكَ اللهُ لَكَ، وَبَارَكَ عَلَيْكَ؛ وَجَمَعَ بَيْنَكُمَا فِي خَيْرٍ».

**190. బారకల్లాహు లక, వ బారక అలైక, వ జమఅ బైనకుమా ఫీ ఖైర్.**[1]

అల్లాహ్ నీకు శుభాలను ప్రసాదించుగాక, నీపై శుభాలను కురిపించుగాక, మరియు మేలైన రీతిలో మీ ఇద్దరినీ కలిపి ఉంచుగాక! (అబూదావూద్, ఇబ్నుమాజ, తిర్మిదీ 1-316)

## 80. పెళ్ళి తర్వాత వరుడు చేయు దుఆ, అలాగే ఎవరైనా జంతువు కొనుగోలు చేసిన తరువాత చేయు దుఆ

191. మీలో ఎవరైనా పెళ్ళి చేసుకుంటే లేక సేవకుడిని కొన్నట్లయితే ఈ దుఆ చేయాలి.

١٩١- إِذَا تَزَوَّجَ أَحَدُكُمْ امْرَأَةً، أَوْ إِذَا اشْتَرَىٰ خَادِمًا فَلْيَقُلْ: «اللَّهُمَّ إِنِّي أَسْأَلُكَ خَيْرَهَا وَخَيْرَ مَا جَبَلْتَهَا عَلَيْهِ، وَأَعُوذُ بِكَ مِنْ شَرِّهَا وَشَرِّ مَا جَبَلْتَهَا عَلَيْهِ، وَإِذَا اشْتَرَىٰ بَعِيرًا فَلْيَأْخُذْ بِذِرْوَةِ سَنَامِهِ وَلْيَقُلْ مِثْلَ ذَٰلِكَ».

**అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుక ఖైరహా వ ఖైర మా జబల్తహా అలైహి, వ అఊదుబిక మిన్ షర్రిహా వ షర్రి మా జబల్తహా అలైహి.**[2]

---

1. దీనిని అన్నిసాఈ తప్ప అస్హాబుస్సునన్ ఉల్లేఖించారు మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 1/316.

https://teluguislam.net



"ఓ అల్లాహ్! నేను ఆమెలో ఉన్న మేలును మరియు ఏ మేలు కొరకైతే సృష్టించబడినదో ఆ మేలును ప్రసాదించమని వేడుకుంటున్నాను, ఆమె కీడునుండి మరియు ఆమెలో దాగిఉన్న కీడు నుండి నీ శరణు కోరుకుంటున్నాను. (అబూదావూద్, ఇబ్నుమాజ 1-324).

*(అలాగే ఒంటెను కొంటే దాని మోపురము పట్టుకొని ఈ దుఆయే చదవవలెను.)*

## 81. భార్యతో సంభోగించడానికి ముందు చేయు దుఆ

١٩٢- «بِسْمِ اللهِ، اللَّهُمَّ جَنِّبْنَا الشَّيْطَانَ، وَجَنِّبِ الشَّيْطَانَ مَا رَزَقْتَنَا».

**192. బిస్మిల్లాహి అల్లాహుమ్మ జన్నిబ్ నష్ షైతాన, వ జన్నిబిష్ షైతాన మా రజఖ్తనా.**[3]

అల్లాహ్ పేరుతో – ఓ అల్లాహ్ మమ్మల్ని షైతాన్ నుండి కాపాడు, అలాగే నీవు మాకు ప్రసాదించే సంతానాన్ని కూడా షైతాన్నుండి కాపాడు. (బుఖారీ, ముస్లిం).

## 82. కోపం చల్లారడానికి పఠించు దుఆ

١٩٣- «أَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطَانِ الرَّجِيمِ».

**193. అవూజు బిల్లాహి మినష్ షైతా నిర్రజీమ్.**[4]

2. అబుదావూద్ 2/248, ఇబ్నుమాజహ్ 1/617 మరియు చూడుము సహీహ్ ఇబ్ను మాజహ్ 1/324.

3. అల్ బుఖారీ 6/141 మరియు ముస్లిం 2/1028.

4. అల్ బుఖారీ 7/99 మరియు ముస్లిం 4/2015.

https://teluguislam.net



శపించబడిన షైతాను నుండి నేను అల్లాహ్ శరణు కోరుతున్నాను. (బుఖారీ, ముస్లిం).

## 83. ఆపదలో ఉన్న వ్యక్తిని చూచి పఠించు దుఆ

١٩٤- «الْحَمْدُ لِلهِ الَّذِي عَافَانِي مِمَّا ابْتَلاَكَ بِهِ وَفَضَّلَنِي عَلَى كَثِيرٍ مِمَّنْ خَلَقَ تَفْضِيلاً».

**194. అల్‌హముదులిల్లాహిల్లదీ ఆఫానీ మిమ్మాబ్తలాక బిహీ వఫద్దలనీ అలా కసీరిన్ మిమ్మన్ ఖలఖ తఫ్‌దీలా.**[1]

నీవు దేనికైతే లోను చేయబడ్డావో, దాని నుండి నన్ను ఆరోగ్యంగా ఉంచాడు మరియు ఆయన తన సృష్టిలో అనేకులపై నాకు ప్రాధాన్యతను వొసగాడు. (తిర్మిదీ 3-153).

## 84. సభలో కూర్చున్నపుడు ఏమి పఠించాలి?

*195. ముహమ్మద్ (స) ఒక సభలో నుండి లేచే ముందు వంద సార్లు ఈ దుఆ చదివే వారని హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను ఉమర్ ఉల్లేఖించారు:*

«رَبِّ اغْفِرْ لِي وتُبْ عَلَيَّ إِنَّكَ أَنْتَ التَّوَّابُ الغفُورُ».

**రబ్బిగ్ ఫిర్‌లీ వ తుబ్ అలైయ్య ఇన్నక అన్తత్ తవ్వాబుల్ గఫూర్**[2]

ఓ నా ప్రభూ! నన్ను క్షమించు, నా తౌబా అంగీకరించు, నిశ్చయంగా నీవు తౌబా అంగీకరించేవాడివి, క్షమించేవాడివి. (తిర్మిదీ 3-153, ఇబ్నుమాజ 2-321).

1. అత్తిర్మిదీ 5/494, 5/493 మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/153.
2. అత్తిర్మిదీ, ఇతరులు మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/153, సహీహ్ ఇబ్ను మాజహ్ 2/321 మరియు వచనాలు తిర్మిదీవి.

https://teluguislam.net



## 85. సభ ముగించునపుడు, పాప పరిహారము కొరకు పఠించు దుఆ

١٩٦- «سُبْحَانَكَ اللَّهُمَّ وَبِحَمْدِكَ، أَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا أَنْتَ، أَسْتَغْفِرُكَ وَأَتُوبُ إِلَيْكَ».

**196. సుబ్హాన కల్లాహుమ్మ వ బిహమ్దిక, అష్హదు అల్లా ఇలాహ ఇల్లా అన్త అస్తగ్ ఫిరుక వ అతూబు ఇలైక.**[1]

ఓ అల్లాహ్! నీవు పరిశుద్ధుడవు, సమస్త పొగడ్తలు నీకే, నీవు తప్ప ఆరాధనకు అర్హుడైన వాడెవ్వడూ లేడని సాక్ష్యమిస్తున్నాను, నీ నుండి క్షమాపణను కోరుకుంటున్నాను. మరియు నీ వైపునకే మరులుతున్నాను.(అబూ దావూద్, నిసాయి, ఇబ్నుమాజ, తిర్మిదీ 3-153).

## 86. "అల్లాహ్ మిమ్మల్ని క్షమించు గాక" అని అన్నవారి కొరకు దుఆ

197. «وَلَكَ» " వ లక " నిన్ను కూడా[2] (అహ్మద్, నిసాయి)

## 87. మీకు మేలు చేసిన వారి కొరకు చేయు దుఆ

1. అస్హాబుస్సునన్ ఉల్లేఖించారు, చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/153 మరియు ఆయిషా రదియల్లాహు అన్హాతో ధృవీకరించబడినది, ఆమె అన్నారు : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఏ మజ్లిస్ లో కూర్చో లేదు, లేదా ఖుర్ ఆన్ చదవలేదు, నమాజు ఆచరించలేదు కాని ఈ విధముగా ముగించేవారు ఈ పదాలతో.... అల్ హదీథ్, అన్నిసాఈ "ఆమాల్ అల్యౌమి వల్లైలహ్"లో సంఖ్య 308లో దీనిని ఉల్లేఖించారు అహ్మద్ 6/77 మరియు అన్నిసాఈ యొక్క శోధన "ఆమాల్ అల్యౌమి వల్లైలహ్" పుట 273 లో డాక్టర్ ఫారూఖ్ హమ్మాదహ్ దీనిని సహీహ్ అన్నారు.

2. అహ్మద్ 5/82 అన్నిసాఈ "ఆమాల్ అల్యౌమి వల్లైలహ్" పుట 218 సంఖ్య 421తో డాక్టర్ ఫారూఖ్ హమ్మాదహ్ శోధన.

https://teluguislam.net



١٩٨- «جَزَاكَ اللهُ خَيْرًا».

198. సహాయం చేసే వాడికి **"జజాకల్లాహు ఖైరన్"** [1]

(అల్లాహ్ నీకు మంచి ప్రతి ఫలం ప్రసాదించు గాక) అని దీవించాలి. (తిర్మిజి 2-200)

## 88. దజ్జాల్ కీడు నుండి అల్లాహ్ రక్షణ పొందుటకు ఏమి చేయాలి?

199. "సూరతుల్ కహఫ్" మొదటి పది ఆయతులను కంఠస్తం చేసినవాడు షైతాన్ నుండి సురక్షితంగా ఉంటాడు ప్రతి నమాజులో తషహ్హుద్ తరువాత దజ్జాల్ [2] ఉపద్రవం నుండి శరణు కోరుకోవాలి.[3] (ముస్లిం).

## 89. "నేను నిన్ను అల్లాహ్ (ప్రీతి) కొరకు ప్రేమిస్తున్నాను" అని అన్నవారి కొరకు చేయు దుఆ

٢٠٠- «أَحَبَّكَ الَّذِي أَحْبَبْتَنِي لَهُ».

**200. అహబ్బకల్లదీ, అహ్బబ్తనీ లహు** [4]

ఎవరి కొరకు నన్ను ప్రేమిస్తున్నావో, ఆయన (అల్లాహ్) నిన్ను ప్రేమించుగాక! (అబూ దావూద్).

1. అత్తిర్మిదీ ఉల్లేఖించారు సంఖ్య 2035 మరియు చూడుము సహీహ్ అల్ జామిఅ 6244, సహీహ్ అత్తిర్మిదీ 2/200.

2. ముస్లిం 1/555 మరొక ఉల్లేఖనలో ఆఖరు అల్ కహఫ్ అని ఉంది 1/556.

3. ఈ పుస్తకములోని హదీథ్ సంఖ్య 55 మరియు 56 చూడుము.

4. దీనిని అబుదావూద్ ఉల్లేఖించారు 4/333 మరియు సహీహ్ సునన్ అబిదావూద్ 3/965లో అల్బానీ గారు దీనిని హసన్ అన్నారు.

https://teluguislam.net



## 90. ఎవరైనా తమ ధనము, సంపద మీకు ఇవ్వచూపినట్లయితే వారి కొరకు చేయు దుఆ

٢٠١- «بَارَكَ اللهُ لَكَ فِي أَهْلِكَ وَمَالِكَ».

**201. బారకల్లాహు లక ఫీ అహ్లిక వ మాలిక**[1]

అల్లాహ్ మీ భార్యా బిడ్డలలో, మీ సంపాదనలో శుభాలను ప్రసాదించుగాక! (బుఖారీ)

## 91. అప్పు తీర్చు సమయంలో, అప్పు ఇచ్చినవారి కొరకు చేయు దుఆ

٢٠٢- «بَارَكَ اللهُ لَكَ فِي أَهْلِكَ وَمَالِكَ، إِنَّمَا جَزَاءُ السَّلَفِ الْحَمْدُ وَالأَدَاءُ».

**202. బారకల్లాహు లక ఫీ అహ్లిక వ మాలిక ఇన్నమా జజాఉస్ సలఫిల్ హమ్దు వల్ అదాఉ.**[2]

అల్లాహ్ మీ భార్యా బిడ్డలలో మరియు మీ సంపదలో శుభాలను ప్రసాదించుగాక! అప్పుకు బదులుగా ఇవ్వవలసినది కృతజ్ఞతలు మరియు చెల్లింపు మాత్రమే. (నిసాయీ, ఇబ్నుమాజ 2-55)

## 92. షిర్క్ పనికి పాల్పడుతానేమో అనే భయంతో చేయు దుఆ

٢٠٣- «اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ أَنْ أُشْرِكَ بِكَ وَأَنَا

1. అల్ బుఖారీ అల్ ఫతహ్ 4/288.

2. అన్నిసాఈ "ఆమాల్ అల్‌యౌమి వల్లైలహ్" పుట 300లో ఉల్లేఖించారు, ఇబ్నుమాజహ్ 2/809 మరియు చూడము సహీహ్ ఇబ్నుమాజహ్ 2/55.

https://teluguislam.net



أَعْلَمُ، وَأَسْتَغْفِرُكَ لِمَا لَا أَعْلَمُ».

**203. అల్లాహుమ్మ ఇన్నీ అఉదుబిక, అన్ ఉష్రిక బిక వ అనా అఅలము, వ అస్తగ్ ఫిరుక లిమా లా అఅలము.**[1]

ఓ అల్లాహ్! నాకు తెలిసి ఉండి కూడా ఇతరులను నీకు సాటి కల్పించుట నుండి నీ శరణు కోరుకుంటున్నాను మరియు నాకు తెలియకుండా ఎవరినైనా నీకు సాటి కల్పించడం నుండి నీ క్షమాపణ వేడుకుంటున్నాను. (అహ్మద్: 4/403 – సహీహుల్ జామీ: 3/233)

## 93. "అల్లాహ్ మీకు శుభాలు ప్రసాదించు గాక" అని అన్నవారి కొరకు చేయు దుఆ

٢٠٤- «وَفِيكَ بَارَكَ اللهُ».

**204. వ ఫీక బారకల్లాహ్** [2]

మరియు మీకు కూడా అల్లాహ్ శుభాలను ప్రసాదించుగాక. (అల్ వాబిలుస్ సైయ్యిబ్ పేజి 304).

## 94. శకునాలను అసహ్యించుకునే దుఆ

٢٠٥- «اللَّهُمَّ لَا طَيْرَ إِلَّا طَيْرُكَ، وَلَا خَيْرَ إِلَّا خَيْرُكَ، وَلَا إِلَـهَ غَيْرُكَ».

1. అహ్మద్ 4/403 మరియు ఇతరులు, చూడుము సహీహ్ అల్ జామిఅ 3/233 మరియు అల్బానీ గారి యొక్క సహీహ్ అత్తర్గీబ్ వత్తర్హీబ్ 1/19.

2. దీనిని పుట 138 సంఖ్య 278 లో ఇబ్నుస్సిన్ని ఉల్లేఖించారు మరియు ఇబ్నుల్ ఖయ్యిమ్ యొక్క అల్ వాబిలుస్సయ్యిబ్ పుట 304 చూడుము శోధన బషీర్ ముహమ్మద్ ఉయూన్.

https://teluguislam.net



**205. అల్లాహుమ్మ లా తైర ఇల్లా తైరుక వలా ఖైర ఇల్లా ఖైరుక వలా ఇలాహ గైరుక.**[1]

ఓ అల్లాహ్! నీ శకునం తప్ప మరే శకునాలూ లేవు. నీవు ప్రసాదించిన మేలు తప్ప మరే మేలూ లేదు. నీవు తప్ప ఆరాధనకు అర్హులు ఎవరూ లేరు. (అహ్మద్, అహాదీసుస్ సహీహ 1065).

## 95. సవారీ లేదా వాహనంపై కూర్చున్నపుడు పఠించు దుఆ

٢٠٦- «بِسْمِ اللهِ، الْحَمْدُ للهِ ﴿سُبْحَٰنَ ٱلَّذِى سَخَّرَ لَنَا هَٰذَا وَمَا كُنَّا لَهُۥ مُقْرِنِينَ ○ وَإِنَّآ إِلَىٰ رَبِّنَا لَمُنقَلِبُونَ﴾ الْحَمْدُ للهِ، الْحَمْدُ للهِ، الْحَمْدُ للهِ، اللهُ أَكْبَرُ، اللهُ أَكْبَرُ، اللهُ أَكْبَرُ، سُبْحَانَكَ اللَّهُمَّ إِنِّي ظَلَمْتُ نَفْسِي فَاغْفِرْ لِي، فَإِنَّهُ لَا يَغْفِرُ الذُّنُوبَ إِلَّا أَنْتَ».

**206. బిస్మిల్లాహి అల్ హమ్‌దు లిల్లాహి, (సుబ్‌హానల్లదీ సఖ్ఖరలనా హాదా వమా కున్నా లహు ముఖ్‌రినీన వ ఇన్నా ఇలా రబ్బినా లమున్ ఖలిబూన) అల్‌హమ్‌దు లిల్లాహి, అల్‌హమ్‌దు లిల్లాహి, అల్‌హమ్‌దు**

1. అహ్మద్ 2/220, ఇబ్నుసిన్ని 292 మరియు దీనిని అల్బానీ గారు అల్ అహాదీథ్ అస్సహీహహ్ 3/54లో సహీహ్ అన్నారు, సంఖ్య 1065, ఆ శకునం సబీ సల్లల్లాహు అలైహి వసల్లం కు ఆశ్చర్యం కలిగించింది : ఏలయనగా ఆ పవిత్రమైన వచనం ఆ వ్యక్తి అనడం ఆయనకు ఆశ్చర్యం కలిగించింది. ఆయన ఇలా అన్నారు : ((నీ నుండి నీ శకునాన్ని తీసుకున్నాము స్వీకరించాము)) అబుదావూద్, అహ్మద్ మరియు అబి అష్షేఖ్ ఫీ అఖ్లాఖున్నబీ వద్ద అస్సహీహ 2/363 పుట 270లో అల్బానీ గారు దీనిని సహీహ్ అన్నారు.

https://teluguislam.net



**లిల్లాహి, అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, సుబ్హాన కల్లాహుమ్మ ఇన్నీ దలమ్‌తు నఫ్సీ ఫగ్ ఫిర్లీ, ఫ ఇన్నహు లా యగ్ ఫిరుద్ దునూబ ఇల్లా అన్త.**[1]

అల్లాహ్ పేరుతో ఈ వాహనాన్ని అధీష్టిస్తున్నాను, సమస్త స్తోత్రములు అల్లాహ్‌కే చెందును, పరమ పరిశుద్ధుడగు అల్లాహ్ ఈ వాహనాన్ని మాకు లోబరిచాడు వేము (అల్లాహ్ సహాయము లేకుండా) దీనిని లోబరుచుకోలేము నిశ్చయంగా మేమంతా మా ప్రభువు దగ్గరకు మరలిపోవలసి ఉంది. సమస్త స్తోత్రములు అల్లాహ్‌కే చెందును, సమస్త స్తోత్రములు అల్లాహ్‌కే చెందును, సమస్త స్తోత్రములు అల్లాహ్‌కే చెందును, అల్లాహ్ గొప్పవాడు, అల్లాహ్ గొప్పవాడు, అల్లాహ్ యే గొప్పవాడు, పరమ పరిశుద్ధుడవైన ఓ అల్లాహ్! నా ఆత్మకు నేనే అన్యాయం చేసుకున్నాను, నన్ను మన్నించు ఎందుకంటే నీవు తప్ప పాపాలను క్షమించే వాడవ్వడూ లేడు. (అబూదావూద్, తిర్మిదీ 3-156).

## 96. ప్రయాణము మొదలు పెట్టినపుడు చేయు దుఆ

٢٠٧- «اللهُ أَكْبَرُ، اللهُ أَكْبَرُ، اللهُ أَكْبَرُ، ﴿سُبْحَٰنَ ٱلَّذِى سَخَّرَ لَنَا هَٰذَا وَمَا كُنَّا لَهُۥ مُقْرِنِينَ ۝ وَإِنَّآ إِلَىٰ رَبِّنَا لَمُنقَلِبُونَ﴾ اللَّهُمَّ إِنَّا نَسْأَلُكَ فِي سَفَرِنَا هَذَا الْبِرَّ وَالتَّقْوَى، وَمِنَ الْعَمَلِ مَا تَرْضَى، اللَّهُمَّ هَوِّنْ عَلَيْنَا سَفَرَنَا هَذَا وَاطْوِ عَنَّا بُعْدَهُ، اللَّهُمَّ أَنْتَ

1. అబుదావూద్ 3/34, అత్తిర్మిదీ 5/501 మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/156, సూరతుల్ జుఖ్రుఫ్ నుండి 13,14 రెండు ఆయతులు.

https://teluguislam.net



الصَّاحِبُ فِي السَّفَرِ، وَالْخَلِيفَةُ فِي الأَهْلِ، اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ وَعْثَاءِ السَّفَرِ، وَكَآبَةِ الْمَنْظَرِ، وَسُوءِ الْمُنْقَلَبِ، فِي الْمَالِ وَالأَهْلِ»

**207. అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, సుబ్ హానల్లదీ సఖ్ఖర లనా హాదా వమా కున్నా లహూ ముఖ్రినీన వ ఇన్నా ఇలా రబ్బినా లమున్ ఖలిబూన, అల్లాహుమ్మ ఇన్నా నస్ అలుక ఫీ సఫరినా హాదల్ బిర్ర వత్తఖ్వా. వ మినల్ అమలి మా తర్దా. అల్లాహుమ్మ హవ్విన్ అలైనా సఫరనా హాదా వత్వి అన్నా బుఅదహ్. అల్లాహుమ్మ అన్తస్ సాహిబు ఫీస్ సఫరి, వల్ ఖలీఫతు ఫిల్ అహ్లి, అల్లాహుమ్మ ఇన్నీ అఊదుబిక మిన్ వాసాయిన్ సఫరి, వకఆబతిల్ మన్‌దరి, వసూయిల్ మున్‌ఖలబి ఫిల్ మాలి వల్ అహ్లి.**

అల్లాహ్ అందరికన్నా గొప్పవాడు, అల్లాహ్ అందరికన్నా గొప్పవాడు, అల్లాహ్ అందరికన్నా గొప్పవాడు, పరమ పరిశుద్ధుడైన అల్లాహ్ ఈ వాహనాన్ని మాకు స్వాధీన పరిచాడు, లేకుంటే మేము దీనిని లొంగదీసుకోలేము, నిశ్చయముగా మేము మా ప్రభువు వైపునకే మరలి పోవలసి ఉన్నది. ఓ అల్లాహ్! ఈ ప్రయాణంలో మంచినీ, దైవభీతిని, మరియు నీవు ఇష్టపడే పనులు చేసే సద్బుద్ధినీ మాకు ప్రసాదించమని వేడుకుంటున్నాము, ఓ అల్లాహ్! ఈ ప్రయాణాన్ని మాకై సులభతరం చేయి మరియు ఈ ప్రయాణపు దూరాన్ని త్వరగా ఛేదించు. ఓ అల్లాహ్! ఈ ప్రయాణంలో నీవే నాకు తోడు. నా కుటుంబానికి నీవే సంరక్షకుడివి, ప్రయాణపు శ్రమా ఇబ్బందుల నుండీ, చెడూ బాధకర దృశ్యాల నుండీ అలాగే నా ఇంటివారిలోనూ, నా సంపదలోనూ నష్టం వాటిల్లే స్థితిలో

https://teluguislam.net



తిరిగి రావటం నుండి ఓ అల్లాహ్! నీ శరణు వేడుతున్నాను. (ముస్లిం 2/998)

*ప్రయాణం నుండి ఇంటికి తిరిగి వచ్చునపుడు ఈ దుఆయే చదివి, ఇలా అనాలి.*

«آيِبُونَ، تَائِبُونَ، عَابِدُونَ، لِرَبِّنَا حَامِدُونَ».

**ఆయిబూన తాఇబూన, ఆబిదూన, లిరబ్బినా హామిదూన్** [1]

మేము వాపసు తిరిగి వచ్చేవారము, పశ్చాత్తాప పడేవారము, మా ప్రభువును ఆరాధించేవారము స్తుతించేవారము. (ముస్లిం 2/998)

## 97. ఏదైనా ఊరు లేదా పట్టణములోకి ప్రవేశించునపుడు చేయు దుఆ

٢٠٨- «اللَّهُمَّ رَبَّ السَّمٰوَاتِ السَّبْعِ وَمَا أَظْلَلْنَ، وَرَبَّ الأَرَضِينَ السَّبْعِ وَمَا أَقْلَلْنَ، وَرَبَّ الشَّيَاطِينِ وَمَا أَضْلَلْنَ، وَرَبَّ الرِّيَاحِ وَمَا ذَرَيْنَ. أَسْأَلُكَ خَيْرَ هَذِهِ الْقَرْيَةِ وَخَيْرَ أَهْلِهَا، وَخَيْرَ مَا فِيهَا، وَأَعُوذُ بِكَ مِنْ شَرِّهَا، وَشَرِّ أَهْلِهَا، وَشَرِّ مَا فِيهَا».

**208. అల్లాహుమ్మ రబ్బస్ సమావాతి సబ్ఇ వమా అద్‌లల్‌న, వ రబ్బుల్ అర్‌దీనస్ సబ్‌యి వమా అఖ్‌లల్‌న, రబ్బుష్ షయాతీని వమా అద్‌లల్‌న, వ రబ్బుర్ రియాహి వమా దరైన, అస్‌అలుక ఖైర హాదిహిల్ ఖర్‌యతి వఖైర అహ్లిహా, వ ఖైర మాఫిహా, వ అఊదుబిక మిన్ షర్రిహా వ షర్రి అహ్లిహా వ షర్రి మా ఫీహా.** [2]

1. ముస్లిం 2/998.

2. అల్ హాకిం 2/100, సహీహ్ అన్నారు అజ్‌జహాబీ ఏకీభవించారు. ఇబ్నుసిన్ని సంఖ్య –

https://teluguislam.net



సప్త ఆకాశాలకు, అది నీడగ ఉన్న ప్రతి దానికీ ప్రభువా! సప్త భూములకు, అందులో ఉన్న సమస్తానికీ ప్రభువా! షైతానులకూ వాటిచేత భ్రష్టుపట్టినవారి ప్రభువా! గాలులు మరియు అవి ఎగురవేసికొని పోయేవాటి ప్రభువా! ఈ పల్లెను, ఈ పల్లె వాపసులనూ, ఇందులో ఉన్న సమస్తాన్ని నా కోసం శుభదాయకం చేయి. దీని కీడు నుండి, దీని వాసుల కీడు నుండి, ఇందులో ఉన్న కీడులన్నింటి నుండి నేను నీ శరణు వేడుకుంటున్నాను. (హాకిమ్, నిసాయి).

## 98. బజారులోకి ప్రవేశించునపుడు చేయు దుఆ

٢٠٩- «لَا إِلَٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ يُحْيِي وَيُمِيتُ وَهُوَ حَيٌّ لَا يَمُوتُ، بِيَدِهِ الْخَيْرُ، وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ».

**209. లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీక లహూ, లహుల్ ముల్కు వలహుల్ హమ్దు యుహ్యీ వయుమీతు వ హువ హయ్యున్ లా యమూతు, బియదిహిల్ ఖైరు వహువ అలాకుల్లి షైయిన్ ఖదీర్.**[1]

అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులు ఎవరూ లేరు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములు ఎవ్వరూ లేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వ స్తోత్రములు

–524 తో, తఖ్రీజ్ అల్ అజ్కార్ 5/154లో అల్ హాఫిజ్ దీనిని హసన్ అన్నారు ఇబ్నుబాజ్ గారు ఇలా అన్నారు : మరియు అన్నిసాఈ హసన్ పరంపరలతో ఉల్లేఖించారు. చూడుము తుహ్ఫతుల్ అఖ్యార్ పుట 37.

1. అత్తిర్మిదీ, ఇబ్నుమాజహ్ 5/291, అల్ హాకిం 1/538 మరియు సహీహ్ ఇబ్నుమాజహ్ 2/21లో అల్బానీ గారు హసన్ అన్నారు, మరియు సహీహ్ అత్తిర్మిదీ 3/152 లో.

https://teluguislam.net



ఆయనకే చెల్లును. జీవం పోసేవాడూ, ప్రాణాలు తీసేదీ ఆయనే. ఆయన అజరుడు, ఎన్నటికీని చావనివాడు, సర్వశుభాలు ఆయన ఆధీనంలోనే ఉన్నాయి, ఆయనే అన్నింటిపై అధికారం కలవాడు (హాకిమ్, తిర్మిదీ 2-152).

## 99. సవారీ లేదా వాహనము పై నుండి పడిపోయినపుడు చేయు దుఆ

**210. బిస్మిల్లాహ్**[1]

٢١٠- «بِسْمِ اللهِ».

అల్లాహ్ పేరుతో (అబూదావూద్).

## 100. స్థానికునికై ప్రయాణికుడు చేయు దుఆ

٢١١- «أَسْتَوْدِعُكُمُ اللهَ الَّذِي لَا تَضِيعُ وَدَائِعُهُ».

**211. అస్తౌదిఉకుముల్లా హల్లదీ లా తుదీఉ వదాఇఉహ్.**[2]

నేను నీకు అల్లాహ్‌కు అప్పగించుచున్నాను, ఆయనకు అప్పగించినది ఏదీ వృదాగా పోదు. (అహ్మద్, ఇబ్నుమాజ 2-133).

## 101. ప్రయాణికునికై స్థానికుడు చేయు దుఆ

٢١٢- «أَسْتَوْدِعُ اللهَ دِينَكَ، وَأَمَانَتَكَ، وَخَوَاتِيمَ عَمَلِكَ».

---

1. అబుదావూద్ 4/296 మరియు సహీహ్ అబిదావూద్ 3/941లో అల్బానీ గారు సహీహ్ అన్నారు.
2. అహ్మద్ 2/403, ఇబ్నుమాజహ్ 2/943 మరియు చూడుము సహీహ్ ఇబ్ను మాజహ్ 2/133.

https://teluguislam.net



**212. అస్తౌది ఉల్లాహ దీనక వ అమానతక, వ ఖవాతీమ అమలిక.**[1]

నేను నీ ధర్మాన్ని, నీ అప్పగింతను, నీ ఆఖరి కర్మనూ అల్లాహ్‌కు అప్పగించుచున్నాను. (అహ్మద్, తిర్మిదీ 2-155).

٢١٣- «زَوَّدَكَ اللهُ التَّقْوٰى، وَغَفَرَ ذَنْبَكَ، وَيَسَّرَ لَكَ الْخَيْرَ حَيْثُ مَا كُنْتَ».

**213. జవ్వద కల్లాహుత్ తఖ్వా, వగఫర దన్‌బక, వ యస్సర లకల్ ఖైర హైసు మా కున్త.**[2]

అల్లాహ్ నీకు భయ భక్తుల భండారాన్ని ప్రసాదించు గాక, నీ పాపములను క్షమించుగాక, నీవు ఎక్కడ ఉన్నా నీ కొరకు పుణ్యకార్యములను సులువుతరం చేయుగాక! (తిర్మిదీ 3-155).

## 102. ప్రయాణంలో "తక్బీర్" మరియు "తస్బీహ్" పఠించడం

٢١٤- قَالَ جَابِرٌ رَضِيَ اللهُ عَنْهُ: "كُنَّا إِذَا صَعَدْنَا كَبَّرْنَا، وَإِذَا نَزَلْنَا سَبَّحْنَا".

214. హజ్రత్ జాబిర్ (రజి) ప్రకటించారు: మేము పైకి ఎక్కేటప్పుడు **"అల్లాహు అక్బర్"** మరియు క్రిందకు దిగేటప్పుడు **"సుబ్హానల్లాహ్"** చెప్పేవారము.[3] (బుఖారీ).

## 103. సూర్యోదయం వేళైనపుడు ప్రయాణికుడు చేయు దుఆ

1. అహ్మద్ 2/7 అత్తిర్మిదీ 5/499 మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 2/155.
2. అత్తిర్మిదీ మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/155.
3. అల్ బుఖారీ అల్ ఫతహ్ 6/135.

https://teluguislam.net



٢١٥- «سَمَّعَ سَامِعٌ بِحَمْدِ اللهِ، وَحُسْنِ بَلَائِهِ عَلَيْنَا. رَبَّنَا صَاحِبْنَا، وَأَفْضِلْ عَلَيْنَا عَائِذًا بِاللهِ مِنَ النَّارِ».

**215. సమ్మఅ (సమిఅ) సామిఉన్ బి హమ్దిల్లాహ్, వ హుస్ని బలాయిహీ అలైనా, రబ్బనా సాహిబ్నా, వ అఫ్దల్ అలైనా అఇదన్ బిల్లాహి మినన్నార్.**[1]

వినేవాడు (మేము చేసిన) అల్లాహ్ స్తోత్రాన్నీ ఆయన మాకు ప్రసాదించిన బహుమానాలను గురించి విన్నాడు. ఓ మా ప్రభూ! మాకు తోడుగా ఉండు, మమ్మల్ని ఇంకా అనుగ్రహించు, మేము నరక శిక్ష నుండి అల్లాహ్ రక్షణలోకి వస్తున్నాము. (ముస్లిం).

## 104. మజిలీ చేసినపుడు లేదా మధ్యలో ఆగినపుడు ప్రయాణికుడు చేయు దుఆ

٢١٦- «أَعُوذُ بِكَلِمَاتِ اللهِ التَّامَّاتِ مِنْ شَرِّ مَا خَلَقَ».

**216. అఊదు బికలిమా తిల్లాహిత్ తామ్మాతి మిన్ షర్రిమ్ మా ఖలఖ్.**[2]

అల్లాహ్ సంపూర్ణ వచనాల ద్వారా ఆయన సృష్టించిన వాటి కీడు నుండి ఆయన శరణు వేడుకుంటున్నాను. (ముస్లిం).

1. ముస్లిం 4/2086 మరియు సమిఅ సామిఉన్ అంటే అర్థం : అల్లాహ్ మాకు ప్రసాదించిన వరాలకు గానూ మరియు మాపై చూపిన మేలుకై గానూ, మేము పొగిడిన పొగడ్తలను మేము అల్లాహ్ కొరకు సాక్ష్యమిచ్చువాడు సాక్ష్యమిచ్చాడు. మరియు సమ్మఅ సామిఉన్ అర్థం : నా ఈ మాటను విన్నవాడు వేరొకరికి అందజేసాడు అలాగే "అద్దిక్ర్ ఫిస్సిఫ్రా వద్ దుఆ" లో కూడా ఉంది అని అన్నారు.

2. ముస్లిం 4/2080.

https://teluguislam.net



## 105. తిరుగు ప్రయాణంలో చేయు దుఆ

٢١٧- يُكَبِّرُ عَلَىٰ كُلِّ شَرَفٍ ثَلَاثَ تَكْبِيرَاتٍ ثُمَّ يَقُولُ: «لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ، وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ، آيِبُونَ، تَائِبُونَ، عَابِدُونَ، لِرَبِّنَا حَامِدُونَ، صَدَقَ اللهُ وَعْدَهُ، وَنَصَرَ عَبْدَهُ، وَهَزَمَ الأَحْزَابَ وَحْدَهُ».

217. ఎత్తైన స్థలాలన్నింటిపై మూడు సార్లు **“అల్లాహు అక్బర్”** అని పలికి ఆ తర్వాత ఈ దుఆ చదవాలి.

**లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీక లహూ, లహుల్ ముల్కు వలహుల్ హమ్దు వహువ అలా కుల్లి షైయిన్ ఖదీర్. ఆయిబూన తాఇబూన, ఆబిదూన, లిరబ్బినా హామిదూన సదఖల్లాహు వాదహు వనసర అబ్దహు, వ హజిమల్ అహ్జాబ వహ్దహు”.**[1]

అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులు ఎవరూ లేరు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములు ఎవ్వరూ లేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వ స్తోత్రములు ఆయనకే చెల్లును. ఆయనే అన్నింటిపై అధికారం కలవాడు. మేము వాపసు తిరిగి వచ్చేవారము, పశ్చాత్తాప పడేవారము, ఆయన్నే ఆరాధించే వారము. మేము మా ప్రభువు స్తుతించేవారము. అల్లాహ్ తన వాగ్దానాన్ని నిజం చేసి చూపాడు. తన దాసునికి సహాయం చేసాడు. ఆయన ఒక్కడే శత్రు వర్గాలను చిత్తుగా ఓడించాడు (బుఖారీ, తిర్మిదీ, ముస్లిం).

---

1. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్ నుండి లేదా యుద్ధము నుండి తిరిగి వచ్చేప్పుడు ఇలా అనేడివారు, అల్ బుఖారీ 7/163 మరియు ముస్లిం 2/980.

https://teluguislam.net



## 106. ఏదైనా సంతోషకర వార్త లేదా అయిష్టకరమైన వార్త అందినపుడు ఏమనాలి?

٢١٨- كَانَ ﷺ إِذَا أَتَاهُ الْأَمْرُ يَسُرُّهُ قال : «الْحَمْدُ لِلهِ الَّذِي بِنِعْمَتِهِ تَتِمُّ الصَّالِحَاتُ»

218. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఏదైనా సంతోషకరమైన వార్త లభిస్తే ఇలా అనేవారు.

**అల్‌హమ్‌దులిల్లాహిల్లదీ బినిమతిహీ తతిమ్ముస్ సాలిహాతి.**

సమస్త స్తోత్రములు అల్లాహ్ కోసమే, ఆయన అనుగ్రహంతోనే మంచి పనులు సంపూర్ణమవుతాయి.

*మరియు అయిష్టకరమైనదేదైనా ఎదురుపడితే ఇలా చదివేవారు:*

وَإِذَا أَتَاهُ الْأَمْرُ يَكْرَهُهُ قَالَ : «الْحَمْدُ لِلهِ عَلى كُلِّ حَالٍ».

**అల్ హమ్దు లిల్లాహి అలా కుల్లి హాలిన్.**[1]

అన్ని పరిస్థితులలోనూ అల్లాహ్ కే సమస్త స్తోత్రములు. (హాకిమ్, అల్ జామీ 4-201)

## 107. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం పై దరూద్ పఠించు ఘనత

219. ప్రవక్త ముహమ్మద్ (స) ప్రకటించారు: ఎవరైతే నాకై ఒకసారి "దరూద్ దుఆ" చదువుతారో అతనికై అల్లాహ్ తన కారుణ్యం పది సార్లు పంపుతాడు.[2] (ముస్లిం)

1. ఇబ్నుసిన్ని దీనిని "ఆమాల్ అల్‌యౌమి వల్లైలహ్"లో ఉల్లేఖించారు, అల్ హాకిం మరియు సహీహ్ అన్నారు 1/499, అల్బానీ గారు సహీహ్ అల్ జామిఅ 4/201లో సహీహ్ అన్నారు.

2. దీనిని ముస్లిం ఉల్లేఖించారు 1/288.

https://teluguislam.net



220. మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రకటించారు : “నా సమాధిని మీరు ఉత్సవ క్షేత్రంగా చేసుకోకండి, మీరు ఎక్కడ నుండియైనా నాకై “దరూద్ దుఆ” పంపండి అది నాకు తప్పక చేరుతుంది.[1] (బుఖారీ ముస్లిం).

221. ఇంకా ప్రవక్త ముహమ్మద్ (స) ఇలా తెలిపారు : ఎవరి ముందైనా నా పేరు ప్రస్తావించబడినపుడు వారు నాకై “దరూద్ దుఆ” చేయక పోతే అతను పిసినారి.[2] (తిర్మిదీ 3-177).

222. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా తెలిపారు. నిశ్చయంగా అల్లాహ్ యొక్క దూతలు కొందరు భూమిపై సంచరిస్తూ ఉంటారు. వారు నా అనుచర సమాజము పంపించు సలాం నాకు అందజేస్తారు.[3]

223. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఇలా తెలిపారు. ఎవరైనా నాకు సలాం పంపినచో, అల్లాహ్ నా ఆత్మను నా వైపుకు పంపిస్తాడు, నేను తిరిగి అతనికి సలాం పంపిస్తాను.[4]

## 108. సలామును వ్యాపింపజేయడం

224. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రకటించారు : మీరు మూమిన్ కానంత వరకు స్వర్గంలో ప్రవేశించలేరు. మీరు పస్పరం

---

1. అబుదావూద్ 2/218, అహ్మద్ 2/367 మరియు అల్బానీ గారు సహీహ్ అబిదావూద్ 2/283లో దీనిని సహీహ్ అన్నారు.

2. అత్తిర్మిదీ 5/551, ఇతరులు ఉల్లేఖించారు. చూడుము సహీహ్ అల్ జామిఅ 3/25, సహీహ్ అత్తిర్మిదీ 3/177.

3. అన్నిసాఈ 3/43, అల్ హాకిం 2/421 మరియు సహీహ్ అన్నిసాఈ 1/274లో అల్బానీ గారు దీనిని సహీహ్ అన్నారు.

4. అబుదావూద్, సంఖ్య 2041 అల్బానీ గారు సహీహ్ అబిదావూద్ 1/383లో దీనిని హసన్ అన్నారు.

https://teluguislam.net



ప్రేమాభినామాలతో మెలగనంతవరకు మోమిన్లు కాలేరు. మీరు పరస్పరం ప్రేమాభావంతో మసలుకునే ఓ ఉపాయం తెలుపమంటారా? మీ మధ్య సలామ్‌ను విస్తృతం చేసుకోండి.[1] (ముస్లిం)

225. మూడు గుణాలు ఎవరైతే కలిగి ఉంటారో వారు పూర్తి విశ్వాసం కలిగి ఉంటారు. తనకుతాను న్యాయం చేసుకోవటం, సలాంను ప్రజలలో విస్తృతం చేయటం, బీదరికంలో కూడా (అల్లాహ్ మార్గంలో) ఖర్చు పెట్టడం.[2] (బుఖారీ)

226. హ్రజత్ అబ్దుల్లా బిన్ అమ్ర్ (రజి) ఉల్లేఖనం ప్రకారం: ఒక వ్యక్తి ప్రవక్త ముహమ్మద్ (స) గారిని ఇస్లామ్‌లో ఏ ఏ కార్యాలు అన్నింటికంటే ఉత్తమమైనవని ప్రశ్నించాడు? ప్రవక్త (స) దానికి బదులిస్తూ. భోజనం పెట్టటం, పరిచయమున్నా లేకపోయినా (అందరికీ సలామ్ చేయటం" అని సెలవిచ్చారు[3] (బుఖారీ, ముస్లిం).

## 109. అవిశ్వాసి చేసిన సలాముకు ఎలా జవాబు పలకాలి?

227. మీకు గ్రంథం కలవారు (క్రైస్తవులు, యూదులు) మీకు సలాము చేస్తే బదులుగా **"వ అలైకుమ్"** అని చెప్పాలి.[4] (బుఖారీ).

## 110. కోడి కూసినపుడు మరియు గాడిద అరచినపుడు చేయు దుఆలు

228. కోడికూత విన్నప్పుడు అల్లాహ్ అనుగ్రహాల్ని అర్థించాలి. **"అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మిన్ ఫద్‌లిక్"** ఎందుకనగా అవి

1. ముస్లిం 1/74 మరియు ఇతరులు.
2. అల్ బుఖారీ అల్ ఫతహ్ 1/82 అమ్మార్ రదియల్లాహు అన్హు నుండి ఉల్లేఖించారు.
3. అల్ బుఖారీ అల్ ఫతహ్ 1/55 మరియు ముస్లిం 1/65.
4. అల్ బుఖారీ అల్ ఫతహ్ 11/42 మరియు ముస్లిం 4/1705.

https://teluguislam.net



నిశ్చయంగా దైవ దూతలను చూసాయి.

మరియు గాడి ఓంద్ర పెట్టినపుడు షైతాను నుండి అల్లాహ్ శరణు వేడండి **"అఊదు బిల్లాహి మినష్ షైతానిర్రజీం"**. ఎందుకనగా అది షైతానును చూసినది.[1]

## 111. రాత్రివేళ కుక్కలు అరచినపుడు చేయు దుఆ

229. రాత్రుళ్ళు కుక్కలు మొరిగినప్పుడు మరియు గాడిదలు ఓంద్ర పెట్టినప్పుడు, వాటినుండి అల్లాహ్ శరణు వేడండి. ఎందుకనగా అవి నిశ్చయంగా మీరు చూడని వాటిని చూశాయి.[2]

## 112. నీవు ఎవరినైనా తిట్టినట్లయితే, అతని కొరకు చేయు దుఆ

230. హజ్రత్ అబూ హురైర (రజి) ప్రకటిస్తున్నారు. ప్రవక్త ముహమ్మద్ (స) గారిని ఇలా దుఆ చేయుచుండగా విన్నాను:

٢٣٠- قال ﷺ: «اللَّهُمَّ فَأَيُّمَا مُؤْمِنٍ سَبَبْتُهُ فَاجْعَلْ ذٰلِكَ لَهُ قُرْبَةً إِلَيْكَ يَوْمَ الْقِيَامَةِ».

**అల్లాహుమ్మ ఫ అయ్యుమా మూమినిన్ సబబ్తుహూ ఫజ్అల్ దాలిక లహూ ఖుర్బతన్ ఇలైక యౌమల్ ఖియామతి.**[3]

ఓ అల్లాహ్! నేను ఎవరయినా విశ్వాసిని దూషించి ఉంటే, అతని కొరకు నీ వద్ద ఖయామత్ రోజున నీ సామీప్యత పొందే సాధనంగా చేయుము. (బుఖారీ)

1. అల్ బుఖారీ అల్ ఫతహ్ 6/350 మరియు ముస్లిం 4/2092.

2. అబుదావూద్ 4/327, అహ్మద్ 3306 మరియు అల్బానీ గారు సహీహ్ అబిదావూద్ 3/961లో దీనిని హసన్ అన్నారు.

3. అల్ బుఖారీ అల్ ఫతహ్ 1/171 మరియు ముస్లిం 4/2007 మరియు పదం "వజఅలహా లహూ జకాతన్ వ రహ్మతహ్" ముస్లింలోనిది.

https://teluguislam.net



## 113. ఒక ముస్లిమ్ ఇతర ముస్లిమును ఎలా పొగడాలి?

231. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటించారు: మీరు నిశ్చయంగా ఎవరినైనా పొగడాలనుకుంటే ఈ విధంగా చెప్పండి: నేను ఫలానా మనిషి పట్ల ఇలా అనుకుంటున్నాను, అల్లాహ్‌యే అతన్నుండి లెక్క తీసుకునేవాడు. నేను అల్లాహ్ ముందు ఎవరినీ పరిశుద్ధునిగా నిశ్చయించలేను, కాని నేను ఫలానా మనిషిని అలాంటివాడు ఇలాంటివాడు (పుణ్యాత్ముడు, భక్తుడు, వగైర) అని అనుకుంటున్నాను. ఇలాంటి పొగడ్తలు కూడా అతని గురించి పూర్తిగా తెలిసి ఉంటేనే పొగడాలి[1] (ముస్లిం).

## 114. ఒక ముస్లిమ్ తన పొగడ్త విని ఏమని పలకాలి?

٢٣٢- «اللَّهُمَّ لَا تُؤَاخِذْنِي بِمَا يَقُولُونَ، وَاغْفِرْ لِي مَا لَا يَعْلَمُونَ [وَاجْعَلْنِي خَيْرًا مِمَّا يَظُنُّونَ]».

**232. అల్లాహుమ్మ లా తుఆఖిద్‌నీ బిమా యఖూలూన, వగ్‌ఫిర్‌లీ మా లా యాలమూన (వజ్‌అల్నీ ఖయ్‌రన్ మిమ్మా యదున్నూన్).**[2]

ఓ అల్లాహ్! వారు అన్న మాటల వలన నన్ను పట్టుకోకు, వారికి తెలియని విషయంలో నన్ను క్షమించు. (వారు నాపై ఎర్పరుచుకున్న అభిప్రాయం కన్నా ఉత్తమునిగా చేయుము.)

## 115. హజ్జ్ లేదా ఉమ్రహ్ చేయు ముహ్రిమ్ తల్బియా ఎలా పలకాలి?

1. ముస్లిం ఉల్లేఖన 4/2296.

2. అల్ బుఖారీ, అదబుల్ ముఫ్రద్ సంఖ్య 761 మరియు సహీహ్ అదబుల్ ముఫ్రద్ సంఖ్య 585 అల్బానీ గారు దీని పరంపర సహీ అన్నారు. బ్రాకెట్లలలో ఉన్నది వేరొకరి ఆధారముగా అల్ బైహఖీ యొక్క షుఅబుల్ ఈమాన్ 4/228 లోనిది.

https://teluguislam.net



٢٣٣- «لَبَّيْكَ اللَّهُمَّ لَبَّيْكَ، لَبَّيْكَ لَا شَرِيكَ لَكَ لَبَّيْكَ، إِنَّ الْحَمْدَ، وَالنِّعْمَةَ، لَكَ وَالْمُلْكَ، لَا شَرِيكَ لَكَ».

**233. లబ్బైక్, అల్లాహుమ్మ లబ్బైక్, లబ్బైక లా షరీక లక లబ్బైక్. ఇన్నల్ హమ్ద, వన్నిఅమత లక వల్ ముల్క్ లా షరీక లక్.**[1]

నేను హాజరైయ్యాను ఓ అల్లాహ్! నేను హాజరైయ్యాను, నీకు సరిసమానులు ఎవరూ లేరు. నేను హాజరయ్యాను. నిస్సందేహంగా సకల ప్రశంసలు నీ కోసమే! సమస్త వరాలు నీవే, సామ్రాజ్యాధిపతం కూడా నీదే. నీకు మరెవరూ సాటి లేరు. (బుఖారీ, ముస్లిం).

## 116. హజరే అస్వద్ వద్ద పలుకు తక్బీర్

234. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఒంటెపై కూర్చుని ఉండి తవాఫ్ (కాబా ప్రదక్షిణ) చేశారు. ఆయన హజరే అస్వద్ సమాపానికి వచ్చినప్పుడు తనవద్ద ఉన్న ఏదేని వస్తువుతో దాని వైపు సైగ చేసేవారు మరియు **"అల్లాహు అక్బర్"** అనేవారు.[2]

## 117. రుక్నే యమానీ మరియు హజరే అస్వద్ మధ్యలో పఠించు దుఆ

٢٣٥- ﴿رَبَّنَآ ءَاتِنَا فِى ٱلدُّنْيَا حَسَنَةً وَفِى ٱلْءَاخِرَةِ حَسَنَةً وَقِنَا عَذَابَ ٱلنَّارِ﴾

1. అల్ బుఖారీ అల్ ఫతహ్ 3/408 మరియు ముస్లిం 2/841.

2. అల్ బుఖారీ అల్ ఫతహ్ 3/476, అంటే ఏదో ఒక వస్తువుతో చూడుము : అల్ బుఖారీ అల్ ఫతహ్ 3/472.

https://teluguislam.net



**235. రబ్బనా ఆతినా ఫిద్దున్యా హసనతన్ వ ఫిల్ ఆఖిరతి హసనతన్ వ ఖినా అదాబన్నార్.**[1]

మా ప్రభూ! ఇహలోకంలోనూ పరలోకంలోనూ మాకు మంచిని ప్రసాదించు, మమ్మల్ని నరక బాధనుండి కాపాడు. (అల్ బఖర: 201) (అబూదావూద్).

## 118. సఫా మరియు మర్వహ్ కొండలపై నిలుచుని చదువు దుఆలు

إِنَّ ٱلصَّفَا وَٱلْمَرْوَةَ مِن شَعَآئِرِ ٱللَّهِ أَبْدَأُ بِمَا بَدَأَ اللهُ بِهِ.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు సఫా కొండ వద్దకు రాగానే ఈ దుఆ చదివే వారు.

**236. ఇన్నస్సఫా వల్ మర్వత మిన్ షఆ ఇరిల్లాహి అబ్దవు బిమా బదఅల్లాహు బిహీ.**

సఫా మర్వాలు నిశ్చయంగా అల్లాహ్ యొక్క చిహ్నాలు, అల్లాహ్ ప్రారంభించిన స్థలం నుండే నేను కూడా ప్రారంభించుచున్నాను.

*ప్రవక్త ముహమ్మద్ (స) సఫా గుట్ట నుండి సయీని ప్రారంభిస్తారు దానిపై ఎక్కి కాబతుల్లాను చూసి ఖిబ్లా వైపు ముఖాన్ని త్రిప్పి ఇలా ముడు సార్లు పఠిస్తారు.*

لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ
وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ، لَا إِلَهَ إِلَّا

1. అబుదావూద్ 2/179, అహ్మద్ 3/411 మరియు షరహ్ అస్సున్నహ్ 7/128లో అల్ బగవీ, సహీహ్ అబిదావూద్ 1/354లో అల్బానీ గారు దీనిని హసన్ అన్నారు సూరతుల్ బఖర నుండి ఆయత్ 201.

https://teluguislam.net



أَنْجَزَ اللهُ وَحْدَهُ، وَعْدَهُ، وَنَصَرَ عَبْدَهُ، وهزم الأَحْزَابَ وَحْدَهُ

**లాఇలాహ ఇల్లాల్లాహు వహ్దహు లా షరీక లహు లహుల్ ముల్కు వలహుల్ హమ్దు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్. లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు అన్‌జజ వఅదహు వ నసర అబ్‌దహు వ హజమల్ అహ్‌జాబ వహ్దహు.**[1] *(మర్వా పైన కూడా ఇదే దుఆ చేసారు)*

అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులు ఎవరూ లేరు, ఆయన ఒక్కడే. ఆయనకు సరి సమానులు లేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వస్తోత్రములు ఆయనకే చెల్లును. ఆయనే అన్నింటిపై అధికారం కలవాడు. అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులు ఎవరూ లేరు, ఆయన ఒక్కడే. ఆయన తన వాగ్దానాన్ని నెరవేర్చాడు. తన దాసునికి సహాయం చేసాడు, ఆయన ఒక్కడే శత్రు వర్గాలను చిత్తుగా ఓడించాడు. (ముస్లిం, నిసాయి).

## 119. అరఫా రోజున (మైదానంలో) చేయు దుఆ

*237. అన్నింటి కంటే ఉత్తమమైన దుఆ అరఫారోజు చేసే దుఆ, మరియు అన్నింటికంటే ఉత్తమమైన వచనము నేను మరియు నాకంటే ముందు వచ్చిన ప్రవక్తలు పఠించిన వచనము అది:*

٢٣٧- لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِيرٌ.

**లాఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీక లహు లహుల్ ముల్కు వలహుల్ హమ్దు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్.**[2]

1. ముస్లిం 2/888, సూరతుల్ బఖర ఆయత్ 258 నుండి.

https://teluguislam.net



అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులు ఎవరూ లేరు, ఆయన ఒక్కడే. ఆయనకు సరిసమానులు లేరు. రాజ్యాధికారము ఆయనదే. సర్వస్తోత్రములు ఆయనకే చెల్లును. ఆయనే అన్నింటిపై అధికారం కలవాడు. (తిర్మిదీ 3-184).

## 120. మషఅరే హరాం వద్ద చేయు దుఆ

238. హజ్రత్ జాబిర్ (రజి) ఉల్లేఖనం ప్రకారం: ప్రవక్త ముహమ్మద్ (స) ఖస్వా (ఒంటె పేరు) పై ఎక్కి ప్రయాణం చేసి మష్అరే హరాంలోకి వచ్చారు ఖిబ్లా వైపు ముఖం చేసి అల్లాహ్‌ను వేడుకున్నారు, తక్బీర్, తహ్లీల్, తౌహీద్ (237 వ దుఆ) చేసారు. చాలా వెలుగు వచ్చేవరకు అక్కడే ఉన్నారు, సూర్యుడు ఉదయించటానికి కాస్తముందు బయలు దేరారు. (ముస్లిం)[3]

## 121. జమరాత్ వద్ద ప్రతి కంకర రాయి విసురునపుడు పలుకు తక్బీర్

239. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మూడు జమ్రాతులకు కంకర రాళ్ళు విసరిన ప్రతి సారీ “అల్లాహు అక్బర్” అనేవారు. తర్వాత కొద్దిగా ముందుకు వెళ్ళి బైతుల్లాహ్ వైపు ముఖం చేసి మొదటి జమ్రావద్ద, రెండవ జమ్రావద్ద దుఆ చేసేవారు. తరువాత పెద్ద జమ్రాను కంకర రాళ్ళతో కొట్టిన తరువాత అక్కడ దుఆ చెయ్యకుండా బయలుదేరేవారు (బుఖారీ, ముస్లిం).[4]

---

2. అత్తిర్మిదీ దీనిని అల్బానీ సహీహ్ అత్తిర్మిదీ 3/184లో మరియు అహాదీథ్ అస్సహీహ 4/6 లో హసన్ అన్నారు.

3. ముస్లిం 2/891.

4. అల్ బుఖారీ అల్ ఫతహ్ 3/583, 3/584, మరియు అల్ బుఖారీ అల్ ఫతహ్ 3/581, ఇలాగే ముస్లిం ఉల్లేఖించారు.

https://teluguislam.net



## 122. ఆశ్చర్యము మరియు ఆనందం కలిగినపుడు చేయు దుఆ

**240. సుబ్హానల్లాహి**[1] ٢٤٠- «سُبْحَانَ اللهِ!»..

**241. అల్లాహు అక్బర్.**[2] ٢٤١- «اللهُ أَكْبَرُ».

## 123. సంతోషకరమైన వార్త విన్నపుడు ఏమి చేయాలి?

242. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు సంతోషకరమైన వార్త విన్నప్పుడు అల్లాహ్‌కు కృతజ్ఞతలు చెల్లించుటకుగాను, సజ్దా చేసేవారు. (అబూదావూద్, తిర్మిదీ, ఇబ్నుమాజ 1-233).[3]

## 124. శరీరంలో బాధ కలిగినపుడు ఏమి అనాలి?

243. శరీరములో బాధ ఉన్నచోట చెయ్యిపెట్టి "బిస్మిల్లాహి" ముడు సార్లు తరువాత ఏడుసార్లు

أَعُوذُ بِاللهِ وَقُدْرَتِهِ مِنْ شَرِّ مَا أَجِدُ وَأُحَاذِرُ

**అఊదుబిల్లాహి వఖుద్రహితి మిన్ షర్రిమ్ మా అజిదు వ ఉహాజిరు.**[4]

నేను అనుభవిస్తున్న దాని నుండి, నేను అనుమానించే విషయం నుండి అల్లాహ్ మరియు ఆయన శక్తి శరణు కోరుచున్నాను. (ముస్లిం).

1. అల్ బుఖారీ అల్ ఫతహ్ 1/210, 390, 414, మరియు ముస్లిం 4/1857.
2. అల్ బుఖారీ అల్ ఫతహ్ 8/441 మరియు చూడుము సహీహ్ అత్తిర్మిదీ 2/103, 2/235, మస్నద్ అహ్మద్ 5/218.
3. అహ్లుస్సునన్ ఉల్లేఖించారు అన్నిసాఈ తప్ప. చూడుము సహీహ్ ఇబ్నుమాజహ్ 1/233 మరియు ఇర్వాఉల్ గలీల్ 2/226.
4. ముస్లిం 4/1728.

https://teluguislam.net



## 125. తన దిష్టి తగులుతుందని భయపడే వ్యక్తి చేయు దుఆ

244. మీలో ఎవరైనా తన సోదరుని లేదా తనలో లేదా తన వద్దనున్న సంపదలో సంతోషం కల్గించే విషయం చూసినట్లయితే అతనికి లేదా తన సంపదలో శుభాలు ఉంచమని అల్లాహ్‌తో దుఆ చేయాలి, ఎందుకనగా దిష్టి అన్న విషయం సత్యం.[1]

## 126. భయాందోళనలు కలుగునపుడు ఏమనాలి?

**245. లా ఇలాహ ఇల్లల్లాహు.**[2] ٢٤٥- «لَا إِلَهَ إِلَّا اللهُ».

అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవడూ లేడు. (బుఖారీ)

## 127. జిబహ్ లేదా ఖుర్బానీ చేయునపుడు ఏమి పఠించాలి?

٢٤٦- «بِسْمِ اللهِ وَاللهُ أَكْبَرُ [اللَّهُمَّ مِنْكَ وَلَكَ] اللَّهُمَّ تَقَبَّلْ مِنِّي».

**246. బిస్మిల్లాహి వల్లాహు అక్బర్ (అల్లాహుమ్మ మిన్క వలక) అల్లాహుమ్మ తఖబ్బల్ మిన్నీ.**[3]

అల్లాహ్ పేరుతో (జబహ్ చేస్తున్నాను) అల్లాహ్ అందరికన్నా గొప్పవాడు. (ఈ ఖుర్బాని) నీ తరపు నుండి నీ కొరకే. ఓ అల్లాహ్ దీన్ని నీవు స్వీకరించు.

---

1. ముస్నద్ అహ్మద్ 4/447, ఇబ్నుమాజహ్, మాలిక్, అల్బానీ దీనిని సహీహ్ అన్నారు సహీహ్ అల్ జామిఅ 1/212 లో మరియు శోధన కొరకు అర్నావూత్ యొక్క జాద్ అల్ మఆద్ 4/170 చూడుము.
2. అల్ బుఖారీ అల్ ఫతహ్ 6/381, మరియు ముస్లిం 4/2208.
3. ముస్లిం 3/1557 మరియు అల్ బైహఖీ 9/287, బ్రాకెట్లలో ఉన్నది అల్ బైహఖి 9/287, మరియు ఇతరులు, ఆఖరు పదం ముస్లిం ఉల్లేఖన తాత్పర్యం.

https://teluguislam.net



(ముస్లిం, బైహఖీ).

## 128. దుష్ట షైతానుల మాయోపాయాలను తరమడానికి ఏమి పఠించాలి?

٢٤٧- «أَعُوذُ بِكَلِمَاتِ اللهِ التَّامَّاتِ الَّتِي لَا يُجَاوِزُهُنَّ بَرٌّ وَلَا فَاجِرٌ مِنْ شَرِّ مَا خَلَقَ، وَبَرَأَ وَذَرَأَ، وَمِنْ شَرِّ مَا يَنْزِلُ مِنَ السَّمَاءِ، وَمِنْ شَرِّ مَا يَعْرُجُ فِيهَا، وَمِنْ شَرِّ مَا ذَرَأَ فِي الأَرْضِ، وَمِنْ شَرِّ مَا يَخْرُجُ مِنْهَا، وَمِنْ شَرِّ فِتَنِ اللَّيْلِ والنَّهَارِ، وَمِنْ شَرِّ كُلِّ طَارِقٍ إِلَّا طَارِقًا يَطْرُقُ بِخَيْرٍ يَارَحْمٰنُ».

**247. అఊదు బికలిమాతిల్లాహి త్తామ్మాతి అల్లతి లా యుజావిజు హున్న బర్రున్ వలా ఫాజిరున్ మిన్ షర్రిమ్ మా ఖలఖ్, వ బరఅ వదరఅ, వమిన్ షర్రి మా యన్జిలు మినస్ సమాయి, వ మిన్ షర్రి మా యారుజు ఫీహా, వమిన్ షర్రి మా దరఅ ఫిల్ అర్‌ది వ మిన్ షర్రి మా యఖ్‌రుజు మిన్‌హా, వ మిన్ షర్రి ఫితనిల్ లైలి వన్ నహారి, వమిన్ షర్రి కుల్లి తారిఖిన్ ఇల్లా తారిఖన్ యత్‌రుఖు బి ఖైరిన్ యా రహ్మాన్.**[1]

అల్లాహ్ సృష్టించిన స్థాపించిన ప్రతి కీడు నుండి, ఆకాశం నుండి దిగే

1. అహ్మద్ 3/419 సహీహ్ పరంపరలతో, ఇబ్నుసిన్ని సంఖ్య 637 మరియు తహావీ యొక్క శోధన పుట 133 లో అల్ అర్నావూత్ ఆయన (దీని) పరంపరల సహీహ్ అన్నారు. మరియు చూడుము మజ్మాఅ అజ్జవాఇద్ 10/127.

https://teluguislam.net



కీడు నుండి, దాని వైపునకు మరలే కీడు నుండి, భూమిపై వ్యాపించి ఉన్న కీడు నుండి, దాని నుండి వెలికి వస్తున్న కీడు నుండి, రేయింబవళ్ళ కీడు నుండి, శుభాలతో నిండిన రేయి తప్ప ప్రతి చీకటి రాత్రి కీడు నుండి, కరుణామయుడైన ఓ అల్లాహ్! మంచి వారు కానీ, చెడ్డవారు కానీ, అతిక్రమించని నీ సమస్త వచనాల ద్వారా నీ శరణు కోరుతున్నాను. (అహ్మద్, ఇబ్నున్ సున్నీ 637).

## 129. ఇస్తిగ్ ఫార్ మరియు తౌబా వచనాలు

248. అల్లాహ్ సాక్షిగా! నేను ప్రతి దినము డెబ్భైసార్లకంటే ఎక్కువ అల్లాహ్‌ను మన్నింపుకై వేడుకుంటాను, మరియు పశ్చాత్తాపంతో ఆయన వైపునకు మరలుతుంటాను అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు[1] (బుఖారీ).

249. ప్రజలారా! పశ్చాత్తాపంతో అల్లాహ్ వైపునకు మరలండి నేనయితే రోజుకు వందేసి సార్లు క్షమాపణకై అర్థిస్తూ ఉంటాను. అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు[2] (ముస్లిం).

250. ఎవరయితే **"అస్తగ్ ఫిరుల్లాహల్ అదీమల్లదీ లా ఇలాహ ఇల్లా హువల్ హయ్యుల్ ఖయ్యూము వ అతూబు ఇలైహి"** అని పలుకుతారో అల్లాహ్ అతన్ని క్షమిస్తాడు ఒకవేళ అతను యుద్ధభూమి నుండి పారిపోయిన వాడైనా సరే అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు.[3] (అబూదావూద్, అహ్మద్, తిర్మిదీ 3-182).

1. అల్ బుకారీ అల్ ఫతహ్ 11/101.
2. ముస్లిం 4/2076.
3. దీనిని అబుదావూద్ ఉల్లేఖించారు 2/85, అత్తిర్మిదీ 5/569, అల్ హాకిం 1/115 సహీహ్ మరియు అజ్‌జహబీ ఏకీభవించారు. అల్బానీ గారు దీనిని సహీహ్-

https://teluguislam.net



251. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటించారు: రాత్రి చివరి గడియలలో ప్రభువు దాసునికి అతి చేరువలో ఉంటాడు. ఆ వేళ అల్లాహ్‌ను స్మరించే వారిలో మీరు కూడా చేరాలనుకుంటే చేరండి. (నిసాయి, హాకిమ్, తిర్మిదీ 2-183).[1]

252. సజ్దా స్థితిలో దాసుడు అల్లాహ్‌కు అతి చేరువలో ఉంటాడు. కనుక ఆ స్థితిలో మీరు (అల్లాహ్‌ను) ఎక్కువగా వేడుకోండి అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు.[2] (ముస్లిం, అబు షేబా).

253. అప్పుడప్పుడు నా మనసుకు ఏదో ఆవహించినట్టు అనిపిస్తుంది. అప్పుడు నేను రోజుకు నూరుసార్లు అల్లాహ్‌ను క్షమాపణకై అర్థిస్తూ ఉంటాను అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు[3] (ముస్లిం).

## 130. సుబ్ హానల్లాహ్, అల్ హమ్ దులిల్లాహ్, లా ఇలాహ ఇల్లల్లాహ్ మరియు అల్లాహు అక్బర్ యొక్క ఘనత

–అన్నారు. చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/182 జామిఅ అల్ ఉసూల్ లి అహాదీథుర్రసూల్ సల్లల్లాహు అలైహి వసల్లం 4/389-390 అల్ అర్నావూత్ శోధన.

1. దీనిని అత్తిర్మిదీ, అన్నిసాఈ 1/279, మరియు అల్ హాకిం ఉల్లేఖించారు. చూడుము సహీహ్ అత్తిర్మిదీ 3/183 మరియు జామిఅ అల్ ఉసూల్ లి అహాదీథుర్రసూల్ సల్లల్లాహు అలైహి వసల్లం 4/144.

2. ముస్లిం 1/350.

3. దీనిని ముస్లిం ఉల్లేఖించారు 4/2075, ఇబ్నుల్ అథీర్ అలా అన్నారు: "లయుఘాను అలా ఖల్‌బీ" నాహృదంపై మీద పొర వచ్చినప్పుడు అంటే, దీని అర్థం : తప్పిదం పొరపాటు (మరచిపోవుట) : ఎందుకంటే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఎల్లప్పుడు అధికంగా స్మరణలో నిమగ్నులై ఉండేవారు, అయితే ఎప్పుడైనా కొన్ని సమయాలలో వారు మరచిపోతే దానిని వారు తన తప్పిదముగా లెక్క కట్టేవారు మరియు క్షమాభిక్ష వేడుకునేవారు. చూడుము జామిఅ అల్ ఉసూల్ 4/386.

https://teluguislam.net



254. **"సుబ్‌హానల్లాహి వబిహమ్దిహి"** అని రోజుకు వందసార్లు స్మరించినట్లయితే సముద్రంలోని నురుగుకు సమానమైన పాపాలైనా సరే క్షమించబడతాయని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు.[1] (బుఖారీ)

255. ఎవరైనా రోజుకు పదిసార్లు **"లా ఇలాహ ఇల్లల్లాహు వహదహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హమ్దు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్"** పఠించినట్లయితే ఇస్మాయీల్ అలైహిస్సలాం సంతానం నుండి నలుగురు బానిసలను విముక్తి గావించినంత పుణ్యము లభిస్తుంది. అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు.[2] (బుఖారీ).

256. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు రెండు వచనాలు నాలుకపై చాలా తేలికైనవి, త్రాసులో చాలా బరువైనవి మరియు కరుణామయునికి చాలా ప్రియమైనవి, అవి **"సుబ్‌హానల్లాహి వబిహమ్దిహీ" "సుబ్ హానల్లాహిల్ అదీమ్"**[3] (బుఖారీ, ముస్లిం).

257. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు **"సుబ్ హానల్లాహి, వల్‌హమ్దులిల్లాహి, వలా ఇలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్బర్"** ఇవి నాకు వేటిపైనైతే సూర్యుడు ఉదయిస్తాడో వాటన్నింటికన్నా ఉత్తమమైనవి (ముస్లిం).[4]

258. హజ్రత్ సఅద్ (రజి) ఉల్లేఖనం ప్రకారం: మేము ప్రవక్త సల్లల్లాహు

1. అల్ బుఖారీ 7/168, ముస్లిం 4/2071 మరియు చూడుము : ఈ పుస్తకంలోని దుఆ నెం. 91 ఎవరైతే దీనిని ప్రొద్దున మరియు రాత్రి వంద సార్లు పఠిస్తారో.

2. అల్ బుఖారీ 7/67, ముస్లిం 4/2071 మరియు చూడుము ఈ పుస్తకము దుఆ నెం. 92 ఎవరైతే దీనిని రోజుకి దినానికి వందసార్లు పఠిస్తారో దాని ప్రాముఖ్యత.

3. అల్ బుఖారీ 7/168 మరియు ముస్లిం 4/2072.

4. ముస్లిం 4/2072.

https://teluguislam.net



అలైహి వసల్లం వద్ద కూర్చోని ఉండగా ఆయన "మీలో ఎవరయినా రోజుకు వెయ్యి పుణ్యాలను సంపాదించు కోవాలనుకుంటున్నారా ? అని ప్రశ్నించారు. అక్కడ కూర్చున్న వారిలో ఒకరు లేచి అది ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు" బదులుగా ప్రవక్త గారు వందసార్లు **"తస్బీహ్"** **(సుబ్హానల్లాహి వబిహమ్దిహీ)** స్మరించినట్లయితే వెయ్యి పుణ్యాలు లభిస్తాయి, లేక అతని వెయ్యి పాపాలు క్షమించ బడతాయని సెలవిచ్చారు.[1]

259. ఎవరైతే **"సుబ్ హానల్లాహిల్ అదీమి వబిహమ్దిహీ"** పలుకుతారో వారి కొరకు స్వర్గంలో ఒక ఖర్జూరపు చెట్టు నాటబడుతుంది.[2]

260. ఓ అబ్దుల్లా బిన్ ఖైస్ నేను నీకు స్వర్గ నిధులలో నుండి ఒకదాని గురించి నీకు చెప్పనా! అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను ప్రశ్నించారు. ఓ ప్రవక్తా తప్పకుండా సెలవివ్వండని నేను అన్నాను. అయితే నీవు **"లాహౌల వలాఖువ్వత ఇల్లా బిల్లాహి"** పలకమని చెప్పినట్లు హజ్రత్ అబ్దుల్లా బిన్ ఖైస్ (రజి) ఉల్లేఖించారు.[3] (బుఖారీ, ముస్లిం).

261. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు అల్లాహ్ వద్ద నాలుగు వచనాలు అన్నింటికంటే ప్రియమైనవి. అవి **"సుబ్ హానల్లాహి వల్హమ్దు లిల్లాహి వలా ఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్"** (ముస్లిం).[4]

---

1. ముస్లిం 4/2073.
2. దీనిని అత్తిర్మిదీ ఉల్లేఖించారు 5/511, అల్ హాకిం 1/501 ఆయన దీనిని సహీహ్ అన్నారు. అజ్జహబీ ఏకీభవించారు. చూడుము సహీహ్ అల్ జామిఅ 5/531 మరియు ఆయనను దీనిని అత్తిర్మిదీ సహీహ్ అన్నారు 3/160.
3. అల్ బుఖారీ అల్ ఫతహ్ 11/213, మరియు ముస్లిం 4/2076.
4. ముస్లిం 3/1685.

https://teluguislam.net



262. ఒక పల్లెటూరివాడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి నాకు కొన్ని వచనాలు నేర్పండి అని వేడుకున్నాడు. అప్పుడు ప్రవక్త

لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ، اللهُ أَكْبَرُ كَبِيرًا، وَالْحَمْدُ لِلّهِ كَثِيرًا، سُبْحَانَ اللهِ رَبِّ الْعَالَمِينَ، لَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِاللهِ الْعَزِيزِ الْحَكِيمِ»

**"లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ లాషరీక లహూ, అల్లాహు అక్బర్ కబీరన్, వల్ హమ్దు లిల్లాహి కసీరన్, సుబ్హానల్లాహి రబ్బిల్ ఆలమీన, లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహిల్ అజీజిల్ హకీమి"** అని చెప్పమన్నారు.[1] (అబూదావూద్)

263. ఎవరైనా వ్యక్తి ఇస్లాం స్వీకరించినపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు అతనికి నమాజు నేర్పి, ఈ క్రింది పదాలతో దుఆ చెయ్యమని నేర్పేవారు : **"అల్లాహుమ్మగ్ ఫిర్లీ, వర్హమ్నీ, వహ్ దీనీ, వ ఆఫినీ, వర్జుఖ్నీ"**[2] (ముస్లిం).

264. నిశ్చయముగా ఉత్తమమైన దుఆ **"అల్ హమ్దులిల్లాహ్"** మరియు ఉత్తమమైన అల్లాహ్ స్మరణ **"లా ఇలాహ ఇల్లల్లాహ్"**.[3]

---

1. ముస్లిం 4/2072 మరియు అబుదావూద్ : "పల్లెటూరి వ్యక్తి మరలిపోగా నబీ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు : ((నిస్సందేహంగా ఈ వ్యక్తి తన రెండు చేతులూ శుభంతో నింపుకున్నాడు))" అను పదాలు ఉల్లేఖించారు 1/220.

2. ముస్లిం 4/2073 మరియు ముస్లిం యొక్క మరొక ఉల్లేఖనలో ((నిస్సందేహంగా ఈ పదాలు నీ కొరకు ప్రపంచము మరియు పరలోకమును జతచేయును)).

3. అత్తిర్మిదీ 5/462, ఇబ్ను మాజహ్ 2/1249, అల్ హాకిం 1/503 సహీహ్ అన్నారు మరియు అజ్జహబీ ఏకీభవించారు. చూడుము సహీహ్ అల్ జామిఅ 1/362.

https://teluguislam.net



265. చిరస్థాయిగా నిలిచిపోయే పుణ్యములు **"సుబ్హానల్లాహి, వల్ హమ్దు లిల్లాహి, వలా ఇలాహ ఇల్లల్లాహు, వల్లాహు అక్బర్, వలా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్"**[1] (నిసాయి, అహ్మద్).

## 131. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం వారు తస్బీహ్ ఎలా చేసేవారు?

266. అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (రది) ఇలా తెలిపారు "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు తన కుడిచేతితో తస్బీహ్ చేస్తూండగా నేను చూసాను" (అబూదావూద్. తిర్మిదీ, అల్‌జామీ 4-271).[2]

## 132. వివిధ రకాల పుణ్యాలు మరియు అతి ముఖ్యమైన ఆచరణలు

267. "రాత్రివేళ కావచ్చినప్పుడు లేదా సాయంసంధ్య వేళ మీ చిన్న పిల్లలను ఇంట్లో పట్టి ఉంచండి. ఎందుకనగా ఆ సమయములో షైతానులు తిరుగుతూ ఉంటాయి. రాత్రి కొంత గడిచిన తర్వాత వారిని విడిచి పెట్టండి. బిస్మిల్లాహ్ అని పలికి మీ ఇంటి ద్వారాలు మూసివేయండి. ఎందుకనగా మూయబడిన ద్వారాలను షైతానులు తెరువలేవు. అల్లాహ్ పేరుతో నీరున్న తోలు సంచుల దారాలను కట్టి వేయండి. అల్లాహ్ పేరు పలికి మీ పాత్రలపై మూతలు పెట్టండి, వాటిపై ఏదేని వస్తువు పెట్టినా సరే మరియు మీ దీపాలను ఆర్పివేయండి".[3]

---

1. అహ్మద్ సంఖ్య 513 అహ్మద్ షాకిర్ దీని పరంపరలు సహీహ్ చూడుము మజ్మఅ అజ్జవాఇద్ 1/297, దీనిని ఇబ్నుహజర్ బులూగల్ మరామ్ లో అబిసఈద్ ఉల్లేఖనతో అన్నిసాఈ ద్వారా ఉల్లేఖించారు మరియు ఇబ్ను హిబ్బాన్ మరియు అల్ హాకింలు సహీహ్ అన్నారని తెలిపారు.

2. ఇవే పదాలతో అబుదావూద్ ఉల్లేఖించారు 2/81, అత్తిర్మిదీ 5/521 మరియు చూడుము సహీహ్ అల్ జామిఅ 4/271 సంఖ్య 4865.

3. అల్ బుఖారీ అల్ ఫతహ్ 10/88, ముస్లిం 3/1595.